కీర్తనలు

# తెలుగు తమిళ లాలిపాటలు



ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్

www.freegurukul.org


సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజి
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస
అమ్మ శారదా దేవి
గురు వివేకానంద
గురు సాయిబాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళ స్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

Free Gurukul

"ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్" ద్వారా విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందించే సేవా కార్యక్రమంలో బాగంగా ఈ పుస్తకాన్ని భారత ప్రభుత్వపు వెబ్ సైట్( డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా) నుంచి సేకరించి అందిస్తున్నాము. ఇందుకు మేము వారికి కృతజ్ఞత తెలియచేసుకుంటున్నాము.

సాయి రామ్ వారి సేవల విస్తరణలో బాగంగా ఈ ఫౌండేషన్ స్థాపించబడినది. ఈ స్వచ్చంద సంస్థ ద్వారానే అన్ని సేవలు అందించబడును. ఇటువంటి పుస్తకాలు మీరు వ్రాసినట్లయితే (లేక) సేకరిస్తే మాకు తెలియచేయండి. మేము ప్రతి విద్యార్థికి ఉచితంగా అందేలా చేస్తాము, తద్వారా ఉన్నత విలువలు, నైపుణ్యాలు కలిగిన విద్యార్థులను మన దేశానికి అందించవచ్చు. మాతో కలిసి నవ భారత నిర్మాణ కార్యక్రమంలో పనిచేయుటకు, భాగస్వామ్యం అగుటకు ఆసక్తి ఉంటే సంప్రదించగలరు.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in
2) ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ వెబ్ సైట్ : www.freegurukul.org
3) సాయి రామ్ వెబ్ సైట్ : https://sites.google.com/site/sairealattitudemanagement
4) మొబైల్ ఆప్: Free Gurukul

గమనిక: భక్తి,జ్ఞాన,ధర్మ ప్రచారార్ధం ఉచితంగా eBook రూపంలో భారత ప్రభుత్వపు డిజిటల్ లైబ్రరీ సహాయంతో ఇవ్వడం జరిగింది. ఇది లాభార్జన దృష్టిలేని ఉచిత సేవ. ఈ సేవలో అంతర్జాలంలోని(ఇంటర్నెట్) లైసెన్సు / కాపీరైటు అభ్యంతరాలు లేనివి అనుకొన్న పుస్తకాలను గ్రహించటం జరిగినది. అనుకోకుండా ఏవైనా అభ్యంతరకరమైనవి ఉన్నచో మాకు తెలుప మనవి, వాటిని తొలగించగలము అని మనవి చేసుకొంటున్నాము.

Website: www.freegurukul.org
Mobile App: Free Gurukul
email: support@freegurukul.org
Facebook: www.facebook.com/freegurukul
Help Line / WhatsApp: 904 202 0123

" మన లక్ష్యం: విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య అనేది ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందరికి అందించబడాలి "

ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ – Free Gurukul Education Foundation

సర్వం పరమాత్మ పాద సమర్పణమస్తు

భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

**http://www.new.dli.ernet.in**



# అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, ఓజసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

# తెలుగు తమిళ లాలి పాటలు - భాషా సామాజిక పరిశీలన

శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయానికి
పిహెచ్.డి. పట్టం కోసం సమర్పించిన
సిద్ధాంత వ్యాసం


పరిశోధక
డి. విజయలక్ష్మి
ఎం.ఎ., ఎం.ఫిల్ ,

పర్యవేక్షణ
డా. మూలె విజయలక్ష్మి
రీడర్

తెలుగు అధ్యయన శాఖ
శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం
తిరుపతి - 517 502.



జూలై, 1999

డి. విజయలక్ష్మి
పరిశోధక విద్యార్థి
తెలుగు అధ్యయన శాఖ
శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం
తిరుపతి.

## స్పష్టీకరణ పత్రం

*"తెలుగు తమిళ లాలిపాటలు - భాషా సామాజిక పరిశీలన" అనే ఈ సిద్ధాంత వ్యాసాన్ని స్వయంగా రూపొందించాను. ఈ సిద్ధాంత వ్యాసాన్ని ఏ విశ్వవిద్యాలయానికి గాని, మరే ఇతర సంస్థలకు గానీ, మరే ఇతర పట్టంకోసం గానీ, డిప్లొమా లేదా బిరుదు కోసం గానీ సమర్పించలేదని స్పష్టపరుస్తున్నాను.*

*తిరుపతి.*

*తేది :* *డి. విజయలక్ష్మి*

**డా. మూలె విజయలక్ష్మి**
రీడర్
తెలుగు అధ్యయన శాఖ
శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం
తిరుపతి

## ధృవీకరణ పత్రం

*"తెలుగు తమిళ లాలిపాటలు - భాషా సామాజిక పరిశీలన" అనే ఈ సిద్ధాంత వ్యాసం **డి. విజయలక్ష్మి** నా పర్యవేక్షణలో శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం తెలుగు అధ్యయనశాఖలో పిహెచ్.డి పట్టం కోసం చేసిన పరిశోధన కృషి ఫలితం. ఇది మరే ఇతర డిగ్రీ కోసం గాని, డిప్లొమా కోసం గాని సమర్పించలేదని ధృవీకరిస్తున్నాను.*

*తిరుపతి.*

*తేది :* **డా. మూలె విజయలక్ష్మి**

# కృతజ్ఞతలు

తెలుగు తమిళ లాలిపాటలు - సామాజిక పరిశీలన అనే అంశంపై పరిశోధన చేయాలనే నాఅభిరుచిని ఆమోదించి వాత్సల్యంతో సందేహాల్ని నివృత్తిచేసి సలహాలనిచ్చిన పర్యవేక్షకులు **డా|| మూలె విజయలక్ష్మి** గారికి,

పరిశోధనకు అవకాశంకల్పించిన తెలుగు విభాగాధిపతి ఆచార్య పి. కుసుమకుమారిగార్కి, అధ్యాపకులు డా|| డి. కృష్ణకుమారి, డా|| పి. శరావతి, డా|| కె. మధుజ్యోతిగార్లకూ,

తులనాత్మక అధ్యయన ఆవశ్యకతను తెలియజేసి పరిశోధనా అంశాన్ని సూచించిన గురువర్యులు మద్రాసు విశ్వవిద్యాలయ తెలుగు విభాగాధిపతి ఆచార్య ఎస్. అక్కిరెడ్డిగార్కి,

పరిశోధనకు అవసరమైన గ్రంథాలను పరిశీలించడానికి అనుమతించిన శ్రీపద్మావతి, శ్రీవేంకటేశ్వర, మద్రాసు, మదురైకామరాజ్ విశ్వవిద్యాలయాల గ్రంథాలయాధికారులకూ,

ఏమాత్రం పరిచయం లేకున్నా ఉత్తరాలు రాసిన వెంటనే తాము సేకరించిన జానపద సాహిత్యంలోని లాలిపాటల్ని పంపించిన కాకమాని రామచంద్రుడు, డి. నిర్మల, ఎమ్. సద్గుణవతి గార్లకూ,

పరిశోధనలో ప్రత్యక్షంగానూ, పరోక్షంగానూ తమవంతు సహకారాన్ని అందించిన స్నేహితులకు, వెన్నంటి ప్రోత్సహిస్తూ పూర్తిచేయడానికి చేయూత ఇచ్చిన ఈపూరు సునీతారెడ్డికీ

విషయ సేకరణకు ఆర్థిక సహాయమందించిన ఆత్మీయులకు

ఈసిద్ధాంత వ్యాస ప్రతిని అందంగా టైపు చేసిచ్చిన కీర్తిప్రింటర్స్ వారికి

ప్రత్యేకించి తెలుగు తమిళ లాలిపాటల సేకరణలో సహృదయతతో సహకరించి లాలిపాటలు పాడిన మద్రాసు మహిళలకూ

అందరికీ కృతజ్ఞతాంజలి.

# విషయసూచిక


సంక్షిప్తరూపాలు

ప్రవేశిక

**అధ్యాయం 1. లాలిపాటలు - పరిచయం**

1.1. తులనాత్మక అధ్యయనం 1

1.2. లాలిపాటలు - నిర్వచనం 2

1.3. లాలిపాటలు - లక్షణాలు 5

1.4. లాలిపాటలు - ఎత్తుగడ 6

1.5. లాలిపాటల్లోని ముగింపు 8

1.6. శిష్టసాహిత్యంలో లాలిపాటలు 9

**అధ్యాయం - 2. లాలిపాటలు - ఇతివృత్తం**

2.1. పౌరాణికం 17

2.2. పారమార్థికం 27

2.3. చారిత్రకం 29

2.4. సాంఘికం 31

**అధ్యాయం - 3 లాలిపాటలు - కుటుంబజీవనం**

3.1. ఉమ్మడి కుటుంబం 38

3.2. అవ్వ - తాత 40

3.3. తల్లిదండ్రులు - సంతానం 42

3.4. మేనమామ 50

3.5. మేనత్త 52

3.6. చిన్నాన్న - పెదనాన్న 54

3.7. పెద్దమ్మ - పిన్నమ్మ 55

3.8. అక్కా - చెల్లెలు 55

3.9. అన్నదమ్ములు 57

**అధ్యాయం - 4 లాలిపాటలు - సామాజిక జీవనం**

4.1. వ్యవసాయం - పంటలు 58

4.2. పశుపోషణ 62

4.3. కరువు 64

4.4. వ్యాపారం 65

4.5. కులం - వృత్తి 66
4.6. ఐశ్వర్యచిహ్నాలు 70
4.7. పేదరికం 72
4.8. వంటకాలు 73
అధ్యాయం - 5 లాలిపాటలు - సాంస్కృతిక జీవనం
5.1. మతం 75
5.2. ఆచార వ్యవహారాలు 83
5.3. నమ్మకాలు 105
5.4. అలంకరణ 112
5.5. విద్య 124
5.6. వైద్యం 126
5.7. వినోదం 128
అధ్యాయం - 6 భాషాపరిశీలన
6.1. పదాలు 131
6.2. పదబంధాలు 131
6.3. ధ్వని మార్పులు 132
6.4. విభక్తులు - ప్రత్యయాలు 142
6.5. సర్వనామాలు 146
6.6. పరిమాణ వాచకాలు 147
6.7. బంధువాచకాలు 149
6.8. శిశుసంబోధనలు 151
6.9. ధ్వన్యనుకరణాలు 151
6.10. జంటపదాలు 151
6.11. జాతీయాలు 151
6.12. బాలభాష 152
ఉపసంహారం 154
వ్యవహర్తల వివరాలు 156
ఉపయుక్త గ్రంథ సూచిక 158

## సంక్షిప్త రూపాలు

తె. తెలుగు
త. తమిళం
ఉ.పు. ఉత్తమ పురుష
ఏ.వ. ఏకవచనం
ది. విభక్తి. ద్వితియా విభక్తి
ప్ర.పు. ప్రథమ పురుష
బ.వ. బహువచనం
మ.పు. మధ్యమ పురుష
స్త్రీ.లిం. స్త్రీలింగం
పుం.లిం. పుంలింగం
న.లిం. నపుంసకలింగం

# ప్రవేశిక

భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక భారతదేశం. భిన్నామతాల, భాషల కూడలి భారతదేశం. వివిధ కులాల, మతాల, వర్ణాల సమిష్టిసంస్కృతి భారతీయ సంస్కృతి. భిన్నభాషల సాహిత్య సమాహారం భారతదేశ సాహిత్యం.

భిన్నభాషల్లోని సాహిత్య తులనాత్మక అధ్యయనం సామరస్యాన్ని సదవగాహనని పెంపొందిస్తుంది. జనజీవన ప్రతిబింబం జానపద సాహిత్యం. ఒక భాష లోని జానపద సాహిత్యం ఆ సమాజంలోని మతం, ఆచారాలు, సంప్రదాయాలు, కళలు, వినోదాలు, విలాసాలకు దర్పణంపడ్తుంది. జీవద్భాషాస్వరూపాన్ని పట్టి ఇస్తుంది.

భిన్న భాషల్లోని జానపదసాహిత్యాన్ని తులనాత్మక అధ్యయనం చేయడం వల్ల అయాభాషాసమాజాల్లోని సంస్కృతిని, సామాజిక జీవనస్థితిగతుల్లో ఉండే సామ్యాన్ని, వైవిధ్యాన్ని వెలికితీయవచ్చు. భారతీయ సంస్కృతిలోని భిన్నత్వాన్ని ఏకత్వాన్ని గుర్తించవచ్చు. ఈ నేపథ్యంలో తెలుగు తమిళ లాలిపాటలు - భాషాసామాజిక పరిశీలన పరిశోధనాంశంగా గ్రహించబడింది.

ద్రావిడ భాషా జన్యమైన తెలుగు తమిళ భాషల నిర్మాణంలో సాహిత్యాంశాల్లో సన్నిహితత్వంతో పాటు కొంత భేదకత్వం ఉంది. జానపద సాహిత్యం ఇందుకు అపవాదం కాదు.

జానపద సాహిత్యంలో విభాగమైన లాలిపాటలు భాష నుడిని నానుడుని, జనజీవన సంస్కృతిని నిక్షిప్తం చేసుకొని స్త్రీల రాగాలాపనలో నిగ్గుదేరిన ఆణిముత్యాలు. తెలుగు తమిళ లాలిపాటల ఆధారంగా తెలుగు తమిళ భాషాసమాజాల జీవనస్థితిగతులు, సంస్కృతిసామ్యాలను, వైవిధ్యాన్ని గుర్తించే ప్రయత్న ఫలితమే తెలుగు లాలిపాటలు - భాషా సామాజిక పరిశీలన.

సేకరణ: మద్రాసు నగరంలో స్థిర నివాసాలేర్పరచుకొన్న ప్రవాసాంధ్రులు తమిళులనుండీ , మద్రాసుకు సరిహద్దులో ఉన్న నెల్లూరు, చిత్తూరు, చెంగల్పట్టుజిల్లా వాసులనుండి సేకరించిన లాలిపాటలూ, జానపదసాహిత్యంపై పరిశోధనలు చేసిన వారి సేకరణలోని లాలిపాటలు పరిశోధనకు ఆకరాలు. ఇవి తెలుగులో 476 తమిళంలో 380

లక్ష్యాలు : 1. తెలుగు తమిళలాలిపాటల్లో ప్రతిబింబించే కుటుంబ జీవన చిత్రణ.

2. తెలుగు తమిళ లాలిపాటల్లో ప్రస్ఫుటమయ్యే సామాజిక జీవన చిత్రణ.

3. తెలుగు తమిళ లాలిపాటల ఆధారంగా సంస్కృతిని గుర్తించటం

4. తెలుగు తమిళ లాలిపాటల్లోని భాషను విశ్లేషించడం.

విశ్లేషణ : తెలుగు తమిళ లాలి పాటల్ని భాషాసామాజిక దృష్టితో పరిశీలించి సిద్ధాంత వ్యాస గ్రంథాన్ని ఆరు అధ్యాయాలుగా విభజించడమైంది.

లాలిపాటలు - పరిచయం అనే మొదటి అధ్యాయంలో తులనాత్మక అధ్యయన అవశ్యకత, లాలిపాటల నిర్వచనం, లక్షణాల్నీ తెలుగు తమిళ లాలిపాటల ఎత్తుగడ, ముగింపునీ, సాహిత్యంలో లాలిపాటలు చోటుచేసుకున్న విధాన్ని వివరించడమైంది.

లాలిపాటలు ఇతివృత్తం అనే రెండో అధ్యాయంలో లాలిపాటల్లోని ఇతివృత్తాన్ని పౌరాణిక, పారమార్థిక, చారిత్రక, సాంఘిక దృష్టితో వర్గీకరించడమైంది. రామాయణ, భాగవత, శివపురాణం, సుబ్రహ్మణ్యస్వామి చరిత్రలు గల అంశాల్ని పౌరాణికంగానూ, దేశాన్ని ఏలిన రాజుల, రాజవంశస్థుల ప్రస్తావనలతో గల పాటల్ని చారిత్రకంగానూ, బిడ్డ అందచందాలు, అల్లరి, ఆటపాటలు, అలంకరణ, బంధువర్గం, వృత్తులు, మొదలైన అంశాల్ని సాంఘికంగానూ ఇతివృత్తం వర్గీకరించడమైంది.

లాలి పాటలు- కుటుంబ జీవనం అనే మూడో అధ్యాయంలో, కుటుంబ వ్యవస్థ, ఉమ్మడి కుటుంబం, ఉమ్మడి కుటుంబంలోని బంధుత్వ విలువలు, అవ్వతాత, తల్లిదండ్రీసంతానం, మేనత్త, మేనమామ, పెద్దమ్మ, పెదనాన్న, చిన్నమ్మ, చిన్నాయన, అక్కచెల్లెలు, అన్నాతమ్ముళ్ల అనుబంధాన్ని తులనాత్మకంగా విశ్లేషించడమైంది.

నాల్గో అధ్యాయంమైన లాలిపాటలు సామాజిక జీవనంలో వ్యవసాయం, పంటలు, పశుపోషణ, కరువు, వ్యాపారం, కులం- వృత్తి, ఐశర్య పేదరికాలు ఆహారవిశేషాల్లో తెలుగు తమిళ లాలి పాటల్లో గల సామ్య వైవిధ్యాల్ని విశదపరచడమైంది.

లాలిపాటలు సాంస్కృతిక జీవనం అనే ఐదో అధ్యాయంలో తెలుగు తమిళ భాషా సమాజాల సాంస్కృతిక జీవితానికి సంబంధించిన మతం, ఆచార వ్యవహారాలు, నమ్మకాలు, అలంకరణలు, విద్య, వైద్యం, వినోదాలు, విలాసాలు, లాలిపాటల్లో ప్రస్ఫుటమైన తీరు పరిశీలించడమైంది.

ఆరో అధ్యాయంలో తెలుగు తమిళ లాలి పాటల్లోని ధ్వని మార్పులు విభక్తులు, వ్యతిరేకార్థకాలు, గౌరవార్థకాలు, సర్వనామాలు, సంఖ్యావాచకాలు, కాలవాచకాలు, కొలతలు, పరిమాణాలు, ధ్వన్యనుకరణాలు, జంటపదాలు, అన్యదేశ్యపదాలను పరిశీలించడమైంది.

పై అంశాలతో సిద్ధాంతవ్యాసం రూపకల్పన చేయబడింది.

తమిళ భాషలో సరళాక్షరాలకి, స్థిరాక్షరాలకి, ఊష్మధ్వనుల్లో 'శ' కారానికి ప్రత్యేక లిపి సంకేతాలులేవు. ఆయా వర్గాక్షరాలకు ముందు అనుస్వారంబదులుగా వర్గపంచమాక్షరాలని వాడుతున్నారు. లాలిపాటల సేకరణ ఉచ్చారణ విధేయంగా జరిగింది. సిద్ధాంతవ్యాసరచనలో ఈ రూపాలే గ్రహించబడినాయి.

# అధ్యాయం - 1

# లాలిపాటలు - పరిచయం

## 1.1 తులనాత్మక అధ్యయనం

"భాషాపరంగా కాకుండా భావపరమయిన ఏకరూపతను ప్రతిపాదిస్తూ, సమస్త మానవజాతిలో ఐక్యతాభావాన్ని పెంపొందింపచేసేది తులనాత్మక సాహిత్యం.[1] "భీమసేన్‌నిర్మల్."ఇరుగు పొరుగు భాషల్లో లేదా భిన్న దేశాల్లో వెలసిన సాహిత్యాలను సరిపోల్చి వాటిలోని సామ్యవైషమ్యాలను పరస్పర ప్రభావాదులను ప్రత్యేక లక్షణాలను పరిశీలించడమే తులనాత్మక పద్ధతి"[2] అని జి.యన్‌రెడ్డిగారు నిర్వచించారు. సామ్యవైషమ్యాలను పరస్పర ప్రభావాలను ఆకళింపు చేసుకుంటూ, వేర్వేరు భాషలు మాట్లాడేవారిలో పరస్పరావగాహనను సౌహార్థతను పెంపొందించి, విశ్వమానవ సౌభ్రాతృత్వ సంస్థాపనకు కృషిచేస్తుంది తులనాత్మక పరిశీలన. ప్రసంగానుకూలమయిన వ్యాఖ్యానం, సమానత అసమానతల నిరూపణం ఏకరూపత నిర్దేశనం - ఈమూడు విషయాలు తులనాత్మక అధ్యయనంలో సుస్పష్టంగా కనిపించాలి.

భారతదేశం బహుభాషల భిన్న జాతుల, కులాల మతాల నిలయమైనా భారతీయ సమైక్యతను చాటిచెప్తుంది. భారతీయులంతా ఒకటేనన్న భావాన్ని బలపరుస్తుంది."భారతీయభాషల్లో భాషాపరివేషం తొలగిస్తే ఒకేరకమైన స్ఫూర్తి, చైతన్యం, భావన కల్పన, ఆంతర్య నిరూపణ అన్ని భాషలలో స్పష్టంగా కన్పిస్తుంది."[3]

జానపద విజ్ఞాన రంగంలో తులనాత్మక పరిశీలన నడకప్రాయంగానే సాగుతుంది. చెదురు మదురుగా మాత్రమే పరిశీలన జరుగుతుంది. జరిగిన పరిశీలనలు కూడా విహంగ వీక్షణంగానేసాగిఉన్నాయి. ఉపవిభజనలోని అంశాలతో కూలంకష పరిశోధనలు ఇంతవరకు జరగలేదనే చెప్పవచ్చు. క్షేత్రపర్యటనద్వారా జానపద విజ్ఞానాన్ని సేకరించాలి. పరిశోధకులకు జిజ్ఞాస ఉన్నా కావలసిన వనరులు లేక క్షేత్రపర్యటనలోని కష్టనష్టాలకు భయపడి మరోవైపు దృష్టిసారిస్తున్నారు.

భిన్న భాషా ప్రాంతాలలో కనిపించే ఆచార వ్యవహారాలు, కళలు, నమ్మకాలు, చారిత్రక సంఘటనలు, వైద్యం, పండగలు, నోములు, వ్రతాలు, వేడుకలు, ఆటలు వినోదాలు, వస్తుసంస్కృతి, ఆహారపానీయాలు, వేషభూషణ లు, కుటుంబవ్యవస్థలోని సంబంధ బాంధవ్యాలు పంటలు, కరువు కాటకాలు, పేదరికం, ఐశ్వర్యం, ఇలా ఎన్నో విషయాలను జానపద విజ్ఞానంలోని ప్రతి అంశాన్ని మరోభాషలోని జానపద విజ్ఞానంతో పోల్చి తులనాత్మక అధ్యయనం సాగించాలి. అప్పుడే ప్రపంచ సాహిత్యంలోని భిన్నత్వంలో ఏకత్వం, ఏకత్వంలోని భిన్నత్వం స్పష్టమవుతుంది.

తులనాత్మక అధ్యయనంవల్లే తెలుగు ద్రావిడ భాషాకుటుంబానికి చెందిందని నిరూపించారు. కాలక్రమంలో మూలద్రావిడ భాషనుండి తెలుగు, తమిళం, కన్నడం, మలయాళం భాషలు వేర్వేరు భాషలుగా రూపొందినాయి. ఈ భాషల్లోక్రియలునామవాచకాలు సంఖ్యావాచకాలు, బంధువాచకాలు, శరీరావయవాలు, పదప్రత్యయసంబంధాలలోనూ, వాక్య నిర్మాణంలోను ఈషత్ బేధం కన్పిస్తున్న మూలరూపాల్లో సామ్యతను తులనాత్మక పరిశీలన నిరూపిస్తుంది. ఒకేభాషా కుటుంబానికి చెందిన భాషలు వేరైనా భావమొక్కటేనన్న సాన్నిహిత్యాన్ని మానవసమాజంలో నెలకొల్పడానికి తులనాత్మక అధ్యయనంకు మించిన సాధనంలేదు.

భారతీయ సాహిత్యాల్ని తులనాత్మక అధ్యయనం చేసిచూడడంవల్ల బహిరంగంగా కనిపించే విభిన్న లక్షణాల వెనక ఆంతరంగికంగా నిక్షిప్తమై ఉన్న ఏకత్వం, అభిన్నత ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది[4] అంటారు భీమసేన్ నిర్మల్.

**తెలుగు తమిళ లాలిపాటలు - తులనాత్మక పరిశీలన ఆవశ్యకత :** తెలుగు, తమిళ భాషా ప్రాంతాలు ఇరుగు పొరుగునే ఉన్నా సంస్కృతిలో సామ్యంతోపాటు భిన్నత్వం ఉంది. మతం, ఆహారపుటలవాట్లు, వంటకాలు, వస్త్రధారణ మొదలైన అంశాల్లో వైవిధ్యం స్పష్టంగా తెలుస్తుంది. రెండు భాషల్లో పదజాలాన్ని పరిశీలించినా సాహిత్యాన్ని పరిశీలించినా సంస్కృతిలోని ఏకత్వం, భిన్నత్వం సుస్పష్టం.

జానపద గేయ సాహిత్యంలో విభాగమైన లాలిపాటలు ఆయాసమాజాల సంస్కృతిని నిక్షిప్తంచేసుకొని సంప్రదాయంగావస్తున్నాయి. లాలిపాటలు ఆధారంగా తెలుగు తమిళ భాషా సమాజాల్లో సంస్కృతిలోని సమత్వాన్ని, భిన్నత్వాన్ని వెలికి తీయవచ్చు. ఏకభాషా కుటుంబాలకు చెందిన తెలుగు తమిళ లాలిపాటల్నేకాక భిన్న భాషాకుటుంబాలకు చెందిన భాషల్లోని లాలిపాటలను తులనాత్మకంగా పరిశీలించాల్సిన అవసరముంది.

జానపద సాహిత్యంలో స్త్రీల పాటలు తర తరాల స్త్రీ జీవన గమనంలోని అనుభవాల వాక్సాహిత్యమాలలు. స్త్రీల పాటల్లో లాలిపాటలు ఒక విభాగమై విశిష్టస్థానం పొంది ఉన్నాయి. బిడ్డ పుట్టుకతోనే లాలిపాట పుట్టింది. సరిగమలంటే కూడా తెలీని స్త్రీ తల్లికాగానే రాగాలు తీయక తప్పదు. తల్లీ బిడ్డల ముద్దు మురిపాలకు వారధిలాలిపాట. ప్రపంచంలో లాలిపాట పాడని ఇల్లే ఉండదంటే ఆశ్చర్య పడనవసరంలేదు. అనాగరకులనుండి ఆధునికులవరకూ లాలిపాటలు వాడుకలో ఉన్నాయి. తల్లీబిడ్డల అనుబంధం ఈ ప్రపంచంలో ఏర్పడిన నాటినుండీ లాలిపాటలు ఉన్నాయి. మాతృత్వం ప్రపంచానికి అందించిన ఓ తీయని ఆలాపనే లాలిపాట. ఎన్నో తరాలనుండి తల్లుల అవ్యాజానురాగంలో పిల్లల ముద్దుమురిపాలు నానినాని మెరుగుదేరి లక్షల కోట్ల మాతృహృదయాల తపనను పోగుచేసుకొని చిత్రితమైనవని చెప్పవచ్చు. బిడ్డను జోకొట్టి నిద్రపుచ్చడానికేకాకుండా తన ఆనందాన్ని, ప్రేమని, కోరికలని, బాధని వ్యక్తం చేసుకోడానికి మార్గం తెలియక తల్లిబిడ్డకై పాడేపాటలుగాకూడా ప్రాచుర్యం వహించివున్నాయి. ఎలాంటి ఆటంకాలూ ఆంక్షలూ లేకుండా స్వేచ్ఛగా ప్రకృతికి పరవశించి పరవళ్లు తొక్కే తల్లీబిడ్డల ఆనందలహరులివి. వారు వీరు అనే బేధంలేకుండా అన్ని తరగతులలోనూ యీ పాటలకు విలువ, గౌరవం ఉంది. అదే లాలిపాటలకున్న ప్రత్యేకత ఆకర్షణ. ప్రపంచపు వెలుగు చూసిన బిడ్డ వినే తొలిపాటగాకూడా లాలిపాటకు ప్రాశస్త్యంఉంది. బిడ్డను లాలించడానికి తల్లేకాకుండా ఎవరైనా పాడవచ్చు.

## 1.2 లాలిపాటలు - నిర్వచనం

జోలపాటలు, లాలిపాటలు, ఊయలపాటలు, తొట్లపాటలు పర్యాయవాచకాలు. పసిపిల్లలకోసం అల్లబడి ఆలపించేవి. పాటల ప్రధానోద్దేశ్యం పిల్లలను సముదాయించి నిద్రపుచ్చడం. ఇవి సంగీత సాహిత్యాల సమ్మేళనంగా వీనులవిందు చేస్తాయి. పసిపిల్లలే కాకుండా పెద్దలుకూడా పరవశులవుతారు. పసిపిల్లల హృదయం లయబద్ధమైన గీతాలను ఆలకించడంలో ఓ విధమైన తన్మయత్వాన్ని పొంది నిద్రపోవడానికి ఉపక్రమిస్తుంది. అందుకే ఏడుస్తున్న పిల్లల్ని సముదాయించడానికి నిద్రపుచ్చడానికి లాలిపాటల్ని పాడుతారు. సంగీత సాహిత్య పరిజ్ఞానంలేని పసిబాలలు లాలిపాటల్లోని శృతిలయలకు గానమాధుర్యానికి మైమరచి నిద్రలోకి జారుకుంటారు. అందుకే "పశుర్వేత్తి శిశుర్వేత్తి వేత్తిగాన రసంఫణిః" అన్న నానుడి ఏర్పడి ఉంటుంది.

తెలుగు తమిళ జానపద సాహిత్య పరిశోధకులు లాలిపాటలను నిర్వచించినతీరు. తెలుగులో "లాలి" "జోల" అనే మాటల్ని గమనిస్తే 'లాలి' పాటలు ఏడుస్తున్న బిడ్డల్ని లాలించడానికి 'జోల' పాటలు పసిబిడ్డల్ని నిద్రకి జోకొట్టడానికి పాడతారేమోనని అనుమానము కలుగుతుంది .......... నాకు జూడగా లాలిపాటలే నిద్రకు జోకొట్టడానికి, జోలపాటలు తొట్టెలో బిడ్డనుంచి ఊపుతూ పదిమంది ఉల్లాసముగా వినోదించడానికి పాడుతారేమో అనిపిస్తుంది.[5] శ్రీపాద గోపాల కృష్ణమూర్తి.

"అయితే లాలిపాటలూ జోలపాటలూ కూడా పిల్లల్ని తొట్టెలోపెట్టి ఊచుతూ పాడేవే మొత్తానికి .............. వీటి వరసలూ, రాగాలూ, పాడేరీతులూ ఒక్కటే అవడమువల్ల జోలలకీ లాలిపాటలకీ అభేదమనే ఎంచి రెండింటినీ సమంగా వాడుతున్నారనవచ్చును.[6] శ్రీపాద గోపాలకృష్ణమూర్తి.

"లాలిజోల తొట్ల ఊయెల పాటలను ఒక్కతీరుగనే పరిగణించారు. బాలెంతరాలు తన బిడ్డను తొట్టెలో పరుండబెట్టిపాడే పాటలే ఇన్ని పేర్లతో ఉన్నాయి. కొన్ని బిడ్డపరంగానూ, కొన్నిదైవపరంగానూ ఉంటాయి"[7] నేదునూరి గంగాధరం.

"జోలపాటలూ లాలిపాటలూ పసిబిడ్డలకు పాడేపాటలు. వీనిలో లాలిపాటలు ఏడ్చేబిడ్డలను సమాధాన పెట్టుతూ లాలిస్తూ పాడేటివి. జోలపాటలు బిడ్డలను నిద్ర పుచ్చడానికి పాడేవి[8] ఇల్లిందల సరస్వతీదేవి

"లాలిపాటలు, జోల పాటలు సాధారణీకరణమునకు ఉదాహరణములు"[9] బి. రామరాజు.

"పసిపిల్లలను 'జోలె'లో వేసి ఊచుచూపాడేపాటలు జోలపాటలు"[10] జి.యస్. మోహన్.

"శిశువును జోలెలో వేసి జోలెను ఇంటి పైకప్పునకు వ్రేలాడదీసి ఊపెడివారు. పిల్లలను నిదురబుచ్చుటకై పాటలు పాడెడివారు. అవియేక్రమంగా జోలపాటలైనవని"[11] జి.యస్.మోహన్. అంతేకాక

"పసి పిల్లలకు స్నానంచేయించటాన్ని లాలపోయుట అంటారు. లాలపోసిన పిమ్మట ఏడుస్తున్న పిల్లలను ఊయలలోవేసి ఊపుతూ పాటలు పాడతారు. ఈ లాల శబ్దం నుండి 'లాలి'పదం ఏర్పడి ఉండవచ్చు[12] జి.యస్. మోహన్.

"పిల్లల్ని నిద్రపుచ్చడానికి అమర సమమైన ప్రేమతోటి తల్లి పాడేలాలలూ, జోలలూ అనంతానందాపాది అయిఒప్పుతుంటాయి. ఒక్కొక్కతల్లి ఏ దేవుడి పేరనో తన తనయుణ్ణి ఊహించుకుంటూ అదేరీతిని పాడుకుంటూ మైమరచి పోవడంకద్దు. తల్లి లాలిపాట లాలనలో జోలలో హాయిగానిద్రిస్తారు పిల్లలు[13] ఎస్. గంగప్ప.

లాలిపాటలు పిల్లలనాడించుటకు జోలపాటలు పిల్లల్ని జోకొట్టి నిద్రపుచ్చుటకు పాడుతారు"[14] బి. రామరాజు.

"మాతృప్రకృతికీ ఆమె ప్రతిరూపానికీ గల రక్తానుబంధం జోలపాటల్లో చిగురిస్తుంది. నవమాసాలుమోసి కనిపెంచిన బిడ్డపైన తల్లికుండే మమకారం ఆప్యాయత ఈ పాటల్లో ప్రతిబింబిస్తాయి. తన బిడ్డయెడ తాను పెంచుకున్న ఆశల్ని ఆశయాల్ని తల్లి లాలిపాటలో వ్యక్తపరుస్తుంది. ఆ పాటలు వింటున్న పసిపాప తల్లిభావాలు తనకర్థమైనట్టు చిరునవ్వుతో అనందంతో నిద్రపోతాడు[15] వింజమూరి సీతాదేవి.

ఏదోషము ఆవరించని చిన్న పిల్లల హృదయమార్ధవం, ఏలౌకికానుభవపు చిక్కుల్లోను మొద్దుబారని స్త్రీ స్వభావంలోని నిర్మలత్వము, లోకాతీతమైన పురాణపురుషుల చరిత్రానుభవాన్ని తమదోసెట్లోకి, ఇళ్లల్లోకి తెచ్చుకొని ఇముడ్చుకోవాలనే ముగ్ధల ప్రయత్నము ఈ పాటల్లో ప్రతిబింబిస్తాయి[16] చలం.

తల్లీ బిడ్డల అనుబంధం ప్రారంభమయిన దశనుండి లాలిపాటలు అనుశ్రుతంగా వస్తున్నాయనవచ్చు. జోలపాటలు బిడ్డను నిద్రపెట్టడానికని లాలిపాటలు బిడ్డ ఏడుపును సముదాయించడానికని, ఊయల/తొట్ల పాటలు బిడ్డను ఊయల్లో పడుకోబెట్టి కుటుంబ సభ్యులు ఉల్లాసంగా వినోదించడానికి ఊపుతూ పాడేవని భిన్న నిర్వచనాలున్నాయి. జోకొట్టినా, లాలించినా ఊయల్లోవేసి ఊపినా వాటి పరమార్థం బిడ్డను నిద్రపుచ్చడమే కాబట్టి పై పాటలన్నీ బిడ్డను నిద్రపుచ్చడానికై తల్లిగానీ కుటుంబసభ్యులుగాని పాడేపాటలనడం అసమంజసంకాదు.

**తమిళంలో నిర్వచనాలు :** "తాయిన్ అన్బైయుమ్ చేయ్యైచుట్టి ఎళుమ్ కఱ్పనైయ్యైయుమ్ పాడలాగ వళ్ఞంగుమ్ పాట్టురువమ్ తాలాట్టాగుమ్"[17] వానమామలై (బిడ్డచుట్టూ ఏర్పడిన మాతృప్రేమలోని కల్పనల ప్రతిరూపమే లాలిపాట)

"ఇరువర్ కొళ్ళుమ్ కాదలైవిడ, ఉడన్ పిఱందవర్ కొళ్ళుమ్ వాంచైయైవిడ, నాడు ఇనమ్ మొళియిఱ్ పడియుమ్ పఱ్ఱుదలైవిడ, ఉట్ఱార్ ఉఱవినర్ కాట్టుమ్ అన్బినైవిడ, ఏన్ ఉళగళక్కుమ్ అరుళినైయుమ్‌విడ పిళ్ళైపాచమే ఆళమాన్దువలిమై మిక్కదు. ఉణర్చిమయమాన్దు. ఇత్తిగైయ తాయుమ్‌చేయుమ్ ఎన్ఱు ఉఱవుప్ పిణైప్పిలే పిఱంద ఇయఱ్కై కలైదాన్ తాలాట్టు"[18] తమిళణ్ణల్, (ఇద్దరేర్పరచుకొనే ప్రేమకన్నా, తోబుట్టువు లేర్పరచుకొనే అనుబంధంకన్నా, దేశం జాతి భాషా అనే అభిమానంకన్నా, బంధుమిత్రుల ఆత్మీయతకన్నా, ఎందుకు - ప్రపంచాన్నేలే దైవం దయకన్నా బిడ్డప్రేమలోతైంది, తిరుగులేనిది, ఆత్మీయమైంది. తల్లీ బిడ్డల ప్రేమబంధంలో అల్లుకొని పుట్టిన సహజకలే లాలిపాట)

"తాయ్మై ఉలగిఱ్కు వళ్ఞంగియ ముదల్ ఇలక్కియ పరిచుదాన్ తాలాట్టు"[19] తమిళణ్ణల్ (ప్రపంచానికి మాతృత్వం ఇచ్చిన తొలిసాహితీ బహుమానమే లాలిపాట)

"కుళందైగళైత్తూంగ వైప్పదఱ్కాగత్ తాయ్‌మార్‌గళ్ ఇనియకురలిల్ ఎళియమొళియిల్ అన్బు కనియక్కనియప్ పాడువదే తాలాట్టు ఎనప్పడుమ్"[20] చన్ముగ చుందరమ్. (బిడ్డలను నిద్రపుచ్చడానికి తల్లులు తియ్యటి గొంతుతో తేలిక పదాలతో ప్రేమరంగరించి పాడేవే లాలిపాటలు)

"తాయ్! ఆళమ్ కాణముడియాద ఓర్ అన్బు క్కడల్. అంద అన్బుక్ కడలిల్ విళైంద వలంబురిముత్తే తాలాట్టు"[21] అర్. అళగప్పన్ (లోతెరగని ప్రేమ సముద్రం అమ్మ. ఆసముద్రంలో లభించిన స్వాతిముత్యమే లాలిపాట)

"తాయుమ్ చేయుమ్ చేర్‌న్దనుబవిక్కుమ్ ఇనియ ఇన్నిచై తీయ్ తాఱ్‌పాడలే తాలాట్టాగుమ్"[22] కోదండరామన్. (తల్లిబిడ్డలు చేరి అనుభవించే తీయటి గానలహరే లాలిపాట)

"కలై యరువియిన్ తాయూట్ఱాగ విళంగుమ్ ఇత్తాలాట్టు ............"[23] తమిళణ్ణల్ (సాహితీ జలపాతంలో ఊరిన మాతృత్వపు ఊటలాలిపాట)

"కుళంద్దై 'కువా' ఎన్ఱు కురలోడు ఉలగైప్ పార్క్కుమ్పోదు 'ఆరారో' ఎన్ఱు తాలాట్టు ఇచైయుమ్ ఉడన్ పిఱక్కిఱదు"[24] తమిళ్తణ్ణల్ (బిడ్డ 'కువా' అనే శబ్దంతో ప్రపంచాన్ని చూసినపుడు, వెన్నంటి ఆరారో, అనే లాలిపాటల సంగీతమూ పుడుతుంది)

ఆంగ్లంలో : "Lullaby is any quiet song used to calm babies if it is usually sung in low tender voice[25] .

A soothing refrain, used to please or pacify infants"[26]

"A type of song sung by Mothers and nurses the word over to coax their babies to sleep, a cradle song. The simplest form merely a humming or a repetition of monotonous and soothing sounds often accompanied by a gentle rocking of the child in the arms, or in its bed or carrier, is almost too slight to be called a song and is heared even among people who otherwise show little musical development".[27]

లాలిస్తూపాడడంవల్ల లాలిపాట అనీ, జోకొడుతూపాడడం వల్ల జోలపాటఅనీ, ఊయలనూస్తూ పాడడంవల్ల ఊయలపాటఅనీ, దాదులుపాడతారని దాదిపాటఅనీ, బుజ్జగిస్తూపాడుతారు కాబట్టి బుజ్జగింపుపాటలనీ, ముద్దాడుతూపాడుతారని ముద్దుపాటలనే పేర్లు ఏర్పడినాయి. జోలపాడేటపుడు నోట్లోని నాలుకను మడచి 'ఉళుహుళు హుళు ఆయీ' అంటూ పాట ప్రారంభించడంలో నాలుక ఆడడం జరుగుతుంది. కాబట్టి తాళ్+ఆట్టు = తాళాట్టు (నాలుక ఆడడం) అనేపదం ఏర్పడింది. తమిళ సాహిత్యంలో తాళ్ అంటే ఊయలఅనీ మరో అర్థం. ఊయలనూపుతూ పాడేపాటఅనే భావంలోనూ తాళాట్టు అనేపదం ఏర్పడి ఉండవచ్చు. తమిళ లాలిపాటల్లో కొన్నింటి ఎత్తుగడ రారారో రారిరారో అని ఉండడంచేత వీటిని రారాట్టుఅనీ, ఆరారో ఆరీరరో అనే ఎత్తుగడ ఉండడంచేత ఆరాట్టుఅనీ, తూళిఅంటే చీరతో దూలానికేసే జోలె అనిఅర్థం. ఈపేరుతో "తూళిప్పాట్టు"అనీ తూళికేమరో పేరు 'యానై' అందువల్ల యానైపాట్టు అనీ, ఉంజల్ అంటే ఊయల ఈ అర్థంలో ఉంజల్పాట్టుఅనీ, తొట్టెను ఊస్తూ పాడడంవల్ల తొట్టిల్పాట్టుఅనీ, బిడ్డను ఓలలాడిస్తూ పాడేపాటలవడంవల్ల ఓరాట్టు అనే పేర్లతో తెలుగు తమిళ సమాజాల్లో వ్యవహారంలోఉన్నాయి.

కన్నడ భాషలో 'జోగుళ' అనీ, మలయాళంలో 'తారాట్టు'అనీ, హిందీలో 'లోరియా' అనీ, అస్సామీలో 'నిచుగానీ' అనీ ఆంగ్లంలో 'లల్లబీ' అనీ, Cradle Song అనీ వ్యవహరిస్తారు.

## 1.3 లాలిపాటలు లక్షణాలు

1. ఉయ్యాల పాటల్లో 'ఉయ్యాల' అనేపదం లాలిపాటల్లో 'లాలి' అనేపదం జోలపాటల్లో 'జోజో' అనేపదం ఆవృత్తి కావడం మొదటిలక్షణం
2. ఇవి చిన్నపిల్లలను నిద్రపుచ్చడానికి, సముదాయించడానికి పాడేపాటలు
3. వీటిలో సరళాక్షర సంపద, యతిప్రాసలపొందిక, లయగతి నిండి ఉంటుంది.
4. ఈ పాటలు బిడ్డ ఏడుపు ఆపి నిద్రించే కాలఅవధిని బట్టిచిన్నవిగానూ, పెద్దవిగానూ తరుగుతూ పెరుగుతూ ఉండటం మరో లక్షణం.

త : a) "ఆరారో ఆరిరరో / ఎన్ కణ్ణే ఉఱంగుఱంగు"

b) "ఆరారో ఆరిరరో / అన్నుమ్ ఇన్నుమ్ ఆరారో"

మొదటి పదం మాత్రమే అర్థరహిత ధ్వనితో ఉన్నవి.

తె : a) "లాలి శ్రీకృష్ణయ్య నీల మేఘవర్ణా
బాలగోపాల కృష్ణ చాలు నిదురపోవయ్యా"

b) "జోజో దశరధ కుమార రాజకుమారా
కౌసల్యా వరపుత్ర కరుణాకటాక్ష ..............."

త : a) "రారిక్కో రారిమెత్తై
రామరుక్కో పంజుమెత్తై"

b) "రారారో ఎన్నయ్యా
మళైకెల్లామ్ ఎంగిరుందాయ్?"

అర్థవంతమైన పదాలతో

తె : a) "దిన దినము పాపణ్ణి దీవించిపొండి
దేవ లోకము లోని దేవతల్లారా"

b) "శ్రీగౌరిదేవి మా చింతలు దీర్ప
అమ్మాయి రూపునా అవతారమెత్తె"

త : a) "వైగైయామ్ పొయ్‌గై యామ్
వడక్కే పొయ్యాఱుమ్"

b) "మెత్తై అచ్చైగిఱదో మెల్లియలార్ తాలాట్ట
గంజా ఇల్లై అడ - ఉన్‌దన్ కవరిమాన్ కొమ్‌బాడ"

లాలిపాటల్లోని ఎత్తుగడలను పరిశీలించినపుడు పాట ప్రారంభం పాడేవారి మనస్థితిని బట్టి మారుతూ ఉంటాయి. ఒకపాటకి ఒక ఎత్తుగడ ఉండాలన్న నియమంలేదు. ఎత్తుగడల్లో వచ్చే హాయి హాయి, చిచ్చో హాయీ అనే శబ్దంలో బిడ్డను నిద్రపుచ్చడానికి తల్లి హాయి అయిన వాతావరణాన్ని సమకూర్చినట్లు,[28] లాలిలాలి లాలీ అనడంలో తల్లి లాలన బిడ్డకు అందిస్తుందనీ ఉళు ఉళు ఉళు హాయీ అనడంలో ఈ ప్రపంచమే హుళక్కి నీవు శాంతంగా నిద్రించుమనీ,[29] జోజో అనడంలో ఒకరకమైన తూగు ఉండడంద్వారా తొందరగా బిడ్డ నిద్రకుపక్రమిస్తారని[30] ఎత్తుగడలకు అర్థాల్ని వివరించారు. అలాగే తమిళంలో ఆరారో రారిరరో అనే ఎత్తుగడకు పూర్వజన్మంలో నీవెవరోనేనెవరో ఎవరు ఎవరో తెలియని మనం ఈ జన్మలో తల్లి బిడ్డలైనాము అన్న భావం ఇమిడి ఉందని[31] చు. చణ్ముగసుందరం.

## 1.5 లాలిపాటల్లోని ముగింపు :

లాలిపాట పరమోద్దేశ్యం బిడ్డనిద్రపోవడమే. బిడ్డ నిద్రపోయినాడని లాలిపాటను ఆపవలసివచ్చినపుడు లాలిపాడుతున్న స్త్రీ బిడ్డకు ఆశీస్సులందిస్తూనో పాడినవారికి శుభం కోరుతూనో ముగిస్తారు.

బిడ్డ తనను రక్షించడానికి వచ్చినట్లు

"దేవకి వసుదేవుల సుతుడవై జన్మించినావు
ధరలోన దాసురాలిమొరవిని రక్షించరారా!"

బిడ్డ సేవలో ధన్యత నొందినట్లు

"కరుణా కటాక్షుడమ్మ యీబిడ్డ కరిరాజవరదుడమ్మా
పురుషోత్తముండీతని పాదములు పూజించి సేవింతుమమ్మా"

తానుపాడిన కథాంశానికి వూకొడుతూనిద్రించినట్లు

"లాలనుచు యశోదకథ చెప్పగానూ
బాలకృష్ణుడు వూ అనుచునిదురించసాగె"

నిద్రిస్తున్న బిడ్డలకు దేవుడు తోడుంటాడని

"నాగేంద్రుడున్నాడు ననుగన్న తండ్రీ
కంటికి రెప్పవలె నిను కాపాడగలడు"

దేవతలు మంచంకింద ఉండి కాపాడతారని ముగించేపాట

"కట్టిలుక్కు కీళ్లే కాత్తి రుప్పాల్ మీనాళుమ్
తొట్టిలుక్కు కీళ్లే తుణ్ణైయిరుప్పార్ చొక్కలింగం"

దేముడు బిడ్డకు దీర్ఘాయువునిస్తాడని

"దేవేశుడా విధాతనీకు
దీర్ఘాయువొసగు గాక"

తమిళభాషా పండితుడా నిద్రపోఅనడం

"తనదాయ్ విళైయాడుమ్ తమిళ్పున్తక్కిళియో
పాదువాయ్ విలైయాడుమ్ పుళ్లిమాన్ నిత్తిరైపో"

ముగ్గు పెట్టిన వాకిటికి లాలించమని ముత్యాలమ్మ బిడ్డనిచ్చినట్లు

"ముత్తిడుత్తు తూళుపణ్ణి ముత్తాలమ్మన్ వాచలెంగుమ్ కోలమిట్టు
కోలమిట్ట వాచలుక్కు కుళ్లందైయిట్టార్ తాలాట్ట"

ముగ్గు తుడపనొచ్చినట్లు ముగింపు

"ముత్తిడిచ్చు మావుతెల్లి ఎన్నపయా ముత్తమెంగుమ్ కోలమిట్టుఎన్
కోలత్తై అళిక్క వంద ఎన్ కుంచరమే కణ్వళరాయ్"

నిద్రపోని బిడ్డను నిద్రపొమ్మని ముగించేవి.

- "ఇక నిద్రపోరా నా చిట్టి తండ్రీ
  వేళాయెరా సభకు నేనేగవలెను"
  "ఎదురు చూపులుమాని నిదురపోరాబాబు
  ఇంటిలోని పనులన్ని అలాగె వున్నాయి"

తమ్ముడు తోడుకావాలని ఏడుస్తున్నట్లుగా ముగింపు

"తంబిదున్నై వేణుమెన్ను అవణా అళుగిన్ఱాన్
ఆత్తాల్ మడితేడి"

కొట్టలేదు ఆకలేసిఏడుస్తున్నా పాలివ్వమని కోరినట్లు ముగింపు

"అరుమ్ అడిక్కవిల్లై ఐవిరలుమ్ తీండవిల్లై
పచిత్తు అళుదేన్నమ్మ పాల్ ఎన్నక్కుత్తర వేండుమ్"

తాతల కులం పేరు చెప్పడానికి పాలుతాగి నిద్రపొమ్మని బతిమాలుతూ

"చంగుప్పాల్ కుడిత్తిడువాయ్ ఎన్కణ్ణే ఉంగల్ కులమ్‌పేర్‌చొల్ల
పాల్‌కుడిత్తుకణ్ వళరాయ్ ఎన్కణ్ణే పాట్టన్ కులమ్‌పేర్‌చొల్ల"

రాజవంశంలో పుట్టిన రత్నమా నిద్రపో అనే ముగింపు

"వాచలిలేవన్ని మరమ్ వమ్ముచమో రాచకులం
రాజకులం పెత్తెడుత్త రత్తినమే కణ్ తూంగు"

లాలిపాట పాడిన వారికి, విన్న వారికి ఆశీస్సులు

"శ్రీరామ తొట్టె యిపుడు ఎవరైన పాడిన గానీ విన్నగానీ
సకల సంపదలు కలిగి సౌభాగ్యపదవితో తమరుందురు"
"యా లాలిపాడగా విన్నగానీ పాలసంద్రపు బాలుడూ
శుభములను తప్పక తాయిచ్చును"

## 1.6 శిష్ట సాహిత్యంలో లాలిపాటలు

శిష్ట సాహిత్యంలోను లాలిపాటలు అక్కడక్కడ కన్పిస్తాయి. లాలిపాటలు ఒక ప్రత్యేక విభాగంగా కాకుండా సందర్భోచితంగా లాలిపాటలు చోటుచేసుకొని ఉన్నాయి.

సాహిత్యంలో తొలి లాలిపాట పోతన భాగవతంలో కన్పిస్తుంది. యశోదకు మగబిడ్డ కలిగాడని గోపికలు చూడటానికి వచ్చి కానుకలిచ్చి లాలిపాట పాడినట్లుంది.

"జోజో కమల దళేక్షణ
జోజో మృగరాజు మధ్య జోజోకృష్ణా
జోజో పల్లవ కర పద
జోజో పూర్ణేందు వదన జోజో యనుచున్"[32]

"లోకముననిదుర బోవను జోకొట్టుచు
నిదురవోని సుభగుడు రమణుల్
జోకొట్టిపాడ నిదురంగైకొను క్రియ
నూర కుండెఁగనుదెఱవకయున్"[33]

సారంగధర చరిత్రములో
"లాలిఁగట్టి గంధోప లాలితాళి
లాలి సుమచంద్ర కాంతోపలాలిసౌధ
లాలితస్థలి హరుని యిల్లాలిఁబాడి
మేలి జవరాలిగములు రాచూలి కపుడు"[34]

పాంచాలీ పరిణయంలో
"జోలల్పాడియాడింతురా లావణ్యంబు నిధుల్వధూమణుల
తొట్లంబెట్టి రాజాత్మజన్"[35]

పసుపు లేటి రంగాజమ్మ విరచిత యక్షగాన నాటకమైన మన్నారుదాసవిలాసంలో
"జోజో జోబాణాసురారి జోజోజో బాణారివైరి
జోజోజో వేణుగానానుకారి జోజోజో పద్మావిహారి
జోజోజో గోపికాజార జోజోజో నవనీతచోర
జోజోజోజగదాధార జోజోజో నందకుమార........."[36]

యడ్లరామదాసు చరిత్రలో
"జోరవికుల శుభాంగ జోసన్నుతాంగ
రారా కరుణాపాంగ రమ్యాంతరంగా జోజో
శ్రీవెలయ పాలవారధి పవ్వళింపా
దేవబృందములెల్ల దివి సన్నుతింపా
భావమెంచిన వారి భక్తి పాలింపా
దైవ రాయ మాకు తరమెవర్ణింప" ||జోజో||[37]

గోగులపాటి కూర్మనాధకవి కూర్చిన మృత్యుంజయ విలాసమనే యక్షగానంలో

"ఆరూఢి పాన్పెక్కి మునలి పురుషు
లుయ్యాలలో బొమ్మనుంచి వసంత
మొయ్యన జిలికించి మువిదలవ్వేళ
జోజో కుమార జోజో చిన్నియన్న
జోజో నమ్ముంగన్న చొక్కపు తండ్రి....."[38]

త్యాగరాజు రచితమైన ప్రహ్లాదవిజయయనే యక్షగానంలో

"లాలి కరుణాపాంగ లాలి భవభంగా
లాలిశయనభుజంగ లాలిసత్సంగ లాలీ
నీల నీరద గాత్ర నిరుపమ చరిత్ర
పాలలోచన మిత్ర పాపల విత్ర లాలీ"...........[39]

పదసాహిత్యంలో అన్నమయ్య, సారంగపాణి, త్యాగరాజు రచించిన లాలిపాటలు జానపద బాణిలో రూపొంది ప్రజాదరణ పొందాయి.

అన్నమయ్య :

"ఉయ్యాలా బాలు నూచెదరుకడు
నొయ్యనొయ్యనుచు
బాలయవ్వనలు పసిఁడి వుయ్యా
బాలుని వద్ద బాడేరు
లాలి లాలి లాలి లాలెమ్మమెల్ల
లాలి లాలి లాలి లాలనుచు "ఉయ్యాలా"[40]

"జోఅచ్యుతానంద జోజో ముకుంద
రావెపరమానంద రామగోవింద
నందునింటను జేరి నయము మీఱంగ
చంద్రవదనలు నీకు సేవ సేయంగ
మందముగ వారింఢ్ల నాడు చుండగ
మందలకు దొంగ మాముద్దురంగ" ||జోఅచ్యుతానంద||[41]

"డోలాయాం చల డోలాయాం హరె డోలాయాం
మీన కూర్మ వరాహ మృగపతి మవతారా
దానవారే గుణ శౌరీ ధరణీధర మరుజనకా"[42]

సారంగపాణి :

"లాలెనుచుపూచేరు లలనలింపునను
శ్రీల చెన్నలరునుయ్యాల పొన్నునను
గోల రుక్మిణిదేవి కోరిసొంపునను
బాళితోవచ్చె నీపై తలంపుననూ" ||లాలి||[43]

త్యాగయ్య :

"లాలీ లాలీ యని యూచేర -వన
మాలి మాలీ యని యూచేరా ||లాలీ||
రామ రామయని పాడేర - రిపు
భీమ భీమా యని పాడేర ||లాలీ||
దేవ దేవాయని పిలిచేరా - మా
దేవ దేవాయని పిలిచేరా ||లాలీ||
రాజరాజాయని బిలిచేరా - త్యాగ
రాజరాజాయని తలచేరా ........||లాలీ||"[44]

ఆధునిక యుగంలో గేయ సాహిత్య రచయితలు కొందరు లాలిపాటల్ని కూర్చారు. అవిసంప్రదాయసిద్ధ లాలిపాటలకు అనుకరణ గేయాలనవచ్చు. ఎత్తుగడలో సంప్రదాయాన్ని, భావంలో నూతనత్వాన్ని జోడించారు. తెలుగులో ఆధునిక కవులు రచించిన లాలిపాటలు అతి తక్కువే. అంతగా ప్రచారం లేదు.

బాలగంగాధర తిలక్ రచించిన

"నిదురించు చిట్టినాతండ్రీ నిదురించు బంగారు తండ్రీ
నీకు నాకన్నీరు నిత్య దీవన శాంతి
నీకునా ప్రాణమే నీరాజనపు శాంతి ||నిదు||

నిరుపేద నీతల్లి నిరుపేదనీతండ్రీ
దోసిడైనా లేదు ఉసురు నిలిపేగంజి
నిన్నిచ్చె నీకడుపుచిచ్చుకో నాకిచ్చి నాకడుపు కోతకో"[45]

గబ్బె కమలమ్మ బిడ్డకు తెలుగుదనాన్ని ఆపాదిస్తు పాడిన పాట

"లాలిలాలీబాల లాలిగోపాలా
లాలి భరతాన్వయా - లంకారబాలా
వెన్నమీగడజున్ను అన్ని తిని పెరిగి
తిన్నగా మన తెనుగు తేనె చవి కొనుము ||లాలి||"[46]

తమిళ శిష్టసాహిత్యంలో ప్రాచీన కాలంనుండి లాలిపాటలు ప్రాశస్త్యం వహించిఉన్నాయి.

తమిళ కావ్యసాహిత్యంలో పెరియాళ్వారు కవి మొదటగా లాలిపాట రచించినాడు. బాలకృష్ణుని లీలలను యశోదలాలిపాటగా పాడినట్లుగా రచించారు. ఇతన్ని అనుసరిస్తూ కులశేఖర ఆళ్వారు 'రామచరిత' మనే 'పత్తుప్పాడల్'లో లాలిపాట రచించినారు. 15 శ॥ నుండి తమిళంలో లాలిపాటలు బాలసాహిత్యంలో ప్రత్యేక ప్రబంధాలుగా రూపుదిద్దుకున్నాయి. ఈ కాలంలో 30 కిపైగా లాలిపాటలు ఉన్నాయి. వీటిలో గీతాసారమనే లాలిపాట ప్రసిద్ధి వహించినది. చీర్‌కాళిచిట్‌అంబల్‌అడిగళార్ మొదలుకొని ఉ.వె స్వామి నాథన్ వరకు పాడిన లాలిపాటలు ఈ కోవకు చెందినవే. ఇవన్నీ పందొమ్మిదో శతాబ్దాంతంమొదలుకొని నేటివరకూ ఆధునిక భావ దృష్టితో రాసిన లాలిపాటలు వీరిలో కవిమణి నామక్కల్ కవిఞర్. భారతిదాసన్, కణ్ణదాసన్, వాణీదాసన్ మొదలైన వారు ప్రముఖులు. వైష్ణవ క్షేత్రాలలో విష్ణువుమీదా, దేవేరిమీదా పాడిన లాలిపాటలు 19వ శతాబ్దాంతంలో అనేకం. వీటిలో రాజగోపాల పెరుమాల్ లాలిపాట, తిరుమామగళ్ నాచ్చియార్ లాలిపాట ప్రసిద్ధి పొందినవి.

లాలిపాటలు ప్రత్యేకంగానే కాకుండా విల్లుపాటలనబడే జానపద ప్రదర్శన గేయాల్లోనూ, చరిత్ర కథల్లోనూ, మత సంబంధ కాలక్షేపకథల్లోనూ చోటు చేసుకొని ఉన్నాయి. చిరుతొండడి విల్లుపాటలోనూ, గాంధీచరిత్రమనే చారిత్రక గేయంలోనూ లాలిపాటలున్నాయి. తమిళ సాహిత్యంలో ప్రాచీన కాలంనుండీ అధునిక యుగంవరకూ లాలిపాటలు మౌఖిక సాహిత్యంగానే కాకుండా లిఖిత సాహిత్యంగా కూడా ప్రాచుర్యంవహించి ఒక ప్రత్యేక శాఖగా ఉన్నాయి.

తమిళకావ్య సాహిత్యంలో లాలిపాటల్ని అనేక మంది కవులు కూర్చి ఉన్నారు. లాలిపాటబాణిలో పూర్తిస్థాయి లాలిపాటను తమిళంలో పెరియాళ్వార్ అనే కవి బాలకృష్ణుని లీలల్ని లాలిపాటగా కూర్చి ఉన్నారు.

"మాణిక్కం గట్టి వయిరమ్ ఇడైకట్టి
అణిప్ పొన్నాణ్ చెయ్‌ద వణ్ణచ్ చిఱుతొట్టిల్
పేణి ఉనక్కు ప్పిరమన్ విడుతన్‌దాన్
మాణిక్కుఱళనే తాలేలో
వైయమ్ అళన్ దానే తాలేలో"[47]

ఆతర్వాత ఇదే బాణీలో శ్రీరాముని బాల్యదశను కులశేఖర ఆళ్వారనే మరో కవి లాలిపాటగా చిత్రించినారు.

"మన్ను పుగళ్ కౌచలై తన్ మణివయిఱు వాయ్‌త్తవనే
తెన్నిలంగైచ్ కోన్ ముడిగళ్ చిందువిత్తాయ్ చెయ్‌పొన్ చేర్
కన్నినన్ - మామదిల్ పుడైచూళ్ గణపురత్‌త్తిన్ కరుమణియే
ఎన్నుడైయ ఇన్నముదే ఇరాగవనే తాలేలో ..........."[48]

తర్వాత కాలంలో తమిళంలో 30కి పైనే లాలిపాటలున్నాయి. ఇవి 15 శ॥ నుండి సాహిత్యంలో ఎడనెడ కన్పిస్తున్నాయి. జ్ఞాన సంబంధ దేసికర్ రచించిన

"పాలూట్టుమ్ పొన్ ముడిమేల్ పాంబాట్టల్ పోల్ చిఱియేన్
తాలాట్టుమ్ తన్ చెవియిల్ చాత్తుమ్ తయాపరనో"[49]

లాలపోసి కాటుకదిద్ది తలదువ్వి సింగారించినట్లు తిరుమామగళ్ నాచ్చియార్ పాటలో వర్ణన

"నీరాట్టి మైయెళ్దుది నెఱ్ఱియిన్ మేల్ కాప్పణిందు
తారాట్టుమ్ కోట్టిక్ నగర్పైంగిళియే తాలేలో
ఎంబిరాన్ కోట్టిక్ కిఱైవన్నార్ దేవి తన్మేల్
అన్ బినార్ తమ్మై ఆరడిత్తార్ ఆరారో ........."[50]

19వ శ॥ నుండి ఆధునిక భావాల్ని పిల్లలకు నూరిపోస్తూ అల్లిన లాలిపాటలున్నాయి.

నామక్కల్ కవి బిడ్డ పేరేదో ఊరేదో తల్లిదండ్రులెవరో తెలియని అనాధకై లాలిపాట పాడుతున్నతీరు

"ఆరారో ఆరిరరో అమ్మానీ కణ్ణుఱంగు
పేరేదో ఊరెదువో పెట్ఱవర్గళ్యార్ ఎవరో"[51]

మనదేశసౌభాగ్యాన్ని చెదరగొట్టేనాలుగు రకాలజాతుల్ని బంతాడుకొనేలా చేసే వీరుడానిద్రపో అని భవిష్యద్వర్తనాన్ని సూచిస్తూ లాలిపాడుతున్నాడు ముడియరచన్ అనే కవి.

"నమ్నాట్టైచ్ చీరళిక్కుమ్ నాలువగైచ్ చాదిగళ్
వెంగాట్ట చ్చెయ్ద విఱలోనే కణ్వళరాయ్"[52]

తనను తమిళుడని చెప్పుకోడానికి సిగ్గుపడుతున్న బుద్ధిలేని తమిళుడికి పుట్టినందుకా నీవు ఏడుస్తున్నావు అని సముదాయిస్తున్న తమిళణ్ణల్ లాలిపాట

"తన్నైత్ తమిళనెన్ను తాన్ చొల్ల క్కూచు గిన్ఱ
పిన్నఱివుత్ తమిళ రిడైప్ పిఱందదఱ్కో నీఅళుదాయ్"[53]

కామరాజ్ నాయకుడిని బిడ్డగా చేసి కణ్ణదాసన్ అనే కవి పాడిన లాలి

"తంగమే! తణ్పొదిగైచ్ చారలే తణ్ణిలవే
చింగమ్ ఎన్ఱళైత్తుచ్ చీరాట్టుమ్ తాయ్తవిరచ్
చొందమెన్ను ఏదుమిల్లై తుణైయిరుక్క మంగై యిల్లై"[54]

తల్లీ బిడ్డల అవ్యాజానురాగంలో నిగ్గుదేరి అనాదిగా లాలిపాటలు వ్యాప్తిలోఉన్నాయి. శిష్టసాహిత్యంలోని ఏశాఖకు తీసిపోని విధంగా అంశాలున్నాయి. పండితుల రచనలకు ధీటుగా జానపదస్త్రీల కర్తృత్వంలో మౌఖిక ప్రచారంలో వేనవేల లాలిపాటలున్నాయి. బాలల్నిమైమరపిస్తున్నాయి. మంత్రముగ్ధుల్ని చేస్తున్నాయి. జానపద సాహిత్యంలో ఇతర విభాగాల్లాగానే సమాజస్థితిగతులకు, సంస్కృతికి అద్దంపడుతున్నాయి.

కుటుంబంలోని వ్యక్తుల సంబంధబాంధవ్యాలు ఆప్యాయతానురాగాలను లాలిపాటలు ప్రదర్శించేతీరు తర్వాతి అధ్యాయంలో పరిశీలించడమైంది.

సూచికలు


1. తులనాత్మక పరిశోధనలు : భీమ్‌సేన్ నిర్మల్, తెలుగులో పరిశోధన - పుట. 316
2. దక్షిణాత్యసాహిత్య సమీక్ష : జి. నాగయ్య, పుట.II
3. తులనాత్మక అధ్యయనం : ఎడ్ల బాలకృష్ణారెడ్డి - పుట. 9
4. తులనాత్మక పరిశోధనలు : భీమ్‌సేన్‌నిర్మల్, తెలుగులో పరిశోధన - పుట. 317
5. లాలిపాటలు- మేలుకొలుపులు : కృష్ణశ్రీ - భారతి 1953 -పుట. 199
6. పైదే పుట. 20
7. మిన్నేరు : నేదునూరిగంగాధరం -పుట. 75
8. తెలుగు సాహిత్యంలో స్త్రీలపాటలు : ఇల్లిందల సరస్వతీదేవి, కిన్నెర జూన్ 1952 - పుట. 254
9. తెలుగు జానపదగేయసాహిత్యం : బిరుదురాజు రామరాజు - పుట. 444
10. స్త్రీలపాటలు అనంతపురం మండలము : జి.యస్ మోహన్ - పుట. 28
11. పైదే - పుట. 28
12. పైదే - పుట. 29
13. జానపదగేయాలు : ఎస్. గంగప్ప - పుట. 129
14. తెలుగుజానపదగేయసాహిత్యం : బి. రామరాజు - పుట. 472
15. లాలి-తాళి : వింజమూరి సీతాదేవి - పుట. I
16. చింతాదీక్షితులుగారి ప్రజావాఙ్మయం ప్రవేశిక : చలం - పుట. 4
17. తమిళ్గర్ నాట్టుప్పాడల్‌గళ్ : వా. వానమామలై - పుట. 79
18. తాలాట్టు తొగుప్పునూల్: తమిళ్గణ్ణల్ పుట. 15 - 16
19. కాదల్‌వాళ్వు : తమిళ్గణ్ణల్ పుట. 10
20. తమిళ్గిల్ నాట్టుప్పుఅప్పాడల్‌గళ్ : చన్ముగ చుందరమ్ - పుట. 51
21. తాలాట్టుక్కల్ ఐనూఱు : ఆర్. అళగప్పన్ - పుట. I
22. వడార్కాడు మావట్ట నాట్టుప్పుఅపాడల్‌గళ్ : ఎమ్. కోదండరామన్ -పుట. 44
23. తాలాట్టుతొగుప్పునూల్ : తమిళ్గణ్ణల్ - పుట. 15
24. పైదే - పుట. I
25. The world Book Encyclopedia P. 447
26. Oxford English Dictionary
27. Standard dictionary of Folk Mythology and legend : Theresa & C Brakely P. 653
28. సీతారామమ్మ, కర్లపూడి గ్రామం, కోట మండలం, నెల్లూరుజిల్లా
29. సుశీలమ్మ, పాపారెడ్డికండ్రిగ, రామచంద్రాపురం మండలం, చిత్తూరుజిల్లా
30. సౌభాగ్యమ్మ, D-30/8 Adyar avenue, I.I.T, మద్రాసు

31. తాలాట్టుప్పాడల్‌గళ్: చణ్‌ముగ చుందరమ్ -పుట. 25
32. శ్రీమదాంధ్ర మహాభాగవతము : దశమస్కందం -పద్యం- 190
33. పైదే - పద్యం 193
34. సారంగధర చరిత్రము మొదటి ఆశ్వాసము
35. పాంచాలీ పరిణయము ఐదవ ఆశ్వాసము
36. మన్నారుదాస విలాసం
37. యడ్ల రామదాసు చరిత్ర
38. మృత్యుంజయవిలాసం
39. ప్రహ్లాదవిజయం
40. అన్నమయ్య కీర్తనలు, ఆధ్యాత్మ - సంపుటి 3 - 314
41. అన్నమయ్య చరిత్ర పీఠిక - పుట. 61
42. అన్నమయ్య కీర్తనలు, ఆధ్యాత్మక - సంపుటి 7 - 140
43. సారంగపాణి కీర్తనలు - 199వ కీర్తన
44. త్యాగయ్య కృతులు -పుట. 13
45. తెలుగు బాలగేయ సాహిత్యం: యం.దేవకి - పుట. 85
46. పైదే
47. తాలాట్టుప్పాడల్‌గళ్ : చణ్‌ముగచుందరమ్ - పుట. 13
48. పైదే పుట. 14
49. తాలాట్టు తొగుప్పునూల్ : తమిళణ్ణల్ - పుట. 24
50. పైదే -పుట. 24
51. తాలాట్టుప్పాడల్‌గళ్ : చణ్‌ముగచుందరమ్ - పుట. 13
52. తాలాట్టు తొగుప్పునూల్ : తమిళణ్ణల్ -పుట.
53. పైదే
54. పైదే

☆☆☆

# అధ్యాయం - 2

# లాలిపాటలు - ఇతివృత్తం

జానపదుల నోటంట వెలువడిన ప్రతి గేయానికి ఇతివృత్తం ఉంటుంది. పౌరాణికం, చారిత్రకం, సాంఘిక అంశాలతో ఇతివృత్తం ప్రధానంగా ఉంటుంది. లాలిపాటల్లోని ఇతివృత్తం కూడా పై అంశాల సమ్మిశ్రితమే.

## 2.1 పౌరాణికం

పౌరాణిక ఇతివృత్తంతో గల లాలిపాటలు

**దశావతారాలు :** దశావతారాల ఇతివృత్తంతో గల తెలుగు లాలిపాటలు. శ్రీ మహావిష్ణువుగా తమ బిడ్డను ఎంచి దశావతారాలెత్తిన ఘన కీర్తి గలవాడుగా కీర్తిస్తూ లాలిస్తుంది.

పాలవారధిచేరి పవ్వళించితివి / భుజగ శయనుండవై భూమినేలితివి,....

కాళీయ ఫణి ఫణాగ్రముల ద్రొక్కితివి / కంసుణ్ణి సంహరించుటకు పుట్టితివి,.....

రఘువంశమునను రాముండవై పుట్టి / రామలక్ష్మినిబ్రోచుననుచు బల్కితివి

దశరథమహారాజు తండ్రిగా బడసితివి / దశదిశలు వెలుగంగ తేజరిల్లితివి

**రామాయణం :** రామాయణ సంబంధ ఇతివృత్తంతో గల లాలి పాటలు.

**శ్రీరామ జననం :** ఈ పాటల్లో ప్రధానంగా పుత్రకామేష్టియాగం చేసి దశరథుడు సంతానం పొందిన తీరు, శ్రీరాముని ఉయ్యాల వేడుక, నామకరణం, ఇతివృత్తంగా ఉన్నాయి. మచ్చుకొక పాటలోని చరణాలు.

"పుత్రకామేష్టివేల్వ ఆ రాజు పుత్రులను కోరగానూ

పాత్రతో పరమాన్నమూ తెచ్చి ఆ పరమపురుషున కిచ్చిరీ,....

కుశలముగ ముగ్గురికి సుఖముగా సుతులు నలుగురు కలిగిరీ"

"రామలక్ష్మణులనుచునూ ఆ మీద నామకరణము రాయగా

భరత శత్రుఘ్నులనుచు ఆ మీద నామకరణము రాయగా".....

"పెద్దముత్తైదువను ప్రేమతో పిలిచి / పాపడ్ని పదిలముగా చేతులకు యిచ్చి

అమరొంద చైత్ర శుద్ధపునర్వసు నక్షత్రమున / దొడ్డ లగ్నమనుచు తొట్టెలోనునిచి"

పసివయసులో ఎత్తుమరగడం, గుక్కపట్టిఏడవడం, నిద్రపోకుండా చిడిపెట్టడం సహజం శ్రీరాముని బాల్యాన్ని తెల్పే అంశాల -

"జోల పాడి జోకొడితే అలకించేవు / చాలించి ఊరకుంటే సొజ్ఞ చేసేవు,.....

ఎంతో ఎత్తు మరిగినావు ఏమిసేతురా / బుంగ పట్టుకొని పెద్దబూచివచ్చేను....."

"రత్నమ్మువలె అర్కవంశమున బుట్టి / జామాయే పోరేల చాలించవయ్యా

ఎత్తుకున్నా నిలువడేమి సేయుదునే / చంకబెట్టుకుంటే జారిబోయేను

పాలుగుడవడేయన్నా పట్టేడు యేడుపు / ఉయ్యాల గట్టయిన ఊచి పాడండి"

శ్రీరాముడు బెదరినాడు నిదుర బోడమ్మ అనే ఎత్తుగడతో ప్రారంభమై బెదిరిన బిడ్డ నిద్రపోవడానికి చేసే దిష్టి నివారణ చర్యలన్నీ ఏకరవు పెట్టిన పాటలు.

"నిదురబోడమ్మ మారాముడు సీరాముడు బెదరినాడమ్మా
నిదురబోడమ్మ వాడలిగే కారణమేమో
నిదుర బుచ్చుదమన్న బెదరి బెదరిచూచు"

"వీధి వీధులదిరగి సాధుల పిలిపించి
సాధులపిలిపించి రక్షరేకు కట్టిన గాని నిదురబోడమ్మా
భూములెంబడి తిరిగి భూతవైద్యునిపిలిచి
రాగిరక్షరేకు చేతకట్టిన గాని నిదురబోడమ్మా"

రామ ప్రశస్తి : తాటకి, మారీచుని సంహరించిన వాడుగా, శివుని విల్లు విరిచిన శ్రీరాముని ఘనతను తెల్పే పాట ఇది.

"లాలి శ్రీ భద్రాచలేశ జయలాలి లాలి శ్రీనిజ భక్తవాస జయలాలి,....
వర చద్రగిరి వరద రామదాసునకూ వరములొసగుటకై వేంచేసినావా
లాలి గరుడ తురంగా లాలి భవభంగా లాలిసీతాంగా లాలి వేదాంగా
లాలి సుందరవదన లాలి శశివదనా లాలి విక్రమ కదనా లాలి మణిసదనా"

"కమలాప్త కులచంద్ర కౌసల్యరామా / ముని వెంట నేగిన ముద్దులరామా
తాటకాంతక రామ దశరధరామా / ఘోరమారీచుని బోరిగొన్నరామా
శివు నిల్లు విరిచిన శ్రీరామరామ / సీత కళత్రమో శృంగారరామ"
రామాయణ ఇతివృత్తం సంబంధంగా తమిళ లాలిపాటలు సేకరణలో చోటు చేసుకోలేదు.

సీతాదేవి జననం, సీతను ఉయ్యాలలూపడం, సీత ప్రశస్తిని తెలిపే ఇత్తవృత్తం గల పాటలు.
"లాలి బంగరు బొమ్మ లాలి మాయమ్మ / లాలి ముద్దుల గుమ్మా లాలి సీతమ్మా
చెలువుగా మిథిలా పురంబు చేపట్టి / చెలగుచును జనకునకు సుతగానుబుట్టి
సీత యను పేరుతో ప్రఖ్యాతి పట్టి.........."

"అసమాన తొట్టెలో కుసుమ పానుపున / చెలియ నిద్రించవే చెల్లెళ్లతోను"

జానపదులకు జానకమ్మ తమయింటి ఆడపడచు పసిప్రాయంలోని తమయింటి పసిబిడ్డను సీతగా భావించి నిద్రపోవడానికి గాలినివ్వమని, చందమామనీ, అలగకుండా అందంగా నాట్యం చేయడానికి కోవెలలను పాట పాడమనీ, కాపాడమని చుక్కలనీ కోరుతుందీ పాటలో

"పొందుగా విందుగా చందమామ చూడుమోయి / ముందుగాను మాసీత కందమిమ్ము......
చక్కగా గాచుడీ చుక్కలారా రేయియెల్ల / జట్టుగట్టు మీతోను మా జానకమ్మ"

సీతాదేవి కారణజన్మురాలనే ఇతివృత్తంతో గల పాట

"తామర కమలాన దర్భమునబుట్టి / దశకంఠునణగింతునను దీక్ష బట్టి,.....

కాచరే జానకిని కందకుండాను / వనములకు ఏగవలె వనిత పతితోను"

తమిళ లాలిపాటల్లో సీతాదేవి ఇతివృత్తంతో సీతాపహరణం పాటలున్నాయి.

మాయలేడికోసం సీతకోరిక, రాముడు లేడిని పట్టుకోడానికి చేసే ప్రయత్నం, రావణాసురుడిరాక, సీతాపహరణం ఈ పాటలోని కథాఘట్టం.

"మాన్రైఓడుగిఅదు మళ్లైయో పొళ్గిఅదు / మానల్ల మానల్ల ఎన్‌కణ్ణే మాయమాయ్ ఓడుదంగే

చీదైయై చిత్తైయెడుక్క ఎన్ కణ్ణే / తిరుడన్రాయ్ ఓడుదంగే

మణ్ణోడవేర్ పిడుంగి ఎన్కణ్ణే / మంగైయై చిత్తైయెడుత్తార్

తుణియె కిళుతు పోటు ఎన్కణే / తూంగినాళామ్ సీదైయవళ్"

మరోపాటలో, సీతాపహరణం, హనుమంతుడి రాయబారం, సీతాదేవిని చెరవిడిపించిన తీరు ఉంది.

"తాయార్‌చోల్ పడిక్కు కణ్ణే రామర్‌వళ్లినడందార్

పరణగచాలైకట్టి - చువామి బగవాన్రుమ్ పళ్ళికొండార్

కూచామె చీదయరై కొండువందాన్ తెన్నిలంగై

అనుమానై తూదనిప్పి చిరగై కొడుత్తురామర్

సీదైచిత్తై మీట్టారామ్"

రాముడు పుట్టింది మొదలు రావణుని సంహరించి సీత చెరవిడిపించి అయోధ్య కొచ్చి రాజ్యమేలిన అంశం వరకు గల కథాంశంతో గల లాలిపాటను శ్రీకృష్ణునికి యశోద పోరు ఆపమని పాడినట్లు కథాంతంలో సూచన.

"ఎంతవూచిన నిద్రపోవేమి / కథచెప్పుదును నేను 'వూ' అనుచు వినరా....

సూర్యవంశమున దశరధ మహారాజు / అనుచూనొక్కడు రాజ్యమేలుచుండె,....

తండ్రిసత్యము నడుప సీతతో కూడా / రామచంద్రులు కానలకు చనుదెంచెను,....

భరతుడు వేడ పాదు కలిచ్చి పంపి / అత్రి అనుసుయలకునుమ్రొక్కి చనుదెంచెను.,....

రావణుడు సన్యాసి వేషమునవచ్చి / సీతనెత్తుక చనుదెంచెననగా,....

పదకొండువేలేండ్లు రాజ్యమేలితివి / దశముఖుని కొట్టి రాజ్యమేలితివి,....

లాలనుచు యశోద కథచెప్పగానూ / బాలకృష్ణుడు 'వూ'అనుచూ వినుచుండె"

ఉత్తర రామాయణ కథా ఇతివృత్తంతో కుశలవుల జననం మీద సేకరణలో వచ్చినపాటల్లో సీతాదేవి కుశలవులను ఉయ్యాల్లోవేసి తన బిడ్డలను చూడడానికి వచ్చే పుట్టినింటి మెట్టినింటి బంధువులు వాళ్ళు తీసుకువచ్చే కానుకలు వరుస పెట్టింది ఈ పాటల్లో.

"నార చీరతోను ఉయ్యాల వేసి / జానకి తనయులకు జోలల్లుపాడి
ఏడవకు కుశకుమారా రామకుమారా / ఏడిస్తే నిన్నెవ్వరెత్తు కుంటారు
ఉంగరమ్ములు గొనుచు ఉయ్యాల గొనుచు / ఉర్మిళా పినతల్లి వచ్చెనేడవకు......
అడవికి మీ తండ్రి నను విడువనంపె / మనకెవ్వరున్నారు మముగన్న తండ్రీ
పైనున్న పక్షులూ బంధువులవి కొడుకా / అవి మన బంధువులు మముగన్నా తండ్రీ"

"శ్రీహరి ఋషిపల్లె సోమ వీధులనూ / ఊరికి ఉయ్యాల లమ్మవచ్చినవీ
కొమరాకొడుకుల తల్లీ కొనరేఉయ్యాలా / చేతితో చేరాడు ముత్యాలుబోసి
కొన్నాదె సీతమ్మ బంగారు తొట్టి........................................................
పుట్ట గొడుగుల నీడ పల్లాకి ఎక్కి / పట్ట బద్రుడు మీ తండ్రి వచ్చేనేడవకు
మనమంతగూడుకు అందలాలెయెక్కి / అయోధ్యకు వెళదాము అయ్యా ఏడవకూ
బంగారు మేడల్లో రత్నాల తొట్టెలలో / మిమ్ము పడుకో బెట్టి జోలపాడెదను"

పౌరాణిక ఇతివృత్తం గల పాటల్లో శ్రీకృష్ణాంశ గల లాలిపాటలు ఎక్కువ వ్యాప్తిలో ఉన్నాయి. తెలుగింట ప్రతి తల్లికీ తన బిడ్డ చిన్ని కృష్ణుడే. చిన్నికృష్ణుని లీలల్ని తాను యశోదగామారి పాడుకోవడం పరిపాటి. శ్రీకృష్ణుని బాల్యం, అలంకరణ, భోగవిలాసాలు, అల్లరి, ఆపద్బాంధవత్వం, ప్రశస్తి ఇతి వృత్తాలుగా గల పాటలు.

శ్రీకృష్ణుని జననాన్ని తెలిపే "కస్తూరి రంగరంగా కావేటి రంగరంగా" అనే పాటలో శ్రీకృష్ణుని జననం, వసుదేవుడు నందునింట తనబిడ్డను మార్చి పెట్టడం, కంసుడు మాయను సంహరించడం, భూతకి మరణం, గోపికలతోటి అల్లరి, గోపికల ఫిర్యాదు, యశోద మందలింపు, వస్త్రాపహరణం, గోపికల మానభంగం వరకుగల శ్రీకృష్ణుని బాల్యదశ ఇతివృత్తంగా ఉంది. సుమధురంగా సాగే పాటగా తెలుగింట ఇది ప్రసిద్ధి.

చిన్ని కృష్ణునికి స్నానం చేయించి అలంకరించి జోకొడుతున్న అంశంతో అలరించే లాలిపాట

"జోజో కృష్ణ జోజో అని పాడెదను / పొంగుచును లాలపోసి అంగరక్షపెట్టి నీకు
అద్దాల తొట్టిలోన ముద్దుగా పవళింపజేతు / కనుల కాటుక దిద్దీ కస్తూరి చుక్కాబెట్టీ
కలికి తురాయి గట్టీ కర్పూరహారతిస్తూ / ముంగురులు దువ్వి నీకుముత్యాలహారమేసి
మొలకు గజ్జెలుగట్టి మురళి నీచేతికిస్తూ.................................."

నల్లని వాడనీ, చేతికి కంకణం కట్టుకోని, తలకు నెమలి పింఛం పెట్టుకోని, పాదాలలో చక్రాలు గల వేదాంత వేద్యుడైన ఇతడు వేణునాదంతో వేదాలు వినిపించే లక్ష్మివిలాసుడుగా శ్రీకృష్ణుని రూప వర్ణన గల లాలి.

"లాలనుచు పాడరమ్మా ఈ బిడ్డలక్ష్మీ విలాసుడమ్మా

శ్యామలా రూపుడమ్మా ఈ బిడ్డ లీలావతారుడమ్మా

కరమున కంకణంబు ఈ బిడ్డశిరమున ఫించమమ్మా,.....

పాదమున చక్రమమ్మా ఈ బిడ్డ వేదాంత వేద్యుడమ్మా

వేణునాదంబుతోడ ఈ బిడ్డ వేదములు పాడునమ్మా"

శ్రీకృష్ణునికి ఎనిమిది మంది భార్యలూ, పదహారు వేల మంది గోపికలు ఉయ్యాల చుట్టూచేరి సేవచేస్తున్న తీరుని తెల్పుతుంది పాట

లాలిశ్రీ జనలోల లీలా వినోదా / లాలి ద్వారకాపురి బాల గోపాల ,.....

అందముగ జాంబవతి చందనము పూయ / పొందుగ కాళింది పూవులందీయ

మందయానము రాధ ముడుపులందీయ / ఇందుముఖి లక్షణ వింజామరెయ్య

సత్యభామయు చాలసంతోషపడగ / మిత్రవిందయు ఎంతో అత్తరునుపుయ్యా

సుభద్రాసతి నిల్వుటద్దము లియ్య / సుదతి సొగసుగ సురటీలువెయ్య

చుట్టుగోపికా స్త్రీలు తొట్టెనూచంగ / కోట రంగారాజు కోర్కెలొసగంగ"

శ్రీ కృష్ణుడు నిదుర పోకుండా చిడి పెడుతున్నాడని బెదరినాడేమో అనీ, బాలగ్రహదోషం అంటిందేమో అని తల్లి తల్లడిల్లడం కన్పిస్తుంది పాటలో

"నిదురపోడు కృష్ణుడు బెదరినాడు / అయ్యోవీడు నేడుబెదరినాడు

కుదురుగ ముజ్జగములు జోకొట్టి / నిదుర బుచ్చిన గాని నిదుర పోడు"

బాలరో సుదర్శనము కేల రాదు కృష్ణునికి / బాలగ్రహదోష శాంతి చాలగ తీసినగాని నిదురబోడు"

శ్రీకృష్ణుడు గోపికల మధ్య ఏవో అల్లరి పనులు చేయడం గోపికలు తరుముకుంటే పరుగులు తీయడం వాడవాడలు తిరగడం లాంటి వన్నీ ఇతివృత్తంగా గల లాలిపాట.

",......పతిచెంత ఒక చిన్నది పాన్పుపై పవ్వళించి నిదురించగా

ఒక తేలు పట్టి తెచ్చి చీరలోకి వేగ విడిపింతులేరా...

చిరుచెమట క్రమ్మూ టేల నీ ఒడలెల్ల తరచూ రాధారమేమి

విరిసరులు వాడుటేమి వాడలను తిరిగితివి ఓ నాదుస్వామి"

దేవకీసుతుడు స్త్రీల మానసచోరుడు, వెన్నదొంగ, నల్లనివాడు, పాండవహితుడు, అభయప్రదాత, దుష్టసంహారకుడు అంటూ కృష్ణ ప్రశస్తి గలిగిన లాలి పాటల్లో మచ్చుకొకటి.

"జో దేవకీతనయా జో రమాహృదయా / జో రమాకృష్ణ జో నల్లనయ్యా

పాల వెన్నల దొంగ పవళించవయ్యా / సుదతిదేవకి దేవి సుతుడవైపుట్టి

వదలకును కంసుణ్ణి ఒడిసి మెడబట్టి,....

నాల్గు పక్కల సభను చూచి పాండవులకే / మేలు పొసగదని తలచీ

పాహి కృష్ణా యనిన బాధ బాపితివి / స్వామినీ బాల్యనెచ్చెలి కుచేలునకు,.......

అష్ట భాగ్యముల నిచ్చితివి వరద కోటీశ్వర విను తసర్వేశా / నరకాసుర ధ్వంస నిదుర పోవయ్యా"

కృష్ణుడు వరప్రదాత అడిగిన వారికి అడగనివారికి సిరిసంపదలు చేకూర్చే ప్రదాతగా ఈ పాటలో వర్ణన.

"యిందమ్మ వరహాలు పెట్టవమ్మ పండ్లు...... / ఎంచి యేడుపండ్లు దోసిట్లో పోసే,.......

ఎదురుగల్ల గంప ఎండిగంపాయ / గంపకిందా చుట్ట మాణిక్యమాయ

మెడలోన నూలుగుకంట్ల సరమాయ / కట్టుండె మసి పీలిక పట్టుచీరాయ"

వెన్నదొంగగా, గోపికలమానసచోరుడుగా, దుష్టసంహారకుడుగా, ఆపద్బాంధవుడుగా, వరప్రదాతగా వర్ణింపబడిన లాలిపాటలు తెలుగులో అధికంగా ఉండగా తమిళంలో శ్రీకృష్ణ సంబంధ గేయాలు లేవు. ఇతర పాటల్లోనూ నామమాత్రపు ప్రసక్తి ఉంది.

శ్రీ వేంకటేశ్వరుడు :

శ్రీ వేంకటేశ్వర స్వామి ఇతివృత్తంగా గల లాలిపాటలు ఎనిమిది. చిత్తూరు జిల్లాలోని తిరుమల కొండపైన ఏడు కొండలస్వామిగా వెలసిన శ్రీవేంకటేశ్వరుడు ఆపదమొక్కులవాడు, అడుగడుగు దండాల వాడు కలియుగ దైవం, ఆపద్బాంధవుడు. తిరుమల కొండలు, తిరులేశుని ప్రశస్తిని తెల్పేపాట.

"చిచ్చే ళోళో హాయీ హాయీ ఆపదలుగాయీ / చిన్నవాళ్ళను గాయి శ్రీ వేంకటేశా

శ్రీ వెంకటయ్య దిక్కునీవయ్య,......................................

తీరు తీరుకొండ తీరైన కొండ / తీరై యున్నదే తిరుమలకొండ"

కోరిన కోరికలు తీర్చే కోనేటిరాయుడుగా వేంకటేశ్వరునిస్తుతిస్తూ లాలి.

"ఆ బంగారి తొట్టెలో బాలుణ్ణి పణిచి,...... / ఆ పక్క కొండన ఎయ్యేంకటేశం

ఈ పక్కకొండన గోయిందరాజు,........................................

కోరినా కోరికలు వారికి దీరంగ / మొక్కున్న మొక్కులు వారికి చెల్లించి

ఎత్తి ముద్దులాడిన వాళ్ల కోరికలు / వారికి తీరేలా......"

తిరుమలకు వెళ్లిన భక్తులు వడ్డీ కాసులవాడికి ముడుపులు చెల్లించడానికి కోనేటస్నానమాడి దర్శించుకోడానికొస్తున్నట్లు లాలిపాట.

"కొండకొండల రామ కొండలలో రామా / కొండలలో తిరిగేటి కోదండరామా

తిరుపతీ వెంకయ్య తిట్టబోకయ్యా / వడ్డీకాసులతోనే వస్తున్నామయ్యా

బంగారు కోనేట స్నానములు చేసి / అయ్యా నీముడుపులు తెస్తున్నామయ్యా"

పద్మావతీదేవిని తన బిడ్డగా భావించి లాలిపాడుతున్న అంశం

"లాలి ముద్దుల హంస లాలి పరమాత్మ / లాలి ముక్తి కాంత లాలి శ్రీకాంత
ఏడుకొండల మీద నరుదుగా నీవు / మెరయుచుందువు మేటి పరము లోపలను
సర్వకాలములందు సాక్షి గా నిలిచి /శేషాచలయోగి సేవగావించి"

**శైవ సంబంధ ఇతివృత్తంతో గల తెలుగు లాలిపాటలు.**

ఓం నమఃశ్శివాయ అనే పంచాక్షరీ మంత్రంలోని పంచదశిసారాన్ని ఇతివృత్తంగా గలపాట

"లాలి చిద్రూపుడా లాలి చైతన్య / లాలి స్వప్రకాశ లాలి పరమాత్మ.....
సత్తుచిత్తానంద నిత్యుడై ఊగ / భూ మధ్యమందునా జ్యోతియై వెలుగా"

వరప్రసాదుడుగా శివుడిని కొలిచే లాలిపాట

"లాలి వరగిరీశ పరమేశ లాలి విశ్వప్రకాశ ,........
నవరత్నఖచితమైన హేమంపు నవ్యసింహాసనమున
దివిజులందరు గొలిచిన వరములిడి భవశీతాద్రిభవనా! "

లింగాకారుడైన శివుడుగా తన బిడ్డను భావించి శైవ క్షేత్రాలల్లోని ఏ లింగమో నీవు అని ప్రశ్నించుకుంటూ మధుర చొక్కలింగడి వాకిటకు ఆడుకోను వచ్చిన బిడ్డగా భావిస్తూందీ తమిళ లాలిపాట.

"లింగమో లింగం ఎన్‌కణ్ణే పూరీలింగమో
తామరై లింగమో దనుష్కోడి రామలింగమో ఎన్‌కణ్ణే
పుదుమదురై రామలింగం పూరీలింగమో ఎన్‌కణ్ణే
పూచైపణ్ణుమ్ చొక్కలింగమ్
మామాంగ లింగమ్ ఎన్ కణ్ణే మదురై చొక్కలింగం
చొక్కలింగమ్ వాచలుక్కు ఎన్‌కణ్ణే చొల్లి విలైయాడ వంద
కణ్ణే కణ్‌వళరామ్"

**పార్వతీ దేవి :**

పార్వతీ దేవి ఇతివృత్తంగా గలవి ఐదు పాటలు. వీటిలో మూడు పార్వతీ జననం ఇతివృత్తంగా గలవి రెండు పార్వతీ కళ్యాణం సంబంధించినవి.

పార్వతీ దేవి జననం పాటల్లో మేనకాదేవి గర్భం ధరించడం, నెలసరి గర్భిణీ పరిణామాలు, పార్వతీ జననం ప్రధానాంశాలు.

"లాలి శ్రీనగతనూజా పవళించు లాలి శ్రితభూజా,.......
నెలతప్పె మేనకనుచూ ఎలమితో చెలులెల్ల చెప్పుకొనుచూ,.....
నాలుగో మాసముననూ దేహమున నీరు మా ప్రచురించెనూ
మేల్లైన పదునమువమూ దవళిమానీరు గాదని పించెనూ"

"అప్పటప్పటి కోర్వదు ఒప్పుగా ఒక చోట నిలువ లేదూ
నోప్పులని చెప్పలేదూ - చెలులతో చెప్పకను ఒప్పలేదూ,......
వరపుత్రి ఉదయమందె సుఖముననను తరుణి పరవశమునొందే,......
గిరి రాజు పుణ్యమమ్మా ఈ బిడ్డ కొమారి కొమ్మసుమ్మా
మోదమున తెలుపరమ్మా ఈ బిడ్డ పార్వతీ దేవియమ్మా"

పార్వతీ కళ్యాణం ఇతివృత్తంగా గల పాటల్లో పార్వతీదేవి గిరిజగా పుట్టింది మొదలు ఆడుకోవడం ఆటలో శివుని గుణగణాలు విని మనసుపడడం, తండ్రి అడిగినపుడు తన మనోభీష్టం చెప్పి శివునితో పెండ్లి జరిపించుకొన్న తీరు వర్ణితం.

"లాలి శ్రీశుక వాణి పరమేశ్వరలాలీ / లాలి శ్రీస్వర్ణాంబ నను బ్రోవలాలి,......
ఆ క్షణమె గిరిజవై నీవె పుట్టగానూ / ఆటలో శివలింగము పెట్టి ఆడా
మాటి మాటికి అతని గుణ కథల పొగడా / బోటి నీ మొగుడెవరెయని తండ్రి అడగా
మేటైన పరమ శివుడెయని ముద్దులాడ...... / నగరాజు ఆపుత్రిని ఆశివుని కిచ్చా,......
ఈక్షించ మునుల ముదముతో పెండ్లాయె"

తమిళ లాలి పాటల్లో శివపార్వతులు వెన్నెలలో ఆడుకొనే బంతులాటలో తన బిడ్డాపాలు పంచుకొని వాళ్ళు కొట్టిన బంతిని ఎదుర్కొని కొట్టనొచ్చినట్లుగా ఇతివృత్తం

"పాల్ పోల్ నిలవడిక్క పరమచివన్ పందడిక్క
పరమచివన్ అడిత్త పందై పగుందడిక్కవందవన్లో
ఈక్కిపోల్ నిలవడిక్క ఈచువరియాల్ పందడిక్క
ఈచువరియాల్ అడిత్తపందై కలందడిక్కవందవన్లో"

శివపార్వతుల అంశగా మదురలో మీనాక్షీ చొక్కనాధుడు వెలసిఉన్నారు. ఈ అంశంతో తమిళ లాలి పాటలు ప్రాశస్త్యం పొంది ఉన్నాయి.

పాండ్యరాజు కాలంలో వైగై నదికి ఆనకట్ట కట్టేటపుడు కూలి వాళ్ళతో పాటుగా చొక్కనాధుడు మట్టిమోసి అలసి పని అందుకోలేకుంటే పాండ్యరాజుచూసి కూలివాడుగా భావించి సోమరివేషాలేస్తున్నాడని బెత్తంతో స్వామిని కొట్టాడనే కథ ప్రచారంలో ఉంది. ఈ కథ లాలిపాటకు ఇతివృత్తమైంది.

"మాఱువెట్టి కూడైపిన్ని మదురై / వైగైక్కో మణిచుమందు
పిట్టుక్కు మణ్చుమందుపిరంబాల్ అడియుమ్ పెట్ఱు
పాండియర్కుమణిచుమందు పాదంగళ్ చేఱాడి."

వైగై నది వెల్లువలో తుళ్ళిపడే వాలగ చేపల్ని గాలం వేసి చొక్కనాథుడు పట్టిన వైనాన్ని వర్ణించే లాలి.

"వరుగుదు మళ్లై వెళ్ళమ్ వైగై ఆఱు పెరుగివరుమ్
వాళై మీన్ తుళ్ళి వరుమ్ తుళ్ళివరుమ్ మీనుక్కెళ్ళామ్
చొక్కర్ తూండిల్‌వలై పోట్టారో......................."

మదుర మీనాక్షీదేవి వైగైనదిలో సామాన్య స్త్రీ వలె పసువునూరుకొని గిన్నెలో పెట్టుకొని వెళ్ళిస్నానం చేసినట్లు, మదురానగరమంతా, వైగై నది అంతా సువాసనలు వెదజల్లినాయని మీనాక్షి స్నానమాడే పద్ధతిని చిత్రించిన లాలి.

"నాళినరుక్కు మంజై మదురై మీనాట్చి నన్నాళి వచ్చమంజై
అరైచ్చు వళిచ్చారామ్ మదురై మీనాక్షి అంజన కిణ్ణియిలే
పోయి కుళిచ్చాళామ్ మదురై పోయ్గై ఎల్లామ్ పూమణక్క
వందు కుళిచ్చాళామ్ మదురై వైగై ఎల్లామ్ పూమణక్క"

మదుర మీనాక్షి చొక్క నాథుల కళ్యాణం ఇతివృత్తంగా గల లాలి పాటల్లో చెల్లెలికి పెండ్లి జరిపించడానికి అళగర్‌స్వామి కొండదిగిరావడం, కళ్యాణం జరిపించడం కట్నకానుక లివ్వడం, మీనాక్షి దేవి చాల లేదని ఏడుస్తూ వెళ్ళడం ఇతివృత్తాలు.

చిన్న మదుర లోని అళగర్ కొండ మీదున్న పెరుమాల్ స్వామి పెద్దమదుర లోనున్నా చొక్కనాథునికి తన చెల్లెలైన మీనాక్షి దేవి నిచ్చి పెండ్లి చేయడానికి కొండదిగి తల్లాకుళంలోను, వండియూరులోనూ బస చేసి వైగైనది దాటుకొని వచ్చినాడు.

"అరారో ఆరిరరో రారిరో రారారో
రారారో రారరో ఆరిరరో ఆరిరారో
చిన్నంచిఱు మదురై చీరుపెట్ఱు పొన్ మదురై
మదురై ఆళ్గరో మీన్నాళుక్కు తిరుప్పూట్టవందవరో"

మీనాక్షి చొక్కనాథుల వివాహానికి ముందు వైగైనది దాటడానికి అళగర్‌స్వామి నదిలో అడుగు పెట్టడాన్ని "అళగర్ ఆట్‌టిల్ ఇఱంగుదల్" అని పెద్ద ఎత్తున ఉత్సవం చేస్తారు. ఈ ఉత్సవాన్ని ప్రతి సంవత్సరమూ కొన్ని లక్షల మంది తిలకిస్తారు. ఈ అంశం కలిగిన లాలి.

"కణ్ణాన కణ్మనియే కణ్‌వళరాయ్ / వరుచమ్ ఒరుతేది అళ్గర్‌చామి
మలైయైవిట్టు కీళ్ ఇఱంగి / తంగిణా తల్లా కుళమ్ తంగిన్నారు వండియూరు
ఎఱంగిన్నారు వైగైనది - అళ్గర్‌సామి / వీళ్దు లట్‌చమ్ కైయెడుక్క"

మీనాక్షి చొక్కనాథుల పెండ్లికి అళగర్‌స్వామి ఇచ్చిన కట్న కానుకలను తెల్పుతూ రూపొందిన లాలి పాట ఇది.

వెయ్యిస్తంభాల మండపాన్ని మాణిక్య తేరుని రాళ్ళు పొదిగిన మండపాన్ని, నీళ్ళుచిమ్మే సాధనాలు వెయ్యి, తండియూరు భూభాగాన్ని, తళ్ళాకుళం అనే చెరువునీ, ఉండీలోని డబ్బుల్లో సగాన్ని కట్నంగా ఇచ్చినాడట.

"అప్పన్ తిరుప్పదియో మీనాలుక్కు ఆయరంగాళ్ మండపమో
కాణిక్కై చప్పరమో. మీనాక్షి కల్లాలె మండపమో
తంగిన్నా తల్లాకుళమ్, మీనాలుక్కు తణ్ణి పీచ్చు ఆయిరమో
తరుగిరాఋ తండియూరు మీనాలుక్కు ఉండియలిల్ పాది వరుమ్
కాణి క్కైయుమ్ తందారో అళగర్......."

మీనాక్షి చొక్కనాథుల వివాహం ఇతివృత్తంగా గల లాలి. రేపు జరిగే మీనాక్షిదేవి కళ్యాణానికి సరాలు సరాలుగా మాలలు కట్టి మేనమామలు సారెపంపిస్తారు. మల్లిపూలతో మాలలు కట్టి ఆహ్వానిస్తారు మేనమామలు, మల్లెలమొగ్గలతో మాలలు కట్టి ఆహ్వానిస్తారు తండ్రి తరపువారు, వెండి బంగారులతో మేళాలు మోగుతాయి అంటూ పెండ్లి వైభవాన్ని వర్ణిస్తూ లాలి.

"కణ్ణాణ మీనాలుక్కు కల్యాణమ్ నాళైయుంగ
చరమ్చరమా మాలైకట్టి కణ్ణాలుక్కు తరువిప్పార్ తాయ్‌మామన్
మల్లిగైముల్లై కట్టి వరవళైప్పార్ మాముడియార్
అరుంబరుంబాయ్ మాలై కట్టి వరవళైప్పార్ ఐయాక్కల్
వెళ్ళియినాల్ మేళమ్ వరుమ్ -కణ్ణాలుక్కు విదత్తుక్కొరు మాలైవరుమ్
తంగత్తినాల్ మేళంవరుమ్ - తంగైక్కొ తరత్తుక్కొరుమాలైవరుమ్
పొన్నాల్ మేళం వరుమ్ - పొణ్ణుక్కు పుదుదిన్నుచాయ్ మాలైవరుం."

అన్న ఇచ్చిన కట్నం చాల లేదని కట్న కానుకలను వదలి మీనాక్షిదేవి ఏడుస్తూ పోతుందనే లాలి.

"తల్లాకులముమ్ విట్టు - కణ్ణే తండిగళుమ్ పాదివిట్టు మీనాక్షి
ఉండియలుమ్ పాదివిట్టు - అత్తిలే పాదివిట్టు
అత్తన్నైయుమ్ పత్తలైన్ను మీనా అళుదే పోనాలే".

జానపదుల సంసారాల్లో జరిగే సంఘటనలు లాలి పాటల్లో ప్రతిబింబిస్తున్నాయి మీనాక్షి చొక్కా నాధులు సామాన్య మానవుడి జీవనం సాగించిన వైనాన్ని ఇతివృత్తంగా గల లాలి పాటల్లో చొక్కానాధుడు నేలదున్ని విత్తనాలుచల్లడం, నీరుపారించడం, నాట్లునాటడం, పైరు కోయడం చొక్కానాధుడు తెచ్చిన వడ్లను వేయించి మీనాక్షి బొరుగులు చేసి నట్లు పాటలున్నాయి. మచ్చుకొక లాలి.

చొక్కానాధుడు పైరు కోస్తూ ఆకలితో అలమటిస్తుంటే ఆలస్యంగా అన్నం తెచ్చిందని మీనాక్షి దేవిని తిట్టడం, అన్నంలో రాళ్ళున్నాయని కొట్టడం, మైకం వచ్చి పడిపోయిన మీనాక్షికి సపర్యలు చేయడం లాంటి అంశాలు.

"చంబాకదిరరత్తు చొక్కర్ తవిత్తు నిర్కుంవేళైయిలే
కూడైయిలే చేతెడుత్తు కూడయిలే కాయెడుత్తుచ్
చోలైకిళిపోళ్ మదురై మీనాళ్ చేఋ కొండు పోనాళామ్
నేరమాచ్చుదెన్ను చొక్కర్ నెల్లాల్ ఎఱిందారామ్
కలత్తిలిట్ట చేఋదనిల్ కల్లోకిడందదెన్ను చొక్కర్
కడుంగోపం కొండారామ్ వారి ఎఱిందారామ్ చొక్కర్
వయిరమణి కైయాలే చేన్ను పడుత్తాళామ్ మీనాళ్
చొట్టంగాయ్ మెత్తయిలే మయంగి పడుత్తాళామ్ మీనాళ్"

వల్లిని సుబ్రహ్మణ్యంస్వామి ప్రేమించడం, వెంటాడడం, పెండ్లిచేసుకోవడం ఇతివృత్తంగా గలపాటలు. వల్లిదేవిలాలిపాట ఒకటి, వళ్ళి అందాన్ని వర్ణించేపాట ఒకటి, వళ్ళి స్నానం ఇతివృత్తంగా గల పాట ఒకటి తక్కిన వన్నీ వళ్ళి సుబ్రహ్మణ్యుల ప్రస్తావన గల ఇతివృత్తాలే

సుబ్రహ్మణ్యస్వామి నిమ్న కులస్త్రీ అయిన వళ్ళి అందానికి మోహితుడై ప్రేమిస్తాడు. వళ్ళి తిరస్కరిస్తుంది. మారువేషాలన్నీ వేసి వెంటాడి భయపెట్టివళ్ళిని వివాహమాడినట్లు ఇతివృత్తం.

ముసలి వాడిలాగా వేషం వేసుకొని బాగా ఆకలేస్తుందని వళ్ళిదగ్గర నటించాడనీ, పేలపిండిలో తేనె చేర్చి ఇచ్చిందట. దాహమని సైగచేశాడట తూలిపడినట్లు కౌగిలించుకున్నాడనీ, మాటల్లో ఏనుగంటే భయమని చెప్పగా అడవిఏనుగుని తెచ్చి చూపించి భయపెట్టి పెండ్లి చేసుకున్నాడని వళ్ళి సుబ్రహ్మణ్యస్వాముల వివాహ ప్రసక్తి గల లాలి.

నల్లకిళ వనైప్పోల్ చుబ్బైయా నడిత్తారామ్ తినైప్పునత్తిల్
మెత్తపచిక్కుదెన్ను చుబ్బైయా విత్తై యెల్లామ్ చెయ్‌దారామ్
తేన్నుమ్ తినైమావుమ్ వళ్ళిచేర్తు కొడుత్తాళామ్,......
ఏదోచిరమ్మెన్ను ఎడుత్తనై త్తాళ్ తోగైయవళ్
కన్నికై కోడుత్తాళ్ చుబ్బైయా కట్టి యణైత్తారామ్
ఎదైక్కండాల్ బయమెన్ఱార్ ఏందిళైయాళ్ వళ్ళియర్క్కు
ఆనై యెన్నుచొణ్ణాక్కా అదిగ బయముముండు
కొడిపడర్న్దద వళ్ళియర్కు కొండువందార్ వెళ్ళానై
కాట్టానై కాట్టిచ్ సుబ్బైయా కలియాణమ్ చెయ్దు కొండార్"

## 2.2 పారమార్థికం

పరమాత్మని నిజ స్వరూపాన్ని మానవుని జీవన మనుగడలోని నిజస్థితిని గుర్తించే తత్త్వమే పారమార్థికం. జీవాత్మకు పరమాత్మకు గల సంబంధాన్ని తత్వాన్వేషణలో తెలియ జేసేది పారమార్థికం. భారతీయ సంస్కృతి తాత్త్విక జీవన విధానంతో ముడిపడి ఉంటుంది. పుట్టుకను - చావును సమాన దృష్టితో చూడగల దివ్యానుభవాన్ని, శాశ్వతత్వంలోని అశాశ్వతత్వాన్ని, అశాశ్వతత్వంలోని శాశ్వతత్వాన్ని

గుర్తించగల ఆధ్యాత్మిక జీవనం జానపదులది. విధిపై అపారనమ్మకం వీళ్ళకు. జానపద సాహిత్యంలో పారమార్థిక అంశాలతో పాటలు అనేకం తత్త్వాలుగా ప్రచారంలో ఉన్నాయి. లాలిపాటల్లోను పారమార్థిక అంశాలకు తిరుగులేదు. విశ్వంలో ఆత్మస్వరూపుడైన పరబ్రహ్మ వెలుగుని దర్శించడమే కర్తవ్యం అని ఉపనిషత్తులు బోధిస్తున్న విషయాన్ని, ధర్మార్థ కామమోక్షాలకు, అరిషడ్వర్గాలకు సంబంధించిన మార్మిక విషయాలు, భగవంతుని 'మాయ' సంబంధమైన వేదాంత కర్మయోగ సంబంధ అంశాలతో పారమార్థిక గేయాలు పల్లీయుల లాలిపాటల్లో చోటు చేసుకొని ఉన్నాయి.

"జో అచ్యుతానంద జోజో ముకుందా"

అని జోకొట్టడంలో నీవు ఎవరనుకుంటున్నావు నీవు పరమాత్మ స్వరూపం సుమా అనే హెచ్చరికతో పాటు మానవనైజంలోని బలహీనతని అరికట్టే మార్గాన్ని బోధించే ఆధ్యాత్మిక శిక్షణ ఉంది.[1]

"చిచ్చీహాయి" అని అనడంలో పీడగ్రహాల్ని ఛీఛీ అని ఛీకొట్టి పారద్రోలి బిడ్డకు హాయిని చేకూర్చమనే తత్వం ఇమిడి ఉంది.[2]

ఉళు ఉళుహాయి - అని లాలించడంలో ఈ ప్రపంచంలో నీవు పుట్టావు. ఇదేదో బ్రహ్మాండమనుకోవద్దు. ఇదొక హుళక్కి. ఏమీ లేనిది సుమా అనే ప్రబోధం దాగి ఉంది.[3]

"తొమ్మిదీ వాకిళ్ళ తొట్టి లోపలనూ / క్రూరులగు ఆరుగురు సాధులైదుగురూ
అందులో ముగ్గురూ మూర్తులున్నారు / పట్టవలె నార్గురిని పదిలంబుగాను
ఉంచవలె నొక్కర్ని హృత్కమలమందు......................"

అనే చరణాల్లో నవరంధ్రాలతో కూడిన మానవ దేహంలోపల క్రూరులైన కామ, క్రోధ, లోభ, మోహ, మద, మాత్సర్యాలనే అరిషడ్వర్గాలని అరికట్టి సాధువులనబడే పంచేంద్రియాల్ని నిగ్రహించి ముగ్గురు మూర్తులైన సత్వరజస్తమో గుణాల్ని కట్టడి చేసి మనస్సులో పరమాత్మను నిలుపుకొని జీవించాలనే తాత్విక అంశం ఇమిడి ఉంది.[4]

"లాలి చిద్రూపుడా లాలి చైతన్యా / లాలి స్వప్రకాశా లాలి పరమాత్మ
ఓం కారమని యెడు ఒక తొట్టిలోనూ / తత్త్వమని యెడు చలువ పొత్తిళ్లు బరచి"

అనే చరణాలు నిద్రించే మనస్సు శాంతిని కోరుతుందనీ గాఢసుషుప్తిలో ఏకత్వం సుఖం, శాంతి ఉంటాయి కాబట్టి ఆ సమయంలో బిడ్డల ఆత్మను ప్రబోధిస్తూ దేహధారియైన జీవుడు పరమాత్మలోని ఒక అంశమనే కర్తవ్యాన్ని నిర్దేశిస్తూ లాలించడం ఆచారమైంది.[5]

మానవుని మనోరూపం, ప్రాణం, కీర్తి తదితరాలన్నీ కూడా పరమాత్మ సంబంధాలేనని దేవుడే మానవ రూపం అని తెలియజేస్తూ బిడ్డని పరమాత్మ స్వరూపంగా లాలిస్తారు. అందువల్లనే బిడ్డకి 'ఓంకారం' ఉయ్యాలగాను 'తత్త్వం' చలువ పొత్తిళ్లుగానూ మారిపోతున్నాయి.

"ఓం నమశ్శివాయ అరక్షరంబుల తొట్టి / ఆరంభమాయెనే ఉయ్యాలా!
రక్షకుడు చిన్మయుడు తొట్టి లోపల తాను / ఊగుతూ నున్నాడే ఉయ్యాలా"

అనే చరణాల ద్వారా భక్తి భావాన్ని బిడ్డలకి నూరిపోయడానికి పంచదశిసారాన్ని పాలబుగ్గల కందిస్తోంది ఓ తల్లి.

జీవితం స్థిరమైంది కాదు అస్థిరమైన అంశాన్ని గుర్తుంచుకొని జీవితాన్ని సన్మార్గంలో నడిపింప జేసుకోవాలన్నదే జీవన సత్యమన్న పారమార్థిక జానపద గేయాలు ఉన్నాయి. తమిళ లాలిపాటల్లో పారమార్థిక అంశాలు స్వల్పం.

తమిళ లాలిపాటల ఎత్తుగడలోని "ఆరారో ఆరిరరో రారారో రారిరరో" అనే అంశం పుట్టిన బిడ్డను "నీవు ఎవరు నేను ఎవరు నీకు నాకు ఏమి సంబంధం ఈ జన్మలో నాకు బిడ్డయినావు ఎవరు ఎవరో నా కర్థం కావడం లేదు నాచెంతకు చేరావు ఎవరు పంపారో" అన్న ఈశ్వరీయతత్త్వాన్ని బిడ్డకు ఆపాదిస్తున్న తీరు కన్పిస్తుంది.[6]

"ఆరారో ఆరిరరో ఆరారో ఆరిరరో"

అని అనడంలో మనస్సులో ఏర్పడిన అయోమయాన్ని బహిర్గత పరచడమే దీనిలోని పారమార్థిక అంశం.

## 2.3 చారిత్రకం

లాలి పాటల్లోని చారిత్రకాంశాలు వీర, ధర్మగుణ సమ్మిళితాలు, అనాదిగా చరిత్రలో తెలుగు

ప్రాంతం వీర శూరుల నిలయం 'ఇచ్చట' పుట్టిన చిగురు కొమ్మైనచేవ అన్న 'పెద్దన' మాట విలువైంది.

చారిత్రకాంశం ఇతివృత్తంగా గల పాటలు తెలుగులో నాలుగున్నాయి.

ఏడ్చేబిడ్డను భరత వీరుడనీ చెప్పుతూ తల్లి లాలిపాడుతూ కథలు చెపుతూ పిల్లలకు శౌర్యాన్ని నూరిపోస్తుంది. సద్గుణాలను చెవికెక్కిస్తుంది. మంచి చెడు మర్యాదామన్ననలను నేర్పిస్తుంది. చరిత్రను చెప్తుంది పురాణాలను పుక్కిట పట్టిస్తుంది. ఉర్వినేలిన రాజుల చరిత్ర ఉగ్గుపాలతో రంగరించి పోస్తుంది. ఒక వేళ మాటవినక ఏడిస్తే బాల చంద్రుడు పరిహసిస్తాడనీ వీరశివాజీ వెక్కిరిస్తాడని చెపుతుంది. బిడ్డను భారత పుత్రీ అంటూ లాలి.

"జోజో ముద్దుల బాలా / జోజో పరమ సుశీల
జోజో కోమలగాత్రీ / జోజో భారత పుత్రీ"

మన దేశపు దివ్యతేజాన్ని నిలపడానికి పాపలు ఏడవరాదని ప్రబోధిస్తుంది.

"పుట్టినావీ పుణ్య దేశానా / మన దేశమున పాపలు ఏడువగరాదు......
నిలపరా నీ జాతి పూర్వశౌర్యాన్ని / ఏడిస్తే భారత వీరుడనరు"

అని ధైర్యాన్ని నూరిపోస్తుంది.

"ఏడవకు పసిబాల ఏడవకు తండ్రీ / ఏడిస్తే నిను భరత వీరడనరయ్యా -"

ఇలా ఏడుస్తూంటే బాలచంద్రుడు, వీరశివాజి ఎగతాళి చేస్తారు ఏడవరాదని బతిమాలుతుంది.

"బాలచందురుడు విన్న పరిహసిస్తాడు / వీరశివాజీ విన్న వెక్కిరిస్తాడు,.....

నిలపరా నీ తండ్రి దివ్య తేజాన్ని"

భావిభారత పౌరుడని ఆశీస్సులిస్తుందీ పాటలో

"భావిభారత బాలవీరుడవు నీవు"

ఏడ్చే బిడ్డను ఓదార్చటానికి జోకొడుతూ ఒక్కొక్క ఊరు రాజు ఒక్కొక్క వస్తువు పంపినట్లుగా పాడుతుంది.

"జోలాలీ - పిఠాపురం రాజుగారు పీటలంపేరా

జోలాలీ కాకినాడ రాజుగారు కారులంపేరా

జోలాలీ రాజమండ్రి రాజుగారు రైకలంపేరా"

తమిళంలో పూర్తి ఇతివృత్తంతో చారిత్రకాంశం గల లాలిపాటలు లభించలేదు. చారిత్రకాంశాల ప్రసక్తి ఉంది.

ప్రతి తల్లికి తన కొడుకు రాజకుమారుడు, కూతురు రాకుమార్తె తన పుట్టింటి వాళ్ళు ఘనచరిత్ర కలిగిన వాళ్ళు.

బిడ్డను చోళ రాజు వంశస్తుడుగా భావించడం

"చొల్లాయిరమ్ పోన్ పెట్ఱ చోళరుడవమ్ముచమో"

చోళుని కుమారునికి హారతి తీయమనడం

"చుట్రుంగళ్ అలత్తి చోళకుమార నుక్కు"

రాజ వంశంలో పుట్టిన రాజదొర అని లాలిస్తోంది.

"వాచలుల వన్నిమరమ్ వమ్ముచమ్ ఎల్లామ్ రాచకులమ్

తెరువిలే తెన్నైమరమ్ - దేశ మెల్లామ్ రాచకులమ్

రాజకులం పెట్ఱెడుత్త రాజదురై నీదానో........"

దాన ధర్మాలు చేయడంలో ఘనుడైన పాండ్యరాజే బిడ్డ తండ్రి అని గర్విస్తోంది ఓ తల్లి

"ఎన్ పణ్ణీర్కుడ మెంగుమ్ - ఎన్ కణ్ణే / పరమ చివన్ - వాచలిలే

పచియఱిందు దానమిడుమ్ / పాండియరో ఉంగళప్పా............"

పదితలల ఫణిరాజుండే నందవనంలో నిర్భయంగ పూలు తెచ్చే పాండ్యరాజు బిడ్డకు మేనమామ అని పాడుతుంది.

"పత్తుతలై చెన్నాగమ్ పదింజిరుక్కుం నందవనం

పారామ పూవెడుక్కుమ్ పాండియరో ఉంగళమ్మాన్"

మరో పాటలో చెవులు కుట్టడానికి మేనమామగా పాండ్యరాజు వస్తున్నారంటోంది

"కాదుకుత్తవారాగ కరుణరుడ పాండియమ్మాన్"

కోవలన్‌కు పుట్టిన బిడ్డగా భావించి పాడుతుందో తల్లి

"ఆరారో ఆరిరరో ఆరారా ఆరీరరో / కోవప్పళమో నీ కోవలన్ పెత్తకణ్ణో"

తెలుగు, తమిళ లాలిపాటల్లో ఆయా ప్రాంతాల నేలిన రాజుల, రాజవంశాలు ప్రసక్తానుప్రసక్తంగా చోటు చేసుకొన్నాయి.

## 2.4 సాంఘికం

సాంఘిక ఇతి వృత్తంగల తెలుగు లాలి పాటల్ని పరిశీలించినపుడు లాలి పాటలు ప్రధానంగా పసి బిడ్డ అంద చందాల వర్ణన, అల్లరి, ఆటపాటలూ, అలంకరణ, బుద్దులు గరపడం, బంధువర్గ పరిచయం, మొదలైన అంశాలతో కమనీయంగా సాగుతున్నాయి.

ప్రతి తల్లికీ బిడ్డ అందాలరాశి. పున్నమినాటి చంద్రుడు. ప్రతి కదలిక కనుల పండుగ. కింది లాలి పాటలో గారాల పాపాయి వర్ణన.

"లాలికొండ రత్నాలు రంగునేత్రాలు / చీకటికి దీపాలు చిట్టితల్లి కళ్ళు......

నా చిన్ని అమ్మాయి చిన్నిమోము / నిండు పున్నమి నాటి చంద్రుణ్ణి బోలు"

"పాపాయి కన్నుల్లు కలువ రేకుల్లు / పాపాయి జుల్పాలు పట్టుకుచ్చుల్లు

పాపాయి దంతాలు మంచి ముత్యాలు / పాపాయి పిక్కలు మొక్కజొన్నపొత్తులు

పాపాయి చెక్కులు పసివెన్నముద్దలు / పాపాయి వన్నెలు పసి నిమ్మపండ్లు

పాపాయి పలుకులు పంచదార చిల్కల్లు / పాపాయి చిన్నెలు బాలకృష్ణవన్నెలు"

తమిళ లాలి పాటల్లో ఏడిస్తే బిడ్డ నోట మాణిక్యాలు రాలుతాయనీ నవ్వితే చిన్ని ముత్యాలు చెదురు తాయనీ చిన్నబిడ్డ నోరు తెరిస్తే తేనెలొలుకుతుందనీ బిడ్డనోటి రంగుని, పళ్ళుని, వర్ణిస్తున్నారీ పాటలో

అళుదా అరుమ్‌బుదిరుమ్ - అణ్ణాందాల్ పొన్‌నుదిరుమ్

చిరిచ్చా చిరుముత్తుదురుమ్ - చెల్వమగన్ వాయ్ తిఱందాల్ తేన్ చిదఱుమ్.

చిన్నారి పొన్నారి ఆట పాటలు ఇంటికి అందం. ఇంటిల్లిపాదికీ అల్లారుముద్దు. పాపాయి పారాడితే ముద్దు. పరుగులు తీస్తే ముద్దు, ఆడితేముద్దు. పాడితే ముద్దు. పలికితే ముద్దు అని తెల్పే లాలి.

"చిన్నారి పొన్నారి చిఱుతడవు నీవు / పొన్న మాను మీది చిన్ని కృష్ణుడవు

ఆడితే ముద్దమ్మ పాడితేముద్దు / అందరికి అబ్బాయి అల్లారి ముద్దు

ఏ కుల రాటమ్మ ఇంటి కందమ్ము / మా చిన్ని అబ్బాయి మాకు అందమ్మా

ఉపిరి కాయల తోట ఊరికందమ్ము / ఉత్తముడు అబ్బాయి మాకు అందమ్ము"

నిద్రించే పసిబిడ్డ కదలికలు తల్లికి తన్మయత్వాన్ని కల్గిస్తాయి. చిన్నారులు నిద్రలో చిరునవ్వులు చిందిస్తారు. ఆ చిరునవ్వులు కన్న తల్లికి కబుర్లు చెపుతుంటాయి. పిల్లలు నిద్రలో కూడా పిడికిళ్ళు బిగిస్తారు. ఆపిడికిట్లో తల్లికి కోటి ధనరాశులు లభిస్తాయంటుంది లాలి.

"నిదుర పోతూవుంటే నీలి పెదవులు కదులుతూ వుంటాయి
నవ్వులసుడులు పడుతుంటాయి, ఆటల కథలు చెపుతుంటాయి"

"నిదురలోనైన బిడికిళ్ళ వదలకుండ నేమి దాచిపెట్టినదో గాని మేమెరుగము
కాలికి కాలును కేలికి కేలును తగులంగ నీయక.........
కన్బొమలపై యుయ్యాలలూగంగ స్వాప్నిక మాధుర్యము దోచబోలును సుమీ
కపోల సీమల చిన్ని గుంటలు వడన్ రాణించు చిర్నవ్వునే......."

"నాపాప నిద్దట్లో నవ్వుకుంటాడు, అస్సేకాలాడేనో అప్సరలతోనూ
మా తండ్రి నిద్దట్లో మాటాడుతాడు తెలియజెప్పేనేమో దేవరాశ్శాలు
కన్నయ్య నిద్దట్లో కన్నుగిలికేను వెట్టిలోకముచూచి వెక్కిరించేనో"

ఈ వెయ్యి ముత్యాల్లో వెతికి తీసిన ముత్యంగా, తొంబై ముత్యాల్లో తెంపుతో ఏరుకొన్న మేలిమి ముత్యంగా, ముత్యాల్లో ఒకటైన పక్వానికొచ్చిన ముత్యంగా, పాండ్యరాజంతటి గొప్పముత్యంగా, తాతలు ఏలిన రాజ్యాలంత గొప్పముత్యంగా, ముత్యాల్లోనే రాజముత్యమైన స్వాతిముత్యంగా, బిడ్డను భావిస్తుంది తల్లి.

"అయిరం ముత్తిలే ఎన్కణ్ణే నీ ఆరాయ్న్దెడుత్త ముత్తో
తొణ్ణూరు ముత్తిలే ఎన్కణ్ణే నీ తుణిందెడుత్త ముత్తో
ముత్తిల్ ఒరుముత్తో ముదిర విళైంద ముత్తో
పాండియప్పెరుముత్తో పాట్టన్మార్ ఆండముత్తో
ఆణిప్పెరుముత్తో -ఐయాక్కల్ ఆండముత్తో"

పసి పిల్లల ఆటలకు, అల్లరికి అంతూపొంతూ ఉండదు. ఏడుపు అంతే. ఆపడం ఎవరితరంకాదు. అందుకే బూచాడు వస్తాడని బెదరిస్తారు. అందుకూ లొంగడు గడుగ్గాయి. తాయిలం ఆశ చూపిస్తేనైనా మాట వినకపోతాడా అని ఆశ. ఈ అంశంతోటే ఈ లాలి.

"అడుగో బూచాడు మన అటకమీదున్నాడు / ఏడుస్తే నినువాడు ఎత్తుకపోతాడే
నోరు తెరచుతాడు బలుకోరలు చూపుతాడు / నీ ఆరడీ విన్నాడు ఈ సారి ఊరుకోడు
మిట్ల గుడ్లవాడు పాణకంత పొట్టవాడు / మన తట్టలో దాగున్నాడు జడ పట్టుక లాగుతాడే
బెల్లమూ పెట్టుతాను నీ అల్లరి ఇక మాను / ఇల్లాఅల్లరి చేస్తే వాళ్ల పిల్లకు పెట్టేస్తాను."

ఒక్కోసారి గారాల పాపాయిని నిద్రపుచ్చడం తల్లికో పెద్ద పని, నిద్రపోకుండా అల్లరి చేసే. అందరూ మెచ్చరు. నిద్రపోనాన్నా నిద్రపోకన్నా అంటూ బతిమాలుతుంది.

"నిద్దరో బాలడయ్యో నిద్దరోవయ్యా / రవ్వచేయక తండ్రి నిద్దరోవయ్యా
రవ్వజేసితేని రాజులింటారు / గోల చేయకయ్యో నాతండ్రీ
అల్లరి చేయకయ్యో నాతండ్రీ / అల్లరిచేసితేని అవి తప్పులొస్తాయి
గోలజేయకయ్యా ఊరందరింటారు / ఊరందరింటారు జగమెల్ల ఇంటారు
జగమెల్ల మెచ్చితే లోకమెల్ల మెచ్చునయ్యా / నిద్దరో తండ్రి నిద్దరోవయ్యా"

గోల చేసేబాల నిదురించాలి. ఎలాగయినా సముదాయించి నిద్రపెట్టాలి. అందుకు ఎన్నెన్నో కబుర్లు చెప్పాలి, బిడ్డ మనసు దిశ మార్చ ప్రయత్నిస్తుంది తల్లి. నిద్ర ఎలాపోతుందో తెలీని ప్రకృతికి నిద్రనాపాదించి బిడ్డను లాలిస్తుంది. బాటలోని దార్లు నిద్రపోయినాయి, సముద్రంలో చేపలు నిద్రపోయినాయి, దేశమంతా నిద్రపోతుంది, పొలం మధ్యలోని వడ్లు నిద్రపోయినాయి పొలాల్లోని పండు నిద్రపోయింది. సగం చందమామ నిద్రపోయినాడు, అందరూ నిద్రపోయినారు నేను జోకొడుతుంటే ఇంకా ఎందుకు నిద్రపోవడం లేదు నిద్రపో నిద్రపో అని లాలిస్తూందీ పాట.

"ఉన్నుఅక్కమ్ నీకొళ్ళ ఉత్తమియాళ్ తాలాట్ట / చాలైవళితూంగ నడుక్కళని నెల్‌తూంగ
పాలిల్ పళం తూంగ ప్పాదినిలా తాన్ తూంగ / పొర్కొడియార్ తాలాట్ట పుత్తిరన్నేనిత్తిరైచెయ్
మంగయర్ గళ్ తాలాట్ట మైందన్నే నిత్తిరైచెయ్............................"

మరోపాటలో నిద్ర పోని బిడ్డకు గాలి లేదని ఉత్తరాన పొలంకొని అరటి తోట పెంచి అరటితోట గాలి వీచగా నిద్రపోరాబాబూ, దక్షిణాన పొలం కొని కొబ్బరి తోటలు నీకై పెంచగా వాటివల్ల వచ్చేగాలితో నిద్రపోరా బాబూ, పశ్చిమాన పొలంకొని మామిడి తోట పెంచి దానివల్ల వీస్తున్నా గాలితో నిద్రపోరాబాబూ, తూర్పున పొలంకొని ఇప్పపూల తోట పెంచి ఇప్పపూల వాసనతో వచ్చే గాలి పీల్చి నిద్రపోరా బాబూ అని లాలిస్తుంది.

"వడక్కే నిలమ్‌వాంగి ఐయా ఉనక్కు వాళతోప్పుఉణ్డుపణ్ణి
వాళ్ళైతోప్పు కాత్తువీచ ఎన్ ఐయా నీ వరిచైమగన్ కణ్‌తూంగు
తెర్కేనిలమ్ వాంగి ఐయా ఉనక్కు తెన్నన్‌తోప్పు ఉండుపణ్ణి
తెన్నన్ తోప్పు కాత్తువీచ చెల్వమగన్ కణ్ తూంగు
మేర్కేనిలమ్ వాంగి ఐయా ఉన్నక్కు మాన్ దోప్పు ఉండుపణ్ణి
మాన్ దోప్పు కాత్తువీచ ఎన్ ఐయా నీమన్నన్మగన్ కణ్ తూంగు
కిళక్కే నిలమ్‌వాంగి ఐయా ఉనక్కు ఇలుప్పైపూ్వ ఉండుపణ్ణి
ఇలుప్పైపూ్వ కాత్తువీచ ఎన్ ఐయా నీ ఇందిరన్ మగన్ కణ్‌తూంగు"

ఏడ్చే పాపాయిని ఓదార్చడానికి ఎన్నెన్నో మాయ మాటలు ఎందరెందరికో శిక్షలు, బిడ్డ ఏడుపు మాన్పించడానికై చేసే ప్రయత్నాలు లాలిపాటల ఇతివృత్తాలైనాయి.

ఎందుకేడుస్తున్నావు కన్నా ఎవరు కొట్టారు నిన్ను. కొట్టినవాళ్లని చెప్పి ఏడువురా నిన్ను తిట్టిన వాళ్లని చెప్పి ఏడువురా, దీపాని కేసిన వెన్నలాగా కరిగి పోతున్నావే ఏడ్చి ఏడ్చి ఉత్తిగానే ఏడ్చావా నోరంతా పాలు కారు తున్నాయే ..... చెప్పరాచిన్నా అంటూ బిడ్డ ఏడుపుకు కారణం కోరుతుంది తల్లి.

"ఆరడిత్తార్ ఏనళుదాయ్ అడిత్తారైచ్చొల్లియళు
కణ్ణే కణ్మణిమే కడిన్ దారై చ్చొల్లియళు
కలత్తి లిట్ట వెణ్ ఎణ్ణెయ్ పోల్ వెన్ దురిగి నిర్కయిలే
కొంబుక్కనియో కోదుపడా మాంగనియో
వంబుక్కళుదాయో వాయెల్లామ్ పాల్ వడియ"

ఎంత ఓదార్చిన ఏడుపు నిలపని బిడ్డని చూస్తే తల్లికి బాధ, అందుకని కొట్టిన వాళ్లను చెప్పావంటే శిక్షలు వేస్తాం. ఎవరు నిన్ను తాకారో చెప్పరా వాళ్లకు తోలుబేడీలు వేస్తాం. వెన్నతో సంకెళ్ళు వేసి ఎండలో నిలబెడతాం, మట్టితో సంకెళ్లు వేసి నీళ్ళల్లో నిలబెట్టిస్తాను. ఎవరమ్మా నినుకొట్టింది అంటూ ఓదారుస్తుందీ పాటలో

"అడిత్తారైచ్చొల్లి అళు ఆక్ కినైగళ్ చె .దువైప్పోమ్
తొట్టారైచ్చొల్లి యళు తోల్ విళంగు పోట్టు వైప్పోమ్
వెణ్ణెయిలే విలంగు పణ్ణి వెయ్యిలి లే పోట్టు వైప్పోమ్
మణ్ణాల్ విలంగు పణ్ణి తణ్ణీరిల్ పోట్టువైప్పోమ్"

ఎంత చెప్పినా వినక ఏడుస్తున్న బిడ్డను చూసి అయ్యో నీవు ఏడ్చినందున కన్నీరు వరదలై పారి ఏనుగుల్ని స్నానమాడించి పెరిగి పెద్దదై గుర్రాల్ని స్నానమాడించి మూడు వందల మంది రాజులు చేతులు కడుక్కొని మరి కొంత పెరిగి అల్లం తోటకు పారి, నిమ్మతోపుకూ పారి....... ఇలా ఏరులై పారుతున్నాయి నీ కన్నీరు ఇక నన్నా ఆపురా నీ ఏడుపు చిన్నా అంటూ బతిమలాడుతూ లాలి.

"నీ విట్టకణ్ణీరు ఆఱుపెఱిగి ఆణైకుళిప్పాట్టి / గుండు పెరుగి గుదిరైదైకుళి ప్పాట్టి
మున్నూఱు రాచక్కల్ కైయలంబి / ముత్తుడుత్తి ఇంజిక్కుమ్ పోయిపాంజి
ఇలుమిచ్చైక్కుమ్ పోయిపాంజి................................"

కొండ మీద పశువులు మేస్తూంటే కొండమీద గుడిలో గంటలు మోగినపుడు, అందుబాటులో ఉండి వేళయిందని రాపశువా అబ్బాయికి పాలిచ్చి పోదువే, పొద్దు పొద్దుకి వచ్చి చిన్నారి కొండకి పాలిచ్చి పోదువు రావేపశువా అంటూ పశువుని పిలుస్తూ లాలి.

"మలైమేల్ పచుమేయ ఎన్కణ్ణే మగిళమణి ఓచ్చైయిడ
చెడిమేల్ పచుమేయ ఎన్ కణ్ణే చెల్వమణి ఓచ్చైయిడ
అంది పట్టాల్ వాపచువే ఎన్ అరుమై మగన్ పాల్కుడిక్క
పోళుదు పట్టాల్ వాపచువే ఎన్ అరుమై మగన్ పాల్ కుడిక్క"

గారాల బిడ్డకు కావలసిన వస్త్రాభరణాలు అలంకరణ వస్తువులు లాలి పాటల్లో ఇతివృత్తాలై అలరారుతున్నాయి. తల్లుల రాగాలాపనలో వీనుల విందు చేసున్నాయి.

"ఆడంగ ముద్దమ్మ పాడంగ ముద్దు / చిన్నినా అమ్మాయి చీరకేడిస్తే
నెయ్యరా సాలీడ నేత్రానపట్టు / మురుస్తు సాలీడు మూణ్ణెల్లు నేసు
అరుస్తు చాకలి ఆర్నెల్లు వుతుకు / వేడుకతో అమ్మాయి వెయ్యేళ్లుగట్టు
ఆచీర కట్టంగ అందరికి ముద్దు................................"

"గాజుల్ల శెట్టి రావోయి కనకాలసెట్టి / తేవోయి అమ్మాయికి తేనెగాజుల్లు
తేనె గాజుల్ల సెట్టి వోటెంకాయసెట్టి / నల్ల గాజుల్ల సెట్టి మావాడ రమ్మ
మావాడ కొచ్చి మాయింటికొచ్చి / మా కస్తూరికి గాజుల్లు తొడిగి పోవోయి
చిన్నారి పొన్నారి గాజుల్ల సెట్టి / తేరమాఅమ్మాయికి తేనె గాజుల్లు"

పచ్చటి గాజు లేసి, పచ్చరంగు ,పట్టు బట్ట గట్టి, నీలం రంగు గాజు లేసి నీలం రంగు పట్టుబట్ట గట్టి, అంజనంలో కాటుక తీసి చక్కటి బొట్టు పెట్టి, చిక్కుదీసి ఉచ్చిలో మొగలి పూవు తురిమి, పత్తి పరువులో నీవు పడుకోరా కన్నా అంటూ అలంకరణ ప్రధానాంశంగా సాగే లాలిపాట.

"పచ్చై వళైయలిట్టు పచ్చవర్ణ పట్టుడుత్తి / నీలవళైయలిట్టు నీలవర్ణ పట్టుడుత్తి
అంజనమైయెడుత్తు అళగాన బొట్టుమ్వైత్తు / పత్తణామైయెడుత్తు ఎన్ చెల్వమే పొంగాన బొట్టువైత్తు
ఉచ్చిప్పువైత్తు ఉయరన్ద చిగపిళైత్తు / తాళంబూవైత్తు తగుంద చిగపిళైత్తు
పంజనై మెత్తయిలే నీపడుక్కుమ్ పచుంగిళిమే...................."

తల్లి తన బంధువర్గాన్నంతా పాపాయికి ఆట పాటల్లోనే పరిచయంచేస్తుంది. వారి గుణగణాలు వర్ణిస్తుంది. ఘనతను కీర్తిస్తుంది. ఈ అంశాలతో లాలి పాటలు రూపు దిద్దుకున్నాయి. ఈ పాటల్లో మామల పరిచయం, పరిహాసం.

"జోల బాడిన వారు జోకొట్టు వారూ / అబ్బాయిని పాడినవారు ముద్దాడువారు
తాతలకి ముద్దమ్మ తంద్రులకి ముద్దు / అంతకన్నాముద్దు మేనమామలకి
మేన మామలగారి పట్టి నిమ్మన్ని / ఎక్కేడె బాబయ్య వెల పొన్నమానూ
మంచి గంధపు చెక్కా మామలట్లాడా / మాపట్టినిచ్చేము దిగవయ్యపొన్నా"

"అబ్బాయి మామల్లు ఎటువంటివారు / వీరులూ శూరులూ విక్రమార్కులూ
అబ్బాయి తంద్రుల్లూ ఎటువంటివారు / రాజ్యాలుయేలేటి రామలక్ష్మణులు"

బంధువర్గాన్ని పరిహసించేవి :

"అమ్మాయి మామల్లు యెటువంటివారు / చేపగంపల దగ్గర చెయిజాచువారు
పంది పిల్లానెక్కి పరుగెత్తువారు / వారుమా అమ్మాయి మేనమామల్లు"

"అబ్బాయి అత్తలు యెటువంటివారు నోటినిండా పెద్దమాటల్లవారు,.......
అమ్మాయి అత్తలు యెటువంటివారు చేతితో ఒకపనీ చేయనీవారు"

స్త్రీ పుట్టినింటి మెట్టినింటి గొప్పతనం లాలి పాటలకు వస్తువైంది. తండ్రి, తాత, మేనమామలు గొప్ప వాళ్ళైతే బిడ్డకు ఘనకీర్తి. గారాల కూచి కూడా వాళ్ళంత గొప్ప వాడనీ, అంత కంటే గొప్పవాడు కావాలనీ ఆశిస్తుంది.

మామిడి పండును గీరి పొలానికి ఎరువువేసి తేనెలు పారించి వరి పండించే ధనవంతుడి బిడ్డవో, వెండి రథం కట్టి మేఘాల్లాంటి ఎద్దుల కట్టి జవురి జవురి కూలిపంచేఅదృష్టవంతుడి పుత్రుడివా? అంటూ తండ్రి గొప్పతనాన్ని ఇతివృత్తంగా కల్గిఉంది.

"మామ్పళత్తై కీఱివయలుక్కు వురమ్ పోట్టుత్
తేన్ పాయ్న్దు నెల్ విలైయుమ్ చెల్వముల్లార్పుత్తిరన్లో
వెళ్ళిత్త్తేర్ప్పూట్టి మేగమ్ పోల్ మాడుకట్టి
అళ్ళిప్ పడియళక్కుమ్ అదిట్ట ముళ్ళార్పుత్తిరన్లో"

ఎక్కేదేమో వెండి రథం దిగేదేమో సింహాసనం మీద, ధరించేది బంగారు పథకాలు, మాట్లాడేది రాజకీయం. మధురలో గుర్రం తీసుకొని మతింపైన నాడా కట్టి తోలుకొస్తున్నారు ఏటి ఇసుకల దుమ్మురేగేట్లు.....

"ఏరువదో వెళ్ళిరదమ్ ఇఱంగువదో చిమ్మాచన్లమ్
అణివదోపొన్ పదక్కమ్ పేచువదో రాజాంగమ్
మదురైయిలే కుదిరైవాంగి మదిప్పాన్లలాడమ్కట్టి
అడిత్తువారార్ ఉంగళ్మామన్ ఆత్తుమణల్ తూల్పఱక్క"

వేల వేల మందికీ తెలుసు కోవాలని వచ్చేవాళ్లకి కార్యం చెప్పిలెక్క చెప్పే గొప్ప వాడి మనవడివా పూలు తీసుకొని పూజలు చేసే మహారాజు మనవడివా, అరటాకులు పరచి వచ్చిన వాళ్ళని చేతినీళ్లిచ్చి విందుపెట్టే మహారాజు మనవడివా అంటూ తాత గొప్పతనాన్ని తెల్పుతుంది.

"ఆరాయిరవర్క్కుం అరియవందు పార్పార్కుమ్
కారియముంచోల్లి క్కణక్కురై ప్పార్ పేరన్లో
మలరెడుత్తు పూచైచెయ్యుమ్ మగరాచర్ పేరన్లో
వాళై ఇలై పరప్పి వందారై కైయమర్తి
విరుంబి విరుందు వైక్కుమ్ మగరాచర్ పేరన్లో "

తల్లిదండ్రులకే కాక దగ్గరి బంధువులకు పసికందుపై అనురాగం. ఎక్కడికెళ్ళినా చిన్నారులకు చిన్ని చిన్ని బహుమానాలు తెచ్చిస్తారు.

"అల్లరి శాయకమ్మ బులికంటిలివిగోనమ్మా / నాతల్లీ నీకేనమ్మా పెద్దపిల్లికివ్వనమ్మా"
"సంతకెల్లిన మామ చప్పనోచ్చేత్తాడు / వచ్చినీ కిత్తాడు చిప్పల మొలతాడు "

తన బిడ్డకు తాను తప్ప దాయాదులైన బంధువర్గం ఎవరూలేరని బాధపడడం : బంగారు రథం చేసివ్వడానికి నీకు దాయాదులే లేరురా, వజ్రాల రథం చేసివ్వడానికి వంశస్థులే లేరురా, వెండి తేరు చేసివ్వడానికి అవ్వ తాతలే లేరురా, రాగి తేరు చేసివ్వడానికి సొంతవాళ్ళేలేరురా చెక్కతేరు చేసివ్వడానికి నేనున్నాను.

"తంగత్త్తేర్ చెయ్దుతర ఉన్నక్కు దాయాది ఇల్లైయడా
వైరత్తేర్ చెయ్దుతర ఉన్నక్కు వమ్చత్తార్ యారుమ్ ఇల్లై
వెళ్లి త్తేర్ చెయ్దుతర ఉన్నక్కు పాట్టి మార్ ఇల్లైయడా
చెప్పుత్తేర్ చెయ్దుతర ఉన్నక్కు చొందవంగ యారుమిల్లైయే అన్నా
కట్టత్తేర్ చెయ్దుతర ఎన్న మగన్నే నాన్నిరుక్కేన్న."

ముత్యాల్లాంటి నవ్వు అందమే ముళ్లై మల్లి పూల వంటి పల్లూ అందమే .... వట్టి గుడిసెలో ఆడుకొను పుట్టావా, పేదవారి గుడిసెలో తడి ఆరని నేలపై మొగలి రేకుల చాపలో దోగాడ వొచ్చావా, నేలంతా పల్లాలు తోగాడితే ఒత్తుకొనదా.... అంటూ తన పేదరికాన్ని వెళ్లబోసుకుంటుందీపాటలో బిడ్డతల్లి.

"ముత్తుచిరప్పళగా ముల్లైప్పూ పల్లళగా
వెత్తక్ గుడిచ్చైయిలే విళైయాడవందవన్నే
ఏళ్లై కుడిచ్చైయిలే ఈరత్ తరైమేలే
తాళ్లమ్ పాయ్‌పోట్టు తవళ్దాడ వందాయో
తరైయెల్లాం మేడుపళ్ళమ్ తవళ్గ్లన్న దాడ వురుత్తాదో"

లాలి పాటల ఇతివృత్తం పౌరాణిక, చారిత్రక, సామాజిక అంశాలతో కూడి ఉంది. తెలుగులో రామ, కృష్ణ సంబంధ గేయాలుండగా, తమిళంలో శైవ సంబంధి ఇతివృత్తాలతో ఉన్నాయి. అద్దాల పాపాయి అందచందాలు, ఆలనా పాలనా, అచ్చటా ముచ్చటా, అలంకరణ, ఆదరణ లాలి పాటలకు మూలాధారమైనాయి.

## సూచికలు


1. తెలుగు సాహిత్యంలో స్త్రీల పాటలు, కిన్నెర జూన్ 1952 పుట. 254.
2. కొట్టె కోటమ్మ, లింగవరం గ్రామం, చిల్లకూరు మండలం, నెల్లూరు జిల్లా.
3. వాకాటి సుశీలమ్మ, పాపారెడ్డి కండ్రిగ, రామచంద్రాపురం మండలం, చిత్తూరు జిల్లా.
4. తెలుగు సాహిత్యంలో స్త్రీల పాటలు - కిన్నెర జూన్ 1952 పుట.253
5. తెలుగు సాహిత్యంలో స్త్రీల పాటలు - కిన్నెర జూన్ 1952 పుట. 254
6. చు. చణ్ముగచుందరమ్ తాలాట్టు పాడల్గళ్ p.p.25


☆☆☆

## అధ్యాయం - 3

# లాలిపాటలు - కుటుంబ జీవనం

సమాజంలో ప్రాథమిక సమూహం కుటుంబం. రక్తసంబంధానికీ, శారీరకసంబంధానికీ అన్యోన్యాశ్రయానికీ గల నిరంతర సంబంధమే కుటుంబం . సమాజంలోని ప్రతి వ్యక్తి మొదట కుటుంబానికే వర్తిస్తాడు. కుటుంబంలోని పూర్వీకుల వర్తనాలే తరువాత తరం వారికి అంతో కొంతో అనుసరణీయాలు. ఈ అనుసరణీయ వర్తనాల సమానోద్దేశ్యాలే కుటుంబ వ్యవస్థని పటిష్టపరచే అంశాలు. వ్యక్తుల వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దేది, సమాజంలో పౌరులుగా నిలబెట్టేది కుటుంబమే. కుటుంబంలో సరియైన సామాజికీకరణ పొందిన వ్యక్తి సమాజంలో తన పాత్రను సమర్ధవంతంగా నిర్వహించ గలుగుతాడు. తెలుగు తమిళ లాలిపాటల్లోని కుటుంబవ్యవస్థను పరిశీలించినపుడు ఉమ్మడి కుటుంబ వ్యవస్థలోని సంబంధ బాంధవ్యాలు, ఒంటరి జీవితంలోని ఒడిదుడుకులు స్పష్టంగా వ్యవస్థను పట్టిచూపిస్తున్నాయి.

## 3.1 ఉమ్మడి కుటుంబం

తల్లిదండ్రులు, వివాహితులైన కుమారులు వారి భార్యాబిడ్డలూ, అవివాహితులైన కొడుకులు కూతుర్లు ఒక ఇంటనే నివసిస్తూ, ఒక వంటనే భుజిస్తూ ఒకటిగా జీవించడమే ఉమ్మడి కుటుంబం. అవిభక్త కుటుంబ వ్యవస్థను వ్యక్తీకరించే లాలిపాటలు తెలుగు తమిళ భాషల్లో ఉన్నాయి.

ఉమ్మడి కుటుంబంలోని సమిష్టి కృషిని కింది పాట ప్రతిఫలిస్తోంది. దైవకార్యం, గుడికట్టించటంలో కుటుంబంలోని ప్రతివ్యక్తీ పాలుపంచుకున్న తీరు వర్ణింపబడింది.

"కట్టించె మీనాయన కనకమండపము చేయించె పెదనాయన వెండిగోపురమూ
పరిపించె చిననాయన నల్లన్నిరాళ్ళు చూడబోయి మీతాత సున్నామేయించె
అడుగబోయి మీఅవ్వ అరుగు లేయించె మళ్ళిబోయి మీఅత్త మల్లెవనమేసె
త్రవ్వించె మీమామ దోడ్లోనుబావి పోసెను మీఅక్క వనములకు నీళ్ళు
వేసెను మీ అమ్మ పూలజడనీకు........"

అద్దాల పాప లాలింపు అదలింపుపై కుటుంబంలో అందరి జోక్యం ఉంటుంది. అపార్ధాలకు చోటుండదు. కస్తూరి పూల చెండుతో అమ్మకొట్టిందో, బంగారుబెత్తంతో తండ్రి కొట్టారో పాలుబోసే పాలాడితో అత్తకొట్టిందో, ఎవరు కొట్టారు నాన్నా నా ముద్దులకన్నా అంటూ పాడుతుంది లాలి

"తాయార్ అడిచ్చాళో అరళిప్పూచెండాలే / తంద్రై అడిచ్చారో తంగప్పిరంబాలే
అత్తై అడిచ్చాళో పాళ్వార్కుమ్ చంగాలే............................"

ఉమ్మడి కుటుంబంలో కోడలు అందరికీ ఒదిగి ఉంటుంది . ఏ చిన్న పొరపాటు జరిగినా అందరి ఆరడి ఉంటుంది. స్నానమాడుతున్న తమ ఉడుపులను పట్టుకెళ్ళిన కృష్ణుని చిలిపి చేష్టతో గోపికల గుండెలదిరిపోయాయి. ఈ పాటలో

"నాయత్త తిట్టునేమో యనుచును ఒకరితో ఒకరు వగచిరి
మా యాడుబిడ్డ యిపుడు కొట్టునో, మా బావ దండించునో,
నా మగడు బతక నివ్వడిక............"

ఉమ్మడి కుటుంబంలో స్త్రీలకు భర్త తర్వాత కష్టనష్టాల్లో, పనిపాటల్లో తోడ్పడేది మరుదులు. వదినంటే తల్లితో సమానం. వదిన మాటకు విలువ నిస్తారు. వదిన సీతమ్మ కోరుకునే పులిపాలు తెచ్చిచ్చేడు మరిది లక్ష్మన్న...

"పులిపాలు తెమ్మని పురుషునితో జెప్ప / తన మరిది లక్ష్మన్నా పులి వేటగాడు

........................ ఇదిగోను వదినమ్మా నీ కోరికల్లు"

కృషి సమిష్టి, ఫలితం సమిష్టిగా పిల్లల ఆలనాపాలనా అందరూ పంచుకోవడం, ఎవరికి తీరిక ఉంటే వారికే బిడ్డ ముద్దులూముచ్చట్లు. ఉమ్మడి కుటుంబాల్లోని బిడ్డ ఉమ్మడిపాప. గారాలపట్టి ఆటాపాటా అందరికీ ఆనందం. గారాబం, మారాం, గోము సమిష్టి. పసిబిడ్డ గుక్కపట్టిందంటే అందరి కళ్ళల్లో బాధ. అందరూ సముదాయిస్తారు. తన బిడ్డ ఏడుస్తుంటే కుటుంబమంతా వస్తుందని సీతమ్మ ఊరడిస్తోందీ పాటలో

"వచ్చెనేడవకు కొడుక వచ్చెనేడవకు....... / మీ అయ్యమ్మ కౌసల్య వచ్చెనేడవకు

మీ అబ్బబ్బ దశరధులు వచ్చెనేడవకు....... / మీ పిన తండ్రి లక్ష్మన్నవచ్చెనేడవకు

మీ పినతల్లి ఊరిమిలా వచ్చెనేడవకు........ / మీ తండ్రి రాములూ వచ్చెనేడవకు"

ఇంటిల్లిపాదికీ ముద్దులొలుకు పాపాయంటే ముద్దు. ఉమ్మడి కుటుంబాల్లో గారాబం ఎక్కువ. అత్తకొట్టిందా, అవ్వ కొట్టిందా, అన్న కొట్టాడా, అక్క కొట్టిందా, పెద్దమ్మ కొట్టిందా, మీ నాన్న కొట్టాడా, అసలు వాళ్ళు నిన్ను కొడతారా, ఎందుకేడుస్తావు బజ్జోకన్నా అంటూ లాలి పాడుతుంది తల్లి.

"అత్తై అడిత్తాళో ఉన్నక్కు అముదూట్టుమ్ కైయాలే

పాట్టి అడిత్తాళో ఉన్నక్కు పాల్ వార్క్కుమ్ కైయాలే

తమైయన్ అడిత్తానో ఉన్నక్కు తయిరూట్టుమ్ కైయాలే

అక్కాళ్ అడిత్తాళో ఉన్దన్ అమ్మాన్మార్వైదారో

పెరియమ్మాతప్పిదమో ఉన్నై ప్పెట్ఱాన్ అడిత్తదుండో"

కొన్ని కుటుంబాల్లో పెండ్లయిన తర్వాత కూడ ఆడబిడ్డలు పుట్టింట్లో ఉంటారు . ఉమ్మడి శ్రమ ఫలితం అనుభవిస్తుంటారు. ఆ ఇంట్లో పసిపిల్లల ఆలనా పాలనా ముద్దుమురిపెం అందరూ చేస్తుంటారు. అత్త కొట్టిందా, మామ కొట్టాడా, అవ్వ కొట్టిందా, తాత కొట్టాడా అంటూ తల్లి తన బుజ్జిపాపాయికి లాలిపాడుతుంది.

"అత్తై అడిచ్చాళో అరళిప్పూచెండాలే / మామన్ అడిచ్చారో మల్లిగైప్పూ చెండాలే

పాట్టీ అడిచ్చాళో పాలూట్టుమ్ కైయాలే / తాత్తా అడిచ్చారో తాలాట్టుమ్ కైయాలే"

తండ్రి తరపు వాళ్ళు చేసిన ఉయ్యాలకు నాలుగు పక్కల అన్నదమ్ముల పేర్లు చెక్కించి ఉయ్యాలను హంగుగా చేయించి బిడ్డను దానిలో వేసి ఊపుతున్నారని పాడుతుంది.

మాట్లాడే చిలుకలు రెండురాసి పెదనాన్న పేరు రాసి, ఉయ్యాలకు కుడి పక్కన చిన్నాన్న పేరురాసి నవ్వే చిలుకలు రెండు రాసి బాబాయి పేరు రాసి.....

"పేచుంగిళిరెండెళ్తుది పెరియప్పా పేరెళ్తుది
ఇడదు పురం తొట్టిలిలే ఇళైయప్పాపేరెళ్తుది
చిరిక్కుమ్ కిళిఎళ్తుది చిన్నప్పా పేరెళ్తుది...."

మరో పాటలో తన బిడ్డకు ఆడుకోడానికి రథం చేయించడానికి, దాయాదులు గానీ, వంశస్తులు గానీ అవ్వలు గానీ, సంబంధించిన వాళ్ళు గానీ ఎవరు లేరనీ అమ్మగా నేను తప్ప ఎవరూ లేరూ నేనే చేసిస్తాను నీకు చెక్క రథం అంటూ లాలిస్తుంది.

"తంగత్తేర్ చెయ్దుతర ఉన్నక్కు దాయాది ఇల్లైయడా
వైరత్తేర్ చెయ్దుతర - ఉన్వమ్చత్తార్ మొత్తం ఇల్లైయడా
వెళ్ళిత్తేర్ చెయ్దుతర ఉన్నక్కు పాట్టిమార్ ఇల్లైయడా
చెప్పుత్తేర్ చెయ్దుతర ఉన్నై చేర్న్దవర్గళ్ యారుమిల్లై అణా
కట్టైత్తేర్ చెయ్దుతర ఎన్మగన్నే నానిరుక్కేన్ కణ్వళరా ....."

## 3.2 అవ్వ తాత

ఉమ్మడి కుటుంబంలో అవ్వ తాతలది మొదటిస్థానం. ఇంటిల్లిపాదీ వీళ్ళ కనుసన్నలలో నడుచుకొంటూ ఉంటారు. వృద్ధాప్యంలో మనవడు మనవరాళ్ళతో కాలక్షేపం. తల్లి వైపు తాత, అమ్మమ్మ, తండ్రివైపు తాత, అవ్వ వారి అనురాగ అప్యాయతలను సంబంధ బాంధవ్యాలను లాలిపాటలు స్పష్టం చేస్తున్నాయి.

పుట్టింట్లో కాన్పయితే బిడ్డను చూడడానికి వచ్చినప్పుడు అవ్వాతాతలు ఎన్నో వస్తువులు తెస్తారు. కిందిలాలిలో దశరథుడు కుశలవులకు తెచ్చిన వస్త్రాభరణాలు ఈ పాటల్లో వర్ణింపబడింది.

"ధనము మిక్కిలి బూని ధాన్యాలు బూని / దశరథులు మీ తాత వచ్చెనేడవకు"
"నీ చిన్నికాళ్ళకు బంగారి కడియాల్ కొడుకా / మీ అబ్బబ్బ దశరథుడు పంపెనేడువకు"
"దండ కడియాల్గొనుచు దస్తీలు గొనుచు / దశరథుడు మీ తాత వచ్చుసత్యముగా"
"నీ తాత దశరథుడు నిను జూడ వచ్చు నీకేమిదెచ్చు / బంగారు కుల్లాయి బాగుగా దెచ్చు...."

కుశలవుల నాయనమ్మలైన కైకేయి, సుమిత్ర, కౌసల్యలందించే అభరణాలు, అలంకరణసామగ్రి ప్రస్తావింపబడి నాయీపాటలో

"కాళ్ళ అందెలుబూని కడియాలెబూని"
"కాళ్ల గజ్జెలు గొనుచు కంకణాలు గొనుచు"
"నీ చిన్ని చేతులకు బంగారి కాపుల్ కొడుకా"
"కంకణాలు గొనుచు కంఠీలు గొనుచు"
"మీ అవ్వ కౌసల్య వచ్చెనేడవకు"

"పుయ్యపసుపులుదెచ్చు పువ్వులు దెచ్చు / మీ అవ్వ కౌసల్య వస్తాదేడవకు"

"సూడిగమ్మిలు కొనుచు చుక్కబొట్టు గొనుచు / సుమిత్ర మీ ముత్తవ్వ వచ్చెనేడవకు"

"కాళ్ల గజ్జెలు గొనుచు కంఠమాల గొనుచు / మీ అవ్వ కైకేయి వచ్చెనేడవకు"

పసిబిడ్డ ఆటపాటే ఇంటిల్లిపాదిని ఆనందపరుస్తుంది. అల్లరి అందరినీ అలరిస్తుంది.

"ఆడంగ ముద్దమ్మ పాడంగ ముద్దు / అందరికి అమ్మాయి అల్లరి ముద్దు
తాతలకు ముద్దమ్మ తండ్రులకి ముద్దు.................."

పనిపాటల్లోసతమతమయ్యే తల్లి బిడ్డను ఏమార్చి పెద్ద వాళ్ల దగ్గర వదలి వెళ్తారు. తాతయ్య దగ్గరుంటే అవి ఇవి చూపించి ఎత్తుకొని ఆడిస్తాడని బిడ్డను బులిపిస్తోంది ఈ పాటలో

"ఉయ్యాలలూపిస్తాడు బట్ల పెయ్యను చూపిస్తాడు / నెయ్యిబువ్వా తిను తాతయ్య ఎత్తుకొనునే......."

బిడ్డల ఆటపాటలకు అవ్వలు మురిసిపోతూ ఇరుగుపొరుగులకు తమ మనవడు మనవరాళ్ళు చేసే అల్లరిచెప్పుకొని సంతోషపడిపోతుంటారు. బిడ్డ ఆటపాటలతో పొద్దుపుచ్చడం బిడ్డతోడిదే లోకంగా ఉండిపోవడం అవ్వలకేచెల్లు.

"ఆడితే పాడితే అవ్వలకు ముద్దు / చప్పట్లు తట్టితే తాతలకు ముద్దు"

తాతలకు బిడ్డల తోటిదేలోకం. చంకనెత్తికొని తిప్పుతుంటారు. తాత చంకనెక్కి ఆడుకోవడం పిల్లలకు మహదానందం.

"తత్త పుత్తడిబొమ్మ తలనిండ జడలు / తాతల్ల సంకాన ఆడు లచ్చమ్మ"

బిడ్డ ఏడుపు మానకపోతే అవ్వకొట్టిందా! తాతకొట్టరా ! ఎవరు కొట్టారే? ఎందుకేడుస్తున్నావు అని తల్లి అడగడంలో  అవ్వ తాతలకున్న మమకారం వెల్లడవుతుంది.

"తాత్తా అడిచ్చాలో తాలాట్టుయ్ కైయాలే" (తాత కొట్టారా లాలించే చేత్తో)

"తాత్తాఅడిచ్చారో తాంబుక్కయిత్తాలే" (తాత కొట్టారో చేంతాడుతో)

"పాట్టీ అడిచ్చాళో పవళ మల్లిచెండాలే" (పాలు తాపించే చేత్తో అవ్వ కొట్టిందా)

ఒక్కోసారి పసిబిడ్డ మంకుపట్టి ఏడుస్తాడు, అవ్వ ఓపికగా ఓదార్చి లాలిపాడుతుంది. అందుకే అవ్వ వస్తుంది ఆగడం చేయకు తండ్రీ అంటుంది తల్లి.

"పాట్టిమార్ వందిడువాళ్ / పాట్టుచ్చొల్లి తాళాట్ట"

అవ్వచెప్పే కథలలో పాడే పాటలలో బిడ్డజీవితం ఇమిడి ఉందని లాలిస్తోందో తల్లి

"అవ్వచెప్పే కథలే మువ్వంపు పాటలే / నీకు జీవితము తల్లీ నిదురపోవమ్మ"

తమిళ లాలిపాటల్లో వంశవారసుడుగా తాతల గుణగణాలను పుణికి పుచ్చుకొని రాజ్యాలేలడానికి జన్మించిన వాడిగా భావన కన్పిస్తుంది.

"ఆరాయిరం వర్కుమ్ అరియవందు పార్పార్కుమ్ / కారియంచ్చొల్లి క్కణక్కున్రైప్పార్ పేరన్లో"

తాతలు ఏలిన 18 రాజ్యాల్ని ఏలడానికి పుట్టినావా అంటూ

"పాట్టన్నారాండ పదినెట్టు రాజ్జియముమ్
నాట్ట ముడన్ ఆళవంద నానిలత్తు ఉళ్లవరో"

మరో పాటలో బిడ్డ ఆడుకోవటానికి వాకిట్లోనిలుచుంటే సత్యస్వరూపుడు, దయాత్మగల కరుణామూర్తి మనవడివా అని వేయిమంది వేనోళ్ల కొనియాడి పోతారంటూ తాత ధర్మగుణాన్ని కీర్తించే లాలిపాట

"చిగప్పురత్తినమే నీ దాన్తోఎన్ ఐయా నీ తెరువు వళినిర్పాయో
నిజకరుణర్ పేర సెన్టు చెయ్దిచోల్వార్ ఆయిరమ్పేర్...."

అరిటాకులు వేసి వచ్చిన వాళ్లని చేతులు కడుక్కోమని ప్రేమతో విందు పెట్టే మహరాజు మనవడివా అంటూ తాత దాన గుణాన్ని కీర్తిస్తూంది.

"వాళై ఇలై పరప్పి వందారై కైయమర్తి / విరుంబి విరుందు వైక్కుమ్ మగరాచర్ పేరన్తో....."

కూతురికి సంతానం కలిగిందంటే అమ్మమ్మ తాతయ్యలకు ఎనలేని బాధ్యతలు. బిడ్డకు కావలసిన పాలు, ఉయ్యాల, ఉగ్గుగిన్నె వంటి సమస్త వస్తువులు సమకూర్చాలి అమ్మమ్మ తాతయ్యల బాధ్యతలను ఈ లాలిపాటలు సూచిస్తున్నాయి.

"వెన్నకు యేడ్చేవు ఎత్తేవుగిన్నె / వెల్లావు నంపుదురు మీ అమ్మ తాత
పాలకు యేడ్చేవు పట్టేవు గిన్నె / పాడి బర్రెల పంపు మీ అమ్మ తాత
ఊగ ఉయ్యాల దెచ్చు ఉగ్గు గిన్నెతెచ్చు / నీ తాత జనకుడు వస్త దేడవకు"

పిల్లలకు అమ్మమ్మంటే మరీఇష్టం. రకరకాల కానుకలు తెచ్చిస్తారు. కుశలవులకు అమ్మమ్మ భూదేవి వస్త్రాభరణాలను పట్టు అంగీని, కుచ్చుకుల్లాయి తెచ్చిచ్చినట్లుగా వర్ణన

"పట్టు అంగీ గొనుచు అమ్మమ్మ భూదేవి వచ్చునేడవకు"

"మా తల్లి భూదేవి మన్నన తోనూ / నీతితో అంగీలు కుచ్చుకుల్లాలు దెచ్చు."

అలిగిన గారాల బిడ్డకు అవ్వతాతలే ఆధారం. కాసేపు మూతిముడుచుకొని అవ్వచంకెక్కి మొహం దాచుకొంటారు.

"చిలుకలు చెలరేగి జీడి కొమ్మెక్కు / అలుకతో అమ్మాయి అమ్మమ్మ చంకెక్కు."

## 3.3 తల్లిదండ్రులు సంతానం

తల్లి దండ్రులు బిడ్డకు ప్రత్యక్షదైవాలు. ఆప్యాయతానురాగాలు కురిపించే ప్రేమమూర్తులు. తల్లీ బిడ్డల బంధం అనన్యమైంది. వంశాభివృద్ధికి, కులగౌరవం కాపాడడానికీ, వృద్ధాప్యంలో తల్లిదండ్రులకి ఆసరాగా ఉండడానికి మగబిడ్డ కావాలనే అభిప్రాయం రెండు సమాజాల్లోనూ ఉంది.

బిడ్డ పుట్టాడని తెలియగానే తండ్రికి వారసుడు కలిగాడన్న ఆనందం. తండ్రిఅయిన పురుషునికి బాధ్యత పెరుగుతుంది. మగబిడ్డకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నట్లు లాలిపాటలు తెల్పుతున్నాయి. సంతానం కోసం దేవుళ్ళీ వేడుకోవడం, కలిగిన సంతానాన్ని దైవ వరప్రసాదంగా భావించడం పరిపాటి

"చిన్ని పొద్దులుండి శివరాత్రులుండీ / శివుడిస్తే కన్నాను చిన్నికృష్ణుడిని"

పూలమాలచేత పట్టుకొని అంగడివీధిలో పోతూఉంటే వేలాయుధుడు పూమాల తీసుకొని ఒడిబిడ్డనిచ్చాడని తనకు కలిగిన బిడ్డను దైవమిచ్చిన వరప్రసాదంగా భావిస్తుంది.

"పూమాలై కొండు ఎన్అమ్మా కడై తైరువే పోగయిలే
మాలైవాంగిక్కొండు వేలవర్ మడిక్కుళ్ళందై తందారో"

పూర్వ జన్మపుణ్యంవల్లనే తల్లికి దైవమే తమ యింట జనించాడని భావించి దైవాన్ని తనబిడ్డలో చూసుకొంటుంది.

"పూర్వజన్మశుభఫలంపు పుణ్యామోగాని / వైకుంఠవాసులే వచ్చి జనించె"

సూర్యవంశంలో అవతరించిన గొప్ప మాణిక్యానివో సీతకధిపతివో శ్రీరాముడివో అంటూ తనబిడ్డలో రాముడిని చూసుకుంటోంది.

"ఆయర్ కులత్తిల్ అవదరిత్త మామణియో / చీదైక్కదిపదియో చిలైయేన్దుమ్ రగుపతియో"

కొడుకు పుట్టాడనే అమితానందంతో దానధర్మాలు చేసిన తీరు వర్ణింపబడింది. పుత్రోత్సాహంతో బ్రాహ్మణులను పిలిపించి గోదానమిచ్చి నగర ప్రజలకు చక్కెరలు పంచినారట దశరథుడు.

"మగబిడ్డ పుట్టెనాని అబ్రహ్మల పిల్వనంపెనే దశరదా
గోవుల దానము ఇచ్చెనే దశరదా
అయోధ్యానగరమెల్లా దశరదులు చక్కెరలు పంచెను..."

మరో పాటలో

"వంతుగల ధన దాన్యముల బ్రాహ్మణుల కిప్పించెను."

ప్రతి తల్లికీ తన కొడుకు అందగాడు. అమిత తేజుడు. ఉదయ భాస్కరుని తేజస్సులో విరాజిల్లేవాడే.

"కోటిభాస్కర తేజుడే ఈ బిడ్డ కోమలము రంగువాడే"

"వెళ్ళి విళక్కొళియో - విడిందు వరుమ్ చూరియన్తో"

తన మురిపాల పాపను అలంకరించి మురిసిపోతుంది, అలంకరణకు బాలకృష్ణుడే తీరైనపాత్ర. చిన్నారిని చిన్నికృష్ణునిగా అలంకరించిన తీరును చూడండి.

"కనుల కాటుక దిద్దీ కస్తూరి చుక్కబెట్టీ / కలికి తురాయి గట్టీ కర్పూర హారతిస్తు
ముంగురులు దువ్వి నీకు ముత్యాలహారమేసి / మొలకు గజ్జెకట్టి మురళి నీ చేతికిస్తు"

పిల్లలు ఆడుకోవటానికి బొమ్మలు బొంగరాలు తెచ్చిస్తుంటారు. ఆడుకోవడానికి చిలుకలు, రత్నాలు తీసుకొని తండ్రి శ్రీరాముడు వస్తాడని కుశలవులను సీతమ్మ తల్లి ఊరిస్తున్నట్లు జానపద కల్పన.

"లక్షవేల గొడుగులు రంజిల్లుచుండ / చిలుకలే గొనుచు రావి రేకులు గొనుచు
రతనాలు గొనుచు శ్రీరాము మీతండ్రి వచ్చెనేడవకు"
"బంగారు బొంగరాలు బాలనీకివ్వ / మీ కన్న తండ్రి రగురాము తెచ్చేడేడవకు"

తల్లిదండ్రుల కష్టాలను తొలగించేది కొడుకన్న భావనను ఈ చరణాల్లో చూడవచ్చు. మదురలో పుట్టి పెరిగే కీర్తిదాయకుడివో దుఃఖమంతా తీర్చనొచ్చిన దొర కొడుకువో నిద్రపో.....

"మదురైయిన్ కణ్ణే మామదురై చీర్వడివో
దుక్కమెల్లామ్ తీక్కవంద - ఎందన్ దురైమగన్నే తూంగిముళి."

బిడ్డ జన్మించిన వంశం గొప్పదైతే ఘనత. రాజవంశస్థుడిగానో, శ్రీమంతుల సంతానంగానో, అయితే బిడ్డకు గౌరవం. ప్రతి బిడ్డా తల్లికి రాకుమారుడే. చోళవంశస్థుడిగా బిడ్డను భావిస్తోంది తల్లి

"చొల్లా యిరమ్ పొన్ పెట్అ చోళరుడవమ్ముచమో"

రాజ్యాల్ని ఏలడానికి పుట్టిన శ్రీమాన్‌గా భావించి లాలిపాడడం

"మదురై ఇరుగాదమ్ వాళ్‌మదురై ముక్కాదమ్ / ఐంబత్తారు దేశం ఆళవంద చీమాన్లో"

కోవలన్ అనేరాజుకి పుట్టిన వాడుగా యువరాజు కన్నబిడ్డగా భావిస్తుంది.

"కోవప్పళమో నీ కోవలన్ పెత్తకణ్ణో / ఇంజిఇళందోప్పాయ్ ఇళరాజాపెత్తకణ్ణో"

బిడ్డ తల్లిదండ్రులు సామాన్యులు కారు రాజ్యాలేలే రామలక్ష్మణులంతటివారని తండ్రుల గొప్ప తనాన్ని పరిచయంచేస్తోంది ఈ లాలిపాట.

"అబ్బాయి తండ్రుల్లు ఎటువంటివారు / రాజ్యాలు యేలేటి రామలక్ష్మణులు."

ఆకలెరిగి దానం చేసే పాండ్య రాజు మీ నాన్న అంటూ జోకొడుతుంది

"పచియఱిందు దాన్నమిడుమ్ పాండియరో ఉంగళ్‌అప్పా."

పనివాళ్లకు కూలిని కొలిచిపోసే అదృష్టవంతుడికీ, బత్తెంగాళ్ళకు బత్తెం జవురి ఇచ్చే మహిమాత్మునికి పుట్టిన బిడ్డవా అంటూ దయగల తండ్రికి పుట్టావని తెల్పుతుంది.

"అళ్ళిప్ పడియళక్కుమ్ అదిట్టమూల్లార్‌పుత్తిరన్లో
వారిప్ పడియళక్కుమ్ మగిమై యుల్లార్ పుత్తిరన్లో"

సిరిగల తండ్రికి జన్మించిన అదృష్టవంతుడని ఆనందపడుతూ బిడ్డకు లాలిపాడుతుంది. పదివేళ్లకి ఉంగరాలు, రాళ్ళు పొదిగిన పతకాలు చాలినన్ని పెట్టారు నాన్నగారు.

"పత్తు విరళ్ మోదిరముమ్ పదక్కత్తాల్‌కల్లోళియుమ్
పొదక్ కోడుత్తార్‌గళ్ పిళ్లై యుడై ఐయాక్కలో"

అచ్చేసిన పుస్తకం, ములుకున్న పేనా కలిగి పేనా పట్టుకొని రాసే పెద్ద దొర కొడుకువో, కాగితాలు తీసుకొని కార్యాలయాలకి పోయి ఖచ్చితమైన లెక్కలు రాసే గవర్నరు కన్నబిడ్డవా! నీతి నిజాయితీ గల తండ్రికి పుట్టిన తనయుడని తండ్రి ఘనతని చాటుతుంది లాలిపాట.

"అచ్చడిత్తపుత్తగముమ్ అరుంబువైత్త పేన్నావుమ్
పేన్నాపిడిత్తెళుదుమ్ పెరియదుత్తైపెట్ఱ కణ్ణో
కాగిదమ్కరేడు కచ్చేరిక్కుపోన్నాలుమ్
కచ్చిదమాయ్ కణక్కెళుదుమ్ గెవన్నర్‌పెట్ఱకణ్ణే"

పసితనంలో నాటిన భావాలు చిరకాలం నిలుస్తాయి. అందుకే చిన్నప్పుడే కథలు, ఆటలు, మాటల ద్వారా సత్ప్రవర్తన గలిగిన పౌరునిగా చేయడానికి కృషిచేస్తారు.

తండ్రి తేజాన్ని జాతి శౌర్యాన్ని నిలిపే ధైర్యసాహసాలతో వర్తించాలంటోంది తల్లి

"భావిభారత బాలవీరుడవు నీవు / నిలపరా నీ తండ్రి దివ్య తేజాన్ని
నిలపరా నీ జాతి పూర్వ శౌర్యాన్ని................."

కొడుకు విద్యాబుద్ధులు నేర్చుకొని నలుగురిలో గొప్పవాడుగా ఉండాలని ప్రతి తల్లి దండ్రి కోరుకుంటారు.

"చదువుకొని అబ్బాయి వచ్చె గాబోలు / సరస్వతీ చప్పుళ్ళు చావిళ్లలోన"

తమిళంలో పచ్చటి తాటాకులపై అపరంజి బంగారు గంటంతో ఇష్టంతో రాయడానికి పుట్టినాడని

"పచ్చై నల్ల పనవోలై పచుంపొన్నాల్‌ఎళుత్తాణి
ఇచ్చై కొండు కైయిన్నాలే ఎళుద నల్ల పిఱందకణ్ణో"

గొప్ప ఆశలు పెంచుకొంటే గుణం తగ్గిపోతుందని బుద్ధి చెపుతున్న తల్లి కన్పిస్తుందీ లాలిలో

"గద్దిలెక్కెడు బుద్ధి నీ కొద్దుకొడక / గద్దిలెక్కిన గుణము గంగపాలవునురా"

అన్ని రోజులూ న్యాయమార్గాన్ని వదలకుండా ధర్మంగా ప్రవర్తించమని తెలుపుతుందీ తమిళ పాట

"ఞాయిట్ఱు క్కిళమైయిలుమ్‌కణ్ణే / ఞాయ వళియిల్ నడందుపోడి...."

ఓర్పు సహనంతో మెలగవలసిన తీరుని లాలి పాటలో సూచిస్తుందో తల్లి

"అత్తై అడిత్తాలో ఉన్నక్కు అముదూట్టుమ్‌కైయాలే
చట్టె మన్నమ్ పొఱుత్తు చందిరనైకణ్‌వళరాయ్"

కార్తీక మాసం వ్యవసాయ దారులైన జానపదులకు గడ్డుకాలం. అలాంటి గడ్డుకాలంలో కూడా దేముడిని ప్రార్థించాలని తన బాలకు భక్తిమార్గాన్ని నేర్పిస్తుంది.

"కార్తిగై మాచత్తిలుమ్ కణ్ణేనీ / కడవుళుక్కు కైయెడీ....."

తల్లిమాట మీద పిల్లలకు గురి. మాట జవదాటరు. తన మాట మీరని తనయునిగా తీర్చి దిద్దాలనుకుంటుంది తల్లి

"తల్లన్న మాటలూ తానాలకించేడు / తల్లన్నపాటలూ తనువుతో విన్నాడు
తల్లన్న మాటలూ ప్రేమతో విన్నాడు / తల్లన్నపాటలూ తనువుతో విన్నాడు"

తల్లిమాట కాదనని ధనంజయుడివి నీవేనా అంటు లాలి పాడుతుంది.

"తాయ్‌చోల్ తవరా దన్నందియా నీదాన్తో"

కుల గౌరవాన్ని కాపాడే బాధ్యత మగబిడ్డదే అనే భావాన్ని సూచించే తమిళ లాలిలో శంఖులాంటి పాలాడిలోని పాలు తాగేయ్యావా మీకులం పేరు చెప్పడానికి! పాలు తాగి నిద్రపోరా తాతగారి కులం పేరు చెప్పడానికి అని ఉంది.

"చంగుప్పాల్ కుడుత్తిడువాయ్ ఎన్‌కణ్ణే ఉంగల్‌కులమ్ పేర్‌చొల్ల

పాల్‌కుడిత్తుక్కణ్‌వళరాయ్ ఎన్ కణ్ణేపాట్టన్ కులమ్ పేర్‌చొల్ల"

తలకొరివి పెట్టడానికి తన కంటూ పుట్టిన మగ బిడ్డ కావద్దా అని భర్తని ప్రశ్నిస్తునట్లు పాడే లాలి.

"మున్‌కాట్టి కొళ్ళివైక్క మూత్తమగన్ కుడిమగన్‌దాన్

పిన్‌కాట్టి కొళ్ళివైక్క పిఱంద పిళ్ళై వేండామో?"

కుటుంబసభ్యులు అనాదరించిన స్త్రీ వేదన వర్ణనాతీతం. ఎవరికీ చెప్పుకోలేని మనోవేదనను బిడ్డకు చెప్పుకొని హృదయభారాన్ని తగ్గించుకోవడం ఈ పాటలో కన్పిస్తుంది.

"మీ తండ్రి రామయ్య యిల్లు యిరసీ పెండ్లియాడె

ఇలు యిరిసీ పెండి యాడి ననుమరిసీ అడవికంపె

మీ తాత దశరధుడు నా మీన దయదప్పె

మీ అవ్వ కంసల్య మీ అవ్వసుమిత్తిర

మీ అవ్వ కయికమ్మ నా మీన దయ దప్పే

మీ బాబయ్య లచ్మయ్య నా మీన దయదప్పె"

బిడ్డ పూర్ణాయుష్కుడుగా ఉండాలని కోరుకుంటుంది. కుటుంబం క్షేమంగా ఉండాలని ఆశిస్తుంది. దేవతల ఆశ్శీస్సుల కోసం ప్రార్థిస్తుంది తల్లి.

"నిద్రకు నూరేళ్ళు నీకు వెయ్యేళ్ళు / నినుగన్న తండ్రికి నిండునూరేళ్ళు"

"దేవేశుడా విధాత నీకుతా / దీర్ఘాయునొసగు గాత"

"దినదినము పాపణ్ణి దీవించిపొండి / దేవలోకములోని దేవతల్లారా."

శ్రీరంగం వెళ్ళి అందరిని సంభాషణలతో నిత్యం గెలిచి నూరుకోట్లఏండ్లు జీవించాలని ఆశీస్సులిస్తూ లాలిపాట.

"చీరంగమ్ అడి ఎన్‌పోణ్ణే చెమందదణ్‌కో వాదాడి

వాదాడి వందునిత్తం వాళ్ళ వేండుమ్ నూరుకోడి"

ఆడబిడ్డంటే 'అడ' బిడ్డకాదు. మైనస్ కాదు. ఇంటికి అదృష్టాన్ని తెచ్చే లక్ష్మి. ఇంటిల్లిపాదికి ఆనంద జ్యోతి. ముద్దు ముచ్చటా తీర్చే మురిపాల తల్లి. ఆటపాటలతో అలరించే కల్పవల్లి. అమ్మా నాన్నల స్థితినెరిగి వర్తించే వరాలమూట అని తెలుగు తమిళ లాలిపాటలు తెలియచేస్తున్నాయి.

కూతురు పుట్టిందని తల్లిదండ్రులే కాక, బంధువులు దిశలెల్ల పరవశమవుతున్నాయట...

"వరపుత్రి ఉదయమందె సుఖమునను తరుణి పరవశమునొందె
గిరిరాజుమోదమందె దిశలెల్ల మిక్కిలి తెలివినొందె"

"చిన్నినా అమ్మాయి పుట్టిన్న నాడు
స్వాతివానలు కురిసె సముద్రాల కడను
పాలవానలు కురిసె బంధువులకెల్లా"

కూతురు పుట్టిందని గిరిరాజు ధనధాన్యాలు దానమిచ్చాడని తెల్పుతోంది ఈ లాలిపాట.

"గిరిరాజు నిను కనగ నతిముదవుపుట్ట / శరధిస్నానము చేసి వస్త్రములు కట్ట
పరగ ధనధాన్యమ్ముల దానమిచ్చె / ధరణిలో పార్వతీ అని పేరు పెట్ట"

కూతురిని భారత పుత్రిగా భావించి జాతికే అంకిత మిస్తుంది.

"జోజో ముద్దులబాల జోజో పరమసుశీలా / జోజో కోమలగాత్రీ జోజో భారతిపుత్రీ"

పుత్ర శోకంలో ఉన్న భార్యాభర్తలకు తొలకరి మెరుపులా అమ్మాయి పుట్టిందని ఆనందిస్తున్నారు.

"పుత్రశోకాగ్నిలో పొరలేటిమాకు / తొలకరి మెరుపు మాచిలకల తల్లి"

తమ కడగండ్లు తీర్చడానికి గౌరీదేవి తమ యింటి కుమార్తెగా అవతారమెత్తిందని అనుకుంటున్నారు అమ్మ నాన్నలు.

"శ్రీ గౌరిదేవి మా చింతలుదీర్ప / అమ్మాయి రూపునా అవతారమెత్తె"

కూతురుని కళ్యాణ సుందరిగా అభివర్ణిస్తూ కళ్యాణసుందరికి నల్లగాజులు తొడుగంటుంది.

"కరుత్త వళైయలెడుడా కల్యాణ చుందరిక్కు"

సుందరేశ్వరుని మనువరాలికి ఎర్రగాజులు తొడగమంటూంది

"చెగప్పువళైయలెడుడా సుందరణార్ పేత్తిక్కు"

ఆడపిల్ల పుట్టలేదని బాధపడుతున్న ఒక అంశం తమిళ లాలిపాటల్లో కన్పిస్తుంది. చనిపోతే ముఖంపైగప్పిన గుడ్డతీసి చూసుకుంటూ రేవు వరకూ ఏడ్చుకొంటూ రావడానికో ఆడపిల్లన్నా లేదే అని బాధపడే ఓ జంట ఈ పాటలో

"మంగైయదు తన్నైచ్చిరైత్తు ముగత్తుముడి తన్నై ఇరక్కి
అంగమదు కడల్ వరైక్కుమ్ అళుదువరప్పిళ్ళై యిల్లై"

అందాల బాలకుమారి తమ సంపద అని, అమ్మాయి బాలహోయలు భువి నేలగల శక్తిగలవనీ ముచ్చట పడుతుంది ఓ ముద్దులు మూటగట్టే చిన్నారిని చూసి కన్నతల్లి.

"తమ్మిలను బోలు కనులు, ముంగురులు తుమ్మెదల బారుమిగులు
అమ్మాయి బాలహోయలు జగమెల్లనెమ్మదిని బ్రోవజాల
ముఖము వీక్షింపరమ్మ యీబాల కొమారి సొమ్ము సుమ్మా"

చిట్టి తల్లి ఆటాపాటా అల్లరి ఇంటిల్లిపాదికీ ముద్దుమురిపెం. మేనమామకు మరీ ముద్దంట.

"ఆడంగముద్దమ్మ పాడంగముద్దు / అందరికి అమ్మాయి అల్లరి ముద్దు
తాతలకి ముద్దమ్మ తండ్రులకి ముద్దు / అంతకన్నా ముద్దు మేనమామలకి"

అమ్మాయి ఆడినా పాడినా, నవ్వినా అసలు అమ్మాయి నట్టింట నడయాడుతుంటే ఇంట్లోని అందరికి పన్నీటి జల్లు

"ఆట మాణిక్యమే పాట మాణిక్యమే / నట్టింట అమ్మాయి రత్న మాణిక్యమే
ఆడంగ ముద్దమ్మ పాడంగ ముద్దు / నట్టింట అమ్మాయి నవ్వంగ ముద్దు."

చిట్టి తల్లిఏడిస్తే కన్నతల్లి మనసుకు కలిగే బాధ అపారం.

"అమ్మణ్ణి కన్నుల్లు తమ్మిపువ్వుల్లు / తమ్మ పువ్వులలోని కమ్మ తేనెల్లు
చిన్నారి కళ్లలో కన్నీటిజల్లు / కన్నీరు చూపకే కరగునెడదల్లు"

"చక్కని నాతల్లి గుక్క పట్టింది / చెక్కుటద్దాలలో చెదిరినేసంజ"

అమ్మాయి ఏడుపుకు కొండలదిరాయట

"చిన్నినా అమ్మాయి చీమంతెకద్దు / ఏడ్చేటి ఏడ్పుకు కొండలదురును."

పసిపాప ఏడ్చినపుడు కన్నీరు పారిన విధాన్ని వర్ణించిన తీరు తమిళంలో ఇలా ఉంది.

ఎవరు కొట్టి నీవు ఏడుస్తున్నావు, నోరంతా తేనెలొలికేట్లు, నీవు ఏడ్చగా వచ్చిన కన్నీరు ఏరులైపారి, ఏనుగుల్ని స్నానమాడించి అల్లంతోటకిపారి, నిమ్మతోటల్లో వేర్లకుపారి, పసుపుతోటకుపారి, ఇంకా వేడిగా మరుగుతున్నాయే అమ్మఒడినిండి నాన్న పంచె తడిసి........

"ఆరడిచ్చా నీఅళ్లుదే కణ్ణేవాయెల్లాయ్ తేన్నొళుగ,.....
అంగళ్లుద కణ్ణీరు ఆరాప్ పెఱుగి కణ్ణే
ఆన్నై క్కుళిప్పాట్టి కుళముమ్ పెరుగి కణ్ణే
ఇంజిక్కుపాంజి- కణ్ణే ఎలుమిచ్చైక్కుమ్ వేరుపోట్టు
మంజలుక్కుపాంజి- కణ్ణేమఱుగుదే కణ్ణీరు
తాయిన్ మడినెఱంజా- కణ్ణే తగప్పన్నారు వేట్టి నన్నంజా"

అమ్మాయికి రంగురంగుల బట్టలు వేసి రంగురంగులగాజులు తొడిగించి అందంగా అలంకరించి కనులారా చూసుకోవాలని తల్లి మనసు ఆరాటపడుతుంది. అమ్మాయినే యేం అబ్బాయిని కూడా!

"చిన్నినా అమ్మాయి చీర కేడిస్తే / నేయవోయి సాలీడ నేత్రాన పట్టు
మురుస్తుసాలీడు మూడునెల్లునేసె / వేడుకతో అమ్మాయి వెయ్యేళ్ళుగట్టె"
"ముత్యాల బొట్టెట్టి పట్టుచీరగట్టి,...... / ఆడబోయిన చోట మాడదొరకింది
మాడక్కు చేయింతు మద్ది కాయల్లు......................"

నదిలో స్నానం చేసి అందమైన పట్టుచీరగట్టి కోనేట్లో స్నానమాడి కుంకుమరంగుపట్టుచీరగట్టి

"ఆత్తుల తలై ముళ్లుగి అరుంగమలర్ పట్టుడుత్తి
కుళత్తిలే తలై ముళ్లుగి కుంకుమక్కలర్పట్టుడుత్తి...."

గాజుల బత్తుణ్ణి పిలిచి చిన్నారిబుల్లి చేతులకు రంగు రంగుల గాజులు తొడిగిస్తారు తల్లులు

"చిన్నారిపొన్నారి గాజుల్లశెట్టి- తేవేమా అమ్మాయికి తేనెగాజుల్లు
నవ్వుతూ తొడిగిస్తు నల్లగాజుల్లు పాడుతూ తొడిగిస్తు పచ్చగాజుల్లు
ఏరేరి తొడిగిస్తు ఎర్రగాజుల్లు - నిలుచుని తొడిగిస్తు నీలి గాజుల్లు"

ఈ అంశం తమిళంలో

"వారుమయాచెట్టి వందిఱంగువాసలిలే,.....
కరుత్త వళైయిల్ తోడు కణ్ణాడి వళైయిల్ తోడు
నీల వళైయిల్ తోడు నిఱత్తు క్కొరువళైయిల్ తోడు"

అమ్మాయి మేని రంగుకి మరింత మెరుగులు దిద్దడం కోసం వాడినమైపూతలు కోనేట్లో తెప్పలై తేలుతున్నాయంటూ....

"అలిమేలు మంగమ్మ ఆడిన్న పసుపు / అప్పయ్య కోనేట తెప్పలై తేలు...."

తమిళంలో తమ బిడ్డను మదుర మినాక్షిదేవిగా భావించి కొలనులో స్నానం చేయించిన తీరుని పాడుతుంది.

"నాళినఱుక్కుమంచై మీనాళుక్కు నన్నాళి పచ్చమంచై
అరైచ్చువళిచ్చాలో మీనా అంచువగై కిణ్ణత్తిలే
తేచ్చుకుళిప్పాళో మీనా తొప్పమెల్లామ్ పూమణక్క
కొడత్తోడు చీవక్కాయో- మీనాళుక్కు
కొడత్తోడు నల్లెణ్ణై అళ్లిక్ కుళిప్పాళో మీనా"

కాటుక తీసి అందమైన బొట్టుపెట్టుకొని ఉచ్చి రుద్ది పాపటతీసి అందంగా దువ్వుకోని మొగలిపువ్వు ముడుచుకొని పత్తి పరుపులో పడుకొన్న రామచిలుకవా నీవు అంటున్న లాలిపాట పాప అలంకరణకు అద్దం పడుతుంది.

"అంజనమై యెడుత్తు అళగానబొట్టుమ్ వైత్తు
పత్తణామైయెడుత్తి ఎన్ చెల్వమే పొంగాన బొట్టుం వైత్తు
ఉచ్చిపూవైత్తు ఉయర్న్ద చిగపిళైత్తు
పంజనై మెత్తయిలే నీపడుక్కుమ్ పచుంగిళిమే....."

తమ ఇంటిలోని అమ్మాయిలంతా చిలకలు, హంసల్లు, కోవెల్లను బోలిన వారని తెలియజేస్తుంది.

"చిలుకల్లు మాయింటి చెలికత్తెలమ్మ
హంసల్లు మాయింటి ఆడపడుచుల్లూ
కోవెల్లు మాయింటి కొత్త కోడలు"

ఆడపిల్లని ఓర్పుకి సహనానికి మారుపేరుగా పెంచాలన్న తల్లుల అభిలాషను తెల్పే అంశాలు అరుదు. ఇది సీతాదేవి చరిత్ర చుట్టూ అల్లుకొని ఉంది.

"కాచరే జానకిని కందకుండాను
పాలిచ్చి ముద్దాడ బలము తగ్గేను
వనములకు ఏగవలె వనితపతితోను"

మరో పాటలో

"పాలుతాగునపుడే నీకు / పాడవలయు సీత చరితము
భూమి మీద అడుగిడునపుడే / భూరి విద్యలు నేరువవలెను"

ఆడపిల్ల పుట్టుకను నిరసించడం, పెంపకంలో వివక్షతలాంటి అంశాలు లాలిపాటల్లో కన్పించవు. అమ్మాయి పుట్టుకని ఆశించారు. అల్లారు ముద్దుగా అపురూపంగా పెంచారు. ఆటపాటలకు ఆనందించారు. అయితే వంశోద్ధారకురాలుగా గానీ, గొప్ప పదవులను పొంది, రాజ్యాలను ఏలాలని గాని, కీర్తి ప్రతిష్టలు పొందాలని గానీ, వీరనారిగా పరిణతి నొందాలని గానీ, తల్లిదండ్రులు భావించినట్లు లేదు.

లాలిపాటల ఆధారంగా తల్లిదండ్రులు సంతానానికి ఉన్న అనుబంధాన్ని, అనురాగాన్ని పరిశీలించినపుడు తల్లి పాత్ర గణనీయమైంది. పిల్లల పెంపకం ఆలనా పాలనా తల్లిమీదే ఎక్కువ. సంతానాన్ని సత్ప్రవర్తన గల పౌరులుగా పసిప్రాయంలోనే తీర్చిదిద్దాలనే ఆరాటం. అందుకు అనుగుణంగా భావాలను ప్రోది చేయటానికి తల్లి కృషి చేస్తోంది.

## 3.4 మేనమామ

తల్లి సోదరుడు మేనమామ. తల్లిదండ్రుల తరవాత ప్రాధాన్యం మేనమామలది. పిల్లలకు మేనమామ దగ్గర చనువు ఎక్కువ. సోదరికి సంతానం కలిగిందని తెలిస్తే మేనమామల ఆనందం అంతా ఇంతా కాదు. ద్రావిడ సమాజ వివాహ సంస్కృతిలో మేనరికం సాధారణం అక్కచెల్లెలుకి కూతురు పుట్టినా కొడుకు పుట్టినా అన్నదమ్ములకు ఇష్టమే. పిల్లలపై అప్యాయతానురాగాలు పంచుతూ వాళ్ళకు జరిపే వేడుకల్లో మొదటి స్థానం వహిస్తారు. కష్టనష్టాల్లో ఆప్యాయతతో ఆదరించేది మేనమామలే. పసిబిడ్డ పసిడికంటే మిన్న మేనమామలకు. సోదరికి సంతానం కలిగిందనే ఆనందంతో బంగారాన్ని కొలిచి ఇస్తున్నాడు మేనమామ ఈ లాలిలో

**"తంగమ్ పిఱందు తవళ్ందు విళైయాడయిలే**
**తంగమ్ అళందు తరువార్ ఉన్‌మామన్"**

మరోపాటలో బంగారాన్ని కొలుస్తున్నపుడు సోదరికి బిడ్డ కలిగిందనే వార్తవిని బంగారం కొలుస్తున్న విషయాన్ని మరిచి పోయి ఆతురతతో వచ్చి బిడ్డను చూచుకొన్న మేనమామ కన్నిస్తారీ లాలిలో

"తంగమ్ పిఅందు తవళ్ళన్దు విళైయాడయిలే

తంగతైమఅందు తవిత్తు వందతాయ్మామన్"

తల్లి పుట్టింటివారు గొప్పవాళ్ళయితే బిడ్డకు గొప్ప. మేనమామల సిరిని ,శౌర్యాన్ని, చిన్నారికి తెలుపుతుందీ లాలిపాట.

"అమ్మాయి మామల్లు ఎటువంటివారు / మెడలనిండా రత్నాలహారాల వారు

అడ్డపాగాల వారు అంగీలవారు / వేడ్క గుర్రాలెక్కి వేటాడువారు"

"అబ్బాయి మామల్లు ఎటువంటివారు / వీరులూ శూరులూ విక్రమార్కులూ"

తమిళ లాలిపాటల్లో అరకు పంచె కట్టుకోని సభామండపానికి పోతే అరకు పంచె తళుకులతో సభామండపమే తళుక్కుమంటుంది. సరిగంచు బట్టలు కట్టుకోని సన్నిధికి పోతే జిలుగులతో సన్నిధంతా వెలిగిపోతుంది అంటూ బిడ్డమేనమామల గొప్పదనం చాటుతుందీ లాలి.

"అరక్కు వేష్టి కట్టి అరణ్మనైక్కు పోనాలుమ్

అరేక్కె చలచలక్కుమ్ అరణ్మనైయుమ్ పూమణక్కుమ్

చరుగై లేంజి కట్టి చన్నదిక్కే పోనాలుమ్

చరుగ చల చలక్కుమ్ చన్నదియుమ్ పూమణక్కుమ్."

వెండిబెత్తం పట్టుకొని వేటకుక్కలతో మేనమామలు వేటకు పోయేవారని మేనమామల గొప్పతనాన్ని తెల్పుతుంది.

"వెళ్ళిప్పిరంబెడుత్తు వేట్టైక్కునాయ్పిడిత్తు

తంగమ్ ఉరైక్క కల్లుండు తళైంచిరుక్క మామనుండు."

"రాజులను పోలిన మామలుంటే తనబిడ్డకు ఆ రాజలక్షణాలు రావడంలో సందేహముండదని భావిస్తోంది ఓ తల్లి

రాజుల్ల బోలు మామల్లు ఉంటే / రచ్చలు ఏలంగ సందేహ మేమి."

పిల్లలకు తండ్రి దగ్గరకంటె మేనమామ దగ్గర చనువెక్కువ. అందుకే తల్లి కూడా బిడ్డకు ఏమేమి కావాలన్నా మేనమామ నడగమంటుది.

పాలకు పాడావు, తిండితీర్థాలకు గిన్నెలు మేనమామలు సమకూరుస్తారని తెల్పుతున్నాయి లాలిపాటలు.

"అబ్బాయి చెలరేగి మామ భుజమెక్కు / మామ భుజమెక్కి మరియేమి అడుగు

పాల్దాగు గిన్నడుగు పాడావునడుగు / నెయ్యి దాగు గిన్నడుగు వెండొత్తులడుగు."

"పాపమా అబ్బాయి పాలకేడిస్తే / పాడి ఆవుల పంపిరి మేనమామల్లు."

పాడి ఆవుల కొమ్ములకు కుచ్చులు కట్టి తెచ్చారనీ, పాలు తాగేందుకు గిన్నె, పండు తినేందుకు పాత్ర, నెయ్యి తాగేగిన్నె, మేనిఛాయ చూసుకోడానికి అద్దం అన్నీ తెచ్చారట

"కొంబుక్కు కుప్పి కట్టి కొండువందార్ పాల్పచువై
అందిప్పట్టాల్ వాపచువే అరుమమగన్ పాల్ కుడిక్క
పాల్ కుడిక్క కిణ్ణి పళమ్ తిన్నుమ్ చోణాడు
నెయ్కుడిక్కుమ్ కిణ్ణి నిఱమ్ పార్కుమ్ కణ్ణాడి...."

మరోపాటలో పాలుపట్టించడానికి పాలాడితెస్తే పగడాలనోరు నొప్పి పుడుతుందని బంగారు పాలాడి తీసుకురావాలని పోయి ఉండారట మేనమామలు. మార్కెట్టు వీధిలో పాలాడి తీసుకొని ముక్కు దగ్గరవజ్రం పెట్టించి తెచ్చాడట మామ.

"పాల్చంగు కొండాల్ పవళవాయ్ నోగు మెన్ను
పొన్చంగు వాంగివర పోఱార్ గళ్ ఉన్మామన్
మార్కెట్టు కడై తిఱందు మదిప్పాన చంగెడుత్తు
వాయ్క్కు వైరమ్ వైత్తువాంగి వారార్ఉన్మామన్"

మామ తెచ్చిన అందెలరవళి బుల్లి పాపాయి పరుగుల్లో విన్పిస్తోందని తల్లి మురిసిపోతోంది.

"కణ్ణాల్ చిరుచలంగై కాలు రెండుమ్ మణిచలంగై
ఓడుణా ఓచ్చైయిడుమ్ ఉంగళమ్మాన్ పోట్టచలంగై"

కష్టనష్టాల్లో ఆదుకొని కాపాడే రామావతారంగా మేనమామని భావింపజేస్తోంది లాలి.

"రక్షించు మామయ్యా రామావతారం"

మేనమామలను పరిహసించడమూ లాలిపాటల్లో కన్పిస్తుంది.

"అబ్బాయి మామల్లు ఎటువంటి వారు / చేప గంపల దగ్గిర చెయిజాచువారు
పందిపిల్లానెక్కి పరిగెత్తువారు / వారు మా అమ్మాయి మేనమామలు"

## 3.5 మేనత్త

తండ్రి సోదరి మేనత్త. పుట్టింటిలో స్వతంత్రతతో మెలిగే ఆడబిడ్డంటే, మెట్టినింట పరతంత్ర అయిన కోడలికి ఈర్ష్య. వీరిద్దరి సంబంధాలూ చిటుకుపొటుకు. ఇంటి చాకిరీ చేయడానికి కోడలు వచ్చిందనీ, ఆడబిడ్డ అటు పుల్ల ఇటు వేయదు. అంతే కాదు చీటికి మాటికి చిరాకు ప్రదర్శిస్తూ మాటలంటారని తల్లి మేనత్తల గూర్చి తెల్పుతుంది లాలిపాటల్లో.

"అమ్మాయి అత్తలు ఎటువంటివారు / చేతితో ఒకపనీ చేయనీవారు"

"అబ్బాయి అత్తలు ఎటు వంటివారు / నోటి నిండా పెద్ద మాటల్ల వారు"

వదిన ఆడబిడ్డల పరిహాసాలు ఈ పాటలో ప్రసక్తమవుతున్నాయి

"ఓయల్ల ఓయల్ల వంకాయ పుల్ల / నల్లావులచల్ల నీయత్త కనుమెల్ల"

తన ఆడబిడ్డ చాలా అసాధ్యురాలనీ ఆమె కోపానికి అంతులేదని నరసింహావతారంగా పేర్కొంటుంది.

"నట్టింట మీ అత్త నరసింహావతారం"

ఇంటిల్లిపాదినీ సూచిస్తున్న పాటల్లో అత్త కొట్టిందా కస్తూరి పూలచెండుతో, తంగేడు పూలచెండుతో, అల్లి తామరపూల చెండుతో కొట్టిందా లేక అమృతం పోసే చేత్తో కొట్టిందా లేక కాటుకలు రాసే చేత్తో కొట్టిందా అని ప్రశ్నిస్తూ లాలిస్తున్న తీరులోఆడబిడ్డకు సోదరుని సంతానంపై ఉన్న మక్కువ, ఆప్యాయత, అనురాగంతో కూడిన అధికారం స్పష్టమవుతుంది.

"అత్తై అడిత్తాళో అరళిప్పూ చెండాలే"

"అత్తై అడిత్తాళో అవారంబూ చెండాలే"

"అత్తై అడిత్తాళో అల్లి మలర్ చెండాలే"

"అత్తై అడిత్తాళో ఉనక్కు అముదూట్టుమ్ కైయాలే"

"మామి అడిత్తాళో ఉనక్కు మైతీట్టుమ్ కైయాలే"

బుల్లి పాపాయిని బుజ్జగించి బువ్వపెట్టడం, చేదోడుగా పాపాయి పనులు అందుకోవడంలో ఆటపాటల్లో పాలుపంచుకోవడంలో మేనత్తగా, ఆడపడుచు సహాయ సహకారాలు ఇంట్లో అందివస్తాయి.

"అత్తైమార్ వందిడువార్ అడుక్కళైచ్చోఱుట్ట"

ఇంటి కోడలు పనిపాటలతో సతమతమవుతూ ఉంటే ఆడపడుచు పసిపిల్లలతో ఆడుతూపాడుతూ కాలం గడుపుతూవుంటుంది. ఒడిలో పడుకోబెట్టుకోని బుజ్జగించి లాలించి నిద్ర పుచ్చుతుంది. అత్త ఒడిలో పడుకొని ఆడుకొనే పసిపాపా నిద్రపో అంటూ పాడే లాలిపాటలో మేనత్త దగ్గర పాపాయికున్న చనువు వ్యక్తమవుతుంది.

"అత్తైమడిమేలుమ్ - అమ్మాన్మార్‌తోళ్ మేలుమ్

వైత్తువిళైయాడుమ్ - మామణియే కణ్‌వళరామ్"

మేనత్తను నక్షత్రంతోనూ, తండ్రిని రాజుగాను భావించి నక్షత్రం తోనూ, రాజుతోనూ ఆడుకోను పుట్టినట్లుగా వర్ణిస్తుంది పాట.

"వెళ్ళియో ఉన్‌మామి వేందన్లో ఉన్‌తగప్పన్

వెళ్ళిక్కుమ్ వేందన్నుక్కుమ్ విళైయాడ పిఱందామో"

వివాహితలయిన ఆడపడుచులు పుట్టింటికి వస్తారంటే పిల్లలకు ఆనందం మేనత్త మిఠాయిలూ, కానుకలు బొమ్మలు తెస్తారని ఎదురుచూస్తారు. పులిగోరునీ, గొలుసుల బొమ్మనీ మేనత్తశాంతమ్మ తీసుకొని వస్తుందని సీతమ్మ లాలిస్తుంది.

**"అయోధ్యలో అత్త శాంతమ్మ / తొయ్యాలి పులిగోరు గొలుసులబొమ్మ**

**మీ అత్త శాంతమ్మ తెచ్చు సత్యముగా...................."**

**"బంగారు గిన్నెలో పాలూనెయ్యిపోసి / శాంతమ్మ మేనత్త తెచ్చునేడవకు"**

## 3.6 చిన్నాన్న పెదనాన్నలు

బిడ్డ పెద్దనాన్నగారు తల్లికి బావగారౌతారు. బావలను గౌరవ స్థానంలో ఉంచి భయంతో ప్రస్తావించిన విధం కన్పిస్తుంది. తనభర్త అన్నలు గొప్పవారుగా ఉంటేనే తమకూ గొప్ప అనే భావన ఎక్కువ. బిడ్డపెదనాన్నలు పెద్ద పెద్దవైన గొప్ప పనులు చేసేవారని తెలుపుతుందీ లాలిపాట.

"చేయించె పెదనాన్నా వెండిగోపురము."

ఈ అంశం తోటే తమిళంలో పెదనాన్నలంతా పెద్దదొరబిడ్డలని సూచిస్తూ పెద నాన్నల గొప్పతనాన్ని కీర్తిస్తుంది.

"పెరియప్పామార్ గళెల్లామ్ పెరియదురైమార్‌గళామ్."

చిన్నాన్న : చిన్నాన్నలకు బిడ్డలకు గల బంధం చాలా దగ్గరిది. పెదనాన్నలన్నా నాన్నలన్నా భయపడే బిడ్డలు చిన్నాన్న దగ్గర మరింత చేరువగా ఉంటారు. చిన్నాన్నలు బిడ్డలను బాగా ఆదరించి, అలరింప చేస్తారు. బిడ్డలకు కావలసినవన్నీ చిన్నాన్న ద్వారా తెప్పిస్తారు అమ్మలు. అడగకనే కూడా తెచ్చిస్తారు బాబాయిలు.

"పిన తండ్రి లచ్చుమయ్య వచ్చెనేడవకు / వచ్చెయాడవకయ్య తెచ్చేడేడవకు
ఏలేలి ఉంగరాలు ఎండుంగరాలు / సిటికెనేలి ఉంగరాలు చిన్నుంగరాలు
బొట్నేలు ఉంగరాలు బొమ్మంచు చీర / పుట్టుబొద్దులు తెచ్చు పులిగోర్లుదెచ్చు
పాలకావిడదెచ్చు పాలాడదెచ్చు / ఉగ్గుకావిడదెచ్చు ఉయ్యాలదెచ్చు"

అన్నీ అమర్చే చిన్నాన్న కనిపించకపోతే బిడ్డపై దయదప్పి రాలేదని, తనని కష్టాలపాలు చేయడమే కాక బిడ్డలు పుట్టి ఉంటారన్న దయ కూడా లేకుండా మా చిన్నాన్న ఉన్నారని చింతిస్తుంది సీతమ్మ....

"నీ బాబాయి లచ్మయ్య నీ మీనాదయదప్పె"

మరోపాటలో పెదనాన్నకు నాన్నకు పనుల్లో సాయంగా ఉంటారని తెలుపుతూ కుటుంబంలో ప్రతి ఒక్కరూ పనుల్లో భాగస్వామ్యం వహించే తీరుని తెలియజేస్తుందీ లాలి

"చేయించె పెదనాన్న వెండి గోపురము
కటించె మా నాయన కనక గోపురము
పరిపించె చిననాయన నల్లన్నిరాళ్లు"

బిడ్డకు చేసి ఇచ్చిన ఊయల తొట్టికి కుడి పక్కన చిన్నాన్న పేరు చెక్కించెనని మరో పక్క నవ్వే చిలుకల్ని చిత్రించి చిన్నాన్న పేరు రాయించెననీ ఉందీ పాటలో

"ఇడదుపురమ్ తొట్టిలిలే ఇళయప్పాపేరెళుది
చిరిక్కుమ్ కిళిఎళుది చిన్నాప్పా పేరెళుది"

### 3.7 పెద్దమ్మ పిన్నమ్మ

తల్లి అక్కచెల్లెల్లు లేదా తోడికోడళ్లు బిడ్డకు పెద్దమ్మ, పిన్నమ్మలవుతారు. సాధారణంగా ఉమ్మడి కుటుంబాల్లో తోడికోడళ్లు ఇంటి పనులు చేస్తూ భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా కుటుంబాలను నడుపుతుంటారు. తెలుగు లాలిపాటల్లో పెద్దమ్మ ప్రస్తావన లేదు.

తమిళంలో నిన్ను కన్నవాళ్లు ఎక్కడన్నా కొడతారా నాచిట్టితండ్రీ ఇది పెద్దమ్మ తప్పిదమే అంటూ పాడుతుంది.

"పెరియమ్మ తప్పిదమో ఉన్నై పెట్ఱార్ అడిత్తదుండో"

కుశలవుల జోలల్లో పిన్నమ్మలైన మాళవి, శృతకీర్తి, ఊర్మిళలు కుశలవులకు కానుకలు తెస్తారని పాడుతుంది సీతమ్మ:

"ఉంగరమ్ములు గొనుచు ఉయ్యాల గొనుచు

పెగ్గి ఊర్మిళ పిన తల్లి వచ్చు నేడవకు"

ఈ పాటలోని పెగ్గి పదం తోడికోడళ్ళ మధ్య నున్న పొరపొచ్చాలకు ఈర్ష్యా అసూయలకు అద్దం పడుతుంది.

మరోపాటలో మంగళ హారతుల తోనూ మణి హారాలతోనూ మాళవి, శృతకీర్తి వస్తారని ఏడుపునాపి నిద్రపొమ్మని లాలిస్తుంది.

"మంగళ హారతులతో మణి హారములతో

హంగుగా మాళమి శృతకీర్తి వచ్చునేడవకు...."

**3.8 అక్కచెల్లెలు :** స్త్రీలు పనిపాటలకు వెళ్లే కుటుంబాల్లో పనిమీద బయట వెళ్లినపుడు పసిబిడ్డకన్నా పెద్దదైన అక్కపై పిల్లల బాధ్యత పడుతుంటుంది. ఏడ్చేబిడ్డను ఓదార్చడం ఆకలి తీర్చడం, బొమ్మలతో ఆడించడం, నిద్ర పుచ్చడం వంటి ఆలనా పాలనా వాళ్లదే.

ఏడుస్తున్న చెల్లిని ఓదార్చే అక్క ఈ లాలి పాటలో కన్పిస్తుంది

"ఏడవకు యేడవకు వెర్రిచెల్లమ్మ

ఏడిస్తేనీ కంట్లో నీలాలు కారు

నీలాలు కారితే నేజూడలేను

పాలయిన కారవే బంగారు కండ్ల"

ఏడుస్తున్న చిట్టి చెల్లెకి రొట్టెముక్క పెట్టి బుజ్జ గిస్తున్న అక్క..

"ఏమె ఓచిట్టి ఏడవకే ఈరొట్టె

ముక్కావిరిచి పెట్టి నీకు పాడుతాజోకొట్టి"

ఎంతకీ ఏడుపు ఆపకుంటే బొమ్మతో ఆడిస్తానని ఆశపెట్టుంది. బొమ్మ లేదనే విషయం గుర్తొచ్చి తమ పేదరికానికి చింతిస్తూ చెల్లిని ఓదారుస్తుంది.

బొమ్మ తెచ్చి ఇవ్వనా నే బొమ్మతో ఆడించనా

మరి బొమ్మ లేదే మన అమ్మా పేదరాలే...

అమ్మ పాలకోసం అలమటిస్తున్న చెల్లిని ఓదార్చడానికి వీలు గాక తల్లికి కాకితో కబురంపాను అమ్మరాలేదు నేనేం చేయను అని తన అశక్తతను వెల్లడిస్తున్న తీరులో వారి దయనీయ స్థితి కళ్లకు కన్పడుతుంది.

"అమ్మను రమ్మని పాలిచ్చి పొమ్మని

కాకితో కబురంపాను ఆ కాకితో కబురంపాను

ఈ కాకి చేరలేదు ఆకబురు అందలేదు

మన అమ్మ రాలేదు నీ ఆకలాగలేదు

మరి అమ్మ రాలేదు నీ ఆకలాగలేదు

మరి అమ్మ రాక నీ ఆకలాగక ఏంచేయాలి- నేనేంచేయాలి...."

అల్లరి ఆపకుంటే తినే వస్తువులన్నీ వేరేవాళ్ల పిల్లలకు పెట్టేస్తానంటుంది

"బెల్లము పెట్టుతాను నీ అల్లరి ఇకమాను

ఇల్లా అల్లరి చేస్తే వాళ్ళ పిల్లకు పెట్టేస్తాను"

బుజ్జగింపులకు ఏడుపు మానక పోతేనో అల్లరి ఆపక పోతేనో బెదిరింపులకై నా లొంగుతుందా చిట్టిపాపాయి బూచాడొచ్చి ఎత్తుకు పోతాడని బెదిరించింది. చిన్నిచెల్లికి భలేధైర్యం. జంకలేదు. పాపం ఏం చేస్తుంది. అక్క కూడా మరో పెద్ద పాపాయే కదా.

"బూచోడొస్తాడని ఎత్తుకుపోతాడనీ

నిను పట్టుకుపోతాడని చెల్లిని నేను బెదిరించాను

చిన్న చెల్లిని నేను బెదిరించాను

బూచోడురాలేదు మాచెల్లీ బెదరలేదు

ఈ కుక్క భయం లేదు ఆపిల్లి భయం లేదు."

తమిళ లాలిపాటలో తన బిడ్డతో ఆట పాటా పంచుకోవడానికి తన కష్ట సుఖాలు వెల్లబోసుకోసుకోవడానికి తనకు అక్క చెల్లెళ్లు లేరని బాధపడుతుంది.

"అక్కాళ్ ఇల్లై తంగై ఇల్లై"

ఏ స్త్రీకయినా కష్ట సుఖాలు తెల్పుకోవటానికి తోబుట్టువులుండాలి. తన కెవ్వరూ లేరని బాధపడుతోంది

"అణ్ణన్ ఇల్లై తంచిఇల్లై కణ్ణే ఎనక్కు"

## 3.9 అన్నదమ్ముళ్లు

ఒక బిడ్డ బిడ్డాకాదు ఒక కన్ను కన్ను గాదు అని సామెత. ఒక బిడ్డ ఉంటే ఆడుకోవటానికి అల్లరి చేయటానికి పెద్దయ్యాక బాధలు సంతోషాలు పంచుకోవటానికి మరోబిడ్డా ఉండాలని అంటారు. ఎవరు కొట్టలేదు ఐదువేళ్లు వాతలు పడలేదు తమ్ముడి తోడు కావాలని ఏడుస్తున్నాను అనటంలో పై అంశం ప్రస్ఫుట మవుతుంది.

"ఆరుమ్ అడిక్కవిల్లై ఐవిరలుమ్ తీండవిల్లై
తానా అళుగిన్ఱాన్ తంబిదునై వేణుమెన్ఱు"

తెలుగు, తమిళ లాలిపాటలు ఉమ్మడి కుటుంబ వ్యవస్థను ప్రతిబింబజేస్తున్నాయి. పనిపాటలు సమిష్టిగా చేయటం, బిడ్డల ఆలనాపాలనా ఇంటిల్లిపాదీ చూసుకోవటం, ముద్దుముచ్చట్లకు మురిసిపోవటం ఉమ్మడి కుటుంబంలోని వ్యక్తుల మధ్య ఉండే సంబంధ బాంధవ్యాలకు, ఆప్యాయత, అనురాగాలకు అద్దం పడ్తున్నాయి. పాటలన్నీ పసిబిడ్డ చుట్టూ అల్లుకొని, బంధువర్గాన్ని పరిచయం చేస్తున్నాయి.

★★★

# అధ్యాయం - 4

# లాలిపాటలు - సామాజిక జీవనం

కుటుంబం తర్వాత వ్యక్తి అభివృద్ధికి తోడ్పడేది సమాజం. నాగరిక సమాజానికి జానపద సమాజం భిన్నమైనది. జానపద సమాజంలో పల్లె వాతావరణం ప్రతిబింబిస్తుంది. వ్యవసాయం - పంటలు, పశుపోషణ, కులాలు-వృత్తులు, వ్యాపారం, ఆహార సంబంధాలు, కరువు కాటకాలు, ఐశ్వర్యం, పేదరికంతో కూడిన సమాజం కన్పిస్తుంది. తెలుగు తమిళ లాలిపాటలు కూడా పై అంశాలను ప్రతిబింబిస్తున్నాయి.

## 4.1 వ్యవసాయం - పంటలు

తెలుగు తమిళ భాషా ప్రాంతాల్లో అత్యధిక సంఖ్యాకుల వృత్తి వ్యవసాయం. జానపదుల జీవనం, ప్రాణం వ్యవసాయం. వారి ఆచార వ్యవహారాలు, పండుగలు పబ్బాలు, సాహిత్యం వ్యవసాయంతో ముడిపడి వుంటాయి. జానపద సాహిత్యంలోని లాలిపాటలు అదును పదును, వానావంగడం, కరువు కాటకం, గొడ్డుగోద, పొలంపుట్ర, గింజ గట్ర ప్రతిఫలింప జేస్తున్నాయి.

బిడ్డకు పాడిన లాలిపాట విని జొన్నలు పండినాయని తెలుపుతుందీ పాట

"జోలల్లు పాడితే జొన్నల్లు పండు"

మరో పాటలో అమ్మాయి చేనులో సౌభాగ్యాలు పండాయనీ, అబ్బాయి చేలల్లో రాజనం పండిందని, పాపకర్మలు చేసిన వారి చేలల్లో పల్లేరు కాయలు పండినాయని తెలుపుతుంది.

"అమ్మాయి నీచేను ఏమిపండింది / సౌభాగ్యం పండింది. సరస మాడింది
అబ్బాయి నీ చేను ఏమి పండింది / రాజనం పండింది లక్ష్మి కోరింది.
పాపకర్మల చేను ఏమి పండింది / పల్లేరు పండింది పదట కలిసింది."

తమిళ లాలిపాటల్లో తొలకర్లు పడడం, దున్నడం, ఎరువులు చల్లడం, నీటిపారుదల, విత్తనాలు చల్లడం నాట్లు నాటడం, ధాన్యరాశులు లాంటి అంశాలు ప్రస్తావితమై ఉన్నాయి.

మదురై నగరానికి తూర్పున ఉన్న పొలాల్లో తొలకర్లు పడినాయి

"మదురైక్కుమ్ నేర్కిళక్కే మళైపెయ్యక్కా నలితే"

వెండి నాగలి చెక్క పట్టుకొని చొక్కనాధుడు వేకువజామున్నే నాగలి కట్టి బంగారు నాగలి చెక్క పట్టుకొని దున్నడానికి వెళ్ళాడట.

"వెళ్లి కలప్పైకొండు చొక్కర్ విడికాలం ఏర్పొట్టి
తంగక్ కలప్పె కొండు చొక్కర్ తరిచుగళుమ్ పోనారామ్"

మామిడి పండు గుజ్జుని పొలానికి ఎరువుగా వేశారని తెలియజేస్తుందో చరణం.

"మాంపళత్తై కీఱి వయలుక్కు వురంపోట్టు"

జవురి విత్తనాలు చల్లినపుడు వైగైనది అళగర్ కొండ తీర్థం వచ్చి పొలానికి పారినాయట

"వారి విదైపావి వైగైనది తీర్థంవందు / అళ్ళి విదైపావి అళగర్ మలై తీర్థంవందు"

ముత్యాల్లాంటి విత్తనాలు చల్లి మెరియం మసూరీల పైరునాటి పగడాల గొడుగు పట్టుకొని చొక్కనాధుడు పైరు చూడటానికి పోతుంటే వంగదేశపు ఆవు పొలంలోకి దిగి మేస్తూ ఉంటే శృంగారమైన విల్లుతో తరిమి కొట్టినాడట.

"ముత్తు విదైపావి మిళగుచ్చంబా నాత్తునట్టుప్
పవళక్ కొడై పిడిత్తు చొక్కర్ పయిర్ పార్కపోగ. తే
వంగాళం చిట్టు వయలిరంగి మేయుదున్ను
చింగార విల్లెడుత్తు తెటిత్తారామ్ అంబిన్నాలే"

బిడ్డ మేనమామలు అడవుల్నినరికి రాళ్లని లోపలకి పూడ్చేసి పొలంగా మార్చినారంట దానిలో ఏమేమి పండుతుంది అంటే అన్నీ పండుతాయని, పెట్టినవన్నీ పైరవుతాయని, వేసిన వన్నీ మొలుస్తాయని, పట్టిన చోట్లల్లా పండుతుందనీ తన పుట్టింటి వారి పొలం ప్రాశస్త్యాన్ని తెలియజేస్తుంది.

"కాడు వెట్టి నాడాక్కి కర్కలెల్లామ్ ఉల్లళుత్తి
చీమై పెట్ఱు వారార్గల్ రాచముడి అమ్మాన్మార్
అమ్మాన్మార్ ఎల్లైయిలే ఎన్నవైత్తాల్తోప్పాగుమ్
వైత్తపయిర్ వళరుమ్ వాళైవైత్తాల్ తోప్పాగుమ్
చేర్తపయిర్ వళరుమ్ తెన్నై వైత్తాల్ తోప్పాగుమ్
తొట్టణడమ్ తులంగుమ్ తోట్టమ్ పయిరాగుమ్."

మేన మామల ఎల్లల్లో పండే వాసనల ద్రవ్యాల వివరాలను తెలుపుతుందీ పాట. అల్లంపండుతుంది, తీగలకు మిరియాలు పండుతాయి, ఏలకులు కాస్తాయి, ఇన్నూరు పిందెలు వదులుతుంది, జాజికాయలు కాస్తాయి మేనమామ ఎల్లలో.

"కొత్తింజి కాయ్క్కుమ్ కొడిమిళగు పించువిడుమ్
ఏలక్కాయ్ కాయ్క్కుమ్ ఇరునూరు పించు విడుమ్
జాదిక్కాయ్ కాయ్క్కుమ్ తాయ్మామాన్ ఎల్లైయిలే"

**ధాన్య విశేషాలు :** తెలుగులో వరి, జొన్న, చనగలు (గుగ్గిళ్లు),రాగులు, పెసలు, జీడి, సారపప్పు, మొక్క జొన్నలు మొదలైన ధాన్య విశేషాలు, పప్పులు కన్పిస్తున్నాయి.

**వరి :** "మూలింట్లో వున్నాయి ముంగారివడ్లు"

**జొన్న :** "జోలలకు జొన్నకూడు బాలలకు వరికూడు"

**చనగలు :** "నూరు గరిసెల సెనగలూ నీళ్లలో నానబోయించి తెచ్చీ

**రాగులు :** "నట్టింట ఉండాది రాగుల రాసి"

**పెసలు :** "ఫలములూ పచ్చి పెసలా ఇచ్చిరా చెలులకుమా చంద్రముఖాలూ"...

**జీడిపప్పు :** "జీడి పలుకులు తెచ్చి పెట్టెద గాని బిడ్డు సేతలు మాను"

సారపప్పు : "సారపలుకులు తెచ్చిపెట్టిద గాని సరసాలు మాను"

మొక్కజొన్న : "పాపాయి పిక్కలు మొక్కజొన్న పొత్తులు"

తమిళ లాలిపాటల్లో నువ్వులు, ఆవాలు, మిరియాలు, వరిలాంటి ధాన్యాలు ప్రస్తావితమై ఉన్నాయి.

నువ్వులు : "ఎళ్లు ఇరునాళి" (నువ్వులు రెండు నాళి (కొలత)

ఆవాలు, మిరియాలు : "కడుగుమ్ మిళగుమ్ మిదందువరుం కప్పలివే" (తేలుతూవచ్చే పడవలోని ఆవాలు మిరియాలు)

వరిలో నేడు మసూరీలనబడే వాటిలో నాలుగు రకాలు మసూరీలను ప్రస్తావించి ఉన్నారు. మసూరి వడ్లని 'చంబానెల్' అంటారు.

"చీరగచ్ చంబా నెల్లినైందు" (జిలకర మసూరీ వడ్లుతో కలిపి)

"కల్ చంబానెల్ విలైయుమామే కణ్ణే" (రాళ్ల మసూరీలు పండుతాయి బాబు)

"కడుగు చంబా నెల్ విలైయుమ్" (ఆవాల్లాంటి మసూరీలు పండుతాయి)

"ముత్తు విదైపావి మిళగుచ్చంబానాత్తు నట్టుప్" (ముత్యాల్లాంటివి విత్తనాలు నాటి మిరియాల మసూరి నారు నాటి)

ఇవి కాకుండా తమిళంలో తోటల పెంపకం గూర్చి తమిళ పాటలు తెల్పుతున్నాయి. పసిపాప హాయిగా నిద్రపోవడానికి గాలి కోసం ఈ తోటలు పెంచినట్లు తల్లి కల్పన.

వీటిలో కొబ్బరితోట, బత్తాయిల తోట, అరటి తోట, ఆకుతోట, మామిడి తోట, ఇప్పతోట, నిమ్మతోట, దానిమ్మతోటలు, మొదలైనవి.

**కొబ్బరి తోట** : "చేర్త పయిర్ వళరుమ్ తెన్నైవైత్తాల్ తోప్పాగుమ్"

**బత్తాయితోట** : "మేర్కే నిలంవాంగి ఎన్ పెత్తారుక్కు మరచ్చిని వైత్తుతోప్పాక్కి"

**అరటితోట** : "వడక్కే నిలం వాంగి ఎన్పెత్తారుక్కు వాళై వైత్తుతోప్పాక్కి"

**ఆకుతోట** : "కీళక్కై నిలంవాంగి ఎన్పెత్తారుక్కు కీరై వైత్తుతోప్పాక్కి"

**మామిడితోట** : "మేర్కే నిలంవాంగి ఐయా ఉన్నక్కు మాన్దోప్పు ఉండుపణ్ణి"

**ఇప్పతోట** : "కిళక్కే నిలమ్ వాంగి ఐయా ఉన్నక్కు ఇలుప్పైప్పూ ఉండుపణ్ణి"

**నిమ్మతోట** : "ఇంజి పయిరాగుమ్ ఎలుమిచ్చై తోప్పాగుమ్"

**దానిమ్మతోట** : "మంజల్ పయిరాగుమ్ మాదులైముమ్ తోప్పాగుమ్"

ఇవి కాక ఏలకులు, జాజికాయలు, మిరియాలు, అల్లం, పసుపు లాంటివి కూడా బిడ్డ మేనమామల చేలల్లో పండుతాయని పుట్టింటి వైభవాన్ని బిడ్డకు పాటల్లో తెలియజేస్తున్నట్లున్నవి.

**ఏలకులు** : "ఏలక్కాయ్ కాయ్క్కుమ్ ఇరునూరు పించువిడుమ్"

**జాజికాయ** : "జాదిక్కాయ్ కాయ్క్కుమ్ తాయ్మామన్ ఎల్లైయిలే"

పసుపు : "మంజల్ పయిరాగుమ్......"

అల్లం : "కొత్తింజి కాయ్క్కుమ్........"

మిరియాలు : "కొడిమిళగు పింజివిడుమ్"

లాలిపాటల్లో తెలుగు తమిళ ప్రాంతాల్లో పండే పంటలు. వారి ఆహారపు అలవాట్లు, వంటకాలలో ఉండే. తారతమ్యం లాలిపాటలు స్పష్ట పరుస్తున్నాయి.

బెల్లం / చక్కెర : తెలుగు లాలిపాటల్లో బిడ్డ బెల్లమడిగినట్లు ప్రస్తావన. మరోపాటలో బిడ్డమాటలు పంచదార లాగా తీయగున్నాయని ప్రసక్తి.

"పిండి వంట జున్ను పాలు బెల్ల మడిగేవు"

"పాపాయి పలుకులు పంచదార చిల్కలు"

తమిళ లాలిపాటల్లో బిడ్డకు చెవులు కుట్టడానికి తెచ్చిన సారెలో భాగంగా బెల్లం, చక్కెర ఉన్నాయి. కొల్లత్తు వెళ్లం, కోట్టాత్తు రామర్ వెల్లం, మణ్ణిల్లా వెల్లం, అచ్చువెల్లం కొల్లత్తు చక్కరై, వడగత్తి చక్కరై అని ప్రసిద్ధి వహించిన ప్రాంతాలతో బెల్లం, చక్కెరల ప్రసక్తి ఉంది." కొల్లత్తు వెళ్లం, కోట్టాత్తు రాయర్ వెల్లం" (కేరళ దేశంలోని కోవలం ప్రాంతపు బెల్లం దానిలో నూ కోట్టుత్తురా ముడి బెల్లం)

"మణ్ణిల్లా వెళ్లం మదువిల్లా పచ్చరిచి (మట్టికాని బెల్లం నూకలు కాని పచ్చి బియ్యం)

.........ఎన్ తంగమే అచ్చు వెల్లం అయిరం" (నాబంగారా వెయ్యి బెల్లం అచ్చులు)

"కొల్లత్తు వెల్లముమ్ కోట్టాత్తుచ్చక్కరైయుమ్ (కోవలం వెల్లం, కొట్టాతు చక్కెర)

"వేలికరుంబాక్కి వడకత్తి చక్కరై అక్కి" (కంచెమున్న చెరుకును ఉత్తరాది చక్కెర చేసి)

"కొచ్చిమిళగు కొళ్ళత్తు చక్కరై" (కొచ్చిన్ మరియు కోవలం చక్కెర)

**ప్రకృతి సహజంగా లభించే తినుబండరాలు :** ప్రకృతి సహజంగా లభించే పండ్లు, పప్పులు, తేనె, లాంటి తినుబండరాలు కూడా తమిళ తెలుగు పాటల్లో ప్రస్తావితమై ఉన్నాయి.

**పండ్లు :** తెలుగు లాలిపాటల్లో మామిడి పళ్ళు, రేగుపండ్లు, ములకల పండ్లు, నారింజపండ్లు అరటిపండ్లు, వెలగపండ్లు, దోసపండ్లు, పాలపండ్లు, దొండపండ్లు, పనసపండ్లు, ఖర్జూరాలు, చింతపండు ప్రసక్తి కన్పిస్తుంది. ఇవన్నీ దాదాపుగా గర్భవతి నెలసరిగా కోరిన కోరికలుగా లాలిపాటల్లో ప్రస్తావితం.

"మనసైతే మామిడి పండ్లే తిన్నాను"

"రేగుబండ్లు కోరే..... / ములకపండ్లు గోరే........

నారికేళాలు గోరే........ / అరటిపండ్లు గోరే........

వెలగపండ్లు గోరే........ / దోసపండ్లు గోరే"........

"పాలపండు తిన్న పాలరుగ వన్ని"

"దొండపండని అంతదోసిలొగ్గెరు"

"పనస పండని అంత పరుగులెత్తేరు"

"కాంత ఖర్జూరమునైన గోరు"

"దోర చింతల గోరు మా పద్మగంధి"

తమిళ పాటల్లో కన్పించే పండ్లు ఇవి - కొబ్బరి కాయలు, చెరుకు గడలు, మామిడిపండ్లు, పనసపండ్లు, తొనలు, అరటిపండు, జామపండు.

"ఎళ్ళు ఇరునాళి ఇళందేంగాయ్ మున్నూఱు" (నువ్వులు రెండు శేర్లు లేత కొబ్బరి కాయలు మూడు వందలు)

"కట్టిక్కరుంబో కణువిల్లా చెంగరుంబో" (గట్టిచెరుకో, గణుపులు లేని ఎర్రచెరుకో)

"కుఱై చేరాద మాంగనియుమ్" (గుజ్జునిండిన తీయ మామిడి పండ్లు)

"పరువప్ పలాచ్ చులైయుమ్" (బాగా పక్వాని కొచ్చిన పనస తొనలు)

"గొయ్యాప్పళమో కొంజ వంద రంజిదమో" (జామ పండువో ముద్దాడవచ్చిన వాడివా)

"వాళైప్పళమో వైగాచి మాంబళమో" (అరటిపండువో వైశాఖ మాసపు మామిడి పండువో)

తేనె : తేనె చిన్న పిల్లలకు ప్రతి నిత్యం తినిపిస్తే మాటలు బాగావస్తాయంటారు, గర్భవతులకూ పెడతారు.

"టేకుచెట్ల మీద తేనె మనసాయె";

"టేకి మానుల జుంటితేనె మనసాయె";

"తేనెకి తెల్లని అట్లు మనసాయె"....

తమిళ పాటల్లో సీతాన్వేషణకు పోతూ రాముడు అముదం చెట్టు బెరడులో తేనె పోసుకొని వెదుకుతూ తిరిగాడంటూ

"ఇరామర్ చీదైయై క్కాణామల్.....

అమణక్కుత్ తండువెట్టి అదునిఱైయ తేనడైచ్చు........"

"చెల్వమగన్ వాయ్ తిఱందాల్ తేన్ చిదరుమ్" (బంగారంటి బిడ్డ నోరు తెరిస్తే తేనె చిందుతుంది)

## 4.2 పశు పోషణ

వ్యవసాయంతో పాటు పశుపోషణ కూడా జానపదులకు ప్రధాన వృత్తి రైతులు పశువులను పాడికోసమే కాకుండా ఎరువు కోసం వ్యవసాయం పనులకు పనికి వస్తాయని పోషిస్తారు.

తల్లిపాలులేనీ, చాలని పిల్లలకు ఆవు గేదె లేదా మేకపాలు పట్టిస్తారు.

గోవుల్ని కాచె గొల్లవాని అల్లుడిగా కృష్ణున్ని పేర్కొంటుంది ఈ లాలిపాట.

"గోపాలకృష్ణమ్మ యెవ్వరల్లుడూ

గోవులను కాచేటి గొల్లలల్లూడూ"

మరో పాటలో ఏనుగులు గుఱ్ఱాల ప్రస్తావన కన్పిస్తుంది.

తొఱ్ఱినాగన్నకి తోడెవ్వరమ్మా
ఏనుగుల్ని కాసేటి యెఱ్ఱిడేతోడు
గుఱ్ఱాల్ని కాసేటి గురవడె తోడు

తమిళ లాలిపాటలు కుటుంబపెద్దపొలాల్లో పశువులు నడయాడుతూ మేస్తున్న తీరుని తెలియజేస్తున్నాయి.

"కుడుంబనంబి చోలైయిలే నడమాడి మేంబడైయుమ్
నల్లతంబిచోలై పాల్పచు మేంచువరుమ్

ఒక కన్న తల్లి తన బంగారు బిడ్డకు సమయానికి పాలు అందాలని ఆరాటంతో కొండమీద మేసేటి పశువులు, చెట్లను మేసేటి పశువులు పసిపాప పాలకు ఏడ్చగానే, సాయింత్రం గుడిలో గంటలు మోగగానే ఇంటికి తిరిగి రావాలని కోరుతుంది.

"మలైమేల్ పచుమేయ ఎన్కణ్ణే మగిళమణి ఓచైయిడ
చెడిమేల్ పచుమేయ ఎన్కణ్ణే చెల్వమణి ఓచై యిడ
అంది పట్టాల్ వాపచువే ఎన్ అరుమైమగన్పాల్కుడిక్క"

పాలతో వచ్చే జున్నుపాలు, మీగడ, పెరుగు, వెన్న, మజ్జిగ, నెయ్యి, మొదలగునవన్నీ లాలిపాటల్లో ప్రస్తావితమై ఉన్నాయి.

పాలు : పాలకు సంబంధించి పులిపాలు, ఆవుపాలు, ఎల్లావులు పాలు, ఎర్రావుల పాలు పలుచోట్ల ప్రస్తావితమై ఉన్నాయి.

"పులి జంపి పులిపాలు దొన్నెల్లబట్టి"
"ఆవుపాలూ గోరె చెలియ ఆవు పాలూగోరే"
"యేడ్చేటి అమ్మాయికి ఎర్రావు పాలు"
"ఏడ్చేటి అబ్బాయికి ఎల్లావుల పాలు"
"పచ్చి పిండితిని పాలారగించి"
"మజ్జిగ పెరుగు మీరు, మీగడల కాంక్షదీరగ గ్రోలుడీ......"
"లాలిమితో నీకా వెనక వెన్న వుంచేనూ..... అప్పారావోయీ"
"ఆవు నేయి అతిరసాలు కౌసల్య బంతులకు వడ్డించెనూ"

"ఏడు పిడకలు దెచ్చి దాయలు వేసి
ఎండలో పులిజున్ను వండెరామన్న"

జున్ను తమిళ పాటల్లో ప్రస్తావితం కాలేదు.

తమిళ లాలి పాటల్లో కాచిన పాలు, తోడు పెట్టిన పెరుగు, వెన్నల గురించిన ప్రస్తావనతో ఒక పాట ఉంది. ఈ పాటలో బిడ్డను నిద్రపొమ్మని బతిమాలుతూ బిడ్డకు కాచిన పాలూ ఇస్తాను. తోడుపెట్టిన పెరుగు ఇస్తాను. చిలికి తీసిన వెన్న పెడతాను నిద్రపోరా నిద్రపోనిద్రపో అని లాలిస్తుంది.

"కాయ్చ్చియ పాలుమ్ తరేన్ / కడైన్దెడుత్తు వెణ్ణై తరేన్

తోయ్చ్చ తయిఱుమ్ తరేన్ / తూంగుడా తూంగు తూంగు"

"పొంబలై పాల్ కుడిచ్చా పులిప్పు తట్టి పోగుమిన్ను

. .....పులిప్పాలై వూటియల్లో......."

"మనిషాలు పాలుకుడిచ్చాల్ మందం కట్టి పోగుమిన్ను

...... మాన్పాల్ ఊత్తియల్లో"

"ఆట్టుప్పాల్ ఊట్టియున్నై ఆదరిక్క పార్తాలుమ్

ఆటు కడిక్కుమ్ మరం అత్తనై ఖుమ్ మొట్టై యడా"

"పచుంపాల్ కొడుత్తు ఉన్ పచి తీర్కపార్తాలుమ్

పరుత్తివిదై ఇళ్లైయడా పచు పాలై తరలైయడా"

"మోర్ కుడిక్కుం కిణ్ణి ముగం పార్కుం కణ్ణాడి"

## 4.3 కరువు

వర్షాలు పడక పంటలు పండక, ఎండలకు ఎండి పోయిన పైరుపంటలతో తిండికి కూడా గడవని కాలం కరువు. భారత దేశంలో ఎన్ని జీవనదులున్నా కొన్ని ప్రాంతాలు నీటి ఎద్దడితో సతమతమవుతుంటాయి. ఎంతో దూరం నుండి కడవలతో నీళ్లు మోసుకొని రావడం గ్రామీణ ప్రాంతాల్లో అను నిత్యం కన్పించే దృశ్యం - ముఖ్యంగా ఇంటిలో నిత్య కృత్యాల కవసరమైన నీటిని సమకూర్చడం ఇల్లాలి బాధ్యతగా చూస్తుంటారు.

"నీల్లో సే మీ అమ్మ నీల్ల కెళ్ళింది నీల్లాకెళ్ళింది"

తమిళ పాట బాలింత బిడ్డకు పాలివ్వలేని దుస్థితిని దయనీయంగా వర్ణిస్తోంది. ఆవు పాలిచ్చి ఆకలి తీరుద్దామంటే పత్తిగింజలు లేక ఆవు పాలివ్వలేదు. మేకపాలు పోసి ఆదరిస్తామనుకుంటే మేకలు కోరికె చెట్లన్నీ మోడు బారిపోయి ఉన్నాయి. తల్లిపాలు పోసి నిన్ను పోషిస్తుంటే పెద్ద యుద్దమొచ్చి కరువు రావడంతో కోతినై పోయానురా అంటూ విలపిస్తోంది.

"పచుంపాల్కొడుత్తు ఉన్పచితీర్కపార్తాలుమ్

పరుత్తివిదై ఇల్లైయడా పచుపాలై తరలైయడా

ఆట్టుప్పాల్ ఊట్టియున్నై ఆదరిక్క పార్తాలుమ్

అడుకడిక్కుమ్ మరమ్ అత్తనైయుమ్ మొట్టైయడా

పిళ్ళైప్పాల్ ఊట్టి యున్నై పోచనైగళ్ చెయ్దిడవే

కొళ్ళై యుద్ధం పంచమ్ వందు కురంగాగి పోనేండా"

జానపదులు ఆశాజీవులు. వానకోసం ప్రతి ఏడు ఎదురుచూస్తారు. వానలు పడితే పశువులకు పచ్చిక, ప్రజలకు తిండి సమృద్ధిగా లభిస్తుంది. ఎండలు తగ్గి వర్షాలు పడి పశువులు పచ్చికమేస్తే బిడ్డల ఆకలి తీరాలి. భూమి పండాలి. బిడ్డ ఆకలి తీరాలి అంటూ లాలిస్తుంది ఈ పాటలో

"కోడై అళియ వేండుమ్ కోళై మళై పెయ్యయ వేణుమ్
మాడు కడుక్క వేణుమ్, కుళందై పచియార వేణుమ్
బూమివిళైయ వేణుమ్, పుళ్లై పచి ఆరవేణుమ్."

## 4.4 వ్యాపారం

లాలిపాటల్లో వ్యాపార అంశాలు ఎడనెడ దొర్లినాయి. వాటిని పరిశీలించినపుడు తెలుగు లాలి పాటల్లో గాజుల వ్యాపారం, పండ్ల వ్యాపారం, వస్తుమార్పిడి విధానం కన్పిస్తుంది.

గ్రామీణ ప్రాంతాల్లో గాజుల మలారాన్ని భుజానికి తగిలించుకొని చేతిలో జమకాళం పట్టుకొని వీధివెంట అమ్ముతూ వెళుతుంటారు. గాజులు కావలసిన వారు గాజుల బత్తున్ని పిలిచి గాజులు వేయించుకుంటారు. చిట్టి తల్లులకు రంగురంగుల గాజులు తొడిగించి కన్న తల్లులు కనులారా చూసుకొంటుంటారు. ఈ అంశం తెలుగులో

"గాజుల్ల శెట్టి రావోయి కనకాల సెట్టి రావోయి,......
మావాడకొచ్చి మాయింటి కొచ్చి
మాకన్న తల్లికి గాజులు తొడుగు"

"వావా వళైయల్ చెట్టి వందిఱంగు పందలిలే"
కోలవళైయల్ ఎడు గుణత్తు క్కొఱుపచ్చై ఎడు

**పండ్ల వ్యాపారం :** పండ్లను గంపలో ఉంచుకొని ఊరూవాడా తిరిగి పండ్లమ్ముతుంటారు. పిల్లలు పండ్లమ్మేవారిని చూచి, కావాలని పట్టుపడతారు. అందుకే వ్యాపారులు పిల్లలు ఆడుకొనే ప్రాంతాల్లోతిరిగి తిరిగి అరుస్తూ ఉంటారు.

"ఆడపోయిన తాన పండ్లమ్ముతుండ్రి"
వినిమయ రూపంలో వరహాలు కన్పిస్తున్నాయి

"యిందమ్మ వరహాలు పెట్టవమ్మ పండ్లు
ఎత్తిన వరహాలు గంపలో పోసే
ఎంచి ఏడు పండ్లు దోసిట్లో పోసె"

తమిళంలో దానిమ్మ పండ్లు అమ్మి వచ్చిన డబ్బుతో వాళ్ళనాన్న మామిడి పిందెల గొలుసుకొని తెస్తారంటోంది ఓ అమ్మ

"మదురైతాన్ పాళైయమామ్ ఎన్న ఐయా ఉనక్కుమాదుళంగా వియాపారమమ్
మాదుళంగా తాన్ విత్తు ఎన్నక్కు మాంగమాలై వాంగిడువారు"

వ్యాపార సంబంధమైన సంత, వస్తువుని మతింపు వేయడం, వస్తువు తరం చూడడం, బాగుందా లేదా అని వేసుకొని చూడడం, బేరంచేసి ధర నిర్ణయించడం లాంటి అంశాలు తమిళపాటల్లో కన్పిస్తున్నాయి.

మధురలోని పశువుల సంతలో పరుగులు తీసే పశువులను వెంటాడే పశువుకు వెలకట్టే మంత్రి మామామ అంటుంది.

"మానామదురైయిలే మాడు విక్కుమ్ చంద్రైయిలే
మాడోడి విలైమదిక్కుమ్ మందిరరో ఉన్ మామన్"

వెండి గొలుసులు వెలను మతింపు వేశారు మామామ, బంగారు గొలసుల తరం చూశారు, బంగారు గొలుసుల్ని వేసిచూశారు, ముత్యాల గొలుసుని వెల మాట్లాడినారు అంటూ మామ ఘనతను తెల్పుతోంది.

"వెళ్ళి చిఱు చలంగై విళైమదిత్తార్ ఉన్మామన్
తంగం చిఱుచలంగై తరంపాప్పార్ ఉన్ మామన్.
పొన్నుచ్చిఱుచలంగై పోట్టుపాప్పార్ ఉన్మామన్
ముత్తుచ్చిఱుచలంగై విలైముడిత్తార్ ఉన్మామన్"

## 4.5 కులం -

ఆదిమ కాలంలో ఆర్యులు అనార్యులుగా, వైదిక యుగంలో చాతుర్వర్ణాలుగా, తర్వాత కాలంలో వృత్తి ఆధారంగా భిన్నకులాలుగా భారత సమాజం నిర్మితమైంది. కొన్ని కులాల్ని వృత్తుల నుండి విడదీయరాని విధంగా ఉన్నాయి. ఇప్పటికీ కుల వృత్తులపై ఆధారపడి గ్రామీణ ప్రాంతాల్లో అనేక మంది జీవనం సాగిస్తున్నారు. యాంత్రికయుగంలో కొందరు కుల వృత్తులకు దూరమయ్యారు.

తెలుగు తమిళ పాటల్లో కుల వృత్తుల ప్రస్తావనలున్నాయి. కంసలి, కోమటి, చాకలి, జంగం, పండారి, పద్మసాలె, బెస్త, బ్రాహ్మణులు, వడ్రంగి, వడ్డె, శెట్టిబలిజలు ప్రస్తావించబడినారు.

**కంసాలి :** కంసాలులకు స్వర్ణకారులని కూడా పేరు. వీరు బంగారంతో నగలు చేస్తారు. తమిళ లాలిపాటల్లో ఆచారిగా ప్రస్తావితమై ఉందీ కులం. బిడ్డకు చెవులు కుట్టడానికి తీసికెళ్లవలసిన నగల గురించి మేనమామ ఆచారిని అడిగి తెలిసికొన్నట్లుగా

"ఎన్నరచన్కణ్మణిక్కు ఎన్నవేండుమ్ ఆచారి
తంగమ్ ఒరుకళంజి తణిత్తంగమ్ కాక్కళంజి
పొన్నుమ్ ఒరుకళంజి పోదు మిన్నార్ ఆచారి"

**కోమట్లు :** గ్రామ నిర్మాణంలో పూర్వ వ్యవస్థ ఒక్కొక్క కులానికి ఒక్కొక్క వాడ ఉండడం. ఆడుకొనే బిడ్డ కోమట్ల వాడకు వెళ్లి కోలాలు వేసినట్లు తెలుగు లాలి.

"కోమటోళ్ల వాడల్లో కోలాలు వేయంగ"

కోమట్లను శెట్లు అని కూడా అంటారు. శెట్ల వాడలో బంతాట ఆడడానికి బిడ్డ వెళ్లినపుడు శెట్ల కులస్త్రీలు బంతి వెలను మదింపు వేశారని ఉందీలాలిలో

"చెట్టియార్ తెరువిలే ఎన్కణ్ణేనీ చెన్డు విలైయాడయిలే

చెట్టియార్ పెణ్గళెల్లామ్ ఉన్ చెండు విలై మదిప్పార్.."

చాకలి : బట్టలు ఉతకడం వీళ్ల కులవృత్తి. తెలుగు తమిళ లాలిపాటల్లో చాకలి-కులవృత్తి బట్టలుతకడం అనే ప్రస్తావనలతో లాలిపాట.

"అరుస్తూ చాకలి ఆర్నెల్లువుతుకు"

ఎవరమ్మా ఇంట్లో మైల గుడ్డలు తీసే చాకలి? అనే ప్రశ్నకు సుదుగులు కొట్టుకొని ఎల్లాయికోసం నిప్పంటించి నీలం వేసిన నీళ్ళల్లోనిలుచోని ఉతికే చాకలి అనే సమాధానమిస్తుందీ లాలి.

"ఆరడివీట్టిలే అళ్లుక్కెడుక్కుమ్ వణ్ణాత్తి

వేలావిరగువెట్టి వెళ్లావిత్ తీయూట్టి

నీలంకొండ తణ్ణియిలేనిన్నుడిప్పాన్ వణ్ణాన్"

జంగం : శవయాత్రలో శంఖూదడం, తాళంతట్టడం, శివాలయాల్లో పూజారులుగా ఉండడం, భిక్షాటనం చేయడం వీళ్లపనులు. బిక్షాటనకు వచ్చిన జంగం వెంట బూచి వచ్చినట్లు బిడ్డను బెదిరిస్తూ లాలిపాటల్లో జంగాల ప్రసక్తి కన్పిస్తుంది.

"నీలి జెంగం వెంట బూచి వచ్చింది"

పండరి : పూలమ్ముట వీరి ప్రధాన వృత్తి. తమిళ లాలి పాటల్లో బిడ్డ కొండెకు నచ్చిన మల్లెల్ని తెస్తాడంటూ వీళ్ల ప్రసక్తి.

"కొండైక్కు ఇచ్చైంద ముల్లై కొండువరుమ్ పండారమ్."

పద్మసాలె : వీరి ప్రధాన వృత్తి నేత. పుట్టిన బిడ్డ కోసం నేత్రానపట్టు నెయ్యమని బిడ్డ తల్లి చెప్తే సాలెవాడు మురుస్తూ మూణ్ణెళ్లనేసిచ్చినాడంటూ లాలి.

"నెయ్యవోయిసాలీడ నేత్రానపట్టు / మురుస్తూ సాలేడు మూడునెల్లునేసె"

డబ్బుకి నూలుకొనుక్కొచ్చి దానికోసం పట్టుగుడ్డ నేసిచ్చిన ధర్ముడుగా బిడ్డ మేనమామ పేరు బడినటు లాలి.

"దుడ్డుక్కు నూలువాంగి తూత్తుక్కుడి పాలైయాడి

దాచిక్కె పట్టు నెయ్యుమ్ దరుమరే ఉంగల్ మామన్

బెస్త : వీళ్ల ప్రధాన వృత్తి చేపలు పట్టడం. తమిళ లాలిపాటల్లో బెస్త కులస్థుడు తన బిడ్డను చేపలమ్మి మరుగుబిళ్ల తెచ్చిచ్చినట్లుగా ప్రసక్తి ఉంది.

పట్టిన వెయ్యి చేపల్లో ఆరు చేపల్ని పక్కన పెట్టి అయలూరు సంతలో ఆ ఆరింటినీ అమ్మేసినాను అంటూ పాట.

"పిడిత్త మీన్లు ఆయిరత్తిలే కణ్ణేనాన్ పిరియముడన్ ఆరెడుత్తేన్
అయలూఋ సందైయిలే కణ్ణేనాన్ ఆఋమీను విట్ఋపోట్టేన్.."

బ్రాహ్మణులు : బ్రాహ్మణుల ప్రధానవృత్తి పౌరోహిత్యం. ఈ అంశంలో తెలుగు తమిళ లాలిపాటలు ఉన్నాయి.

"స్వస్తి వాక్యములు జెప్పి విప్రులు జదివిరి వేదంబులు........."

తమిళంలో బిడ్డకు చెవులు కుట్టేవేడుకకు పౌరోహిత్యం వహించడానికి ఉండూరుబ్రాహ్మణుని చీటితోనూ, పక్క ఊరు బ్రాహ్మణుని తాంబులం పెట్టి ఆహ్వానిస్తున్నట్లు లాలి.

"ఉళ్లూరు పాప్పారై ఓలైమిట్టు అళైయుంగల్
పక్కత్తూరు పాప్పారై పాక్కిట్టు అళైయుంగల్"

వడ్రంగి : కొయ్యపని వీరి వృత్తి. విశ్వ కర్మలనీ అంటారు. తమిళంలో 'తట్టాన్' అంటారు. ఆచారి అని తెలుగులో తమిళంలో సంబోధిస్తారు. బిడ్డకు ఉయ్యాల చేసివ్వమని బిడ్డ తండ్రి ఆనతిచ్చి చేయించినటు లాలిపాట...

"విశ్వ బ్రహ్మను బిలిచిరి వినయముగ తొట్టెను గావించిరి
ఆ రాజు ఆనతివ్వ ఆ బ్రహ్మ సంతోషముగ బల్కెను."

తమిళంలో చిత్తూరు నుండి వడ్రంగి, చిదంబరం నుండి ఆచారీ కలసి చిన్నఉళిని కూడా వాడకుండా బంగారు ఉయ్యాల చేశారని ఉంది.

"చిత్తూరు తట్టాఋమ్ చిదంబరత్తు ఆచారి
చిట్ఋళియుమ్ ఇల్లామల్ చెయ్దువందార్ పొన్నూంజలో"

వడ్డె : ఇల్లు కట్టడం, బావులు తవ్వడం వీళ్లవృత్తి. ఇల్లు కట్టేటపుడు మేస్త్రీ కోపిస్తాడు. మేస్త్రీ కోపించినపుడు నా బిడ్డ ముఖమే కన్పిస్తుంది. కోప పడ్డాడని పని వదిలేస్తే బిడ్డకు కావలసినవి కొని ఇవ్వలేనని కోపాన్ని దిగ మింగుకొని పని చేస్తున్నాడంట ఓ తండ్రి అని లాలి పాడుతుంది. వడ్డెలను తమిళంలో చిత్తాళులంటారు.

"చిత్తాళు వేలైచెయ్‌వేన్ కొత్తనార్ కోపిప్పార్
కొత్తనార్ కోపిత్తాల్ ఎన్‌కుళందై ముగంతోణిడుమే..."

శెట్టి బలిజలు : గాజుల వ్యాపారం వీళ్ల కులవృత్తి. తమ ముద్దుల బిడ్డకు తొడిగించడానికి గాజుల శెట్టిని పిలుస్తోంది లాలిలో.

"గాజుల్ల శెట్టి రావోయీ కనకాలశెట్టీ / తేవోయి అమ్మాయికి తేనె గాజుల్లు"

తమిళంలో గాజుల శెట్టిని పందిట్లో మలారందించి గుణానికొక జత గాజులు, రంగు కొక జత గాజులు తన బిడ్డకు తొడగ మంటూ లాలిపాట..

"వారు మయా వళైయల్ చెట్టి వందిఱంగు పందలిలో
గుణత్తుక్కో ఱు వళైయల్‌తోడుమ్, ఎన్ పెత్తాళుక్కు
నిఱత్తుక్కో ఱు వళైయల్ తోడుమ్......"

మంత్రసానివృత్తి : సుఖ ప్రసవం చేయించే ఉపాయాలనెరిగిన స్త్రీ మంత్రసాని. గ్రామీణ ప్రాంతాల్లో చాకలి మంగలికులాలకు చెందిన స్త్రీలు ఈ వృత్తిని నిర్వర్తిస్తుంటారు. ఆధునికంగా వైద్య సదుపాయాలున్న గ్రామాల్లో అందుబాటులో లేకపోవటం వల్లనైతేనేమి, మూఢాచారాలు కారణంగానైతేనేమి మంత్రసానులపై అధారపడుతుంటారు. ప్రసవసమయంలో గర్భవతులకు మంత్రసాని అప్తురాలు.

నొప్పులు రాగానే మంత్రిసానిని పిలిపించడం, మంత్రసాని రావడం ధైర్యం చెప్పడం ఈ పాటలో కన్పిస్తుంది.

"చురుకు చురుకున నడుము చురుకాయనమ్మా / యెల్లి మంత్రసానిని పిలిపించరమ్మ
మంత్రసానంతట సామంతముతో వచ్చి / కాంతను జూచి చక్కగ వెన్ను చరచి
జడియకే కౌసల్య జడియకేమగువా / గడియలోన నీ కొడుకు గల్గునే"

నొప్పులు పడుతున్న స్త్రీని మంత్రసాని ఆదరంతో అక్కున చేర్చుకొని ధైర్యం చెపుతున్న తీరు కన్పిస్తుంది

"కరములను మంత్రసానీ పట్టి తన యురమునను వీపు నానీ
భరముగా ఉండుమనీ - వేవేగ కరుణించు దైవమానీ"

"భయపడకముందుమమ్మా ఉద్భోధనమ్మాయె తాళుమమ్మా.."

చాలాకాలం తర్వాత గర్భం ధరించి నెలలు నిండిన స్త్రీకి వైద్యం చేయడానికి మంత్రసానిని పిలిపించాలనుకుంటున్నారీ పాటలో

"మలడిరుందు కరుమఱత్తి మాచమ్‌పత్తు చరియాచ్చు
మరుత్తువం గళిప్పదర్కు వరవేణుమ్ మరుత్తువమే.."

ప్రసవం చేయించడమే కాకుండా బిడ్డకు పసివయస్సులో వచ్చే అజీర్ణం, కడుపునొప్పి, కిసురులాంటి నలతలకూ మంత్రసానులు 'కారం' మందులిస్తుంటారు గ్రామాల్లో. బిడ్డకు కడుపునొప్పి వచ్చిందని మంత్రసాని బంగారు రథంమీద వస్తుందట వైద్యం చేయను. ఈ అంశం

"చీరాన పొన్నుక్కుచ్ చిఱువయిఱునోగుదిన్ను
వారాలే మరుత్తు వచ్చి తంగరదమేఱి"

## 4.6 ఐశ్వర్య చిహ్నాలు

ఐశ్వర్యం జీవితానికో వరం. బిడ్డల పెంపకానికి, విద్యాబుద్ధులు చెప్పించడానికి, ఏలోటు రాకుండా చూసుకోడానికి కావలసిన ధనముండాలని తల్లిదండ్రులు ఆరాట పడుతుంటారు.

తామే కాక తమ బంధు మిత్రులు కూడా ఐశ్వర్యవంతులుగా ఉండాలనుకుంటారు. ఐశ్వర్యముంటే పట్టువస్త్రాలకు బంగారు ఆభరణాలకూ కొదవుండదు. బంగారు బిడ్డకు శిరస్సు నుండి శ్రీపాదం వరకు తొడిగిన ఆభరణాలను కింది లాలిపాటలో చూడవచ్చు.

"అందమైన పాదాలకు అందెలు మూగాలు / కుందనపు కడియాలు, జెమ్మిగొలుసులు
మద్దికాయలు చెవులకు మకరకుండలమ్ములు / ముద్దుగా రావిరేక నొసట మొలకు గంటలూ
పచ్చపట్టుబట్ట పగిడి మొలకట్టుకట్టి / వన్నెమీద బంగారు వత్తు లేసియు
కంఠమాల మెడలో వేయుదు / కంటె పులిగోరు బెడుదు.."

ఉయ్యాల చేసిచ్చిన ఆచారికి బహుమానంగా పంచిన నగలే పాదాల నుండి తలవరకు ఉన్నాయి తమిళ లాలిలో.....

చిన్నారి కొండ ఉయ్యాల చేసిచ్చిన ఆచారికి ఏమిచ్చేదబ్బా అనుకుంటూ చందనమొక గిన్నెలోనూ, చిలకలచుట్టే తమలపాకులు, ముత్యాలతో మొలతాడు, మెడకి బంగారు కడియం, చెవులకి బంగారు దుద్దులు, పట్టు దుప్పటి, వేళ్ళకి ఉంగరాలు, సరిగంచు తలగుడ్డ, శాలువలు కప్పి సన్మానించి పొమ్మన్నారు మేనమామలు. సంతోషంతో చాలని చెప్పి వెళ్ళాడు ఆచారి.

"ఏలంబూ ఊంబలుక్కు ఎన్న కొడుప్పదెన్ను
కిణ్ణియిలే చందణముమ్ కిళిమూక్కు వెట్ఱిలైయుమ్...
పొన్నారం ముత్తాలే పుదుకాప్పుమ్ చంగిలియుమ్
కళుతుక్కు తంగవడం కాదుక్కుప్ పొణ్ కడుక్కన్
తోళుక్కుపొన్నురుమాల్, దుప్పట్టా పట్టాలే
అరైక్కు అరైజాన్నుమ్ అడిత్తక్కెక్కు మోదిరముమ్
చరిగై తలప్పావుమ్ చమ్మదిత్త చాల్వైగళుమ్
పత్తువిరలుక్కు పచుంపొన్నాల్ మోదిరముమ్
ఎట్టు విరలుక్కు ఇళప్పువైత్త మోదిరముమ్
పొట్టు పెరుమై చెయ్దు పోగచ్చొన్నార్ తాయ్‌మామన్.
పోదుమెన్ను ఎళుందిరుందార్ పొరుమైయుళ్ల ఆచారి"

ఐశ్వర్యముంటే వస్త్రాభరణాలే కాదు బిడ్డకు పగడాలురత్నాలు పొదిగిన ఉయ్యాలలూ అమరుతాయి, వాటికి ముత్యాల జాలారూ, బంగారు గొలుసులు అమరుతాయి.

"పగడంపు రత్నాలడోలికను గట్టి సొగసైన ముత్యాల జాలారువేసి
రంగైన బంగారు గొలుసులమరించి రంగుగా సీతాబిరాజ్ఞిని చేర్చి"

మాణిక్యాలు నింపి మధ్యలో వజ్రాలు పొదిగించి మేలిమి బంగారుతో చేసిన రంగైన చిన్న ఉయ్యాలలో...

"మాణిక్కం గట్టి వయిరం ఇడైకట్టి / ఆణిప్పోన్నాల్ చెయ్ద వణ్ణచ్చిఱుతొట్టిల్".....

అదేమి సంబరమో తల్లిదండ్రులకు డబ్బుంటే చిన్నారికి చెందిన అన్ని వస్తువులు బంగారుతో ముంచెత్తి ముచ్చట పడతారు. పాలు పిండడానికి బంగారుపీట, పాలు పిండేటపుడు పశువు కాలికేసే పలుపు బంగారుది. పాలు పిండే చేతి చెంబూ బంగారువేనట......

"ఉట్కాందు పాల్‌కరక్క ముక్కాలిపొన్నాలే

అణ్ణైందు పాల్ కరప్పదర్కు అణ్ణై కయిరుమ్ పొన్నాలే

పిడిత్తుపాల్ కరప్పదర్కు పిడిచెంబుమ్ పొన్నాలే......"

శంఖంలో పాలు ఇస్తే అందాల చిన్నారి నోరు నొప్పి పెడుతుందని మేనమామలు బంగారు పాలాడి ఇచ్చారని తెల్పుతుంది పాట..

"చంగినాల్ పాలుకొడుత్తాల్ చందిరణార్ వాయ్‌నోగుమెన్ఱు

తంగత్తినాల్ చంగుచెయ్దు తరువార్‌గల్ తాయ్‌మామన్"

తామేకాకుండా తమ బంధు మిత్రులు కూడా ఐశ్వర్యవంతులుగా ఉండాలను కుంటారు. ఐశ్వర్యముంటే పట్టువస్త్రాలకు బంగారు ఆభరణాలకు కొదువేమిటి. బంగారు పాప బంధువులు ఐశ్వర్యవంతులని తెల్పుతుంది పాట...

"అంచు పంచెలవారు అంగీలవారు / పట్టుపంచెల వారు పాగాలవారు

గుండుపోగుల వారు గుజ్జాలవారు / వారు మా అమ్మాయి బాబాయిలు"

పొలంలో మామిడి పండు గుజ్జుని ఎరువుగావేసి, తేనెలుపార్చి వడ్లుపండించే ఐశ్వర్యవంతుని బిడ్డవా అని ఈ లాలిపాట తండ్రి ఐశ్వర్యాన్ని సూచిస్తోంది.

"మామ్‌పళత్తై కిరివయలుక్కు ఉరమ్‌పోట్టు

తేన్ పాయ్‌త్తు నెల్‌విళైయుమ్ చెల్వముళ్ళార్ పుత్తిరనో...."

ధన ధాన్యరాశిలోని ఐశ్వర్యం తెలుగు లాలిలో ఇలా ఉంది.

"మూలింట్లో వున్నాది ముత్యాల రాశి / వారింట్లో వున్నాది వజ్రాల రాశి......

నట్టింట వుండాది రాగల్ల రాశి / మూలింట్లో వున్నాయి ముంగారి వడ్లు"

మూడు రాసుల వడ్లలో మొదటి రాశి వడ్లుతీసి నాలుగు రాసుల వడ్లల్లోని మధ్య రాశిలోని వడ్లుతీసి పచ్చి బియ్యం దంపించి బిడ్డ చెవులు కుట్టేరోజున నానబియ్యం పంచాలనడంలో తమ ధన ధాన్యాల్లో బిడ్డకిచ్చే ప్రాముఖ్యాన్ని గమనించవచ్చు.

"మూన్నుకోట్టై నెల్లిల్ ముదల్‌కోట్టై నెల్లెడుత్తు
నాంగుకోట్టై నెల్లిల్ నడుక్కోట్టై నెల్లెడుత్తు
కుత్తుంగళ్ పచ్చరిచి కొళ్ళియుమ్ కాదరిచి....."

మరో పాటలో బిడ్డకు చెవులు కుట్టేటపుడు మేనమామలు తెచ్చేసారెలో ఐశ్వర్య చిహ్నాలు ప్రస్ఫుటమౌతున్నాయి. బంగారు లోలకులు, మేలిమి వజ్రాల లోలకులు, బంగారు జుమికీలు, పొడి వజ్రపు లోలకులు, రాళ్ళజుమికీలు తీసుకొని చెవులు కుట్టను పోతున్నారట మేనమామ....

"తంగ జిమిక్కిగళామ్ తణివైరడోలాక్కామ్
పొన్ను జిమిక్కిగళామ్ పొడివైరడోలాక్కామ్
కల్లుల జిమిక్కి కొండు కాదు కుత్తప్పోరాగో....."

## 4.7 పేదరికం

పేదరికం ఒక శాపం లాంటింది. కనీస అవసరాలు తీర్చుకోలేని దుస్థితి పేదరికంది. పేదరికంతో బాధపడే తల్లి తనకు పిల్లలు లేకపోయినా పరవాలేదు. తమ పిల్లలు పేదరికంలో అలమటించ కూడదనుకుంటుంది. గుడిసెలో తడియారని నేలమీద మొగలి రేకుల చాపమీద దోగాడను వచ్చావా. అని బిడ్డని ప్రశ్నిస్తుంది ఓ తల్లి.

"ఏళ్ళై గుడిచైయిలే ఈరత్ తరైమేలే
తాళమ్ పాయ్ పోట్టు తవళ్ళందు ఓడ వందాయో!"

రాజ వంశస్థులకయినా కాలం కలిసిరాకపోతే కష్టాల పాలవుతారు. సీతాదేవి ఈ బాధను ఎలా వెళ్ళ కక్కుతుందో ఈ పాటలో చూడండి.

"ఏల నా గర్భంబునందు నా మీరు / బాలకా జన్మించి జాలినొందేరు
నీలలోచనా మీరు నిద్రలూపోరు................."

ఆకలితో అలమటించే చెల్లెలిని లాలించే ఈ పాట వారి దయనీయ స్థితికి అద్దం పడుతుంది.

"అమ్మరాలేదని ఆకలాగలేదని / బొమ్మతెచ్చి ఇవ్వనా నే బొమ్మతో ఆడించనా
మరిబొమ్మ లేనే లేదే / మన అమ్మ పేదరాలే మన అయ్య బీదవాడె
మరి అమ్మరాక ఆకలాగకేం చేయాలి ఇంకేం చేయాలి............."

ఎందరో ధనవంతులు సంతానం కోసం ఎన్నో నోములు నోస్తారు వాళ్ళం దరిని కాదని నా కడుపులో ఈ గుడిసెలో ఎందుకు పుట్టావు నాయనా. నా చిట్టి తండ్రీ అనే ఈ లాలిలో పేదరికం వల్ల అమ్మమనసు పడే ఆవేదన కళ్ళకు కడ్తోంది.

"ఏళ్ళై గుడిచైయిలే ఏన్ పిఱందాయ్ చెల్వముత్తే
ఎత్తనైయో సీమాట్టి ఏంగిత్ తవంగిడక్క
ఎన్న వయిఱుదాన్ తేడి ఏన్ పిఱందాయో చెల్వముత్తే"

## 4.8 వంటకాలు

ఆయా ప్రాంతాల భౌగోళిక స్థితి గతులను బట్టి పంటలు పండుతాయి. పండే పంటలను బట్టి ఆహారపు అలవాట్లలో ప్రాంతీయ వైవిధ్యం కన్పిస్తుంది. తెలుగు, తమిళ లాలిపాటల్లో పంటల్లో, వంటల్లో తేడా ఎంత స్పష్టంగా కన్పిస్తుందో గమనించవచ్చు.

వంటకాలు : తెలుగు లాలి పాటల్లోని వంటకాలుగా అరిసెలు, చక్కిలాలు, పరమాన్నం, పాలబువ్వ, వరిబువ్వ, గుగ్గిళ్లు, పాలకోవా, అటుకులు ప్రస్తావితమైనాయి.

"ఆవునెయి అతింసాలు కౌసల్య బంతులకు వడ్డించెనూ"

"చుట్టరే చుట్టరే పడక చక్కిలాలు"....

"పాత్రతో పరమాన్నమపుడు దెచ్చియా పరమపురుషుని కిచ్చెను"

"జోలలకు జొన్నబువ్వ, అమ్మ కొరిబువ్వ"

"గుగ్గిళ్లు పంచేనే కుసుమ గంధి"

"పాలకోవా తెచ్చును నా కొడుక పాలాడి నీకు తెచ్చు"

"ప్రేమతో నీవిచ్చితివి పిడికెడటుకులు"

ఆంధ్రదేశంలో ముఖ్యంగా రాయలసీమలో ప్రధాన ఆహారంగా వాడే జొన్న వరి.... ఈ లాలిపాటలో

"జోలలకు జొన్నబువ్వ అమ్మకు వరిబువ్వ
జోలలకు జొన్నకూడు బాలలకు వరికూడు"

తమిళ లాలిపాటల్లో కాయ కూరలు ఆవారంపూ్వకరి, మాంస పరంగా ఉడుంబుక్కరి తినుబండరాలుగా తొట్టిలప్పం, వరుత్తకొళ్లు, వరుత్త కడలై, పొరిత్త పొరి, పొరివిళంగాయ్ చీడై మురుక్కు, బూందీ, లడ్డు మొదలైనవి ఉన్నాయి.

తంగేడు పూలతో కూర చేసి చొక్కనాథుడిసభకు అన్నంతీసుకుపోతుందట

"ఆవారంపూ్వకరి చమైత్తు చోరుకొండు పోరారో
చొక్కర్ అరణ్మనైక్కు"

సముద్ర పొద్దున అన్నం చేసి ఉడుం మాంసాన్ని కూరగాచేసి తింటుందే మీ అమ్మ అని మరో పాట పాదాలు.

"కడర్కత్తైయిల్ చోఱాక్కి
ఉడుంబు కఱిచెయ్దు - ఎన్నైకణ్ణే
ఉన్నబాలే ఉంగళమ్మా"

నిద్రపోరా నిద్రపో అప్పచ్చి కాల్చిస్తాను. ఉలవలు వేయించిస్తాను, బిడ్డా నిద్రపో ముడి సెనగలు వేయించిస్తాను గట్టి అప్పచ్చి కాల్చిస్తాను. బొరుగులు వేయించిస్తాను, బొరుగు ఉంటలు పట్టిస్తాను. వెన్న ఉండలు, మురుకులు ఇస్తాను, బంగారా నీవు నిద్రపోనిద్రపో అని లాలిస్తుంది.

"తూంగుడా తూంగు - తొట్టిలప్పం చుట్టుత్ తరేన్,.......
కడలై వరుత్తుత్తరేన్ - కట్టియప్పం చుట్టుత్తరేన్
పొరియుమ్ పొరి ొత్తుతరేన్ - పొరి విళంగాయ్ పిడిత్తు తరేన్
చీడైమురుక్కు తరేన్ - చెల్వా నీ తూంగు తూంగు"
"కణ్ణేనీ బూంది లడ్డు తిన్నైయిలే"

విందు : వేడుకల్లో భాగంగా విందు భోజనాలు ఏర్పాటు చేయడం రెండు భాషా సమాజాల్లోనూ ఉన్నట్లు తెలుస్తుంది. వేడుకకు వచ్చిన వాళ్ళను భోజనాలకు ఆహ్వానించి పీటవేసి అరిటాకులు పరచి భోజన పదార్థాలు వడ్డిస్తారు. విందులో తప్ప కుండా పరమాన్నం నెయ్యి, వడ్డించటం ఆచారం. విందు ముగిశాక తాంబూలం అందించటం ఆచారం.

"వడ్డించు మనగానె వేగంగా వరుస విస్తళ్లు పరిచిరి
భోజనశాలలోనా ఆణిముత్యాల పీటల ముందూ,....
బంగారు పళ్లాలలో పంచభక్ష్య పదార్థాలు వడ్డించినారు.
ఆవు నెయ్యి అతిరరసాల్ని కవుసలియ వడ్డించినాది,....
చేతులూ కడుక్కొని కరుపూర వీడెములందుకున్నారు."
"అ దివ్యాన్నములు పెక్కు పిండి వంటలు
పంచభక్ష పరమాన్నములనూ
వచ్చిన బంధువుల కెల్ల పరిమారించిరీ"

అని విందు విశేషాల్ని వడ్డించిన తీరు తెన్నుల్ని తెలుగు పాటలు తెల్పుతుండగా, తమిళపాట అరిటాకులు పరిచి వచ్చిన వాళ్లను చెయ్యి పట్టిపిలిచి ప్రేమతో కూర్చోపెట్టి విందులు పెట్టే విధానాన్ని తెలియజేస్తుంది.

"వాళైఇలై పరప్పి వందారై కైయమర్తి
విరుంబి విరుందువైక్కుమ్ మగరాచర్ పెయరన్తో ......."

లాలిపాటల్లోని సామాజిక స్థితిగతుల్ని పరిశీలించడం ద్వారా తెలుగు తమిళ సమాజాల్లోని వ్యవసాయ ప్రాధాన్యత, కులవృత్తుల్ని అట్టిపెట్టుకొని ఉండడం, అక్కడ పండే పంటలు, అనుభవించే ఐశ్వర్యం, పేదరికం, ఆహారపుటలవాట్లు తెలియడమే కాకుండా వాటి మధ్యగల భేద సాదృశ్యాలు స్పష్టమౌతున్నాయి. లాలిపాటల్లోని సంస్కృతి సంబంధ అంశాల్ని తర్వాతి అధ్యాయంలో పరిశీలించడం జరిగింది.

★★★

# అధ్యాయం - 5

# లాలిపాటలు - సాంస్కృతిక జీవనం

తెలుగు తమిళ లాలిపాటలు ఆయా సమాజాల సంస్కృతిని ప్రతిబింబిస్తున్నాయి. మతం, ఆచార వ్యవహారాలు, నమ్మకాలు, వస్త్రాభరణాలు, విద్య, వైద్యం, వినోదాలు మొదలైన అంశాలను తెలుగు, తమిళ లాలిపాటల ఆధారంగా తులనాత్మకంగా పరిశీలించబడినాయి.

## 5.1 మతం

"దేవునకు మనుజునకు నిరవధికునకును పావధికునకును మధ్యగల సంబంధం"[1] మానవునిలో సహజముగ నున్న దైవత్వమును అభివ్యక్తీకరించునది మతం"[2] మనస్సు నందు దేవుని సాక్షాత్కారము పొందుటయే సమస్తమతముల యొక్క ఉద్దేశ్యము. మతమునకు ఒక జాతి సంస్కృతిని సర్వవ్యాప్తము చేయగల శక్తి ఉంది"[3] "మతం అంటే మానవాతీత శక్తులను గూర్చి మానవుని భావాల మొత్తమని, ఒక్క మాటలో చెప్పవచ్చును గాని ఇది అంత సరళమైంది కాదు[4]

ప్రజలలో మత సంబంధమైన విశ్వాసాలున్నపుడు సాహిత్యంలో ప్రతి ఫలించటం సహజం. జానపద సాహిత్యం ఇందుకు అపవాదం కాదు. మత సంబంధ గేయాలనేకం ప్రజా బాహుళ్యంలో ప్రచారంలో ఉన్నాయి. భారతదేశంలో పుట్టి పెరిగిన మతాలే కాకుండా ఇతర దేశాల నుండి వచ్చిన మతాలు కూడా జానపద గేయాల్లో స్థానం పొందాయి.

ప్రతి తల్లికి తమ బిడ్డ దైవ స్వరూపం. పసికందు తమ కుటుంబానికేకాక ప్రపంచానికే వెలుగు కావాలని ఆకాంక్షిస్తుంది. ఆటపాటలతో మురిసిపోతుంది. అందుకే పసిబిడ్డను పరమ దైవంగా భావించి లాలిస్తుంది. లాలిపాటలు పాడుతుంది. పరవశమవుతుంది. పరవశింపచేస్తుంది.

తెలుగు తమిళ లాలిపాటలలోను పూర్తి మత సంబంధ, మతప్రస్తావన కల్గిన చరణాలు లాలిపాటల్లో ఉన్నాయి. వీటిలో ప్రధానంగా తెలుగులో వైష్ణవం, శైవం, క్రైస్తవం పాటలుండగా, వైష్ణవం, శైవం, క్రైస్తవం, ముస్లిం మత సంబంధ అంశాలు తమిళ లాలిపాటల్లో గోచరిస్తాయి.

**వైష్ణవం :** త్రిమూర్తుల్లో విష్ణువు స్థితి కారకుడు. దుష్టశిక్షణ, శిష్టరక్షణ ఇతని కర్తవ్యం. విష్ణుసంబంధమైన భక్తి ఆధ్యాత్మికమైన ధ్యానం. తెలుగు లాలిపాటల్లో శ్రీమన్నారాయణుడుగా అచ్యుతుడుగా, ఆదినారాయణుడుగా పాలవారధిన పవళించినవాడుగా, శేషశయనుడుగా, భూమినేలిన భూపతిగా సాక్షాత్తు విష్ణువే తమ ఇంట బిడ్డగా వెలిసినట్లు లాలిపాటలు పాడుకునే తీరు చూడండి.

"సత్య స్వరూపుడమ్మా యీ బిడ్డ అచ్యుతానందుడమ్మ
అన్నిటా సుకుమారుడే యీ బిడ్డ ఆదినారాయణుండె"

"పాలవారిధిచేరి పవ్వళించితివి / భుజగ శయనుండవై భూమినేలితివి"

"శ్రీమన్నారాయణుని ఉయ్యాలో / చిత్త మందున నిలిపి ఉయ్యాలో"

తమిళ లాలిపాటల్లో మహా విష్ణువు అళగర్ పేరుతో తన తోబుట్టువైన మీనాక్షి దేవిని చొక్కనాథుని కిచ్చి పెండ్లి జరిపించటానికి వచ్చినట్లు ప్రస్తావితం.

"మదురై అళగరో మామదురై చొక్కరో / తిరుమాల్ అళగరో మీనాలుక్కు
తిరుప్పూట్ట వందవరో ..........................."

ఈ పాటలో పండరీపురంలో పాండురంగడుగా వెలసి భక్తుల కష్టాల్ని తీర్చినావు అంటూ తన బిడ్డే పాండురంగడని భావించి చిచ్చుకొడుతోంది తల్లి

"పండరీ పురత్తిలే పాండురంగ రాయ్ ఉదిత్తు
తొండరిడరెల్లామ్ తీర్తవనే కణ్వళరాయ్"

తమ బాధలన్నీ తీర్చడానికి వచ్చిన ఆదినారాయణుడుగా బిడ్డను భావించి జోకొట్టడం

"అచ్చమెల్లాం తీర్కవంద / ఆదినారాయణరో"

విష్ణువు భక్తుల పాలిటి అవతార పురుషుడు. దుష్టశిక్షణ చేసి ధర్మాన్ని నిలబెట్టడం కోసం అవతారాలెత్తినట్లు పురాణాలు చెప్తున్నాయి. లాలిపాటల్లో విష్ణుమూర్తి అవతారాన్ని తమ బిడ్డకు ఆపాదించుకొని అవతారపురుషుడే తమ బిడ్డగా భావించిన తీరు.

**మత్స్యావతారం :** సోమకుడనే రాక్షసుడు వేదాల్ని దొంగిలించి సముద్రంలో దాక్కొంటాడు. దేవతలు విష్ణువుని ప్రార్థించగా మత్స్యావతారమెత్తి సోమకుడి నుండి వేదాల్ని పరిరక్షిస్తాడు.

"చదువులటు ముచ్చలించి సోమకుండు / జలధిలోపల దాగినా
వెదకుటకు మచ్చెమైనా / పరమాత్మను సుదతులూ చేరుయ్యాలా"

"మత్స్యమై జలధిలో పుట్టి చొచ్చితివి / సోమకుని కూల్చితివి క్షామంబులేక
కూర్చి వేగమెదెచ్చి బ్రహ్మకిచ్చితివి / బ్రహ్మచే మెప్పొందితివి ........."

**కూర్మావతారం :** దేవ, దానవులు అమృతం కోసం మంధర పర్వతాన్ని కవ్వంగా, వాసుకిని తాడుగా చేసుకొని పాలసముద్రాన్ని చిలికేటపుడు మంధర పర్వతం, కుంగిపోతుంటుంది. దేవతలు శ్రీమహావిష్ణువుని ప్రార్థిస్తారు. అమృత సాధనకి సాయపడటం కోసం మంధర పర్వతానికి ఆధారపీఠంగా పాల సముద్రంలో కూర్మంగా అవతరించడమే కూర్మావతార విశేషం. ఈ అంశం లాలిపాటల్లో

"సురలు నసురులు మందరా గిరి తరచి మదనమూ సేయగా
గిరి కింద తా కూర్మమై వెలసినా సరసుబాడిరివుయ్యాలా"

"కూర్మమై కుదురుగా కొండనిల్పితివి / భుజగ మొక్కటి తీసి తాడుగా జేసి
అట్టి పర్వతము కవ్వముగాబట్టి / అమృతమ్ము తీయించే అమరులకే కృష్ణా"

**వరహావతారం :** హిరణ్యాక్షుడు లోకంలో ఉపద్రవాలు చేస్తూ దేవతల్ని, మానవుల్ని హింసిస్తూ సమస్త భూమండలాన్ని చాపగా చుట్టేసి సముద్రంలో పడవేస్తాడు. దేవతల ప్రార్థన మేరకు విష్ణుమూర్తి వరహావతారమెత్తి భూమిని ఉద్ధరిస్తాడు. గోపికలు ఉయ్యాల్లోని కృష్ణున్ని జోకొడుతూ పాడినట్లు తల్లి తన బిడ్డను కృష్ణాంశగా భావించి లాలించే పాటలో భాగమిది.

"వరహా హిరణ్యాక్షుణ్ణికివి వధియించి తరచి పట్టను పట్టుతో
వరాహావతారముమును గోపమంతరిలు బాడిరుయ్యాలా"

"నరసింహావతారం బ్రహ్మ దగ్గర, నరులవల్ల, జంతువులవల్ల ఆయుధాలవల్ల ఇంటిలోపల, వెలుపలగాని, పగలు, రాత్రిగాని మరణం లేకుండా వరం పొంది గర్వాంధకారంలో విష్ణుభక్తుడైన తన కుమారుడు ప్రహ్లాదుడిని హరిభక్తి మానమని నానా హింసలు పెడతాడు. హరి లేడనీ తనే దేవుడని తననే పూజించాలని నిర్బంధిస్తాడు. ప్రహ్లాదుడు తండ్రి మాటల్ని తిరస్కరించి సర్వాంతర్యామినే పూజించడంతో కోపోద్రిక్తుడై "ఎక్కడున్నాడు నీహరి ఈ స్తంభంలో చూపగలవా" అని ప్రశ్నించినపుడు "ఉన్నాడన్న" సమాధానానికి ఆగ్రహంతో తన గదతో ఆ స్తంభాన్ని కొడతాడు. ఆ స్తంభంలో నుంచి నరసింహుడుగా వచ్చి హిరణ్యకశిపుడి ప్రాణం తీయడం నరసింహావతారం ఘట్టం. ఈ ఘట్టం లాలిపాటల్లో

"హిరణ్యకశ్యపు దూషణము తాచేయ / ప్రహ్లాదుడట్టె తానమ్ముకొని యుండ
కశ్యపుని గూల్చుటకు అవతారమెత్తి / ఉక్కుస్తంభము నందు ఉద్భవించితివి"

వామనావతారం : ఇంద్రత్వాన్ని కోరిహింసిస్తున్న బలి నుండి తమ లోకాన్ని కాపాడమని దేవతలు విష్ణువును ప్రార్థించినపుడు వామనావతారమెత్తాడు. బలి చక్రవర్తి యజ్ఞంచేసే సమయంలో వడుగు రూపంలో మూడడుగుల నేలని దానం కోరతాడు. దాన కర్త బలి చక్రవర్తి దాన మీయగానే ఒక అడుగుతో భూమిని మరో అడుగుతో ఆకాశాన్ని ఆక్రమించి మూడోఅడుగు ఎక్కడపెట్టమంటావని అడిగినపుడు మాట తప్పని బలి చక్రవర్తి తన తలపై మూడో పాదాన్ని మోపమని ప్రార్థిస్తాడు. ఈ విధంగా వామనావతారంలో బలిని రసాతలానికి తొక్కేస్తాడు.

ఈ అంశం - "అఖిలకుండైన బలి నీ ధరణిలోన ఒకటిరెండు అడుగులడగీ
అడుగునకు బలినణచిన వామనుని సతులు బాడిరుయ్యాలా........."

పరుశురామావతారం : పరశురాముడు బ్రాహ్మణుడై అపరిమిత క్షాత్ర తేజాన్ని చూపి అవతార పురుషుడుగా దశావతారాల్లో చేర్చబడ్డాడు. తన తండ్రిని అకారణంగా చంపిన హైహయుడు క్షత్రియుడు కావడంవల్ల ఇరవై ఒక్కసార్లు క్షత్రియ సంహారం చేస్తానని ప్రతిజ్ఞపూని, కార్తవీర్యుడుగా కీర్తించబడినాడు. ఈ అంశం లాలి పాటల్లో

"కార్త్య వీర్యుని కరములు బంధించ కరకోపమన ధృశ్యాన
నరపతుల నురుమణచిన ఋతుదార్ని బాడి రుయ్యాలా........"

రామావతారం : ధర్మాచరణతో ఆదర్శ మానవజీవితాన్ని నిరూపించడానికి ప్రవృత్తమైందే రామావతారం. దుష్ట శిక్షణలో భాగంగా రావణ సంహారం జరగడం రామావతార విశిష్టత. జానపదగేయ సాహిత్యంలో రామావతారం అడుగడుక్కు దర్శనమిస్తుంది.

"రఘువంశముననను రాముండవై బుట్టి / రామలక్ష్మిని బ్రోచుననుచు బల్కితివి
దశరథరాజును తండ్రిగా బడసితివి / దశదిశలు వెలుగంగా తేజరిల్లితివి"

మరో పాటలో రావణ సంహారం

"పీమముగ తండ్రి గొప్పగా / రావణుని దీరపమ్మరమణిచి
వామదేవ్య కుమారుని దశరథరాముని / బాడి రుయ్యాలా........."

తమిళంలో సూర్యవంశంలో అవతరించిన మహామణిగా, సీతాపతిగా, రామవర్ణన :

"అయన్ కులత్తిల్ అవతరిత్త మామణియో
సీతైక్ కణవనో విల్లై యేన్దుమ్ రగుపతియో"

వాదించే రావణుని రాముడు ఎదురాడిపోరాడి నాడు, పోరాడే రావణుని హతమార్చినాడు. రథం నడిపే రావణుని వేటితో చంపాడట అని రామావతార ఘట్టం లాలి పాటలో ప్రస్తావితం

"వాదాడుమ్ రావణనై రామన్ వడివెడుత్తు ఎయ్దారామ్
పోరాడుమ్ రావణనై పొలస్త్ర చెయ్యు ఎయ్దారామ్
తేరోడుమ్ రావణనై త్తిరుక్కైయాల్ ఎయ్దారామ్"

కృష్ణావతారం : అవసరాన్ని బట్టి భగవంతుడు తనమహిమల్ని చూపిస్తాడన్న అవతార తత్త్వానికి కృష్ణావతారం తార్కాణం. దేవకీ వసుదేవుల అష్టమ సంతానంగా కారణ జన్ముడుగా మహావిష్ణువు కృష్ణావతారం ఎత్తి దుష్టుల్ని సంహరిస్తాడు. కృష్ణ ప్రసక్తి లాలి పాటల్లో అధికం. లాలి పాడుతూ తమ బిడ్డను కృష్ణుడిగా భావించి తల్లులు మురిసిపోతారు.

"కాళీయు ఫణి ఫణా గ్రముల ద్రొక్కితివి
కంసుణ్ణి సంహరించుటకు పుట్టితివి"
"మన్ను తింటివనుచు తల్లి నిన్నదలింప
మరలి(మ్రోగించుచు విశ్వమ్ము చూపిన కృష్ణా..........."

తమిళంలో రాళ్ళుతీసి తేనెలుబ్బరి కంసుణ్ణి హతమార్చిన మయా విష్ణువు అని కృష్ణుని బాల్య చేష్టలను కంసవధనుతెల్పేపాట

"కల్లెడుత్తు కని చొఱించు / కంచనై యే మార్ వగుత్తు
రూబమ్ చెయ్యుమ్ మాయన్ పెరుమాళో! / పచ్చై ముడి మన్నరో
పవళముడి కిరుష్ణరో.................."

బుద్ధావతారం : పరమలుబ్ధులు, అనృతరూపులు, మ్లేచ్ఛ భావాలతో పాషండులై లోకోపద్రవాన్ని కలిగించే దైత్యుల్ని తుదముట్టించడానికి విష్ణువు బుద్ధావతారం ఎత్తినట్లు ప్రతీతి. అజినుడి కుమారుడుగా బుద్ధుడు అవతరించి ప్రజల్లో అహింసామార్గాన్ని ప్రబోధించాడు. బుద్ధావతారం ప్రసక్తి ఇలాఉంది.

"బౌద్ధావతారంబున యీబాల కార్యంబు సమకూర్చెనూ"

కల్కి అవతారం : దైవస్మరణాన్ని విస్మరించి యజ్ఞయాగాది కర్మల్ని పరిత్యజించి సత్యదూరులై భ్రష్టులైన బ్రాహ్మణుల్ని, క్షాత్రధర్మాన్ని విస్మరించి ప్రవర్తించే రాజుల్ని నశింపజేయడానికి కల్కి రూపంలో విష్ణువు అవతారమెత్తాడని పురాణాలు చెపుతుంటే తిరుపతిక్షేత్రంలోని శ్రీవేంకటేశ్వరుడుని కల్కిమూర్తిగా భావించారు జానపదులు

"ఏడు కొండల మీద వరుడుగా నీవు కల్క్యవతారుడై
వెలయు చుందువు మేటి పరమ లోపలను"

శైవం : శివుడు త్రిమూర్తులలో లయకారుడు. శివుడు అధిదేవుడుగా గల మతం శైవమతం. శివుడు, పార్వతీదేవి, [illegible] పక్షిదేవయానుల ప్రసక్తి లాలి పాటల్లో ఉంది. శివుడు మూర్తిరూపంలో కాకుండా లింగాకారంలో పూజింపబడుతున్నాడు. ఈ అంశాలను ప్రస్ఫుటంచేసే లాలిపాటలు

తమ పిల్లల్ని శివునిగా భావించి లాలిస్తున్న తీరు ఆలకించండి.

"లాలి శంకర [illegible] కుమారా / లాలిపటు తాండవోల్లాస ఘనదీరా

లాలి పంచాస్య కైలాస సంచారా / లాలి మధురాలాప లాలి గంభీరా"

గంగను ధరించినవాడని, గజ చర్మాన్ని వస్త్రంగా గలవాడని, నుదుటకన్ను గలవాడనీ, పార్వతీలోలుడుగా శంకరుడు ప్రస్తుతింపబడినాడు.

"లాలి భాగేశ లాలి గజచర్మ చేలా ఫాలాక్షలాలీ

లాలి బాలెందుధర పార్వతీలోల శంకరుడలాలీ......"

మరో పాటలో నాగభూషణుడని, కాలకూట విషాన్ని గొంతులో నిలుపుకొన్నఘనుడనీ కీర్తింపబడినాడు.

"ఫలిత పావన రజత ఫణి రాజ భూషా / జిత కాలకూట వర్ణిత భవ్య వేషా"

తమిళంలో శైవ సంబంధమైన పాటలు ఎక్కువగా లభించాయి. తమిళ ప్రాంతంలో శైవమత ప్రాబల్యాన్ని ప్రస్ఫుటం చేస్తున్నాయి. తమిళ సాహిత్యంలో శివ లీలల్ని తిరువిళైయాడల్ అంటారు. శివుడు తన భక్తుల ఇంటి బాలతో ఆడుకోడానికి వచ్చినట్లు, తమతో పాటు శ్రమలో పాలు పంచుకొని దెబ్బలు తిన్నట్లు, తమ చిన్నారి ప్రాశస్త్యం వహించిన శివలింగమనీ భావించి పాడుకునే మధురమైన పాటలివి.

పాలవలె వెన్నెల కాస్తుంటే పరమశివుడు బంతి కొట్టగా పరమశివుడు కొట్టిన బంతిని కొట్టడానికి వచ్చావా అని ఓ తల్లి తన బిడ్డను లాలిస్తుంది. ఈ అంశంతో పాటలు ఎక్కువగా ఉన్నాయి.

"పాల్పోల్ నిలవడిక్క పరమచివన్ పందడిక్క

పరమచివన్ అడిత్తపంధై పగుందడిక్క వందవన్లో"

మరో పాటలో శివుని ప్రతి రూపం చొక్క నాథుడు వైగైనది ఆనకట్టకు మట్టి మోసినట్లు మట్టిమోయలేక నడుస్తుంటే అలసి పోయిన దేవుని పాండ్యరాజు బెత్తంతోకొట్టి పని చేయమంటాడు. దేవుడిపై బడిన దెబ్బకు పాండ్య రాజుతో సహా దేశంలోని ప్రజలంతా 'అబ్బా' అని బాధతో అరిచారట. ఈ ప్రసక్తి కలిగిన పాట........

"మాఱు వెట్టి కూడైపిన్ని / మదురై వైగైక్కే మణ్ చుమందు

పిట్టుక్కు మణ్ చుమందు / పిరంబడియుమ్ పెట్టారో"

భారత దేశ వివిధ ప్రాంతాల్లో వెలసిన శివాలయాల్లోని లింగాలకు రకరకాల పేర్లున్నాయి. ఆపేర్లతో పసిపాపను పిలుస్తూ పరవశించిపోయే పాట ఇది -

"తామరైలింగమో - దనుష్కోడి రామలింగమో

పుదుక్కోట్టై లింగమో - ఎన్రకణ్ణే పుదుమదురై లింగమో

కలకత్తా లింగమో - ఎన్రకణ్ణే కాచి విచువలింగమో

పూరీలింగమో - ఎన్రకణ్ణే పూచై వెయ్యుం చొక్కలింగమో"

పార్వతీదేవి : తెలుగు లాలిపాటల్లో శివుని దేవేరి పార్వతీదేవి జననం, పరిణయం లభించాయి. పర్వతరాజు చేసుకున్న పుణ్య ఫలం పార్వతీ జననంగా లాలిపాటల్లో పేర్కొనబడింది.

"నగరాజు పుణ్య మమ్మా ఈ బిడ్డ కొమరి కొమ్మసుమ్మా

ప్రేమతో తెలుపరమ్మా ఈ బిడ్డ పార్వతీ దేవియమ్మా........"

పార్వతీ కళ్యాణమనే లాలిపాట ఆటప్రాయంలో పార్వతీదేవి శివలింగంతో ఆడుకుంటూ శివుని మహత్యాలు విని అతనినే వరుడుగా నిర్ణయించుకున్నట్లు తెలియజేస్తుంది.

"ఆటలో శివలింగం పెట్టియాడా / మాటి మాటికి అతని గుణకథలు పొగడా

బోటి నీ మొగుడెవరెయని తండ్రి అడగా / మేటైన పరమ శివుడని ముద్దులాడ"

పార్వతీదేవి కొట్టిన బంతిని తిప్పికొట్టడానికి తనయ కలిగినట్లుగా భావించే తమిళ లాలిపాటలు -

"ఉక్కిపోల్ నిలవడిక్క ఎన్రకణ్ణే / ఈశ్వరియాల్ పందడిక్క

పందడిక్క వందవన్రో పగుందడిక్క నిన్రవన్రో..........."

పార్వతీదేవి స్వరూపమే గౌరిదేవి. తమ చింతలు తీర్చడానికే గౌరీదేవి పసిపాపగాపుట్టినట్లు భావించే పాట -

"శ్రీ గౌరి మా చింతలు దీర్ప / అమ్మాయి రూపునా అవతారమెత్తె"

పార్వతీదేవికి మరో రూపమే కాత్యాయని. కాత్యాయనీదేవి సంతాన ప్రదాయినిగా సూచించే గేయ భాగం.

"కాత్యాయనీ దేవి కరుణించెమమ్ము / ఒడినిండె పొన్నులా ఒయ్యారి బొమ్మ"

తమిళులకు కంచి కామాక్షి, మధురమీనాక్షిలు ప్రాంతీయంగా ప్రాశస్త్యం వహించిన పార్వతీదేవి ప్రతిరూపాలు. మధుర మీనాక్షిదేవి లాలిపాటల్లో ఎక్కువగా ప్రస్తావితమయింది. మీనాక్షీ చొక్కనాధుల అంశాలతో తమిళంలో 16 లాలి పాటలు సేకరణలో లభించాయి.

మీనాక్షిదేవి నేలను ఏలడానికి అవతరించిన మాతగా వర్ణించిన గీతం -

"కణ్ణాన మీనాళో ఎన్రకణ్ణే

మణ్ణాళ వందాయో"

తమిళంలో సుబ్రహ్మణ్యస్వామిని పసితనం నుండి పడుచుదనం వరకు వర్ణించే పురాణ కథలున్నాయి. జానపదులు తమ తిండీ, తీర్థం, స్నానం పానం, వేషం, భూషణం భగవంతునికి ఆపాదించి తాదాత్మ్యం పొందుతారు. ఈ విషయం లాలి పాటల్లోనూ ప్రసక్తమైంది. సుబ్రహ్మణ్యస్వామి సంతాన ఫలదాత అంతేకాదు స్వామే తమబిడ్డ. తమబిడ్డకు ఆటల్లో జట్టుగాడు. జతగాడు. సుబ్రహ్మణ్యస్వామికి షణ్ముఖుడు, ఆరుముగం, కందర్, వేలవర్ అని అనేక పేర్లు పాటల్లో కన్పిస్తున్నాయి. సుబ్రహ్మణ్యస్వామి పూజకుపూమాల తీసుకెళుతుంటే మాల తీసుకొని ఒడి బిడ్డనిచ్చాడని సంతాన ప్రదాతగా వర్ణించిన లాలిపాట -

"పూమాలై కొండుఎన్ అమ్మా కడై తెరువే పోగయిలే
మాలైయై వాంగి కొండు వేలవర్ మడిక్కుళ్ళందై తందారో"

సుబ్రహ్మణ్యస్వామి తమసుపుత్రుడుగా భావించి జోకొట్టి లాలించే పాట

"అరుంబుమలరే ఆఱుముగనైకణ్ తూంగు"

చెవులుకుట్టి పేరుపెట్టేపుడు తిరుచ్చెందూర్ కందరుడని పేరు రాసినట్లుగా జోకొడుతుంది.

"కాదుకుత్తి వాళిపురి / తిరుచ్చెందుర్ కందరుడ పేయరెళుది"

మరో పాటలో పళని కందరునితో తన బిడ్డ బంతాడుతున్నట్లు భావన

"చీరంగం చెంజిమలై చెవిక్కుమ్ పళనిమలై
పళనిమలై కందరోడనీ పందడిక్క వందవనో"

వల్లిని పెండ్లాడటానికి సుబ్రహ్మణ్యస్వామి పడిన పాట్లు వర్ణించే లాలిపాటలు వేలవర్ పాలసముద్రం ఒడ్డున పరిగెత్తి కొండ పక్కన దాక్కొన్న వల్లిని వెదికి నాడట

"ఓడిన్నాల్ వళ్ళి - వంగ ఒళిందాళ్ మలై యరుగే
తేడిన్నార్ వేలవర్ - తిరుప్పార్ కడలోరం ....."

లాలిపాటల ఆధారంగా హిందూ శాఖలైన వైష్ణవ శైవ మతాల స్థాయిని పరిశీలిస్తే తెలుగుపాటల్లో వైష్ణవ మత సంబంధ గేయాలు, తమిళంలో శైవ సంబంధ గేయాలు అధికంగా కన్పించాయి. తెలుగులో దశావతారాల్లో బలరామావతారం తప్ప తక్కినవన్నీ లాలిపాటల్లో ఉన్నాయి. తమిళంలో రామ, కృష్ణావతారాలు మాత్రమే కన్పించాయి. శైవసంబంధ గేయాలు తమిళంలో ఎక్కువగా ఉన్నాయి. మధుర చొక్కనాథుడు, మీనాక్షీదేవి, సుబ్రహ్మణ్యస్వామి, వల్లిదేవయానులు లాలిపాటల్లో దర్శనమిస్తారు. దీన్ని బట్టి తెలుగు సమాజంలో వైష్ణవ మత ప్రాబల్యం, తమిళ సమాజంలో శైవమత ప్రాబల్యం అధికమని స్పష్టమవుతుంది.

విదేశీయుల ప్రభావం వల్ల భారత దేశంలో ప్రవేశించిన మతం క్రైస్తవం. తెలుగు లాలి పాటల్లో క్రైస్తవ మత పరమైనవి రెండు తమిళంలో క్రైస్తవమత పరమైనవి నాలుగు, ముస్లింమత సూచకాలు రెండు పాటలూ లభించాయి.

క్రైస్తవమతం : భారతదేశంలోకి క్రైస్తవమతం 15వ శతాబ్దిలో పాశ్చాత్యుల రాకతో కాలూనింది. క్రీస్తు పరలోక దేవుడని, తమ ఇంట బిడ్డగా వెలసినాడని ఓతల్లి పాడేలాలి చూడండి

"పరలోక దేవుని తనయుడో యమ్మా పుడమిపై / బాలుడుగ పుట్టె నో యమ్మా"

నరులనే గొర్రెలమందకు కాపరిగా క్రీస్తు వెలసినాడని కీర్తిస్తుంది మరోతల్లి

"నర గొర్రియల మంద కాపరోయమ్మా / గొర్రియల ప్రాణంబు క్రీస్తు తానమ్మా"

యూదులకు రాజుగా క్రీస్తు వెలసినాడని కాని మూర్ఖులైన యూదులు క్రీస్తుతో యుద్ధం చేశారని చెపుతుంది మరో అమ్మ -

"యూదులకు రాజుగా బుట్టినాడు / యూదులాతని తోడ వాదించినారు"

తమిళపాటల్లో గర్భంతో ఉన్నపుడు వేలాంగన్నీ అనే క్రైస్తవక్షేత్రానికి వెళ్ళగా అక్కడి మరియా సంతోషపడిందని, ఆంథోనీని ప్రార్థించగా జన్మించిన బిడ్డవని లాలిస్తుందో తల్లి.

"మాదం ముళ్ళగి నాన్ వేళాంగన్ని పోగైయిలే
అన్నై కన్ని మరియాళుమ్ మనం మగిళ్న్దదు కొండారో
ఆందోనీయారై మన్ఱాడి చ్చెపం చెయ్దు వందాన్"

బాలునికి జన్మప్రసాదించిన కర్తే (క్రీస్తు) ప్రపంచ జ్ఞానం కల్గించి కాపాడుతాడని బిడ్డకు పసితనంలోనే ధైర్యం నూరి పోస్తోంది ఓ తల్లి-

"ఉన్నై ప్పడైత్తారే నమ్మ కర్తర్ / ఉలగఱియ మీట్పారో......"

మరో పాటలో అందరినీ దేవుడని తలచవద్దు. కర్త ఒక్కడే దేవుడనే నిజాన్ని తలచుకుంటూ నిద్రించమని ప్రబోధిస్తూ లాలిస్తుందో తల్లి.

"ఎల్లోరుమ్ దేవనెన్ను ఎణ్ణాదే ఎన్ బాలగనే / కర్తరే దేవనెన్ఱ కరుత్తై నినైత్తుఱంగు"

ఆద్యంతాలు లేని దేముడుగా, మహిని పాలించవచ్చిన మహితాత్ముడుగా, ఇహపరాదులకు కర్తగా క్రీస్తు తత్వాన్ని బిడ్డ కాపాడించి పాడుతుంది.

"ఇహపరాదుల కర్త యితండోయమ్మా / మహిపాలనము జేయు మహితుడోయమ్మా
ఆద్యంతములులేని దేముడోయమ్మా........"

తెలుగు తమిళ లాలిపాటల్లో క్రైస్తవమతం స్థానం పరిమితంగా కన్పిస్తున్నా పాటలోని అంశం క్రైస్తవ మత ప్రబోధాల్ని స్పష్టంగా సూచిస్తుంది.

ఇస్లాం మతం : మహమ్మదీయులు భారతదేశంపై దండెత్తి రాజ్యాల్ని ఆక్రమించుకొని పాలన సాగించడంతోపాటు మహమ్మదీయ మతాన్ని కూడా వ్యాప్తి చేయడానికి ప్రయత్నించారు. ముస్లిం మత సంబంధ లాలిపాట తెలుగు సేకరణలో లభ్యం కాలేదు. తమిళంలో రెండు పాటలు మహమ్మదు ప్రవక్తయైన నబిగళ్నాయగం పేర లభించాయి.

మానవుడుగా సృష్టి తరువాత కాలంలో దేవుడి దూతగా మారి మరో కాలానికి నబీగా అవతరించి చివరిగా మహమ్మదు ప్రవక్తగా పుట్టిన మహమ్మదువి నీవే అని లాలిస్తుంది.

"మున్నే ఒలిలవాంగి, మదలోస్త్ తిరుత్తూదామ్
పిన్నై నబియామ్ - పిఱంద ముగమదువే....."

## 5.2 ఆచార వ్యవహారాలు

జాతి జీవనసంప్రదాయాల్ని ఒకతరం నుండి మరోతరంకి అందిస్తూ పరిరక్షిస్తున్నారు స్త్రీలు. పాత సంప్రదాయాల మధ్య కొత్త నాగరికతలు చోటు చేసుకున్నప్పటికీ ఎప్పటికప్పుడు పాత కొత్తలమేలు కలయికగా ఆచారాలు నేటికీ పాటింపబడుతున్నాయి. తెలుగు తమిళ లాలిపాటల్లో చోటు చేసుకున్న సంప్రదాయాలు - ఆచారాలు, అలవాట్లని పరిశీలించినపుడు వివాహం, సంతానంకోసం స్త్రీలు ఆచరించే ఆచారాలు సీమంతం చేయడం, పురుడు, నామకరణం పేరంటం పిలవడం ఉయ్యాల వేడుక, వడుగు మొదలైన ఆచారాలు నమ్మకాలు తెలుగు తమిళ లాలిపాటల్లో ప్రస్ఫుట మవుతున్నాయి.

**వివాహాచారాలు :** ధర్మకామం తీర్చుకొంటూ వంశాభివృద్ధికై పిల్లల్నికని, సంఘంలో గౌరవప్రదంగా జీవించేందుకు ఒక స్త్రీ పురుషుడు కలసి చేసుకొనే కట్టుబాటే పెండ్లి అనవచ్చు. తెలుగు తమిళ లాలిపాటల్లోని చరణాల్లో పెండ్లిరకాలు, పెండ్లికి సంబంధించిన ఆచారాలు బియ్యం, ఈడు జోడు, వరనిశ్చయం, నిశ్చితార్థం, కట్నం, ఓలి మొదలైన అంశాలున్నాయి.

తెలుగు తమిళ లాలిపాటల్లోని పెళ్లిళ్లను పరిశీలించినపుడు తెలుగు తమిళ సమాజాలలో మేనరికం వివాహాలు, స్వయంవరాలు, తమిళంలో వధువుని ఏమార్చిచేసుకోవడం, భయపెట్టి చేసుకోవడం, పెద్దలు కుదిర్చినవి కన్పించాయి.

తగిన వరుడిని ఎంచుకోవడంలోని స్వతంత్రతని స్వయంవరం అంటారు. పౌరాణికాల్లో ఈ రకమైన పెండ్లిండ్లుజరిగాయి. సీతాదేవి రాముని, పార్వతీదేవి శివుడిని స్వయంవరంద్వారా పెండ్లాడినట్లు లాలిపాటలు సూచిస్తున్నాయి.

"సీతయను పేరుతో ప్రఖ్యాత బుట్టి / సిరులు సొంపరయ రాముని చేయిపట్టి"

నగరాజు తన కుమార్తె అభీష్టాన్ని తెలుసు కోవడానికి నీవరుడెవరని అడిగినపుడు పార్వతీదేవి శివునిపేరు చెప్పినట్లుగా లాలి .......

"ఆటలో శివలింగమును పెట్టి ఆడా / మాటి మాటికి అతని గుణ కథలు పొగడా
బోటినీమొగుడెవరనీ తండ్రి అడుగగా / మెచ్చైన పరమ శివుడని ముద్దులాడ ........"

పాము కుబుసంలాంటి పట్టుబట్టలు ధరించి మీనాక్షీదేవి ఆదమరచి నిద్రిస్తున్నప్పుడు మాయతో జూదమాడి మాలవేసి పెండ్లాడడానికి చొక్కనాథుడు వచ్చినట్లు ...........

"పాంబుక్కరై పట్టుదుత్తి మీనాక్షాల్ పడుత్తుఱంగుమ్ వేళైయిలే
మాయమాయచ్చూదాడి చొక్కర్ మాలైయిడ వందారో"

పళ్ళదేవిక ఏనుగంటే భయమని తెలుసుకొని అడవిఏనుగుని చూపించి భయపెట్టి సుబ్రమణ్యస్వామి పెండ్లాడిన తీరుని సూచిస్తుందీ లాలిపాట........

"ఆనైయెన్ను చొణ్ణాక్కా అదిగబయముండు

కాటానె\ యెకా\ టి చ్చుబ్బయ్యా కలియాణమ్ చెయ్యుకొండార్......"

పెద్దల సమక్షంలో జరిగే పెండ్లికి చుట్టాలూ మిత్రులూ వస్తారు. శివపార్వతుల కళ్యాణానికి మునులు, హరిబ్రహ్మాదులు వచ్చారనీ, సురులంతా దంపతులను ఉయ్యాలలో కూర్చోపెట్టి ఊచినారనీ లాలిపాట.

"దక్షిణామూర్తి శ్రీ పరమేశ్వరుడాయ

దాక్షాయని ముద్దు స్వర్ణాంబికాయా

ఈక్షించు మునులు ముదముతో పెండ్లాయా............

హరిబ్రహ్మాదులెల్లరను పొగడగనూ............

సురులెల్ల సరపణలు పట్టి ఊచగనూ .........."

పెద్దల సమక్షంలో జరిగే పెండ్లికి తల్లిదండ్రులు పెద్దరికం వహిస్తారు. లేని పక్షంలో అన్నయ్యలు పెద్దరికం వహించి పెండ్లిజరిపిస్తారు. మీనాక్షిచొక్కనాధుల కళ్యాణానికి అన్నయైన అళగర్‌స్వామి పెద్దరికం వహించాడని ఉందీ పాటలో.............

"మదురై అళగరో మామదురై చొక్కరో / తిరుమాళ్ అళగరో మీనాళుక్కు

తిరుప్పూట్ట వందవరో ............"

**మేనరికం :** ద్రావిడ సంప్రదాయంలో మేనరికాలు అత్యంత ప్రీతిదాయకాలు. తెలుగు తమిళ లాలిపాటల్లో ఈ అంశం ఎక్కువగా ప్రస్తావితమైఉంది.

తల్లి సోదరుని సంతానాన్ని గానీ, తండ్రిసోదరి సంతానాన్నిగాని వివాహమాడడం మేనరికం. తెలుగు లాలి పాటల్లో బిడ్డమేనమామ తన కూతురిని కోరిపోయినాడని ఓ తల్లి లాలిస్తుంటే మరోపాటలో మేనమామ కూతురు కావాలని పిల్లాడే పొన్నచెట్టెక్కి మామదగ్గర మాటపుచ్చుకొన్నాడట.

"నిండుపున్నమినాడు చందమామనిన్ను / కోరిపోయాడమ్మా నీమేనమామ"

"మేనమామలగారి పట్టినిమ్మన్నీ / ఎక్కెడె బాలయ్య వెలపొన్నమాను

మాపట్టినిచ్చేము దిగవయ్యపొన్న................"

మేనకోడలిని ఉయ్యాల్లో వేసే రోజున సారెసీరెలతో వచ్చి వేడుకల్లో పాల్గొని విందుకుడవకుండా వెళ్ళడంలో గతికితే అతకదనే విశ్వాసం. సోదరి కూతురిని తన ఇంటికోడలుగా చేసుకోవాలనే పూర్వోద్దేశ్యం కన్పిస్తున్నాయని భావించి తన బిడ్డకు తన అన్న "పండ్లు పసుపుతో" వస్తాడని చెపుతూ లాలిపాడుతుంది.

"తొట్టి లిట్ట నెల్లమ్మాళ్ పట్టినియా పోరాండా / పట్టినియామ్ పోఱ మామన్ ఉన్నక్కు

పరియమ్ కొండు వరువాన్లో.........."

తమిళంలో తల్లిమాట జవదాటకుండా మామ కూతురికి పెండ్లికొడుకుగా పుట్టిన ధనంజయుడిని నీవేనో అని లాలిస్తుంది.

"మామస్త్ర మగళార్కు మాప్పిళ్లైయాయ్‌వంద
తాయ్‌చ్చొల్ తవఱాద దనందియా నీదానో...

మరో పాటలో మహావిష్ణువుకు అల్లుడుగానూ రతీదేవికి మేన బావగానూ తన తనయుని ఊహించుకొని లాలిపాడుతూ తన్మయురాలవుతుంది.

పెరుమాల్ మరుమగన్లో పెణ్‌రదిక్కు మురప్పిళ్ళయో"

వియ్యం : పనులన్నీముగించుకొని ఇంటి ఆడపడుచు అన్నతో వియ్యమందాలని వెళ్లినట్లుగాఉంది.

"ఇల్లలికి ముగ్గుపెట్టి ఇంత పనిచేసి
ఈ యింటి ఆడోడుచు ఎందుపోయినది
ఈ యింటి ఆడోడుచు తాను రాజ్యాలక్ష్మి అన్నలతో వియ్యమంట్టు పోయినది....."

**ఈడుజోడు** : వధూవరుల అందచందాల్లో, ఆస్తి పాస్తుల్లో, గుణగణాలలో సమానత్వం ఎంచి వియ్యమందడం సంప్రదాయం. వధూవరుల ఈడుజోడు చూస్తారు. తెలుగు తమిళ లాలిపాటల్లో ఈడుజోడు అంశాలు ప్రస్తావితమై ఉన్నాయి.

"మా రాజు అబ్బాయిని చేపట్టితేను / మా రాణి అమ్మాయికి మరిచింత లేదు."

పార్వతీదేవికి శివుడు తగిన జోడని ఎంచి నగరాజు పెండ్లి చేయడానికి ఒప్పుకొన్నట్లుగా ఉంది.

"తగిన వరుడని నియతితో వచ్చా / నగరాజు ఆ పుత్రిని ఆ శివునికిచ్చా"

షణ్ముఖునికి సరిజోడు వల్లియని నారదుడు వేలాయుధునికి సూచించినట్లు తమిళ లాలిపాట.

"చూపొపైయా ఉన్నక్కు తోదాన్న వళ్ళియెన్ను
చన్దైముగా ఉందన్నుక్కు చ్చరియాన్న వళ్ళియెన్ను
వీణైకొండ నారదరుమ్ వేలవర్కు చ్చొల్లి విట్టార్

**వరనిశ్చయం** : ఇరువైపుల వారికి అన్ని విషయాలు సరిపడితే వరనిశ్చయం చేసుకుంటారు. ఈ అంశం తెలుగు లాలిపాటల్లో పార్వతీదేవిని చూడవచ్చిన శివుని చూచి జోడుబావుందనీ తగిన వరుడనీ ఎంచి నగరాజు వరనిశ్చయం చేశాడని తెలుపుతుందిపాట -

"జగదీశ్వరుడు కన్యార్థిగా వచ్చె / నగజాతను చూచి మోదము హెచ్చా
తగిన నీ వరుడనుచూ నీయతితోవచ్చా / నగరాజు పుత్రిని ఆశివుని కిచ్చా........."

తమిళంలో వనంలో దొరికిన బిడ్డకు మట్టి తుడిచి ఒడిలో పెట్టుకొని వళ్ళి అని పేరు పెట్టి వడివేలునికి తోడు అని వధువుని వరనిశ్చయం చేస్తున్నారు.

"మణ్‌తుడైత్తు మడియిల్‌వైత్తు వల్లి యెన్ను పేరుమ్ వైత్తు
వడివేల్ తుణై యెన్ను వైత్తార్ వన్దందనిలే."

నిశ్చితార్థం : పక్షాపరుల నిర్ణయం జరిగాక పెండ్లికి సమ్మతం తెలుపుతూ పెండ్లిరోజుని నిశ్చయం చేసుకోవడమే నిశ్చితార్థం.

"పెళ్లి పనులు బాగా తలపెట్టినాము / మాట తిరుగుట లేదు మనువు నిశ్చయము"

మీనాక్షిదేవికి చొక్కనాథునితో జరిగే పెండ్లిని మరురోజే నిశ్చయం చేశాడట అళగర్‌స్వామి.

"కణ్ణాన్న మీనాక్షాళుక్కు కళ్యాణంనాళైయుంగ..........."

పెండ్లికి కావలసిన పూలమాలలు, మేళతాళాలు గురించిన ప్రస్తావనలో మేనమామలు మేనకోడలికి మాలల సరాలు ధరింపచేస్తారనీ వెండితో చేసిన మేళాలు, బంగారుతో చేసిన మేళాలు మీనాక్షిదేవి పెండ్లికి వాయిస్తారనీ ఉంది.

"చరంచరమా మాలైకట్టి కణ్ణాళుక్కు తరువిప్పార్ తాయ్‌మామన్"

వెళ్ళియునాళ్ మేళంవరుమ్‌కణ్ణాళుక్కు విదత్తుక్కొరు మాలై వరుమ్......."

కట్నం : పెండ్లి కుమార్తె తల్లి దండ్రులు పెండ్లి కుమారునికి ఇచ్చే ధన, వస్తు, వాహనాల్ని వరకట్నం అంటారు. తెలుగు తమిళ లాలిపాటల్లో కట్నం ప్రస్తావనలున్నాయి.

తెలుగు లాలిపాటలో వస్తు వాహనాలేమీ లేకుండా, అమ్మాయి నవ్వులు చూపులు, పలుకులే కట్నాలంటున్నారు.

"అమ్మాయినిచ్చేము అల్లుడానీకు / కాదనక చేపట్టి కనికరించాలి
కన్నెల నవ్వులే కట్నాలునీకు / లల్లమ్మ చూపులే లాంఛనాలన్నీ
చిట్టెమ్మ పలుకులే పట్టువస్త్రాలు..........."

చొక్కనాథునికి మీనాక్షి దేవినిచ్చి పెండ్లిచేసినపుడు అన్నగా అళగర్ (విష్ణువు) స్వామి చెల్లెలికి ఆస్తి పంచినట్లుంది. తన రాజ్యంలోనిదంతా వరస పెట్టినాడనీ, మాన మధుర అంతటినీ, మధురలో సగాన్ని తల్లాకుళంని చెల్లికి పంచినాడట.

"వరిచైకొడుత్తారాయ్ వైయగత్తిల్ ఉళ్ళమట్టుమ్
చీరు కొడుత్తారామ్ చీమైయిలే ఉళ్ల మట్టుమ్
మానా మదురై విట్టార్ మదురయిలే పాది విట్టార్
తల్లా కుళం విట్టార్ ........"

ఓలి : వరుని వైపువారు, వధువు తల్లిదండ్రులకు ఇచ్చే డబ్బు కానుకలు ఓలి. ఈ అంశం తెలుగు లాలిపాటల్లో ప్రస్తావితమైఉంది.

"వియ్యమందెనంట వెయ్యారు లిచ్చి / మొయ్యి గలవో చెప్పు ముత్తువా తల్లీ"

వ్రతాలు - నోములు : సంతానం కోసం స్త్రీలు పూజలు, వ్రతాలు, నోములు చేయడం ఆచారం, లాలిపాటల్లో ఈ విషయాలు దృగ్గోచరమవుతున్నాయి.

ఉపవాసం : ఉపవాసం, ఒక్కపొద్దు పర్యాయవాచకాలు. ఉపవాసంరోజున ఉడికించిన వంటలు పాతబడిన తినుబండారాలు, పులుపువస్తువులు, తినకూడదు. సాధ్యమయినంత వరకు ఆరోజు సాత్వికాహారమే తీసుకో [illegible] లు, పండ్లు, పచ్చిపిండి ఆరగించి ఉపవాసంచేస్తారు. తెలుగు లాలిపాటలో ఉపవాసం చేసి సంతానం పొందినట్లుగా వర్ణింపబడింది.

ఒక్క పొద్దులుంటి శివరాత్రులుండి / శివుడిస్తే కన్నాను చిన్న కృష్ణుడిని

ఒక్క పొద్దులుంటి వరవప్పత్తులుండి / వరమిస్తే కన్నాను వాసుదేవుడిని"

"మగవాడు కాదురన్నా ఈ బిడ్డ ఆడపిల్ల నమ్మురా

ఉపవాసము చేసి ఆ పుత్రికను కంటినన్నా"

ఉపవాసాన్ని తమిళంలో 'ఒరుపొళుదు' అంటారు. తైనెల నుండి ఆరునెలలు తలస్నానంచేసి ముగ్గులు పెట్టి ఉపవాసాలతో వ్రతముంటే వైగాచి నెలలో వరం పొంది బిడ్డను కన్నట్లు పాట తెల్పుతోంది.

"తై అమావాసం తలమొళుగి కోలమిట్టు / ఒరుపొళ్లుదుడన్ విరద మిరుక్కైయిలే

వైగాచి మాదం వరం పెట్టు వందవనే........"

నోములు : భారత దేశంలో నాగపూజ అతి పురాతన కాలం నుండి ఉంది. నాగులకు పూజచేస్తే సకల సౌభాగ్యాలు కలుగుతాయని ప్రతీతి. సంతానాపేక్షతో నాగులచవితి రోజున నోములనోచి ప్రార్థనలు చేస్తారు. ఈ అంశం తెలుగు తమిళ లాలిపాటల్లో తేటతెల్లమవుతుంది.

నాగులచవితినోము : నాగుల చవితి రోజున ఆవు పాలు, నువ్వుల చిమ్మిలి, వడపప్పు, మొలకపోసిన కందులు, చలిమిడి, పానకం నైవేద్యంగా నివేదిస్తారు. పుట్టదగ్గరకు ఇవన్నీ తీసుకుపోయి పుట్ట చుట్టూ శుభ్రంచేసి నీళ్లుచల్లి రంగ వల్లులు వేస్తారు. పుట్టపై కూడా నీళ్లు చల్లి పసుపు గంధం కలిసిన నీళ్లు చిక్కగా చల్లుతారు. కుంకుమతో పుట్టకంతా అక్కడక్కడా బొట్టుపెడతారు. దారాన్ని పుట్టకి, పుట్టలోని పాములు దూరేకోపులకి చుట్టుతారు. నైవేద్యాలన్ని పెట్టి కర్పూర నీరాజనాలతో కొబ్బరికాయలు కొట్టి నైవేద్యం ఇస్తారు. సన్నటి తెల్లదారాన్ని పుట్ట చుట్టూ చుట్టుకుంటూ చెంబుతో నీళ్లు తీసుకొని చుట్టిన దారంతో పాటు అరచేతిమీదుగా కొనవేళ్ల నుండి జారేట్లు పుట్ట చుట్టు నీళ్ళు వదిలి నాగేంద్రుడికి సంకల్పం చెప్పుకొంటూ ప్రార్థనలు చేస్తారు. దీన్నే "తనిబోయడం" అంటారు. తెలుగు సమాజంలో ఈ పద్ధతి ఉంది. చివరగా తెచ్చిన నైవేద్య ప్రసాదాలన్నింటినీ కొంచెంతీసి పుట్ట కోపుల్లో వేస్తారు. దీంతో నాగులచవితి నోము ముగుస్తుంది. ఆరోజు ఉపవాసముంటారు. ఈ అంశం లాలిపాటల్లో

"నాగులకు తనిబోసి నేనెత్తుకుంటి / పుట్టాకి తనిబోసి పుత్రుణ్ణి గంటి"

"పుట్టకింత నెయ్యిబోసి పుత్రుణ్ణికంటి / పుట్టకింతపాలు పోసి పుత్రుణ్ణి కంటి"

తమిళ లాలిపాటలో నాగ ప్రతిష్ట చేసి బిడ్డని పొందినట్లుంది. నడికట్లు కట్టిన నాగుపాములు చెక్కిన శిలను ప్రతిష్టించి పూజచేయడం నాగప్రతిష్ఠ. ఈ అంశం తమిళ లాలిపాటల్లో ఉంది.

"నాగ విరష్టై చెయ్దునాళ్ దేయుమ్ పూజై చెయ్దు"

కందషష్టి నోము : తమిళంలో నోములపరంగా కందషష్టినోములుండి పుత్రుణ్ణి కనినట్లుగా ఓ తల్లి పాడుతుంది. కంద షష్టినోము సుబ్రహ్మణ్యస్వామికి చేసే పూజ

"కంద చష్ టి నోన్ పిరుందు ఎన్ కణ్ణే / నాణయత్తిల్ ఉదిత్త కణ్ణే"

వ్రతాలు : ధృఢ సంకల్పంతో మనస్సుని దైవం పై ఏకీకృతంచేసి అనుష్ఠించే పూజనే వ్రతమంటారు. స్త్రీలు మాంగల్య బలంకోసం సంతానం కోసం వ్రతాలు చేయడం అలవాటు. వ్రతాలు ప్రసక్తి ఉన్న లాలిపాట భాగాలు -

"పచ్చి పిండితిని పాలారగించి / బాద్రపద పూర్ణిమా వ్రతమాచరించి....."

కడుపు కాలిన తల్లి చేసిన వ్రతాలు నోములు ఫలించి మరో సంతానం కలిగి ఆనందాన్ని పొందినట్లుగా వర్ణన -

"పట్టినా నోములు పండి వచ్చాయి / చేసినా వ్రతములు సిద్ధించినాయి

చివికి నా బ్రతుకేను చివురించెమరల ......"

తమిళ పాటల్లో తైపూసం వ్రతం ఉండి బిడ్డను పొందినట్లుగా

"తంగల్ తినైప్పుణిందు తిరుక్కేచ్చరం ఆడి

తైపూసం అడి తవం పెట్టు వందకణ్ణో"

వేయించిన పిండితింటే వ్రతం పాడవుతుందని, పచ్చిపిండితిని శివుని పూజిస్తే భూమిలో పడినావు అని సంతానాన్ని పొందిన తీరు కింది పాటలో గమనించ వచ్చు.

"వెందమావై తిన్నా విరద మళియు మిన్ను

పచ్చమావై తిన్ను బగవానై తెన్డనిట్టు

చాంబవన్ పూజై చెయ్యు దరణి యిల్ పెట్ట కణ్ణే"

వినాయక స్వామిని గూర్చి తపస్సుచేసి రావి చెట్టుకి ప్రదక్షణం చేసినందున బిడ్డలు పొందినట్లు తమిళ పాటలు తెల్పుతున్నాయి.

"పెరియ మదురైయిలే పిళ్లైయార్ కోవిలిలే

అదిగల్ తవచిరుందు అరచమరం చుట్టి

తంబి నీ పొఱుందాయోధరణియిల్ విళైయాడ ......."

నదీతీరంలో ఇసుకను గోపురంలాగా చేసి గొప్ప తపస్సు చేస్తుండగా పరమశివుడు బాలుణ్ణి ప్రసాదించడం

"అత్తు మణితువిచ్చుఆరుందవచు చెయ్యాయిలే

పాత్తిరుందు పరమ చివన్ బాలనై తందారో......"

తడి గుడ్డలతో తపస్సు చేయడం వల్ల తపోఫలంగా బిడ్డ కలిగినట్లు మరో పాట సూచిస్తుంది.

"ఈరత్ తుణియుడుత్తి ఇరుందాళ్ పెరుందవము
తపము ఇరుక్కుర వేళయిలే తంద తవప్పొరుళో......."

సంతానం కోసం స్త్రీలేకాకుండా పురుషులూ నిష్ఠతో తపస్సు చేస్తారని తెల్పుతుందీ పాట తలస్నానం చేసి శుక్రవారాలు చేసి సముద్రాన్ని దారి మళ్లించి, రాతిస్తంభాన్ని వంచేసి రాత్రిని పగలు చేసి అనేక రోజులు నిలుచుండి తపస్సు చేస్తే సంతు కలిగినట్లు పురుషుని సంతానాపేక్షను తెల్పుతోంది లాలిపాట

"కన్నోతలై ముళ్ళగి గగనాల్ తవచిరుందు
వెళ్ళ ముళ్ళగి ఉంగళ్ ఐయా - వెగునాళ్ తవచిరుందు
కడలైత్ తిర్తైవిళైచ్చి కళ్ తూణైవళ్ళైచ్చి
నిలవై పొళ్ళు దాక్కి ఉంగళయ్యా నిన్ను తవం చెయ్తార్"

యాగం : సంతానాపేక్షతో యాగం చేసినట్లు పురాణాలు చెపుతున్నాయి. దశరథ మహారాజు యాగంచేసి పుత్ర సంతానం పొందినట్లు రామాయణం చెపుతుంది. ఈ అంశం లాలిపాటల్లో -

"అవనిజనాథుడు భువిలోన అవతారమై వెలయ
పుత్ర కామేష్టి చేసి ఆరాజు పుత్రులను కోరగాను
పాత్రలో పర మాన్నమూ దెచ్చి ఆపరమపురుషున కిచ్చెనూ......"

సేవ : అనారోగ్యంతో ఉండేవాళ్లు వైద్యానికి లొంగని జబ్బులకు భారాన్ని భగవంతునిపై వేసి దేవాలయాల్లో సేవ చేస్తారు. ఒకరకంగా దంపతులకి సంతానం కలగకపోవడంకూడా అనారోగ్యం వల్లనే అన్న తలంపుతో సంతానాపేక్ష గలవారు దేవాలయాల్లో సేవలు చేస్తారు. ఈ సేవలు పలురకాలు. గుళ్లకు సున్నం కొట్టడం గుడి నిర్మాణానికి ఇటుకలు మోయడం, గుళ్లముందు ముగ్గులేయడం, గుళ్లల్లోని చెట్లకు నీళ్లుపోయడం, గుళ్లల్లో దీపాలు పెట్టడం లాంటి సేవలు సేస్తారు. ఈ సేవలకు మెచ్చి భగవంతుడు సంతానం ఇస్తారన్న నమ్మకం తెలుగు తమిళ సమాజాల్లో ఉంది. లాలిపాటల్లో ఈ సేవలు ప్రస్తావితమైఉన్నాయి.

**గుళ్ళకు సున్నం కొట్టడం :** చినరాజు పెదరాజు కోడళ్లు సంతానం లేదని కట్టమీద రెండు గుళ్లకు సున్నాలు వేసినట్లు గుడిపట్టెలకు జాజు పూసి సేవచేసి ప్రార్థించినట్లుందో పాటలో.

"కట్ట మీద రెండు ఉయ్యాలో గుళ్ళు కట్టించి ఉయ్యాలో
గుళ్ళకూపట్టింది ఉయ్యాలో పుట్టెడు సున్నము ఉయ్యాలో
పట్టెలకు పట్టింది ఉయ్యాలో పందుముజాజు ఉయ్యాలో"

**గుడి నిర్మాణానికి రాళ్లు మోయడం :**

"బిడ్డలు లేరంట గొడ్రాలనీకు / ఈశ్వరుని గుళ్ళకు ఇటుకలు మోసేవు
రామయ్య గుళ్ళకు రాళ్లు మోసేవు......."

గుళ్ళముందు ముగ్గులేయడం : తమిళ పాటల్లో ఈ సేవ ప్రస్తావితమైఉంది. రాళ్లుగొట్టి ముత్యాలు గొట్టి పొడిచేసి గుళ్ల ముందర ముగ్గులేసి సంతానం పొందిన విషయాన్ని తెల్పే పాట

"కల్లిడిత్తు తూళుపణ్ణి కాళివాచలెంగుమ్ కోలమిట్టు

ముత్తెడుత్తు తూళుపణ్ణి ముత్తాలమ్మన్ వాచలెంగుమ్ కోలమిట్టు"

కోల మిట్ట వాచలుక్కు కుళందై యిట్టార్ తాలాట్ట

బిడ్డ ఒడిలో నిద్రపోయే అదృష్టం పొందటానికి వేయికాలాల పాటు రావి, తులసి, జిల్లేడు, చెట్లకు నీళ్లు పోసానంటోంది ఓ తల్లి

"ఆయిరమ్ కాలమ్ నాన్ అరచుక్కు నీర్ వార్ త్తేన్

తొణ్ణూరు కాలమ్నాన్ తులచిక్కు నీర్ వార్త్తేన్

ఎణ్ణూరు కాలమ్నాన్ ఎరుక్కుక్కు నీర్ వార్త్తేన్

ఎన్ అరచు కణ్వళర నాన్ ఎన్న తవమ్ చెయ్దేన్నో"

గుడిలో రోజూ పిండితోగాని, నేతితోగాని, పూర్ణకుంభంతో గాని దీపాలు పెట్టి సేవచేయడం ప్రార్థనలోభాగం.

పచ్చి బియ్యం కడిగి నీళ్లువంచేసి నీడలో ఆరబెట్టి మెత్తగాదంచి ఆ పిండిలో పాలు, బెల్లంవేసి ముద్దలుగా కలుపుకోవాలి. ముద్దకు గుంటచేసి నెయ్యిపోసి వత్తులు వెలిగించి భగవదారాధన చేయడాన్నే "పిండి దీపం పెట్టడం" అంటారు. తమిళ లాలిపాటల్లో సంతానాపేక్షతో గుడిలో మధుర మీనాక్షిదేవికి పిండిదీపం పెట్టి ఆ తల్లి అనుగ్రహంతో అనురాగాల పట్టిని అందుకున్నానని ఆనందిస్తోంది లాలిపాడుతూ-

"మావిళక్కు కొండు మది లోరమ్ పొగై యిలే

మావిళక్కై వాంగివైత్తు మిన్నాళ్ ఉన్నై

మణ్ విళక్కాయ్ తందారో"

కొడుకు కోసం తండ్రి తామర తూడుతో నూలు తీసి ఆవు నేతితో దీపం పెట్టాడనే అంశాన్ని తెల్పుతోంది కింది లాలిపాట

"తామరైయిన్ నూలెడుత్తు / తనిప్పచువిన్ నెయ్యుఱిక్కి

పోట్టారో నెయ్ విళక్కు / పుత్తిరన్నే వేణు మిణ్ణు......."

పూర్ణ కుంభం చేసిపెట్టి, బంగారు దీపం వెలిగించి తామర పూలతో తపస్సు చేస్తేవచ్చిన వాడివి బాలా అంటూ కన్నతల్లి కమనీయంగా పాడే లాలి -

"పూర్ణ కుంబంవైత్తు పొన్నాళ్ విళక్కేట్రి

తామర పూవెడుత్తు తవ మిరుందు వందకణ్ణే"

**తీర్థయాత్రల్లు చేయడం :** పాపాలు చేసినందున పిల్లలు పుట్టలేదేమోనని తీర్థయాత్రలు చేసి పిల్లల్ని పొందినట్లుగా పాటల్లో చరణాలు. కాశీనుండి రామేశ్వరానికి, రామేశ్వరంనుండి కాశికి తీర్థాల్ని

మోసి అటు ఇటూ సంగమింపజేస్తే పాపం పోతుందనే నమ్మకం ప్రబలిఉంది. తీర్థం అంటే అభిషేకించడానికికుపయోగ పడే నీళ్లు. ఈ నీళ్లల్లో స్నానమాచరిస్తారు. ఈ విషయం తమిళ పాటల్లో

శ్రీ రంగంలోని పాలసముద్రంలో మునిగి, మదురలో మునిగి, శంఖుతీర్థంలో మునిగి, మూడు కోనేరుల్లో మునిగితే ముక్తి పొంది, కలిగిన ముద్దుల బిడ్డవి నీవు అని లాలిస్తోంది

"చీరంగం ఆడి తిరుప్పార్ కడలాడి, మామాంగమాడి
మదురై కడలాడి చంగుముగ మాడి చాయా వనమ్పార్తు
ముక్కుళముమ్ ఆడి ముక్తి పెట్ఱు వంద వన్తో"

రామేశ్వరం స్నానాలు చేసి ఏడు సముద్రాలలో మునిగి బిడ్డను పొందినట్లుగా వివరించే పాట

"రామేశ్వరమ్ తీర్థమాడి / ఏళ్లుకడల్ తీర్థమాడి"

తీర్థయాత్రలకు సంబంధించి సంతానాపేక్షతో గంగానదిలో స్నానంచేసినట్లు తెలుగు పాటలు తెల్పుతున్నాయి.

"బిడ్డలు లేరటే గొడ్రాలా నీకు ఆడితివి అంతరేజు గంగతానాలు"

మరో పాటలో గంగలోస్నానం చేసి బిడ్డ నియ్యమని సూర్యచంద్రుల్ని ప్రార్థించిన విధం కన్పిస్తుంది.

"గంగాస్నానముచేసి గట్టుపై కెక్కి / యెదురున్న సూర్యుని కేమని మొక్కు
సూరన్న నీవంటి శుభ కరునిమ్ము / చంద్రన్న నీవంటి యింద్రున్నియిమ్ము"

**ధర్మకార్యాలు చేయడం :** దేవాలయాల్లో చెట్లు నాటడం, అన్నదానాలు చేయడం, గుళ్లు కట్టించడం, సత్రాలు కట్టించడం, మఠాలు కట్టించడం లాంటి ప్రజోపయోగ కార్యాలు చేసిన తీరు లాలిపాటల్లో ప్రస్తావితం

దేవాలయాల్లో రావి చెట్లు, వేప చెట్లు నాటి పెంచడంవల్ల సంతాన ప్రాప్తి కలిగినట్లు వ్యక్తం చేసే లాలిపాటలోని పాదాలు -

"ఆలయంగళ్ దోఱుమ్ / అరచు వెంబు ఉండుపణ్ణి-"

దారి పొడుగునా సత్రాలు కట్టిస్తాను సంతానం దయ చేయమని ప్రార్థించే గేయభాగం -

"చాలైగల్ దోరుమ్ చత్తిరంగళ్ ఉండుపణ్ణి"

బసవేశ్వరుడికి వీధిలోను గుడికట్టించి గుడి చుట్టూ బంగారు తీగను చుట్టించి పెడతాను పుత్రసంతానం దయచేయవా అని వేడు కొంటుందా వనిత -

"బసవా యీదిలో నీగుడి కట్టిస్తు
గుడి సుట్టూ సుట్టిస్తూ బంగారితీగ
దయసేయవయ్యా పుత్రా సంతానాన్ని"

పుత్రసంతానం కోసం సన్యాసులుండే మఠాలు కట్టించే ఆచారాన్ని ప్రస్ఫుటం చేస్తోంది పాట -

"సన్యాసులుండే మటం కట్టిత్తు / దయసేయవయ్యా పుత్రసంతానాన్ని"

ఆకలితో వచ్చిన వారికి అన్నం పెట్టడం ఒకరకం దానమనుకుంటే తానుగా అన్నదానం చేస్తానని చెప్పి పేద సాదలకు భోజనాలమర్చడం మరో రకం అన్నదానం రెండోరకం అన్నదానాలు ఆపేక్షార్థంచేసే ధర్మ కార్యం, ఆడినెల అమావాస్యరోజున వేయి మందికి అన్నదానం చేసిన పుణ్యఫలం వల్ల బంగారు బిడ్డ కలిగిందని తెల్పే లాలిపాట -

"ఆడి అమావాచ్చైయిలే ఆయిరంపేర్కు అన్నమిట్టు
తేడియదోర్ పుణ్ణియత్తాల్ చెల్వమాయ్ వందకణ్ణో"

ప్రదక్షిణలు : సంతానాపేక్షతో, రావిచెట్టుకు ప్రదక్షిణలు చేయడం ధ్వజస్తంభాన్ని చుట్టడం చేస్తారు

రావి చెట్టుకు అశ్వత్థ నారాయణుడనే పేరుతో సంతాన ప్రాప్తికై పూజించడం హైందవ సంస్కృతిలో ఆచారం. ఈ ఆచారం తెలుగు తమిళ పాటల్లో రెండింటిలోను ఉంది.

"బిడ్డలు లేరటే గొడ్రాలనీకు / రావి చెట్టుకు ప్రదక్షిణలు చేసేవు"

రావి చెట్టుని చుట్టి దైవాన్ని ప్రార్థించడంవల్ల భూమిలో ఆడుకోటానికి పుట్టిన ముద్దుల బిడ్డగా మురిసి పోతుందీ ఈ పాటలో ఓ ముదిత.

"అతికత్ తవచిరుందు అరచ మరమ్ చుట్ఱి
తంబినీ పొరందాయో దరణియిల్ విళైయాడ........"

సంతానాపేక్షతో ఒక పేదరాలు ధ్వజ స్తంభానికి ప్రదక్షిణలు చేస్తే మన్నించి పరమశివుడు బిడ్డనిచ్చాడట.

"కొడిమరత్తై చుట్ఱి వందు కుళందై వరం కేట్కయిలే
ఏళైకుడియెన్ను పరమ చివన్ అళ్ళి విట్టాన్ అరుమరుందై....."

**పూజలు :** భగవదారాధనలో అర్చన చేయడం పూజ. ఇంటిలో పూజచేయడం, వారంలో ఒకరోజు దేవాలయ సందర్శనం చేయడం, పర్వదినాల్లో ఇంటిలోనూ దేవాలయాల్లోనూ పూజలు నిర్వహించడం హైందవ సంస్కృతిలో సర్వసాధారణం. సంతానంకోసం ప్రత్యేక పూజలు చేయడం పరిపాటి

ఆంజనేయస్వామి బ్రహ్మచర్యం పాటించినప్పటికీ పెండ్లికానివారు పూజిస్తే పెండ్లవుతుందనీ, పిల్లలు లేనివారు పూజిస్తే పిల్లలు పుడతారనే విశ్వాసాన్ని తెల్పేలాలి పాట.

"అలికి పూసిన ఇంట్లో అరిబాల లేదు / సిరి బాల లేదు పసి బాలలేదు
లక్ష్మి నరసింహా వీరాంజనేయ / గండ్యాంజనేయ సంజీవ రాయ
దయ చేయు వయ్యా పుత్రసంతానం..............."

దేవాది దేవుళ్ళైన బ్రహ్మాదాదులను పూజచేసి పుత్రికనుకన్నానని చెప్పడం గమనించవచ్చు.

దేవాది దేవులను బ్రహ్మేంద్రాదులను పూజచేసి

"పూజాఫలము చేతను వారి కృప మీరగను

పుత్రికను కంటినన్నా......"

కోనేట్లో మునిగి తడి బట్టలతోటే పిండి పిసికి వస్త్రంనేసి వత్తులువేసి మూడురకాల పండ్లు, చక్కెర ముందుపెట్టి తాంబులం పసుపు చేర్చి పెట్టి రెండు కాళ్లు ఒక దగ్గరగా చేర్చి రెండుచేతులు చాపి పరమాత్ముడని తాను వేడుకొంటే చేతి బిడ్డనిచ్చినట్లు తమిళ లాలిపాట తెల్పుతోంది.

"కులత్తిల్ తలైముళ్గుగి ఎన్నకణ్ణే కుళిన్దద కరైఏతి

ఈరొప్పుడవై యోడ ఎన్ద చెల్వమే ఇన్నముడన్ద మావురిట్టి

కైయాల్ తుణి ఎడుత్తు కణక్కాయ్ తిరిపోట్టు

ముక్కనియుమ్ చక్కరైయుమ్ మున్నాల్ ఎడుత్తు వెత్తు

వైత్తిలైయుమ్ పాక్కుమ్ మంజలుడన్ద చేర్తువైత్తు

పాదం నెరుక్కి పరమనై తాన్ద నినైత్తు

ఇరుకరమ్ ఏందినొక్కయిలే ..........."

**శిఖరపూజ :** గుడిలోపలకి వెళ్లి పూజచేయను వీలుకానపుడు గుడిలోపల దైవాన్ని మనస్సులో ప్రార్థించుకొని గోపుర కలశాలకి నమస్కరించుకోవడం ఒక పద్ధతి. దీనినే శిఖర దర్శనం, శిఖరపూజ అంటారు. సంతానం లేనిస్త్రీ తను వెళుతున్న దారిలో కనిపించిన గుడి గోపురాలన్నింటికీ శిఖరపూజ చేయగా గోపురాలపై చెక్కియున్న శిల్పాలు తనగోడు తీర్చాయని పాడుతుంది.

"గోపురత్తై అణ్ణాందేన్ద ఎన్ కణ్ణయ్యా - ఒరు

కుళందై వేండు మెన్ను - అంద

గోపురత్తు చిరపంగ్గళ్ ఎన్ద కణ్ణయ్యా - ఎన్ద

కుత్తై తీర్తదరా..............."

**మునులను పూజించడం :** మునివర్యుల్ని భగవంతుని అంశంగా భావించి పూజించడం ఆచారం. సంతానం లేనిస్త్రీ ముద్దాడు కోడానికో బిడ్డలేదు, కొరివి పెట్టడానికో బిడ్డలేదు అని చుట్టపక్కాలు ఈసడిస్తున్నందువల్ల ఒక మునిని ప్రార్థించి ఆయన ఆశీర్వాదం వల్ల సంతానం పొందినట్లు పాడుకునే లాలిపాట.

"కొంచరదుక్కుమ్ పిళ్ళై ఇల్లై - కణ్మణియే కొళ్ళి వైక్కప్ పిళ్ళై ఇల్లై

మామాన్మచ్చాన్ ఏచివాంగ కణ్ మణియే మటఅవర్గళ్ ఏచివాంగ

కండోమ్ అమ్మా [illegible] - [illegible] అవర్ కాలిల్ తాన్ ఫిళుందోమే అమ్మా

తల్లైమేలే [illegible] వచ్చు - [illegible] తండార్ అవర్ ఆచిర్వాదమ్

[illegible] [illegible] కండోమ్ అమ్మా

మొక్కు బడులు : గుడిలోకెళ్లి పూజ చేసుకోవడానికి అవకాశం లేనపుడు ఉన్న చోటనే భగవంతుడిని తలచుకొని ప్రార్థనలు చేస్తారు. కోరిక తీర్చమని ప్రార్థనలు పలురకాలుగా చేస్తారు. గుడిలో రథోత్సవం చేస్తామనడం, గుడికి కావడి మోస్తామనడం, గుడిలోపడుకుంటామనడం, ప్రాణాచారాలు చేయడం లాంటివి ప్రార్థనలవుతాయి.

రథోత్సవం జరపడం : సంతానం లేనివాళ్లు సుబ్రహ్మణ్యస్వామి గుడిలో రథోత్సవం చేయించి గురుపూజ చేస్తే దేశాన్నేలే కొడుకు పుడతాడమ్మా అంటూ ఒక లాలిపాటలో సంతానం లేని వారికి సలహా

"తేరుంతిరునాళ్ నడత్తి గురుపూజైచెయ్‌దాల్

దేచంఅళ్లుం అణ్‌మదలై పిఱక్కుమడి తాయే"

కావడి మోయడం : బిడ్డలు లేనివాళ్లు సుబ్రహ్మణ్యస్వామిని పూజించి కావడిమోసుకుంటూ ఊరూరులో మడిబిక్షం తీసుకుంటూ క్షేత్రానికెళ్లిస్వామిని దర్శించుకుంటే తను తెచ్చిన మాణిక్యాల బిక్షాన్ని తీసుకుని ఒడిబిక్షంగా బిడ్డ నిచ్చాడని తెలుపుతుందోపాట

"అడివరుమ్ కావడియామ్ అచైందాడుమ్ మయిలుఱంగు

వీచువార్‌గళ్ వెణ్‌చామరై కొండే చెలుత్తు వార్‌గళ్

మాణిక్కపిచ్చై యెన్ను తంబి మడిపిచ్చై తందారో"

దేవాలయంలో నిద్రచేయడం : దైవసన్నిధిలో రాత్రి పగలు గడపడం వల్ల తన ఇచ్ఛనెరవేరుస్తాడనే నమ్మకంతో దేవాలయంలో నిద్రించి ప్రార్థనలుచేస్తారు. సంతానాపేక్షతో గుడిలో పడుకోవడం పై ఒక అద్భుతమైన సంఘటన ఇమిడి ఉంది. కాంచీపురం జిల్లాలో బాలిశెట్టి సత్రం అనే గ్రామానికి జ టాయు క్షేత్రం అని పేరు. ఇక్కడో వైష్ణవాలయం ఉంది బిడ్డలులేని వాళ్ళు వేయించిన ముడి పెసల్ని మూటగాకట్టి ఒడిలో కట్టుకొని ఆదేవాలయంలో పడుకోవాలి. ఉదయం లేచి చూడగానే వేయించిన పెసలు మొలకలెత్తిఉంటే పిల్లలు పుడతారని లేకుంటే పుట్టరని క్షేత్రమహాత్మ్యం. వెంట్రుకలు తెల్లబడి వయస్సు మీరిన కాలంలోపై నమ్మకంవల్ల బిడ్డ పుట్టినట్లు తెలుపుతుందీ పాట.

"కరుత్త తలై నరైచ్చి కాలమెల్లామ్ చెన్‌ఱపోదు

వరుత్త పయిరుమ్ ముడింజి ముళైచ్చ కణ్ణో"

ప్రాణాచారాలుండటం : సంతానం కోసం కఠోర నియమాలయినా పాటిస్తారు. పిల్లలకోసం సింహాద్రి అప్పన్న గుడిముందు ప్రాణాచారాలు పట్టారని ఈ లాలి పాటలో ఉంది.

"సింహాద్రి అప్పన్న గుళ్ళముందరా పట్టారు గొౢాళ్లు ప్రాణాచారాలు

ఎందుకు పట్టారు ఏలపట్టారు - కొడుకుల్ల నియ్యమని కోరి పట్టారు

సంతులియ్యమని చాలపట్టారు బిడ్డనియ్యమని పట్టుపట్టారు."

కానుకలు సమర్పించడం : దేముడికి మనఃపూర్వకంగా నిష్టతో పూజచేయడమేకాక ఉన్నంతలో కాయో, పండో, వ్రతమో, ధనమో, నగో, కానుకగా దేవునికి సమర్పించడం సంప్రదాయం. కానుకలు

సమర్పించుకొని దేవుణ్ని ప్రార్థిస్తే కానుకలు తీసుకొని కోరుకున్న కోరికలు తీరుస్తారన్న నమ్మకాన్ని తెలుపుతూ తమిళంలో కానుకలు తీసుకొని మాణిక్యంలాంటి బిడ్డ నిచ్చాడట సుబ్రహ్మణ్యస్వామి.

"కాణిక్కైకొండు కందసామి ఇరుక్కుమ్
కడ త్తెరువే పోగయిలే కాణిక్కైయై పోదు మిన్ను
మాణిక్కత్తై తందాలో............"

ముడుపు కట్టడం : కోరిన కోర్కెలు తీర్చమని దైవం పేరుతో ధనమో, నగలో ముడుపు కడ్తారు. ఈ ముడుపుని పసుపు గుడ్డతో కట్టి పూజ మందిరంలో భద్రపరుస్తారు. ఆముడుపు కట్టిన దేముని గుడికి వెళ్ళడానికి అవకాశం కలిగినపుడు తీసుకెళ్లి సమర్పిస్తారు. ఈ అంశం తెలుగులోనూ తమిళంలోనూ ఉంది.

వెంకటేశ్వరస్వామికి వడ్డీకాసులతో ముడుపులు చెల్లించడానికి వస్తున్నట్లుగా ఒక పాటలో ఈ అంశం ఉంది.

"తిరుపతి వెంకయ్యా తిట్టబోకయ్యా / వడ్డీకాసుల తోనూ వస్తున్నామయ్యా
బంగారు కోనేటిలో స్నానములుచేసి / అయ్యానీ ముడుపులు తెస్తున్నామయ్యా"

తమిళంలో పోలేని గుళ్లకు బంగారు ముడుపు కట్టి పెట్టినట్లుంది

"పోగాద కోయిలుక్కు / పొన్ని ముడి కట్టివైత్తేన్"

ముగింపు : పిల్లల కోసం పిల్లలు లేనిస్త్రీలు, దంపతులు చేసిన దైవ సంకల్పాలు తమిళ, తెలుగు భాషల్లో ఉపవాసాలు, వ్రతాలు, నోములు, తపస్సులు, సేవలు, తీర్థయాత్రలు చేయడం, ధర్మకార్యాలు చేయటం, ప్రదక్షిణలు చేయడం, పూజలు నిర్వహించడం, ప్రార్థనలు, ముడుపులు కట్టడం అనే అంశాలు సమానంగా ఉన్నాయి. పుత్ర కామేష్టి యాగం నిర్వహించడం గుళ్లముందు ప్రాణాచారాలు పట్టడం లాంటివి తెలుగు పాటల్లో అధికంగా కనిపిస్తే తమిళంలో గుళ్లో దీపాలు పెట్టి దీక్ష చేయడం, అన్నదానాలు చేయడం, సత్రాలు కట్టించడం. శిఖర పూజ చేయడం, ముని వర్యులను పూజించడం లాంటివి తెలుగులో లేని అంశాలు కనిపించాయి. తెలుగు తమిళ సమాజాలలో నాగులకు పూజచేయడం, ఉపవాసాలుండటం, వ్రతాలు నిర్వహించడం, దైవానికి సేవలు చేయడం, రావి చెట్టుతిరగడం, ధర్మకార్యాలు చేయడం లాంటి అంశాలు ఉన్నాయి.

సీమంతం : షోడశ సంస్కారాల్లో సీమంతం స్త్రీ సంబంధ వేడుక, గర్భిణీస్త్రీకి ఆరోగ్య పుష్టి, మనస్సుకు సంతృప్తి, గర్భస్థిరత్వం చేకూర్చడానికి సీమంతం చేస్తారు. ఆయా తెగల కులాల వంశాల ఆచారాన్ని బట్టి నాలుగు, ఐదు, ఆరు, ఎనిమిది, తొమ్మిది మాసాల్లో సీమంతం జరుపుతారు.[1] సీమంతానికి సీమంతోన్న యనం అనీ, పూలముడుపుఅనీ గాజులు తొడగించడం అనీ, సూడిదలు ఒడినింపడం అనే పేర్లతో ప్రాంతీయంగా పర్యా యవాచకాలున్నాయి. దీనికి తమిళంలో చీమందం, వళైకాప్పు, పూముడిత్తల్, ముదునీర్‌కుత్తల్ అనే పేర్లున్నాయి.

గర్భం ధరించినస్త్రీకి అవంశ ఆచారాల ప్రకారం సీమంతం చేసే నెలలో ముహూర్తం నిర్ణయించుకొని సీమంతం జరిపిస్తారు. సీమంతం స్త్రీకి పుట్టింటివారి ఖర్చుతో అత్త వారింట జరిగే వేడుక, సీమంతం

రోజున చూలింతకు తల స్నానం చేయించి పూలజడ వేసి సింగారిస్తారు. పేరంటం పిలుస్తారు. అందరూ గుమిగూడి చూలింత చేతులకు ముత్తైదువలచే దీవించి గాజులు తొడిగిస్తారు. వరసైనవారు చూలింతకు సూడిదలు (లడ్డు చలిమిడి, అరటిపండ్లు, చక్రాలు, బూంది లాంటివి) తెచ్చి ఒడినింపుతారు వచ్చిన పేరంటాండ్రకు గంధం బొట్టు, పూలు, తాంబూలం, నానబోసిన పచ్చిపెసలూ పంచుతారు. శక్తిగలవారు విందులూ పెడతారు. సీమంతం అయిపోయాక చూలింతను బిడ్డతల్లీ క్షేమంగారావాలని ఆశీస్సులిచ్చి పుట్టింటికి సాగనంపుతారు. ఈ అంశాలన్నీ లాలిపాటల్లో కన్పిస్తున్నాయి.

"ఆరునెలలాయెననుచూ కౌసల్యకపుడూ సీమంత మనటం
అరుఢిగా శాయగా వశిష్టాదులందరూ దీవించెనూ ............"

"అయిదో మాసంబు మంచిదినమందు భూసురుల పిలువ పంచి
మోదమున దనముపంచీ సీమంతమాడి శుభమనుచు నిలిపీ
కలికి చేతులు గాజులు తొడిగించి ఎలమితోడుత కాంతలూ
ఫలములూపచ్చి పెసలూ ఇచ్చిరా చెలులకును చంద్రముఖులూ"

తమిళంలో సీమలో నక్క ఊళపెట్టగా శ్రీమంతుడి బిడ్డకి చేతికి కవచం వేయాలనీ మదురలో నక్క ఊళ పెట్టగా మహారాజు బిడ్డకి గాజులకవచం తొడగాలనీ సీమంతాన్ని తెల్పుతూ లాలిపాట -

"చీమై యిలే నరి కూవవుయ్ / చీమాన్ పిళ్లైక్కుక్ కాప్పిడవుమ్
మదురయిలే నరి కూవ వుమ్ / మగరాచన్ పిళ్లైక్కూ ఎలై కాప్పిడవుయ్ ......"

ఏడోనెల పెట్టేసిందమ్మా సీమంతంచేసే రోజు లొచ్చేసాయి అంటూ మరోపాట

"ఏళామ్ మాచత్తిలే అమ్మమ్మా చది / చీమందమ్ - నాళాచ్చుదే........"

ప్రసవం :

సుఖప్రసవ చికిత్సలు : ప్రసవవేదనలప్పుడు ఎర్రావు పాలు వేడిగా తాగించడం, దూలానికి తాడువేసి చేతికందివ్వడం, నందిని తిప్పడం, దైవానికి ముడుపులు కట్టడం తెలుగు లాలిపాటల్లో సుఖప్రసవ చికిత్సలుగా కన్పిస్తున్నాయి.

"వ్రత తినగూడదమ్మా ఎర్రావు పాలు సుమ్మా
ఎర్రగా కాచిరమ్మా వేవేగ జార్రవే ముద్దులగుమ్మా"

"దూలానికి తాడుబొయ్యరమ్మా సంగడమున నందిని తిప్పరమ్మా
మగవారని ఎంచకండమ్మ, ముడుపులు కట్టండోయమ్మా."

నవమాసాలు నిండి పండంటి బిడ్డను కన్న బాలింతకు ముద్దుల చిన్నారికి ముచ్చట గొలిపే వేడుకలు లాలిపాటల్లో అనేకం. పుట్టిన బిడ్డను తుడిచి రాగులు లేదా పొట్టు లేనిధాన్యం నింపిన చేటలో పడుకోబెట్టి దిగదుడిచి మసిబొట్టు పెట్టి తల్లి పొట్టపై పడుకోబెడతారు. ఈ ఆచారం ఇంటిదగ్గర మంత్రసానులచే ప్రసవం చేయించుకొనే రోజుల్లో ఆచారం. 'మంత్రసాని ప్రసవం' అరుదైపోతున్న తరుణంలో ఈ ఆచారం

పురుడు రోజునగాని, పురుడుకిలోపల ఏదైనా ఒక రోజున గాని పాటిస్తున్నారు. ఈ అంశం తెలుగు తమిళ సమాజాల్లో పాటిస్తున్నట్లు లాలిపాటలవల్ల వ్యక్తమవుతుంది.

"పుణుకుల చేటల పోనీ / పట్టుచీరెలు పొత్తిల్లు బరచీ
పవళించ బెట్టిరి బాలుణ్ణి.................. -"

చేటలో బిడ్డనుపెట్టి బియ్యంలో పేరు రాయటం తమిళంలో నామకరణం రోజున ఆచారంగా ఉన్నట్లు తెలుపుతుందీపాట.

"ముఱత్తిల్ కుళందై యిట్టు / అరచియిల్ పేరెళ్లుది"

పురుడు : ప్రసవం జరిగిన 11వ రోజున పురుడు చేయడం ఆచారం. పురుడు రోజున జరిగే ఆచారాల్లో బాలింతచేత సూర్యుడికి మొక్కించడం, జన్మనక్షత్రం గుర్తించడం, జాతకాలు చూడడం, నామకరణం చేయడం, మొలతాడు కట్టడం. బాలింతచే బావికి మొక్కించడం, పేరంటం పిలవడం, బిడ్డను ఉయ్యాల్లో వేయడం, పేరంటాళ్లకు వాయినాలివ్వడం, బిడ్డలులేని వారికి ఉయ్యాల్లోని బిడ్డముడ్డి కింద సెనగలు పంచడం, బిడ్డను ఆశీర్వదించడం, పేరంటానికి వచ్చిన వాళ్లు వెళ్లేపుడు వీడ్కోలు మర్యాదలు, హారతులు లాంటి ఆచారాలు లాలిపాటలద్వారా తెలుస్తున్నాయి.

పై ఆచారాలల్లో మొలతాడు కట్టడం వరకు గల ఆచారాల్ని పురిటి రోజున ఉదయంనుండి మధ్యాహ్నంలోపల జరిపిస్తారు.

స్నానానంతరం బాలింతచే సూర్యుడికి మొక్కించడమనే ఆచారం తెలుగు లాలి పాటల్లో ప్రస్తావితమై ఉంది. బిడ్డ పుట్టినపుడు బొడ్డుకోస్తారు. ఆ కత్తిని బాలింత చేతికిచ్చి మరో చేతికి వేపాకు మండఇచ్చి తూర్పు దిరిగి సూర్యుడికి మొక్కిస్తారు. పురుటిరోజు జరిగే ఆచారాలలోఇది మొదటిది.

"బొడ్డు కోసిన కత్తి చేతికిచ్చి / వేప కొమ్మల వెలది కిచ్చిరి
తూర్పు వేపున నిలవ బెట్టిరి / మొక్కవే జానకి భాస్కరుకైన
ఏటినేటా చూలింత బాలింత / దయ చేయుమి భాస్కరాయనెను"

**జన్మనక్షత్రం చూడడం** : శిశుజననకాల వేళావిశేషాలను భవిష్యజాతక విశేషాలను పౌరోహితులను పిలిపించి పంచాంగం ద్వారా తెలిసికోవడం హైందవ సంస్కృతిలోని ఆచారం. ఈ ఆచారం తెలుగు తమిళ లాలిపాటల్లో

శిశువుజనన కాల తిథి, వార, నక్షత్ర, రాశి, లగ్నాల ప్రసక్తి ఉన్న తెలుగు లాలిపాటలు

"మృగశిరా వృషభమందూ శ్రీకరంబగు ప్రథమ చరణ మందూ
తగు సింహలగ్నమందూ సప్తమిభృగు వాసరమ్ము నందూ
వరపుత్రి ఉదయమందె"

"పన్ను చైత్ర శుద్ధ నవమినందూ ఒనరగ పునర్వసునక్షత్రమందు,
ముందుగా కర్కాటక లగ్నమందూ పొందుగా బుధ వారమందూ
చిత్రాన మధ్యాన్న వేళ"

"ఆదివారమునా పూటసూ అష్టమిదినముందు జన్మించెను."

"ఉత్తరా నక్షత్రంలో పుట్టిన బిడ్డకి యోగముందయ్యా పక్కనున్న గ్రహాలవల్ల కూడా చెడ్డలెదయ్యా" అని జన్మనక్షత్ర ఫలాన్ని తెలుపుతుంది తమిళ లాలిపాట

"కేట్క వేణుమ్, తంబిరానే గిరగప్ పలన్ చోల్లుగిరేన్
ఉత్తిరత్తిల్ పిఱందపిళ్లై యోగముండు తంబిరానే......
పక్కముల్ల గిరగముమ్ దాన్ పళుదిల్లై కాణ్ తంబిరానే........."

జన్మ నక్షత్రాన్ని బట్టి శిశువు భవిష్యత్తును గూర్చి పౌరోహితులచేత జాతకాలు రాయించడం తెలుగు తమిళ లాలి పాటల్లో ప్రస్తావితమై ఉంది.

"దేవకికి తనయుడపుడు పుట్టెనని కంసునకు కబురాయెను
ఝల్లుమని గుండెలదర కంసుండు పీఠంబు దుమికెనపుడు
జాతకంబు జూచెను గండంబు తగిలెనని కంసుండు....."

తమిళంలో రాముడికి వేసిన పత్తిపరుపులో కుర్చొని పంచాంగం చూచి రాత నూరని రాసిఉన్నాడు వయసు నూరని చెప్పి నాడట పంచాంగం చూచి..........

"రారిక్కో రారి మెత్తై రామరుక్కో పంజుమెత్తై
పంజుమెత్తై మేలిరుందు పంచాంగం పాక్కయిలే
ఎళుత్తు దాన్ నూఱున్ను ఎళుది నారామ్ పంచాంగం
వయసుదాన్ నూఱున్ను వాచిత్తారామ్ పంచాంగం"

**నామకరణం :** పుట్టిన బిడ్డను ఒడిలో పెట్టుకొన్న బాలింతను నడియింట పురోహితుల సమక్షంలో కూర్చోపెడతారు. పురోహితుడు జాతకం చూసి బిడ్డ జన్మ నక్షత్రాన్ని బట్టి బిడ్డ పేరుకు తొలి వర్ణాలు సూచిస్తూ కొన్ని పేర్లను సూచిస్తారు. బంధుజనం, ఇంటిలోని వాళ్లు కలసి మరికొన్ని పేర్లు సూచిస్తారు. అందరికీ ఆమోద యోగ్యమైన పేరును బిడ్డకు నిర్ణయిస్తారు. స్తాంబాళు (వెడల్పాటి తట్ట)లో బియ్యం నింపి మంత్రోచ్చారణలమధ్య బిడ్డ పేరును బిడ్డ తండ్రిగాని పురోహితుడుగాని బంగారు ఉంగరంతో బియ్యంలో రాస్తారు. ఈ ఆచారం తెలుగు తమిళ పాటల్లో కన్పిస్తుంది.

"బంగారు తబుకులలో రంగైన ఆణిముత్యాలు పోసి
వశిష్ట విశ్వామిత్రులు, గౌతమా వాల్మీకి భరద్వాజలు
పచ్చలకలము దెచ్చి వ్రాయించిరి పట్టుకొని రాజుచేతను
రామ లక్ష్మణులు అనుచు ఆరాజు నామకరణముసేయగా
అమోద భరతుడనుచు శత్రుఘ్నుడనుచు నామములు వ్రాసిరి"

మరోపాటలో "గిరిరాజా నిను కనగ సతిముదువు పుట్ట
శరధిస్నానము చేసి వస్త్రములుకట్టి
పరగు ధన ధాన్యమ్ముల దానమిచ్చె
ధరణిలో పార్వతియని పేరుపెట్టి........."

తమిళంలో మేనమామ పళ్లెంలో బియ్యాన్ని సారె తెచ్చినట్లు, చేటలో బియ్యాన్ని సారె తెచ్చినట్లుగాను చేటలోని ధాన్యంలో బిడ్డని పడుకోపెట్టి పళ్లెంలోని బియ్యంలో పేరు రాసి నామకరణం చేసినట్లు ప్రస్తావితమైఉంది.

"తట్టిల్ అరిచి వరుమ్ తాయ్‌మామన్ చీరువరుం
మొఱత్తిల్ అరిచివరుమ్ మొదల్ మామన్ చీరువరుం
ముఱత్తిల్ కుళందైయిట్టు అరచిమేల్ పేర్ ఎళుది......
మరో పాటలో బిడ్డను ఎత్తి ఒడిలో వేసుకుని వళ్ళి అనిపేరు పెట్టారట
"తూక్కి మడియిల్ వెత్తు వళ్ళియెన్ను పేరుమ్ వైత్తు........"

బిడ్డకు పురుటి రోజున తెల్లజిల్లేడు నారతో మేనమామ పేనిన తాడును బంధు జన సమక్షంలో మంత్రోచ్చారణల మధ్య పౌరోహితుడుగాని, బిడ్డకు తండ్రిగాని తొలిసారి మొలతాడు కడతారు. తొమ్మిది పోగుల నూలును కట్టడం కొందరి అలవాటు

"నారదుడు వీణమీట, రంభలు, నాట్యమాడుచునుండ
బంగారు మొలత్రాళ్లను మొలలకు శృంగారముగ గట్టిరి
స్వస్తి వాక్యములు జెప్పి విప్రులు జదివిరి వేదంబులూ........."

హైందవ సంస్కృతిలో ఏచిన్నా పెద్ద వేడుకకైనా బ్రాహ్మణ పౌరోహిత్యం ప్రాధాన్యం వహించాల్సిందే. పురుటి రోజున జరిగే నామకరణోత్సవానికి పురోహితులు జన్మనక్షత్రంచూచి, జాతకంరాసి, నామకరణ మహోత్సవ తంతుజరిపిస్తారు. వేడుకపూర్తి అయిన తర్వాత పౌరోహిత్యంవహించిన బ్రాహ్మణులను సంతృప్తిపరచి పంపడం ఆచారం. వేడుక జరిపించుకొన్నవారి శక్త్యానుసారం పురోహితులకు దక్షిణ తాంబూలాలను వస్త్రాలు ఆభరణాలను సమర్పించుకొని పాదాభివందనం చేసి ఆశ్శీస్సులు పొందుతారు. ఈ అంశం తెలుగు లాలిపాటల్లో

"పాదపూజలు చేసిరి విప్రులకు పట్టు కట్నము లిచ్చిరి"

అని ప్రస్తావితమైఉంది. తమిళ లాలిపాటల్లో ఈ ఆచారం కన్పించలేదు.

పురుడు రోజున సాయంత్రం జరిగే ఆచారాల్లో ప్రధానమైంది బాలింతచే బావికి మొక్కించడం, బిడ్డను ఉయ్యాల్లో వేయడం లాంటివి.

**బాలింతచే బావికి మొక్కించడం :** సమీప బంధువులైన ఇరుగు పొరుగు ముత్తైదువలు బాలింతను బావిదగ్గరకు తీసుకు వెళ్లి ఆమెచేత బావికి మూడుచోట్ల పసుపురాసి కుంకుమ బొట్లు పెట్టిస్తారు. మూడు తాంబులాలను ముగ్గురు ముత్తైదువలకు బాలింతచేఇప్పిస్తారు. బావిలో నుంచి మూడు చెంబుల నీళ్లు చేది పోయ మంటారు. బావికి మొక్కిస్తారు. దేవతలను స్మరించుకొంటూ నీటి దారనీకు పాలదార నాకు అని మూడు సార్లు చెప్పించి ఇంటిలోకి తీసుకువస్తారు. ఈ ఆచారం తెలుగు వాళ్లు పాటిస్తున్నట్లు లాలిపాట తెలియజేస్తుంది.

"అందరు గన్న్యాను బావికి పసుపెంచిరీ / బావిలోపల చేదను వేయించిరీ

వేపాకు మందుగా తోడించిరి / పొత్తిళ్ల బట్టలు తడిపించిరీ

తనుబా ముగ్గుబా అక్కడా పెట్టిరి / బావికీ మొక్కించిరీ బాలింత చేతనూ"

ఉయ్యాల వేడుక : ఉయ్యాల్లో వేయడాన్ని "డోలోత్సవం" అనికూడా అంటారు. పుట్టిన బిడ్డను పుట్టినప్పటి నుండి పురుడి స్నానం వరకు పొత్తిళ్లలో (పాతగుడ్డల పక్క) పడుకోబెడతారు. నామకరణం పూర్తవగానే సాయంత్రం బిడ్డను అందంగా కొత్త బట్టలతో నగలతో అలంకరణ చేసి ఊరంతా పేరంటం పిలిచి బిడ్డను ఉయ్యాల్లో వేస్తారు. ఈ వేడుకను తెలుగు తమిళ లాలి పాటలు కనువిందుచేస్తున్నాయి.

పేరంటం : కుటుంబంలో జరిగే వేడుకకు బంధుమిత్రులనేకాక ఉండూరు లోని జనాన్ని ఆహ్వానించటం ఆనవాయితీ.ఈ ఆచారం తెలుగు లాలి పాటల్లో బిడ్డని తొలిసారి ఉయ్యాల్లో వేసే వేడుకకి తమిళంలో చెవులు కుట్టే వేడుకకి పాటించినట్లు పాటల్లో ప్రస్తావితమైఉంది.

"శ్రీరామ తొట్లు అనుచు కౌసల్య పేరంటమని పిలువగా

ఊరి ముత్తైదువలందరు సంతోషముగ వచ్చిరి."

పేరంటానికి వచ్చేవారిని బొట్టుపెట్టి, చందనంరాసి, పేరంటానికి ఆహ్వానిస్తారు.

"పెద్ద ముత్తైదువలను ప్రేమతో పిలిచి / పసుపు కుంకుమలను పరిమళాలిచ్చి"

"పేరంటాళ్లను ప్రేమతో పిలిచె / పసుపు కుంకుమ గంధ పరిమళాదులను

అత్తరు పన్నీరు అతివలకు యిచ్చి...................."

ఉయ్యాలను శుభ్రంగా కడిగి పసుపురాసి కుంకుమ బొట్లుపెట్టి మధ్య చందనం బొట్లు పెట్టి పూలరెక్కలు అతికిస్తారు. ఉయ్యాల గొలుసులకు ఉయ్యాల నాలుగు పక్కలా చెక్కలకు, గొలుసులకు అందంగా పూలసరులు చుట్టుతారు. ఉయ్యాలలో పట్టుబట్టల పక్క పరుస్తారు. పక్కలో సువాసనలు వెదబల్లే రంగురంగులపూలరెక్కలను చల్లుతారు. ఇలా అమర్చిన ఉయ్యాలలో ముహూర్తం చూసి పెద్ద ముత్తైదువ చేత బిడ్డను తొలిసారిగా ఉయ్యాలలో పడుకోబెట్టి లాలిపాడతారు. ఈ అంశం తెలుగు లాలి పాటల్లో

"పెద్ద ముత్తైదువులను ప్రేమతో పిలిచి / పాపడ్ని పదిలముగ చేతులకు యిచ్చి

అమరొంద చైత్ర శుద్ధ పునర్వసునక్షత్రమున / దొడ్డలగ్నమనుచు తొట్టిలోనునిచి........"

ఈ అంశం తమిళ లాలిపాటలో ఎనిమిది గజాల పట్టు గుడ్డవేసి ఉయ్యాలగట్టి ఆడించండి దాదుల్లారా హరిశ్చంద్రుడి పేరు చెప్పి అని ఉయ్యాల్లో వేసే ఆచారం ప్రస్తావితమై ఉంది.

"ఎట్టు గెజమ్ పట్టెడుత్తి ఎళంగైయిలే ఏణైకట్టి

ఆట్టుంగో దాదియమ్మ అరిచ్చన్ద్రిరన్ పేరైచ్చొల్లి."

పేరంటానికి వచ్చిన వారికి తమల పాకులు, వక్కలు, పూలు, పండ్లు, కొబ్బరి కాయలు, గుగ్గిళ్లను వాయినాలుగా ఇస్తారు. ఈ అంశాలను తెల్పే తెలుగు లాలిపాట

"పట్టు, పరిమళాలు, పండు టెంకాయలను
పైడి తబుకులనుంచుకొని కౌసల్యవాయినా లిప్పించెను"

"నూరుపుట్ల సెనగలూ నీళ్లలోనాన బోసి తెచ్చిరి
వారిజాక్షులకు నెల్లకయికమ్మ వాయినా లిప్పించెను."

"పది దినుసుల వాయినాలూ, పండు టెంకాయలపుడే
పసిడి తబుకులనుంచి సుమిత్ర పణతులకు తానిచ్చెను"

ఉయ్యాల్లో వేసే రోజున పేరంటానికి వచ్చిన వారికి పంచడం కోసం గుగ్గిళ్లు ఉడికిస్తారు. వాటిలో మొదట చారెడు గుగ్గిళ్లను తీసి తెల్ల గుడ్డలో మూటగట్టి బిడ్డను ఉయ్యాల్లో వేసినపుడు బిడ్డ ముడ్డి కింద ఉంచుతారు. ఈ గుగ్గిళ్లను పిల్లలు లేనివారికి పంచితే పిల్లలు కలుగుతారని నమ్మకం. బిడ్డతల్లి పిల్లలులేని వారికి ముడ్డి కింద సెనగలు పంచి కోరి కొడుకుల గనమని దీవించినట్లుందిపాటలో .

"ముడ్డి క్రింద సెనగలూ కౌసల్య గొడ్రాళ్ల కిప్పించెనూ
కోరికొడుకుల గనమని కౌసల్య గొడ్రాళ్ల దీవించెను"

ఉయ్యాల్లో బిడ్డను పడుకోబెట్టగానే పేరంటానికి వచ్చిన వాళ్లంతా తలాకాసేపు ఉయ్యాల లూపుతూ బిడ్డ అందచందాల్ని చెప్పుకుంటారు. మరి కొంత మంది లాలిపాటలు పాడతారు. వెళ్లేముందు బిడ్డను ఆశీర్వదించుతారు. ఈ అంశం తెలుగు లాలి పాటలో

"దీవించి ఋషులు బ్రహ్మ బాలుల దీర్ఘాయుగ సేయుమి
మంగళార్తిరవంబులు గీతములు మగువలందరు బాడగ,.......
పొత్తిళ్ల లోనుంచిన శ్రీరాము తమ్ములను దీవించిరీ........."

ఈ అంశం తమిళంలో బిడ్డ నూరుకోట్ల సంవత్సరాలు జీవించాలన్న ఆశ్శీసుతో ప్రసక్తం.

"వాదాడి వందునిత్తమ్ / వాళ వేండుమ్ నూఱు కోడి"

పుట్టిన బిడ్డను చూడడానికి వెళ్లేపుడు ఒట్టి చేత్తో పోరాదంటారు. పురుడు రోజునగాని ఉయ్యాల్లో వేసే రోజున గాని వచ్చిన బంధుజనం బిడ్డకు బట్టలుగానీ, అలంకరణ వస్తువులు గానీ పొత్తిళ్ల బట్టలుగానీ ఆట వస్తువులు గానీ బహుమతిగా ఇస్తారు. తెలుగు లాలిపాటలు బిడ్డకే కాకుండా బిడ్డ తల్లి దండ్రులను కూడా కట్నాలు చదివించినట్లు తెలుపుతున్నాయి.

"కట్నములు చదివించిరి, రాజుకు కౌసల్యకూ వేడ్కతో
అందమైన సొమ్ములు బాలురను అందుకొని చదివించిరి"

కాళ్లకు వెండి గజ్జలు, రకరకాల బంగారునగలు, బంగారు చిరుగజ్జెలు మేనమామతెచ్చాడట

"వెళ్లి చిఱుచలంగై విదవిదమా తంగనగై

తంగచ్చిఱు చలంగై తాయ్‌మామన్ పోట్టాన్లే"

పేరంటానికి వచ్చిన ముత్తైదువలకు పెద్దలకు తిరిగి వెళ్లేపుడు తాంబూలాలిచ్చి పంపడం ఆచారం. ఆకు, వక్క, పండు, పూలు, కొబ్బరి కాయలను తాంబూలంగా సమర్పించి, వచ్చినందుకు ఆనందాన్ని వ్యక్తం చేస్తారు. ఈ అంశం

"ఆకులు పోకలూ కాయలూ పండులూ / ఇచ్చె జానకి వేడుకతోనూ"

పిన్నలకూ పెద్దలకూ సెనగలు బెల్లం పంచడం కూడా ఈ వేడుక చివర నిర్వహించే ఆచారం.

"అతివలకు సెనగలు పంచెనే కుసుమసిరి గంధి"

ఈ అంశం తమిళ సంప్రదాయంలోనూ పాటిస్తున్నట్లు తెలుస్తోంది. గిన్నెలో చందనాన్ని చిలకముక్కు తమల పాకులు, కొచ్చిన్‌గుంటవక్కల్ని ఖర్చుపెట్టండి ముద్దొచ్చే కొడుకు ఉయ్యాల వేడుకకి అని తెలియజేస్తుందిపాట.

"కిణ్ణియిలే చందన్నమ్ / కిళిమూక్కు వెత్తలైయుమ్

కొచ్చి కలిపాక్కుమ్ / కొండు చెలవళియుంగ

కొంజి మగన్ ఊంజలుక్కు........................"

తమిళ లాలి పాటల్లో అడుగడుగున మేనమామల ప్రసక్తి ఉంది. బిడ్డ పుట్టిందని తెలిసి మేనమామలు తెచ్చిన నగలు, ఆటబొమ్మలు, తినుబండారాలు, ఉయ్యాల తీరుతీరునవర్ణింపబడినాయి.

పసికందును చూడడానికి వస్తూ మేనమామ తెచ్చిన వస్తువులుచూస్తే బిడ్డపుట్టినపుడు పాటించే ఆచారాలు సువ్యక్త మవుతున్నాయి. పండిన పనసతొనలు, తీయ మామిడి పండ్లు, చీనాకలకండ, మధురమైన కొబ్బరి కోరు, కాసినపాలు, ఎర్రటితేనె, ఏలకులు, లవంగాలు, లేత తమలపాకులు, మేలైనగుంటవక్కలు, శంఖుతో తీసిన తెల్లటి సున్నం తీసుకొని మేనమామలు వచ్చారట.

"కర్పగత్తె తేడిక్కన్లిందు వరుమ్ పొళ్లుదు

పరువప్ పలాచ్చోలైయుమ్ పక్కువత్తు మాంగనియుమ్

అక్కారైయిల్ చక్కారైయుమ్ అతిమదుర తెన్నవట్టుమ్

కామ్చ్చియ పాలుమ్, కర్‌కండుమ్ చెన్దేన్నుమ్

ఏలంకిరాంబుమ్, ఇళజ్‌కొడిక్కాల్ వెట్‌ఱిలైయుమ్

చాదిక్కళి ప్పాక్కుమ్ చంగు వైళైచ్చుణ్ణాంబుమ్

అత్తన్నైయుమ్ కొండున్నై అరియవందార్ అమ్మాన్మార్."

మేనమామలు తెచ్చిన మేలిమి బంగారునగలు చిన్న చిన్న వేళ్లకు చిత్రాలున్న ఉంగరాలు, ముత్యాల మొలతాడు, కొత్తదండ, మెడకు బంగారు కడియం, చెవులకు బంగారు దుద్దులు, భుజానికి బంగారు భుజకీర్తులు.

"చిన్నాన్న చిరువిరలుక్కు చిత్తరంబోల్ మోదిరంగళ్
పొన్నారం ముత్తాలే, పుదుకాప్పు చెంగిలియుమ్
కళుత్తుక్కు తంగవడం, కాదుక్కు, పొన్కడుక్కణ్
తోళుక్కు పొన్నుఋమాల్..........."

బిడ్డ ఆడుకోడానికి మేనమామ తెచ్చిన ఆట వస్తువులు బంగారులేడి, రంగు రంగుల గిలకలు, కాశిగుండు పూసలు, రైలుబండి.......

"పోట్టువిలైయాడ పొన్నాలే అమ్మానై / వైత్తు విళైయాడ వణ్ణక్కిళుకిలుప్పై
కట్టి విలైయాడ ఒయిలారయిల్ వండి / నెత్తిక్కు చిట్టి, నిళల్ పార్కుమ్ కణ్ణాడి,......
కొండువందు కాన్ బార్గళ్ కోడై కిళిక్ కమ్మాన్మార్.........."
బంగారు చిన్నారికి రెండవనెలలో వజ్రాలుపొదిగిన బంగారు ఉయ్యాలను పంపారట మేనమామలు.

"తంగంపిఱందు తవళ్ల రెండుమాదముంగ
తంగంపొన్ వెట్టి తళంగొండాన్ ఉన్మామన్
వైరంపదిచ్చు మాణిక్కత్ తొట్టిల్
వచ్చాట్టచ్చొల్లి వరిచైయిట్టార్ ఒన్మామన్"

తెలుగు వారి సంప్రదాయాల్లోనూ ఇలాంటి ఆచారాలున్నాయి. సేకరణలోని లాలి పాటల్లో ఎక్కువగా ప్రస్తావింపబడలేదు.

**వడుగు :** ఉపనయనం లేదా వడుగు కొన్ని కులాల్లో మాత్రమే చేస్తారు. జంధ్యం ధరింపజేయడం ప్రధానం జగన్నాథుని వడుగే తమ యింట జరుగుతున్నట్లు హడావిడి పడటం కన్పిస్తుందిపాటలో.

"చుట్టరే చుట్టరే పడక చక్కిలాలు / చిన్నినా అబ్బాయి వడుగు మాయింట
వండరే వండరే వడుగు వంటల్లు / వల్లభుడు జగన్నాథు వడుగు మాయింట"

జంధ్యాన్ని తమిళంలో పూణారం అంటారు. ఈఆచారాన్ని 'పూణారం పూణుదల్' అంటారు. బుధవారం వడుగు చేయడానికి మంచి రోజని తెల్పుతుందీ తమిళ లాలిపాట

"పూణారం పూణతంబిక్కు / బుదన్ కిళ్లమై నల్ల దిన్నమ్......."

**చెవులు కుట్టడం :** గాయపడిన బిడ్డల్ని దెయ్యాలు, భూతాలు తాకవనే నమ్మకం చెవులు కుట్టే ఆచారానికి మూలం. కాల గమనంలో ఆచారంగా మారింది. కొందరు వేడుకగా జరుపుతున్నారు. తెలుగు సమాజంలో ఆచారమున్నప్పటికీ సేకరణలోని లాలిపాటల్లో ప్రసక్తిలేదు. ఈ వేడుక జరిగే ఆచారాలను తమిళ పాటలు కళ్ళకుకట్టిస్తున్నాయి. పౌరోహితుల్ని ఆహ్వానించడం, బిడ్డ మేనమామలకు కబురంపడం,

సారెలతో మేనమామ రావడం, ఊరేగింపుగా బిడ్డను తీసుకురావడం చెవులు కుట్టిన విధం విపులంగా వర్ణింపబడుతుంది.

చెవులు కుట్టేవేడుకకు బ్రాహ్మణుల్ని ఆహ్వానించే అంశమున్న లాలిపాట......

"ఉళ్లూరు పాప్పాత్తి ఓలైయిట్టు అళ్లయుంగళ్
పక్కత్తూరు పాప్పాత్తి పాక్కిట్టు అళ్లయుంగళ్"

మేనమామలకు ఆహ్వానం : బిడ్డకు చెవులు కుట్టించడానికి ముహూర్తంనిర్ణయించగానే మేనమామకు కబురు పంపిస్తారనే ప్రసక్తి

"కణ్ణానిష్ట తంబిక్కు నాంగళ్ కాదుకుత్త పోఱో మెన్ను ఉన్
పొన్నానష్ట మామన్నుక్కు నాంగళ్ పోట్టోమ్ కడుదాచి.........."

చిన్నమేనమామ వస్తున్నారు సారెపెట్టి చెవులుకుట్టను, పెద్దమేనమామ వస్తున్నారు పేరుపెట్టి చెవులు కుట్టను అంటూ మేనమామలరాకను సూచిస్తుందిపాట.

"చిన్నమ్మాన్ష్ వారాగో చీరు విట్టు కాదుకుత్త
పెరియమ్మాన్ష్ వారాగో పేరువిట్టు కాదుకుత్త.........."

మేనమామలు కానుకలు తీసుకొని ఈ వేడుకకు వస్తారు. ఆచారిని అడిగి కావలసిన వస్తువులన్నీ తెచ్చారట. ఆవస్తువులు పట్టిక ఇలావుంది తమిళ లాలిలో

కన్నులుండే కొబ్బరికాయలు, కణుపులులేని ఎర్రచెరుకులు, పరిశుభ్రమైన పాకంబెల్లం, నూకలు లేని పచ్చిబియ్యం, పసుపు పచ్చటి అరటి పండ్లు, మిఠాయి అచ్చులు వెయ్యి, నువ్వులు రెండుశేర్లు, లేత కొబ్బరి కాయలు వెయ్యి,

కొచ్చిన్‌గుంటవక్కలు, తమలపాకులు తెమ్మన్నారట.

"కణ్ణుళ్ల తేంగాయుమ్ ఎన్నకణ్ణే కణువిల్లా చెంగరుంబుమ్
మణ్ణిల్లా వెల్లముమ్ ఎన్నచెల్వమే మరువిల్లా పచ్చరిచి
పచ్చై పచుంగళమామ్ ఎన్న తంగమే అచ్చు వెల్లమ్ ఆయిరమామ్
ఎళ్ళు ఇరుగలమామ్ ఎన్న చెల్వమే ఇళందేంగాయ్ ఆయిరమామ్
కొచ్చి కళిప్పాక్కామ్ కోట్టాత్తు వెట్‌ఱిలైయామ్........"

బిడ్డను చెవులు కుట్టడానికి ఊరేగింపుగా కారులో తీసుకెళుతున్నారని తెల్పుతుందిపాట.

"కాదుకుత్తుమ్ కలియాణమ్ కణ్ణే / కారుమేలే ఊరుగోలమ్"

మేనమామ బిడ్డను ఒడిలో కూర్చోబెట్టుకొని చెవులు కుట్టడానికి చెవితమ్మికి అనువైన చోట కుంకుమ నీటితో గుర్తు పెడతారు. గుర్తు పెట్టినచోట మొనకూసిగాసాగదీసిన రాగి కమ్మిని చెవి తమ్మిపై మేనమామతో పొడిపిస్తారు. తొలిసారి చెవులు కుట్టేపుడు రాగి కమ్మినే చెవికి పోగులా వంచి

చుట్టుతారు. చెవులుకుట్టే పోగుల్ని సారెతో పాటు మేనమామ తీసుకురావడం ఆచారం. ఈ అంశం పాటలో పెట్టి తెరిచి పట్టినంత బంగారాన్ని చేత జవురి అత్తి కాయలవంటి పోగుల్ని, ధగధగ మెరిసే జూకాలను చేయించుకొచ్చి ఒడిలో కూర్చోపెట్టుకొని పూమాలవేసి మేనమామ చెవులు కుట్టారట సుందరేశ్వరునికి, అందుకు కోట ధనం సమర్పించారట.

"పెట్టి తిరందు పిడత్తపడి పొన్ నెడుత్తు
అత్తిక్ కాయ్ వాళి చెయ్దు మలర్న్దద జిమిక్కిచెయ్దు
మామన్ మడియిలే మాలైపోట్టు కుందవైత్తు
కోడి ఉడుత్తిక్ కాదుకుత్తు మెన్నార్ సుందర రుక్కు................"

నానబియ్యం పంచడం : నూకలు లేని దంపుడు బియ్యం నానబెట్టి నీళ్లు వడగట్టేసి, నువ్వులు, లేత కొబ్బరికోరు, చక్కెర బెల్లంవేసికలుపుతారు. దీన్నే నాన బియ్యం అంటారు. తమిళంలో 'కాదరిచి' అంటారు. నానబియ్యం పంచేతీరు ఈ లాలి పాటలో చూడండి

"కుత్తుంగళ్ పచ్చరిచి కోళియుమ్ ఎన్ఱార్ కాదరిచి
ఎళ్ళుమ్ కళువివిట్టు, ఇళన్ తేంగామ్ కీఱి విట్టు
కొల్లత్తు వెల్లముమ్ కోట్టాత్తు చక్కరైయుమ్
అళ్ళి చెలవళ్లియుంగళ్ అరుమైమగన్ కాదరిచి
నానబియ్యం పంచడంతో చెవులు కుట్టే వేడుక పూర్తవుతుంది.

## 5.3 నమ్మకాలు

పాతకొత్తల మేలు కలయికగా మానవ మనుగడ సాగుతున్న దశలో పూర్వీకుల అనుభవ సారాలు ఆచార వ్యవహారాలుగా మరికొన్ని నమ్మకాలుగా రూపుదిద్దుకొని నేటికీ జన జీవన వ్యవస్థలో భాగమయి ఉన్నాయి. తెలుగు తమిళ లాలిపాటల్లో కన్పించే నమ్మకాలు.

జానపదుల్లో అనాదిగా అనేక నమ్మకాలు నెలకొని ఉన్నాయి. దిష్టి తగలడం, దిగదుడుపు, గ్రహదోషం, గాలిసోకడం మొదలైన నమ్మకాలున్నాయి.

దిష్టి తీయడాన్నే దిగదుడుపు అంటారు. శరీరాన్ని తాకిన దిష్టిని దిగవకు తుడిచి వేయడాన్నే దిగదుడవడం అంటారు. దిష్టిపై పలురకాల నమ్మకాలు జానపదుల్లో ఉన్నాయి. బిడ్డ బెదరడం, ఇతరుల చెడుకన్నుపడడం వల్ల, బిడ్డ అందచందాల్ని అతిశయంగా పొగడడం వల్ల, దిష్టి తగులుతుందని నమ్మకం. బిడ్డనిద్రపోవలసిన సమయంలో నిద్రపోకుండా అతిగా ఏడ్చినా, ఎత్తుకున్నా, ఆడించినా, జోకొట్టినా చిరాకు పరాకుగా ఉంటే బిడ్డకు దిష్టి తగిలిందేమోనని దిష్టి తీయమంటారు. దిష్టితీసే విధానాలు పలురకాలు.

తెలుగు లాలిపాటల్లో బిడ్డకు దిష్టితాకిన కారణాల్ని తెలిపే చరణాలు అక్కడక్కడ చోటు చేసుకున్నాయి.

"నిదురపోడమ్మ మా రాముడు బెదరి నాడమ్మా / నిదురబుచ్చుదమన్న బెదరి బెదరి చూచు"

"ఉరవైన సొగసు చూచి ఉత్సకించేరు / తిరుగ బోకుమి స్వారీలో దృష్టితాకేను"

వక్క తమల పాకులతో బిడ్డకు దిగదుడిచి వాకిట్లో పారేయడమనే దిష్టిదోష నివారణ తమిళ ప్రాంతంలో వాడుకలోఉంది. ఈ అంశం లాలిపాటల్లో

"కణ్ణాన కన్మణిక్కు కణ్ణేఱు వంద దెన్ను
వెట్ఱిలై యుమ్ పాక్కుం వీచి ఎఱిందిడు వాయ్ " ..

మరో పాటలో దిష్టి ఏర్పడకుండడానికి ముందుగానే వేపాకు సున్నంలతో దిష్టితీసి వీధిలో పారేసినట్లుగా ప్రస్తావన ఉంది.

"కణ్ణాన కణ్ణనుక్కు ఎన్ ఐయా ఉనక్కు కణ్ణేఱు త్తియామల్
వేప్పిలైయుమ్ మంచలుమాయ్ వీచి యెఱి కణ్ణణుక్కు"

**దీపాల హారతితో దిష్టి చుట్టడం :** బిడ్డకు వేడుకలు చేసినపుడు పేరంటానికి వచ్చిన పలువురి దృష్టి తాకి ఉంటుందని, చెడుదృష్టి తాకి ఉండవచ్చునేమోనని వేడుక చివరలో దీపాలహారతిలో దిష్టి చుట్టుతారు. ఈ అంశం తెలుగు తమిళ లాలిపాటల్లో ప్రస్తావితమైఉంది.

"దిష్టి తగల్యా కుండానూ అందరూ దీపాల పళ్లేరములా
అష్టకన్నెలు కన్నెలు గూడిరే రాములకు హారతులు ఇచ్చుచుండా"

ఈ అంశం తమిళంలో

"కణ్ణావాన్ కణ్ణుక్కు కణ్ణేఱు వరుదున్ను
మున్నూఱు కిటుకిడుంగ విళక్కేడుంగ దిష్టిచుట్ఱి"

**కర్పూరహారతి :** దీపాల హారతి లాగానే కర్పూర హారతి కూడా దిష్టిని పోగొడుతుందని నమ్మకం. కర్పూర హారతి బిడ్డ చిడిపెట్టిన రోజు సంధ్యవేళ తీసి పోస్తారు. ఈ అంశం తెలుగు తమిళ పాటల్లో రెండిటిలోనూ ప్రస్తావితమైఉంది.

"అష్ట కన్నెకలు వచ్చి రాములకు హారతియివ్వగానూ"

తమిళపాటలో చిన్నారి బోసి నోటికి ఏమేమి హారతి, హారతి చుట్టండి అరుదైన బిడ్డకు చుట్టండి హారతి చోళుని కుమారునికి అని ఉంది.

"ఏలంగుళ్లలాను క్కెన్నెవ్వ ఆలత్తి / ఆలత్తి చుట్టుంగల్ అరియ కుమారనుక్కు
చుట్రుంగళ్ ఆలత్తి చోళకుమారనుక్కు.................."

**గ్రహదోషాలు :** గ్రహదోషంసోకిన బిడ్డకు వాంతులు బేదులు కావడం, నెలసందుకొట్టడం, వాడిపోయినట్లు డీలాపడిఉండడం, నిలుపులేని చిడిపెట్టడం చేస్తుంటారు.

**మొలకి యంత్రం కట్టించడం :** దోషగ్రహాన్నిపట్టి యంత్రంలో బంధించి శాంతింపజేసి తిరిగి బయట రాకుండా యంత్రానికి రెండు పక్కల గట్టిగా మూతపెట్టి మంత్రించి ఆ యంత్రాన్ని బిడ్డ మొలనూలులో కడతారు దీని వల్ల మరే ఇతర భూతగ్రహాలు దరిచేరవన్న నమ్మకం జానపదుల్లో ప్రబలంగా ఉంది. ఈ అంశం తెలుగు లాలిపాటల్లో కనిపిస్తుంది.

"తంత్రముననేడు మహామంత్ర వాదులచే నాభి

మంత్రింపించి మొలకొక్క యంత్రము కట్టినగాని నిదుర బోడమ్మా......"

**బాల గ్రహదోష శాంతి జరపడం :** సామాన్యంగా బాల గ్రహదోష శాంతికి పసుపు సున్నం కలిపిన ఎర్రనీళ్లలో మూడు బొగ్గు ముక్కలు, వెంట్రుకలచుట్ట, మూడు ఎండు మిరపకాయలు మూడు రంగుల పూవులు వేసి సంధ్యవేళ బిడ్డను ఇంటి గుమ్మం ముందు కూర్చోబెట్టి దిగదుడిచి మూడు రోడ్ల కూడలిలో పోస్తారు. ఈ ఆచారం తెలుగు లాలిపాటల్లో నామ మాత్రంగా ప్రస్తావితమైఉంది.

"బాలరో సుదర్శనము కేలరాదు / కృష్ణునికి బాల గ్రహదోష శాంతి

చాలగ తీసిన గాని నిదుర బోడమ్మా................"

**గాలిసోకడం :** చిన్నబిడ్డలు నిద్రపోక బెదురుచూపులు చూస్తాఉంటే గాలిసోకిందంటారు. బిడ్డనీరసించి నిస్సత్తువగా కన్పించడం, ఒక చోట నిలువకుండా ఎత్తుకున్నా సంకజారిపోతూ ఏడుస్తూ ఉంటే భూతప్రేత పిశాచాల గాలిసోకిందని భూతవైద్యుని పిలిపించో లేక భూతవైద్యుని దగ్గరకి తీసుకువెళ్ళో రాగిరక్ష రేకును మంత్రించి మొలకిగానీ, మెడకుగానీ కడతారు. గాలిసోకిన బిడ్డ పరిస్థితి ఈపాటలో చూడవచ్చు.

"ఎత్తుకున్నా నిలువడేమిసేయుదునే చంకబెట్టుకుంటే జారి పోయేను

పాలుగుడువడే యన్న పట్టాడె యేడుపు"

గాలిసోకినదని తల్లి గుర్తించడం.

"నిదుర బుచ్చినగాని బెదరి బెదరి చూచు / లోలాక్షిరో పసిబాలలతో గూడి

ఆడుకోబోగానే గాలిసోకిన దేమో................"

గాలిసోకిందని భూతవైద్యుని పిలిపించి రక్షరేకు కట్టించి నివారణోపాయంచేయడం

"భూములెంబడి తిరిగి భూతవైద్యుని బిలిచి

రాగి రక్షరేకు చేతకట్టినగాని నిదురబోడమ్మా......"

ఇవే కాకుండా దిష్టి తాకుతుందని ముందుగానే కొన్ని దిష్టి నివారణ చర్యలు చేపడతారు. ఇవి బిడ్డకు స్నానం చేయించేటపుడు స్నానానంతరం చేసే అంగరక్ష పెట్టడం, నల్లని బొట్టు పెట్టడం, బుగ్గన నల్లటి చుక్క పెట్టడం, కాటుక దిద్దడం, నల్లని గాజులు వేయడం, నల్లని మొలతాడు కట్టడం లాంటివి.

**అంగరక్షపెట్టడం :** పసిబిడ్డను కాళ్ళ సందున పడుకోబెట్టుకొని స్నానం చేయించడం పూర్తవగానే చివరి చెంబునీళ్లను బిడ్డ తల మీదుగా మూడు చుట్లు చుట్టి ఆ చెంబులోని నీళ్లను వేళ్లతో పట్టి రెండు మూడు చుక్కలు బిడ్డ నోట్లోపోసి తక్కినవి బిడ్డ కాళ్ళపై పోస్తారు. ఆనీళ్లు పడిన నేల మట్టిని వేలితో అంటి బిడ్డకు బొట్టుగా పెడతారు దీన్ని అంగరక్ష అంటారు. ఈ అంశం తెలుగు లాలి పాటల్లో కనిపిస్తుంది.

"పొంగుచును లాలపోసి అంగరక్ష పెట్టి నీకు"

నల్లటి బొట్టు పెట్టడం : బిడ్డలకు దిష్టిసోకరాదని నుదుట నల్లనిబొట్టుపెడతారు. తెలుగు, తమిళ లాలిపాటల్లో ఈఆచారం సూచించే పాదాలు -

"దిష్టి తగుల కుండగను కౌసల్య నొష్టచుక్కను పెట్టెను"

తమిళంలో

"అంజనమై యెడుత్తు అళగాన బొట్టుమ్వైత్తు"

కాటుక పెట్టడం : దిష్టి తగలకుండా ఉండడానికి బిడ్డ కను రెప్పలకు నల్లటి కాటుక పూస్తారు. ఈ అంశం తెలుగుతమిళ లాలిపాటల్లో ప్రస్తావితమైఉంది. తెలుగు లాలి పాటల్లో

"కనుల కాటుకదిద్దీ, కస్తూరి చుక్కబెట్టి"

తమిళంలో నిద్రపట్టని కన్నులకు సన్నటి పొడుగాటి ఆకు తీసుకొని కాటుక దిద్దినట్లుగా తమిళంలో ప్రస్తావించబడింది-

"తూంగాద కణ్ణుక్కు ఓలై కొండు మై యెళ్తుది"

బుగ్గ చుక్క పెట్టడం : అలంకరించిన బిడ్డకు దిష్టి తగలకుండా ఉండాలని బుగ్గన దిష్టి చుక్క పెడతారు.

"దిష్టిచుక్క మరి పెట్టి రాములకు జగమెల్ల వెలుగుగాను"

తమిళ లాలి పాటల్లో ఈ అంశం ప్రస్తావితం కాలేదు

నల్లగాజులు వేయడం : బిడ్డకు దిష్టి తగలకుండడానికై నల్లగాజుల్ని చేతులకు వేస్తారు. ఈ అంశం తెలుగు తమిళ లాలిపాటల్లో -

పరదిష్టికం కాకుండా నల్లగాజులు

మాకన్న తల్లికి తొడగవయ్యా"

తమిళంలో ఈ అంశం

"కరుత్త వళైయల్ తోడు"

ముష్టి బొద్దులు తొడగటం : ముష్టి చెక్కతో చేసిన గాజుల్ని ముష్టి బొద్దుల్లు అంటారు. ఈ గాజుల్ని పిల్లలకు తొడగటం వల్ల గాలి, ధూళి సోకదని జానపదుల నమ్మకం.

"దిష్టి తగులకుండా ముష్టి బొద్దుల్లు

దుష్కర్మలు చేసినందువల్ల సంతానం కలుగలేదనే నమ్మకం తమిళ, తెలుగు సమాజాల్లో ఉంది. పసిబిడ్డలని చేరదీసి తినడానికేమన్నా పెట్టకుండా ఆడుకొనే పిల్లల్ని కోలకొట్టెలతో కొట్టి తరిమి నందుకే పిల్లలు కలుగ లేదంటూ -

"వాడలో బాలుడు ఆడుచుండగ సామి / ఎలపెట్టి పండ్లు కొనియివ్వ లేదు సామి

కోలకట్టెలతో కొట్టినాను సామి........................."

పాలిచ్చి ముద్దు పెడితే బిడ్డకు బలం తగ్గుతుంది.

"కాపతి జానకిని కందకుండాను / పాలిచ్చి ముద్దాడ బలముతగ్గేను"

బిడ్డను తొలిసారి ఉయ్యాల్లో వేసే రోజున బిడ్డ ముడ్డి కింద సెనగలు గొడ్రాళ్లుతింటే పిల్లలుపుడతారు.

"ముడ్డి క్రిందా సెనగలూ కౌసల్య గొడ్రాళ్ల కిప్పించెనూ
కోరికొడుకుల గనమనీ కౌసల్య గొడ్రాళ్ల దీవించెనూ
బిడ్డ ఎక్కువగా పరుగులు తీసి ఆడుకుంటే దిష్టితాకుతుందనే నమ్మకం"

"ఉరువైన నీ సొగసు చూచి ఉత్సకించేరు
తిరుగ బోకుము స్వారీలో దృష్టి తాకేనూ......."

శ్రీకృష్ణ జనన కాలమైన అష్టమి తిథి బిడ్డపుడితే మేనమామలకు గండం

"అదివారం పూటనూ అష్టమీ దినమందు జన్మించెను"

ఎదురు కాళ్ళతో పుడితే బిడ్డకు ఎదురుండదు

"తలతోటి జననమైతే తనకు బహుమోసంబువచ్చుననుచు
ఎదురు కాళ్లను పుట్టెను"

గుడిలో దేవుని విగ్రహం ముందు చీటిరాయించి పెడితే దేముడు కరుణించి బిడ్డనిస్తాడు

"శివుని దగ్గరకేగి ఉయ్యాలోచీటి రాయించి ఉయ్యాలో
చీటిలో వున్నాడు"

ప్రసవ కాలంలో దేవతలకు ముడుపులు కడితే సుఖ ప్రసవం జరుగుతుంది.

"నగపతికి చెప్పరమ్మ వేల్పులకు
నగమీదు గట్టరమ్మా"

ఇప్పమానుతో ఊయలచేస్తే తల్లికి పాలు ఎక్కువగా పట్టతాయి

"పచ్చ ఇలుప్పై వెట్టి పాల్ వడియత్ తొట్టికట్టి"

శకునాలు : ప్రయాణాలు వెళ్లేటపుడు శకునం చూడటం కొందరికి అలవాటు. శుభ శకునమైతే వెళ్ళే పని నెరవేరుతుందని, అశుభశకునాలయితే ఆటంకాలు కలుగుతాయనీ అంటారు.

తినేసి చేయి కడిగి మినాన్న శకునం చూసుకొని మినాన్న బండి పోతుందిరా -

"చాప్పిట్టు కైయలంబి - ఎన్నకణ్ణే
ఉంగళప్పా చగునైమ్ పార్తు - ఉంగళప్పా
పండ పోగుదడా............................"

### 5.4 అలంకరణ

తెలుగు తమిళ లాలిపాటల్లో స్నానం, స్నానానంతర అలంకరణలు, వస్త్రాభరణాలు గృహాలంకరణ ప్రతిబింబిస్తున్నాయి.

**స్నానం - అలంకరణ :** బిడ్డకు స్నానం చేయించడానికి పాలు నెయ్యి సంపెంగ నూనె కలిపి తలంటినట్లు తెలుగు పాటల్లో ప్రస్తావితం

"బంగారు గిన్నెలో పాలునెయ్యి పోసి
సంపంగి తైలాన శిరసొప్ప నంటి"

పిల్లల ఆలనా పాలన లో పుట్టింటివారి ముఖ్యంగా మేనమామల ఆసక్తి, అనురాగం ఎన్నదగింది తలనూనె, కట్టుబట్ట, నగానట్రా అన్నింటినీ మించి ఆప్యాయత అందిస్తారు.

కంచి నూనె కళ్లు మండుతుందని, శివకాశి నూనె తలవెంట్రుకల్ని చిక్కు చేస్తాయని, సేలం నూనె మడ్డిపట్టి ఉంటుందని, తిరుమంగళం నూనె కోసం చీటిరాసి పంపారట ఒక మేనమామ ఎంతటి శ్రద్ధో -

"కాంచివరత్తు ఎణ్ణెయ్ కణ్ణెరిక్కుమిన్ను
చివకాసి యెన్నై చిక్కు పిడిక్కుమిన్ను
చేలత్తుఎన్నై చేర్‌మాన్దం చేర్న్దదెన్ను
తిరుమంగళం ఎణ్ణెయ్‌క్కు ఉన్ మామన్ చీట్టెళ్దుది విట్టాన్......"

**మైనలుగు :** పిల్లల స్నానానికి సున్నిబిండితో ఒళ్ళు రుద్దుతారు

"మెత్తని కస్తూరి మెయినలుగు పెట్టి"

తమిళ లాలి పాటల్లో సున్నిపిండిలో వేసిన దినుసులు పేర్కొబడినాయి.

సీకాయ, ఉసిరిక, పెసరపప్పు, కస్తూరి పసుపు మెత్తగానూరి మైనలుగుపెట్టి మీనాక్షీదేవి స్నానం చేసినట్లుగా వర్ణించిన లాలి పాట

"చీమైక్కాయ్ నెల్లి చిరుపరుప్పు కస్తూరి / అరైత్తు కుళిప్పాళామ్ పోట్టార్ కలంగ"

స్నానానంతరం బాలకు చేసే అలంకరణలో కూడా అనేక ఆచారాలు, నమ్మకాలు నిబిడీకృతమై ఉన్నాయి.

**విబూది పెట్టడం :** భూతప్రేత పిశాచ నిలయమైన శ్మశానాలమధ్య శివుడు బూడిద రాసుకొని నిర్భయంగా సంచరిస్తాడు కాబట్టి విబూది భూతప్రేత పిశాచాలను పారదోలుతుందని విశ్వాసం ఏర్పడింది. స్నానానంతరం విబూది దిద్దుతారు. ఈ అంశం తెలుగు లాలి పాటల్లో

"విబూది చుక్క అమరంగ బెట్టి"

**పొగవేయడం :** సాంబ్రాణి, వెల్లుల్లి పొట్టు, కర్పూరంవేసి పొగవేస్తారు. దీన్నే పొగకాపు అంటారు.

ఈ అంశాన్ని తెలిపే లాలి పాట -

"కర్పూర ధూపాన కాపొప్ప వేసి"

"నల్లని మేనంత సాంబ్రాణేసినా గానీ"

**బొట్టు పెట్టడం :** వశీకరణ ప్రభావం నుండి బొట్టు కాపాడుతుందనే విశ్వాసం. భ్రూమధ్యంలో బొట్టు పెట్టడం ఆచారంగా మారడానికిదే ప్రబలకారణం

లాలిపాటల్లో తెలుగులో కస్తూరి తిలకం చుక్క బొట్టు పెట్టినట్లుగా ఉంది.

"కస్తూరి చుక్క బెట్టీ........"

"సూడిగమ్ములు గొనుచు చుక్క బొట్టుగొనుచూ సుమిత్ర"

"ముత్యాల బొట్టెట్టి పట్టు చీర గట్టి"

తమిళంలో అంబనంతో తీసిన కాటుకతో బొట్టు పెట్టినట్లుగా ఉంది.

"అంజనమై యెడుత్తు అళగాన బొట్టుమ్వైత్తు" అని ఉంది

**తలదువ్వి పూలు ముడవడం :** బిడ్డ పుట్టిన తొమ్మిదవ నెలలో గాని పదకొండవనెలలో గాని మంచిరోజు చూచి పుట్టెంట్రుకలు తీస్తారు. అంతవరకు తలవెంట్రుకలని కత్తిరించకూడదు. ఎదుగుతున్న జుట్టును కళ్లల్లో పడకుండా ఉండడానికై దువ్విజుట్టు కడతారు. పసితనంలో ఆడపిల్లలయినా, మగ పిల్లలకయినా జుట్టు కట్టి పూలు ముడిచి, మురిసి పోతారు తల్లులు.

"ఇంపుతోడ చుంచు దువ్వి పైకిరాచెద"

"ముంగురులు దువ్వి ముత్యాలహారములు వేసి"

తల దువ్వి తలలో మొగలి రేకుల్ని కూడా తురిమారని తమిళ లాలి పాట

"తాళంబూవైత్తు తగుంద చిగపళైత్తు"

**వస్త్రం - అలంకరణ :** వస్త్రాలంకరణ వైయక్తికం, సాంఘికం, సాంస్కృతికంగా ఉండవచ్చు. వారి వారి శక్త్యానుసారం బట్టలుధరించి అలంకరణ చేసుకోవడం వైయక్తికం. కులాలను బట్టిగానీ, వర్గ స్థితినిబట్టిగానీ బట్టలు ధరించడం సాంఘికం. ఆచార వ్యవహారాల దృష్టితో బట్టలు తొడుక్కోవడం సాంస్కృతికం. పై మూడు అంశాల మిశ్రమంగా లాలిపాటల్లోకి వస్త్రాలంకరణలు సూచితమై ఉన్నాయి.

తెలుగు తమిళ లాలి పాటల్లోని వస్త్ర సంబంధ ప్రస్తావనలను పరిశీలించినపుడు ఇవి స్త్రీ, పురుష, పిల్లల సంబంధాలుగా ఉన్నాయి. ఇవేకాక శయన వస్త్రాల ప్రస్తావన కూడా కన్పిస్తుంది.

స్త్రీ సంబంధ వస్త్రాలుగా పట్టుచీరలు, పోకవన్నెచీరలు, పువ్వులచీర, నారచీర, నల్లచీర, తెల్లచీర, బొమ్మంచుచీర, కుసుమ పువ్వుల చీర, పాతచీర, నేత్రాన పట్టుచీరలు పసిడిరైకలు, 'చిలుకరవికె' తోపురయిక తెలుగు లాలిపాటల్లో కన్పిస్తున్నాయి.

**పురుషుల వస్త్రాలు :** అంచుపంచెలు, పట్టుపంచెలు, తలపాగాలు, అడ్డపాగాలూ పిల్లల వస్త్రాలు - అంగీలు,పట్టు అంగీలు, పీతాంబరం, పూవులవస్త్రం, సరిగంచువలువలూ, పచ్చపట్టుబట్టలు పిల్లలకు వేసే

టోపీలు కుల్లాలు, బంగారుకుళ్లాయి, ముత్యాలకుళ్లాయి, కుచ్చుకుల్లాలు, పూవులతురాయి, కలికితురాయి, చేతిరుమాళ్ల ప్రసక్తి ఉంది.

తమిళ లాలిపాటల్లో స్త్రీలవస్త్రాలుగా పట్టుబట్టల ప్రస్తావన అధికంగా పట్టుపుడవైగళ్ (పట్టుచీరలు) ఆనంద పూప్పట్టు (ఆనంద పూవు రంగుపట్టు) అరుంగమలర్ పట్టు, కుంకుమక్కలర్ పట్టు (కుంకుమరంగుపట్టు), నీలవర్ణపట్టు (నీలంరంగు పట్టు,)పాంబుక్కరై పట్టు(పాముకుబుసం లాంటి పట్టు) పచ్చ వర్ణపట్టు (పచ్చరంగుపట్టు) చీరలు లాలిపాటల్లో కన్పిస్తున్నాయి.

పురుషుల వస్త్రాలు : అరక్కువేట్టి (కావిరంగుపంచె) వెళ్ల వేట్టి (తెల్ల పంచె)

చరిగ లేంజి (సరిగంచు తుండు) చరుగై తలప్పావుమ్ (సరిగంచు తలగుడ్డ) సూచితమై ఉన్నాయి.

పిల్లల వస్త్రాలలో చిన్న చట్టై (చిన్న చొక్కాలు) పట్టుజవుళిగళ్ (పట్టువస్త్రాలు)

పలవర్ణ చట్టైగళ్ (రంగురంగులతో చొక్కాలు) ఆడబిడ్డకు పావడై (పావడ) చిత్తాడై (చిన్నపావడ)లు ధరింపచేసినట్లు ప్రస్తావనలున్నాయి.

పడక - **అలంకరణ :** పసిపిల్లల పడక అంటూనే గుర్తొచ్చేది ఉయ్యాల. ఉయ్యాలల రకాలు, ఉయ్యాలలో అమర్చే వస్త్రాలు లాలిపాటల్లో ప్రముఖంగా వర్ణింపబడినాయి.

**ఉయ్యాల :** పసి పిల్లల పడకకుపయోగించే ఉయ్యాలను కర్రతో గాని ఇనుం వంటి లోహంతో గాని చేస్తారు. 2-3 అనే కొలతతో దళం కింద ఆధారంగా ఉంటుంది. దానికి నాలుగు వైపులా ఒక అడుగు ఎత్తుతో చుట్టు కొలారంగా చెక్కతోటే బిగింపులు చేస్తారు. దీనితో ఇది ఒక తొట్టె ఆకారంగా వస్తుంది. గాలి వెలుతురు రావడానికి వీలుగా సందులుంటాయి. తొట్టెకి పైన నాలుగు మూలలా అమర్చిన రింగులకు ఒక వైపు కొక్కిలను తగిలిస్తారు. ఇంటి దూలానికో, పైకప్పుకో అమర్చిన నాగబాష్య ఆకారపు కొక్కిలకు గొలుసుల మరో చివరి కొక్కిలను తగిలిస్తారు. ఇనుప గొలుసులను గాని లేదా లావుపాటి గట్టి తాళ్ళను గాని ఈ తొట్టెను ఊపడానికి వీలుగా నేలపైనుండి మూడు అడుగుల ఎత్తుకి కట్టటారు.

ఉయ్యాలను తమిళంలో ఊంజల్ అనీ, తొట్టిల్ అనీ అంటారు ఊంజల్ పదంకి కావ్య సాహిత్యంలోనూ తొట్టిల్ పదంకి జానపద సాహిత్యంలోనూ ప్రయోగం అధికం.

**జోలి :** ఉయ్యాలను కాకుండా పిల్లల్ని నిద్రపుచ్చడానికి చీరనో లేదా పొడుగాటి వస్త్రాన్ని గాని దూలానికో చెట్టుకొమ్మకో వేలాడదీసి రెండు అంచుల్ని కలిపి ముడివేస్తారు. ఆముడిని పైకి జరిపి కిందకు వేలాడే గుడ్డని అడ్డంగా నిలువుగా చేసి దానిలో బిడ్డని పడుకో బెట్టి నిద్రపుచ్చుతారు. దీన్ని తమిళంలో 'తూళి' అనీ 'ఏణై' అనీ అంటారు.

నేడు ఉయ్యాలలో అనేక రకాలున్నాయి. దూలంతో పని లేకుండా ఇనుప చువ్వల్ని నేల కాన్చి వాటి అధారంగా ఉండే విధంగా ఇనుపచువ్వలతోనూ, ప్లాస్టిక్ తోనూ, అల్యూమినియం తోనూ చేసిన ఉయ్యాల లున్నాయి.

లాలిపాటలో ఉయ్యాల అందులో అమర్చిన పడక తీరుతీరునా వర్ణింపబడి ఉంది.

**తూగుటుయ్యాల** : తూగు అంటే నిద్ర జోగు పదానికి తూగు పర్యాయ వాచకం. నిద్రపోవడాని కుపయోగించే ఈ ఉయ్యాలను సీతాదేవి కొంగు చెంగున చేరెడు ముత్యాలు పోసి కొని సిరిపొన్న చెట్టు చేసి కుశలప్పుడు [illegible]

'కొంగుచెంగున చేరెడు ముత్యాలు పోసి
కొన్నాటి సీతమ్మ తూగు టుయ్యాల'

**బంగారు తొట్టి** : ఉయ్యాలకు తొట్టి పర్యాయ పదం.

"శృంగారముగ [illegible] బంగారు తొట్టిలో / రంగుగానునిచి నేజోల పాట పాడెదను"

'అదైయుమామ్ పొన్నూంజల్'

"పొన్ తొట్టిలిలే పోట్టాట్టి"

ఉయ్యాలలు బంగారు, వెండి లోహాలతో చేసి రత్నాలు పగడాలు పొదిగినట్లు ప్రసక్తి.

"వెండిదివ్వుయ్యాల"

"కుందనపుతొట్లలో కూర్పెవెతల్లి"

"పగడంపు రత్నాల డోలికను గట్టి"

"రంగైన రత్నాల చెక్కించె బంగారుతొట్టెలకునూ"

త : "వెళ్ళివళైపూట్టి మేగ వణ్ణ తొట్టికట్టి"
వైరం పదిచ్చ మాణిక్కత్ తొట్టిల్

**అద్దాల తొట్టి** : అద్దాలు తాపడం చేసిన ఉయ్యాల

"అద్దాల తొట్టిలోన నీవు అమరియున్నావు"

**దంతపుటుయ్యాల** : దంతంతో చేసిన ఉయ్యాల ప్రసక్తి

"దంతపు టుయ్యాలలోన"

**బంతుటుయ్యాల** : "కొన్నాది సీతమ్మా బంతుటుయ్యాల"

బిడ్డలను నిద్ర పుచ్చడానికి వస్త్రాలతో కట్టి జోలెలాంటి ఊయలకు పట్టు నార చీరలు వాడినట్లు తెల్పుతున్నాయి లాలిపాటలు.

"పట్టు ఉయ్యాల్లో పరుండబెట్టి"

"నార చీరలతోను ఉయ్యాల లేసి"

త : "పట్టుప్పొల్ తొట్టిలిలే పాలగన్నె కణ్‌తూంగు"
ఎట్టు గెజం వట్టిదుత్తు ఏళంగైయాల్ ఏణైకట్టి"

ఒక వెదురు బొంగుతోటే చేసిన ఊయల :

"ఒత్త మూంగిల్ తొట్టిలిలే ఎన్కణ్ణే / ఒచందాడ వల్లవన్తో"

వణ్ణచ్చిఱు తొట్టిల్ : మాణిక్యాలు నింపి, వజ్రాలు పొదిగి, సువర్ణంతో చేసిన రంగురంగుల తన బిడ్డడైన శ్రీకృష్ణునికి చిత్రాలు చెక్కిన చిన్న ఊయలని బ్రహ్మ చేసిచ్చాడని పాడుతుంది.

"మాణిక్కం గట్టి వయిరం ఇడైకట్టి / ఆణిప్పొన్నాల్ చెయ్ద వణ్ణచ్చిఱు తొట్టిల్"

చిత్తిరంబూ తొట్టిల్ : బొమ్మలు చెక్కిన ఉయ్యాలలో నిద్రపోరా అంటూ

"చిత్తిరంబూ తొట్టిలిలే శిగామణియే నిత్తిరైచెయ్"

చెక్కఊయల : చెక్కతో చేసే ఊయలల్లో టేకు, ఇప్ప రకాల చెక్కను ఉపయోగించి చేసినట్లుంది.

"తేక్కు మరమ్ కడైందు చెయ్దదోరు తొట్టిలిలే "

"కాంచ ఇలుప్పై వెట్టి కణుకణువా తొట్టిలిట్టు"

పిల్లలను జోకొట్టి నిద్ర పుచ్చడానికి తూగుటుయ్యాలలు, రత్నాలనూ, పగడాలనూ, అద్దాలనూ పొదిగినవేకాకుండా పారమార్థిక అంశాలనే ఉయ్యాలలుగా చేసి దైవ సమానులైన బిడ్డల్ని వాటిలో పడుకోబెట్టి తల్లులు జోలలు పాడారు.

**బ్రహ్మాండం :** దైవాంశసంభూతుడుగా దైవసమానుడుగా తన బిడ్డను భావించి తల్లి బ్రహ్మాండాన్ని తొట్టిగా చేసి నాలుగు వేదాలను గొలుసులుగా అమర్చి పాడుతుంది లాలి.

"తొలుత బ్రహ్మాండంబు తొట్టె గావించి / నాలుగు వేదముల గొలుసులమరించీ"

**ఓంకారం :** ప్రణవనాదమైన ఓంకారాన్నే తొట్టిగా చేసి పసి బిడ్డను పడుకోబెట్టి జోకొడుతుంది.

"ఓంకారమని యేటి ఒకతొట్టిలోన / తత్వమసి అని యేటి వలువలబరచి.....

**ఆరక్షరముల తొట్టి** నమఃశ్శివాయ అనే పంచాక్షరీమంత్రానికి 'ఓం' కారాన్ని చేర్చి 'ఓంనమః శ్శివాయ' అనే ఆరక్షరముల తొట్టిని బాలునికి ఏర్పాటు చేసి కృష్ణుడిని దానిలో పడుకోబెట్టి ఉయ్యాలలూపుతున్నారు.

"ఆ తొట్టి యీ తొట్టి ఆరక్షరంబుల తొట్టి
ప్రారంభమాయనే ఉయ్యాలో"

**వేదాంతం :** తమ ఇంట వెలసిన బాలుని విశ్వకర్తగా భావించి వేదాంతమనే తూగుటుయ్యాలలో వేసి, ఊ, తల్లి జోల

"విశ్వనాథుల గూడి విశ్వాసముగను విశ్వకర్తకు వేడు విందుమనయింట......

వేదాంతమన్నట్టి యేటి తూగుటుయ్యాలలో [illegible] యేటి సరివిణలు పరచి"

భూస్థలం :

"బలులైన భూస్థలము గురు పీఠకంబు / బంగారు అని యేటి చలువలటుపరచి"

తమిళ తెలుగు సమాజాలల్లో బిడ్డకు ఊయల అమర్చడం సర్వసాధారణ విషయం. ఊయల తొట్టి రూపంలోనూ, జోలె రూపంలోనూ, రెండుసమాజాల్లో కడుతున్నారు రెండు సమాజాల్లోనూ బంగారు, వజ్రాలు, పగడాలు, మాణిక్యాలతోనూ, పట్టువస్త్రాలతోనూ ఉయ్యాలలు అమర్చినట్లుంది. తమిళ పాటల్లో పారమార్థిక అంశాలతో ఊయలకట్టిన పాటలు లేవు. తెలుగు తల్లులు పరబ్రహ్మస్వరూపాన్ని, ప్రణవాన్ని, వేదాంతాన్ని, భూస్థలం, పంచాక్షరీమంత్రాన్ని ఊయలుగా చేసారు.

ఉయ్యాలకు దూలాలుగా అమరినవి :

ఉయ్యాలకు ఆలంబన దూలం. దూలం గట్టిగా ఉంటేనే ఊయల ఊగుతుంది. లేకుంటే ఉయ్యాల బరువు కూర్చున్నా పడుకొన్నా వారి బరువుకి పడిపోయే ప్రమాదం ఉంది. లాలిపాటల్లో దూలాల ప్రస్తావన ఇలాఉంది.

"వేసింది సీతమ్మ సిరిపొన్న చెట్టునకు"

"ఊడిద చెట్లాకు ఉయాలగట్టి"

"మామిడి చెట్టుకి వేయరుయ్యాలా"

"కొబ్బరా చెట్లకూ వేయరుయ్యాలా"

"ఒక్కొక్క దూలాన వెండిపొడిగించా రెండొక్కదూలాన పైడిపొడిగించా"

"చిత్తము అని యేటి దూలములు వేసి"

"నిండు ఆకసమే అడ్డుదూలముకాగా"

అని ఉయ్యాలకు ఆధారంగా ఉండవలసిన దూలాలు పేర్కొబడినాయి. కొబ్బరి చెట్టుకేసిన ఊయల జారకుండా ఉంటుందా? సందేహమే. తెలుగు పాటల్లోకన్నా తమిళంలో కల్పనా చాతుర్యం అధికం.

ఒక తల్లి బంగారు కరిగించి దూలాలు వేసినట్లు పాడిఉంది

"తంగమ్ కడ్డైందు తముఖులిట్టు త్తూన్నిఱుత్తి"

మరోచోట తులసి చెట్టు దూలంగా అమరి ఉంది

"తుంబి తులసిమరం ఉన్నక్కు తూణాగుమో ఊంజలుక్కు"

**ఉయ్యాల గొలుసులు / తాళ్ళు :** ఉయ్యాలకు నాలుగు వైపులా అమర్చే గొలుసులు బంగారంతోచేసి వజ్రాలు పగడాలు పొదిగినట్లు వర్ణన.

"సొగసైన ముత్యాల జాలారు వేసి / రంగైన బంగారు గొలుసులమరించి"

"సొగసైన పైడి గొలుసుల చేతబట్టి........"

"పసిమి మించిన మించిపైడి గొలుసులను / పొసగ వజ్రాలతో పొందు పరచగను"

[illegible] తొట్టిల్ [illegible]"

భూస్థలం :

"బలులైన భూస్తలము గురు పీఠకంబు / బంగారు అని యేటి చలువలటుపరచి"

తమిళ తెలుగు సమాజాలల్లో బిడ్డకు ఊయల అమర్చడం సర్వసాధారణ విషయం. ఊయల తొట్టి రూపంలోనూ, జోలె రూపంలోనూ, రెండుసమాజాల్లో కడుతున్నారు రెండు సమాజాల్లోనూ బంగారు, వజ్రాలు, పగడాలు, మాణిక్యాలతోనూ, పట్టువస్త్రాలతోనూ ఉయ్యాలలు అమర్చినట్లుంది. తమిళ పాటల్లో పారమార్థిక అంశాలతో ఊయలకట్టిన పాటలు లేవు. తెలుగు తల్లులు పరబ్రహ్మస్వరూపాన్ని, ప్రణవాన్ని, వేదాంతాన్ని, భూస్థలం, పంచాక్షరీమంత్రాన్ని ఊయలుగా చేసారు.

ఉయ్యాలకు దూలాలుగా అమరినవి :

ఉయ్యాలకు అలంబన దూలం. దూలం గట్టిగా ఉంటేనే ఊయల ఊగుతుంది. లేకుంటే ఉయ్యాల బరువు కూర్చున్నా పడుకొన్నా వారి బరువుకి పడిపోయే ప్రమాదం ఉంది. లాలిపాటల్లో దూలాల ప్రస్తావన ఇలాఉంది.

"వేసింది సీతమ్మ సిరిపొన్న చెట్టునకు"

"ఊడిద చెట్లాకు ఉయాలగట్టి"

"మామిడి చెట్టుకీ వేయరుయ్యాలా"

"కొబ్బరా చెట్లకూ వేయరుయ్యాలా"

"ఒక్కొక్క దూలాన వెండిపొడిగించా రెండొక్కదూలాన పైడిపొడిగించా"

"చిత్తము అని యేటి దూలములు వేసి"

"నిండు ఆకసమే అడ్డుదూలముకాగా"

అని ఉయ్యాలకు ఆధారంగా ఉండవలసిన దూలాలు పేర్కొబడినాయి. కొబ్బరి చెట్టుకేసిన ఊయల జారకుండా ఉంటుందా? సందేహమే. తెలుగు పాటల్లోకన్నా తమిళంలో కల్పనా చాతుర్యం అధికం.

ఒక తల్లి బంగారు కరిగించి దూలాలు వేసినట్లు పాడిఉంది

తంగమ్ కడైందు తములులిట్టు త్తూన్నిఱుత్తి

మరోచోట తులసి చెట్టు దూలంగా అమరి ఉంది

"తుంబి తులసిమరం ఉన్నక్కు తూణాగుమో ఊంజలుక్కు"

**ఉయ్యాల గొలుసులు / తాళ్ళు :** ఉయ్యాలకు నాలుగు వైపులా అమర్చే గొలుసులు బంగారంతోచేసి వజ్రాలు పగడాలు పొదిగినట్లు వర్ణన.

"సొగసైన ముత్యాల జాలారు వేసి / రంగైన బంగారు గొలుసులమరించి"

"సొగసైన పైడి [illegible]......................."

"[illegible] / సొసగ వజ్రాలతో పొందు పరచగను"

[illegible] కంబు"

ముత్యాలతోనూ పగడాలతోనూ గొలుసుల మరించి నట్లు

"ఆణి ముత్యపు చేరులూ"

"పగిడీసేర్లా పట్టి పాట పాడినగాని"

త : "పవళక్కొడికయిఱు"

శశిబాను గొలుసు ప్రసక్తి కింద చరణంతో

"శశిబాను గొలుసుతో సత్వజాలరుతో"

నాలుగు వేదాల్ని గొలుసులుగా అమర్చిన తీరు

"నాలుగు వేదముల గొలుసులమరించీ"

**ఉయ్యాలకు దిద్దిన మెరుగులు :** ఉయ్యాలకు శక్త్యానుసారం అలంకరణచేయడం ప్రత్యేకత. వేడుక సందర్భంగా గొలుసులకు, ఉయ్యాల తొట్టెకు పూలు అమర్చుతారు. గిలకలు, చిలకలు, బొమ్మలు అమర్చుతారు.

ఉయ్యాల పలకలకు పసిడి ప్రతిమలను చెక్కించి హంసల బొమ్మలూ, చిలకల బొమ్మలూ అమరించినట్లు తెల్పుతుంది లాలి.

"పలకలకు ఆ పసిడి ప్రతిమలను రాసీ / హంసలా చిలుకలా అమరించెబ్రహ్మ"

బంగారు కోళ్ళు తెచ్చి బిగించి పలకలకు పలికే చిలకల్ని రాయించి, మరో వైపు నెమళ్ళు చెక్కించి కీలు కీలున కోయిలలు పలికేలాగున అమర్చిన తీరు

"బంగారు కోళ్ళు తెచ్చి యొకవైపు పలుకు చిలకల రాసెనూ
నారాయణుని తొట్టెకు నొకవైపు నెమళ్ల చెక్కించెను
గోవిందుని తొట్టెకు కీలుకీలున కోయిలలు పలికించెనూ"

తమిళపాటలో తెలుగు పాటల్లోలాగా ప్రతిమలు చిత్రించడమే కాకుండా మేనమామల పేర్లు చిన్నాన్న పెదనాన్నల పేర్లు చెక్కించినట్లుంది. వరసైన మేనమామ పేరును బిడ్డకికుడిపక్కన చిన్న మేనమామ పేరుని ఎడమ పక్కన చెక్కించడం.

"వలదుపుఱమ్ తొట్టిలిలే వరిచైయమ్మాన్ పేరెళుది
ఇడదుపుఱమ్ తొట్టిలిలే ఇళయ అమ్మాన్ పేరెళుది"

మరో పాటలో మాట్లాడే చిలుకల్ని రెండింటిని రాయించి పెదనాన్న పేరురాయించి, ఎడమపక్కన చిన్నాన్న పేరు రాయించి, నవ్వేచిలుకలు రాయించి, చిన్నాయన పేరురాయించి ముద్దులాడుకొనే రెండు చిలుకల్ని రాయించి చిన్నమామ పేరు రాయించినట్లుంది.

"పేచుంకిళి రెండెళ్లుది పెరియప్పాపేరెళ్లుది
ఇడదుపురం తొట్టిలిలే ఇళయప్పా పేరెళ్లుది
చిరిక్కుమ్ కిళిఎళ్లుది చిన్నప్పా పేరెళ్లుది
కొంజుమ్ కిళి రెండెళ్లుది కుట్టి యమ్మాన్ పేరెళ్లుది"

తెలుగు తమిళ సమూహాల్లో ఉయ్యాలకు గిలక కట్టే అలవాటుంది.

"తొట్లెపై అసమానగిరికకట్టి / పొలుపైన పూల సరులూ తొట్టిపై

సింగారించిరి.

బంగారు రింగులతో చతురస్రంగా ఉయ్యాల కట్టి పచ్చటి గిలకలను ఉయ్యాల కమర్చినట్లు తమిళ లాలిపాట.

"తంగ పలైపూట్టిప్ చదుర అగ్రాత్రియ తొట్టి కట్టిప్

పచ్చైకిలు గిలుప్పై కట్టి తొట్టిల్ ఆట్టుమ్"

మాణిక్యాలను పొదిగించి వజ్రాలను మధ్యలో నింపి బంగారుతో రంగురంగులుగా చిన్న ఉయ్యాల తొట్టె అమర్చిన తీరును తెల్పేలాలిపాట.

"మాణిక్కం కట్టి వయిరం ఇడైకట్టి / ఆణిప్పొన్నాల్ చెయ్దవణ్ణచ్ చిఱుతొట్టిల్."

**ఉయ్యాలలో అమర్చిన పడక :** పసిబిడ్డను నిద్ర పుచ్చడానికి ఉయ్యాల కట్టడమే కాకుండా శరీరం ఏ మాత్రం ఒత్తుకొనకుండా ఉండడానికి అమర్చిన పడక తెలుగు తమిళ లాలిపాటల్లో వర్ణించబడింది.

నిద్రపట్టడానికి అనువైన పడక కుదరాలి. అందులోనూ పసిబిడ్డలకు పడక కుదరకపోతే ఏడుపునాపరు. చిడి పెడుతుంటారు. అందుకే అమ్మలు బిడ్డలకు వేసే పడకలో కొంత జాగ్రత్త ప్రత్యేకత కనపరుస్తారు. ఉన్నవాళ్ళు లేని వాళ్ళు అనే తారతమ్యాలు పడకకు పరచే వస్తువుల్లో ఉన్నా అందరు తల్లులూ ఆశించేది బిడ్డకు ఒత్తుకొనకుండా మెత్తగా ఉండేపడకనే. పడకకై వేసే వస్తువులు తెలుగు తమిళ లాలిపాటల్లో చోటు చేసుకున్న తీరు గమనించినపుడు ధగధగ మెరిసేపరుపులూ, పట్టు వస్త్రాలు, చలువలు, పూలు, పాన్పులుగా అమరినట్లు లాలి పాటలు తెల్పుతున్నాయి.

"దగ దగ మెరిసే పరుపులపైన"

"కుసుమ బుటేదారు బాలీసుతోను"

త : "ఎన్ఱ్ ఇర్రియాకవిళ్లందు ఉఱంగు మెత్తయిలే"

"పంచనై మెత్తయి లేనీపడుక్కుమ్ పచుంగిళియే"

"పట్టు మెత్తలలోనపండుకోవమ్మ"

త : "పంజుమెత్తై పట్టుమెత్తై కణ్ణే"

"చలవ పాన్పుమీద పవ్వళించావురా"

"కుసుమ పొత్తుల మీద పండుకున్నాడమ్మా"

"మంచి వాడబ్బాయి మల్లెల పాన్పు"

త : "మల్లి గైప్పు చ్చెండుమెత్తై"

"మల్లిగైప్పూ మెత్తయిలే ఏంది ఎడుత్తారామ్-చొక్కర్"

"చిన్నవాడబ్బాయి చిలుకల్ల పాన్పు"

పనిమీద తల్లి పల్లెలోకి పోయింది. బిడ్డపోరుపెట్టి ఏడుస్తుంటే బిడ్డతల్లి బిడ్డకు పొసగని పడక వేసిందని అది పల్లేరుగాయల పరుపైందని వర్ణిస్తూ ఇతరులు పాడేజోలపాట.

"పల్లేరు గాయల్ల పరుపుల్లు పరచి / పండమని మీ అమ్మ పల్లె తిరగొచ్చు"

తల్లి పారమార్థిక చింతనలో దైవత్వం నింపుకొన్న అంశాలతో బిడ్డకు పడక అమర్చినట్లు తెలిపే చరణాలు.

బిడ్డను శ్రీకృష్ణుడుగా భావించిన తల్లి పాలమీగడ పడక వేసి పడుకోమని జోకొడుతుంది.

"పాల మీగడ మీద పవళించు కృష్ణయ్య"

ప్రణవనాదమైన పంచాక్షరీమంత్రమే బిడ్డకు పడకగా అమరినట్లు ప్రసక్తి

"ప్రణవపంచాక్షరీ పాన్పుగాగాంగా / భరితచిత్ప్రణవమే బాలీసుగాంగా"

మహా విష్ణువుగా బిడ్డనుభావించే తల్లి ఆదిశేషుడిని తన బిడ్డకు పక్కగా అమర్చిపాడుతుంది.

"బరువైన ఫణిరాజు పాన్పునమరించీ"

"సహస్రమని యేటి పక్కగావించీ"

**ఉయ్యాలనూచేవారు :** లాలిపాటలు పుట్టిన బిడ్డను ఉయ్యాల ఊచేందుకు ఏడుజగములవారు ఏకమైవస్తారనీ ముక్కోటి దేవతలూ బిడ్డ ఊయల లూపుతారనీ, తమ వంశస్థులూ గోత్రీకులు ఊయలలూపుతారనీ దాదులూపుతారనీ చెప్తున్నాయి.

తన బిడ్డను దేవాధిదేవుడుగా భావించి లాలించి ఊయలనూపను ఏడుజగముల వాళ్ళు ఏకమైవచ్చినట్లు భావిస్తుందో తల్లి

"యెరుకగల పాపణ్ణి యేర్పాటుచేసి / యేడుజగములవారు యేకమైవూచా...."

దేవతలందరూ వచ్చి తన బిడ్డ ఊయల ఊపినట్లు మరోభావనతో

"సురులెల్ల సరపణులు పట్టి ఊచగనూ"

"చెలువుగా లాలి యూచెదరు చెలులెల్ల / రాజముఖులూచెదరు రమణి నీజోల
యిందుముఖులూచెదరు యింపు సొంపరయా............"

"పంచె కన్నెలు గూడి పంచ వేదము పాడి / ఆ తోట్టి ఊపిరే ఉయ్యాలో"

కోమట్ల కులంలో పుట్టే ఆడబిడ్డని వాళ్ళకుల దైవమైన వాసవీ దేవిగా భావించడం ఆనవాయితీ. వాసవీదేవియే తమయింట వెలసినట్లు భావించి కోమటి వంశస్తులూ గోత్రస్తులూ దేవికి ఊయలలూపినట్లు లాలిపాడడం కుల సంప్రదాయం ఈ పాటలో శెట్లకుల గోత్రనామాలూ, వంశనామాలూ వరుసబెట్టి వస్తాయి.

"ప్రభాకర ఋషివంశ పాలకూలైన పెండ్లికుల రవిశెట్ల గోత్రములవారు
మైత్రేయి ఋషివంశ పాలకూలైన మిధునకుల మద్దికుల గోత్రములవారు"

మధురలో వెలసిన చొక్కనాథుడు తమ బిడ్డను ఊయలలూపినట్లు తమిళ లాలిపాట.

"అట్టినార్ చొక్కలింగమ్ అయర్వ్వవరుమ్ వరైయిల్"

ఏభైమంది దాదిస్త్రీలొకపక్క తొమ్మిది మంది దాదులు మరోపక్క ఉండి జోలెనూపుతున్నట్లు పేర్కొంటూ

"ఆరాట్టి ఏన్లైతళ్ళుమ్ అంబదుపేర్ దాదిపెణ్‌గళ్

ఓరాట్టి ఏన్లై తళ్ళుమ్ ఒంబదుపేర్‌దాది పెణ్‌గళ్"

మనష్యులు దేవతలే కాకుండా నెమలి ఊయలలూపినట్లు తెల్పేలాలిపాట.

"మెత్తై అచ్చైగిఅదో మైలియలార్ తాలాట్ట / గంజాఇల్లై ఆడ ఉందన్ కవరిమాన్ కొంబాడ"

**ఊయల ఊపేవారి వర్ణన :** తెలుగు తమిళ లాలి పాటల్లో ఊయల ఊచే వారి వర్ణన కళ్ళకు కట్టినట్లుంది.

గాజులు కంకణాలు ఒకదానికొకటి ఒరుసుకొని శబ్దాలు చేస్తూ, జాజిపూలు కొప్పులనుండి రాలి పడుతుంటే అందెలచప్పుళ్లతో ఊయలలూపినట్లు వర్ణన

"గాజులొరయగను కంకణములు జాఱ / జాజి కొప్పుల నుండి జలజలరాలు

తేటమలరగ అందియలు రంజిల్లా........................."

మొలనూలు గంటలు ఘల్లుమని మోగుతూ ఉండేట్లు దండైన వంకీలు ఎక్కువగా మెరిసేంతవరకూ మెడలో వేసుకొన్న హారాలన్నీ అటుఇటు కదలి పోయి మెలికలు తిరిగి పోయేంతవరకు తన బిడ్డను ఉయ్యాల ఊపినట్లు వర్ణన

"ఘల్లుమని మొలనూలు గంటలు మ్రోయ / దండైన వంకీలు మెండుగా మెరయా

మెడనున్న హారాలు మెలికలుగ జార / పంక జాక్షులు తొట్టి పాడియూచెదరు"

బిడ్డ నిద్రపోక పోతే ఊయల ఊపుతూనే ఉండాలి. ఊపేవారికి అలసటరావడం సహజం మధురచొక్క నాథుడు చెమటలు గక్కేట్లు బిడ్డ ఊయలూపినట్లుగా తెల్పుతుందీ పాట.

"అట్టినార్ చొక్కలింగమ్ అయర్వ్వవరుమ్ వరైయిల్"

**ఆభరణం - అలంకరణ :** నాగరికతా క్రమవికాసదశలోనే ఆభరణాలు, వస్త్రాది అలంకరణలు స్థానం పొందినాయి. కాలానుగుణంగా మనిషి మనస్తత్వాన్ని బట్టి అలంకరణలో మార్పు చోటుచేసుకుంటూంది. తెలుగు తమిళ లాలిపాటల్లో బిడ్డతలకు, మెడకు, చెవులకి, చేతులకి, భుజాలకి, వేళ్ళకి, నడుముకి, మొలకి, కాళ్లకి వేసే ఆభరణాలు అనేకం కన్పిస్తున్నాయి.

**శిరోభూషణాలు :** తండ్రి రాముడు కొడుకులకు బంగారు కిరీటం తెచ్చిస్తాడని తల్లి సీతమ్మ లాలిస్తుంది.

"నీ చిన్ని తలకి బంగారు కిరీటం కొడుకా తెచ్చె తండ్రి రఘురాములు పంపు ఏడాకు"

తమిళంలో తలైక, తలపిళ్ళ, కొండెకు కుప్పెలు తల సంబంధ అభరణాలుగా ప్రస్తావితమై ఉన్నాయి.

"నెత్తికిక్కు చుట్టి" "కొండెక్కు కుప్పి"

కంఠాభరణాలు : తెలుగు లాలి పాటల్లో ముత్యాలతోనూ, నవరత్నాలతోనూ, రత్నాలతోనూ, మణులతోనూ, పగడాలతోనూ, బంగారంతోనూ చేసిన అనేక హారాల ప్రస్తావన ఉంది.

ముత్యాలహారాలు, ముత్యాల పట్టెడ, ముత్యాలపేర్లు, ఆణిముత్తెపుసరులు బిడ్డ అలంకరణకు అమరినట్లుగా

" చిన్న మెడకు ముత్యాల హారముల్ కొడుకా"

"ముగుదకు ముత్యాల పట్టె దేసడలె"

"నీలవర్ణా నీకు వేతుచాలా ముత్తెలపేర్లు"

" వడినింప ఆణిముత్యపుసరులను"

పులిగోరు పథకంలో కూర్చిన పులికంటె, బంగారు మెడనూలు, రత్నాలు చెక్కిన బంగారుపతకాలు మణిహారాలు, నవరత్నాలపేరు, పగడపుహారాలు, పగడాల పాలపూసలు, హారమణులు, కంఠమాల, కంఠీలు, జెమ్మి గొలుసులహారం, బంగారు హారాలు తెలుగు పాటల్లో కన్పించిన కంఠాభరణాలు.

తమిళ లాలిపాటల్లో రకరకాల బంగారు నగలు, కర్ణుని గొలుసు, మాణిక్యంతో మకరకంఠి వజ్రాలు పొదిగిన బంగారు పథకం, బంగారు పట్టెడ, కాసులపేర్లు బిడ్డకు తొడిగిన కంఠాభరణాలు

"విదవిదమాయ్ తంగనగై', 'కర్ణన్ గొలుచు గళామ్', 'మాణిక్కత్తాల్ మగర గండి' 'వజ్రిరత్తాల్ పొన్ పదక్కం' 'కళుత్తుక్కు వీరతండై' 'కాచుమణి' 'తంగవడం', కాచిమాలై తమిళ పాటల్లో కనిపించే కంఠాభరణాలు

చెవిసొమ్ములు : తెలుగులో చెవి సొమ్ములుగా గుండుపోగులు, కమలాల పోగులు, గంగారి గుండ్లు, మద్ది కాయల పోగులు, మకరకుండలాలు ప్రస్తావించబడినాయి.

తమిళంలో తంగజిమిక్కిగళ్ (బంగారు జూమికీలు) వైరదోలాక్కు (వజ్రాలలోలాకు,) కల్లాలజిమిక్కిగళమ్ (రాళ్లు పొదిగిన జూమికీలు) పొన్కదుక్కాన్ (బంగారు దుద్దులు) కమ్మల్ (కమ్మలు) లాంటివి తమిళ పాటల్లో కన్పించే చెవిసొమ్ములు.

చేతి సొమ్ములు : తెలుగు తమిళ లాలిపాటల్లో చేతిసొమ్ములు భుజాలనుండి చేతివేళ్లవరకూ నిండి ఉన్నాయి. భుజాలకి భుజ కీర్తులు, వెండొత్తులు, బంగారువొత్తులు, వంకీలు, చేతికిచేకట్లు, సందిదండలు, బంగారి కాపులు, బాజుబందులు, వజ్రాలజోడు కవచాలు, దండకడియాలు, కంకణములు, గాజులు, చేతి మురుగులు, బంగారు, వెండి ఉంగరాలు, జోడుంగరాలు, ముద్దుటుంగరం అనే హస్తాభరణాలు తెలుగు పాటల్లో కన్పిస్తాయి.

తోలుక్కు పొన్నుణమాల్ (భుజకీర్తులు) పొన్కాప్పుమ్, వంగిలియుమ్ (బంగారు కాపులు చేతిగొలుసు) కైక్కు కణైయాళి (ముద్రికలు) చిత్తిరంబోల్ మోదిరంగళ్ (చిత్రాలున్న ఉంగరాలు), పంచంబొన్నాల్

మోదిరముమ్ (అపరంజిబంగారు ఉంగరాలు) అడిత్తకైక్కు మోదిరమామ్ (కొట్టిన చేతికి ఉంగరాలు) అని హస్తాభరణాలు తమిళ పాటల్లో ప్రస్తావితమై ఉన్నాయి.

గాజులు ధరించడం ఆచారం. పుట్టిన పసిబిడ్డలకి పురుటి రోజున చేతికి గాజులు వేస్తారు. బంగారంతో చేసిన గాజులే కాకుండా రంగురంగుల గాజుల్ని బిడ్డలకు ధరింపజేసి ఆనందిస్తారు తల్లులు.

తెలుగు లాలిపాటల్లో తేనె గాజులు, నల్ల గాజులు, ముష్టి బొద్దులు, బద్రకేళీలు, చుక్కగాజులు, పచ్చగాజులు, నీలంపుగాజులు ప్రస్తావితమై ఉన్నాయి.

తమిళ పాటల్లో కణ్ణాడివళైయల్ (అద్దాలగాజులు) కరుత్తవళైయల్ (నల్లగాజులు) కోలవళైయల్ (వంకిగాజులు) నేరువళైయల్ (చక్కటి గాజులు) పచ్చవళైయల్ (పచ్చగాజులు) నీలవళైయల్ (నీలంపుగాజులు) గాజులు వేసుకొనే ఆచారాన్ని ప్రతిబింబింప చేస్తున్నాయి.

నడుముకు వడ్డాణం, ముక్కుకి ముక్కుంగరం తెలుగు పాటల్లో కన్పించాయి తమిళంలో వీటి ప్రస్తావన కన్పించలేదు.

మొల సొమ్ములు : బిడ్డ మొలకు మొలతాడు కట్టడం తెలుగు తమిళ సమాజాల్లో ఆచారం బంగారు మొలతాడు. గంటలున్న మొలనూలు, చిరుగజ్జెల మొలనూలు తెలుగు పాటల్లో, తమిళంలో తంగ అరుణా, పొన్నారై ఞాణ్ అనే బంగారు మొలతాళ్లు ఉన్నాయి.

మొలసొమ్ముల్లో మరో విశేషం మరుగు బిళ్ల. బిడ్డ అంగం కనిపించకుండా మరుగు బిళ్ళను మొలతాడుతో కూర్చి కట్టేవారు. తెలుగులో చిప్పల మొలతాడుగా, తమిళంలో "అంగత్తుక్కోఅరైమూడి" అని 'అంగానికి మరుగు సొమ్ము" గా ప్రస్తావితం.

కాళ్ల సొమ్ములు : తెలుగులో అందెలు, పుట్టుటందెలు, మెరుగుటందెలు, సిరిగజ్జెలందియలు, కడియాలు, బంగారు కడియాలు, గజ్జెలు, పట్టెడేసిన పలుపుగజ్జెలు పాదాభరణాలు

తమిళ పాటల్లో కడియాలు, కాపులు, గజ్జెలతో కూడిన సొమ్ములు ప్రస్తావితమైఉన్నాయి. కాలుక్కోవీరతండై (కాలికి వేసే వీర కడియం) కాప్పుగళ్ (వొత్తులు) వెళ్లిచ్చిఱుచలంగై (వెండి చిరుగజ్జెలు) తంగచ్చిఱుచలంగై (బంగారు చిరుగజ్జెలు) ముత్తుచ్చిఱు చలంగై (ముత్యాలు నిండిన చిరుగజ్జెలు) మణి చలంగై (మణులు పొదిగిన గొలుసులు) బిడ్డలకువేసినట్లుగా తమిళ లాలి పాటలు తెల్పుతున్నాయి.

గృహాలంకరణలు : పండుగలకు, ఉత్సవాలకు, ఇంట్లో శుభకార్యాలు జరిగినపుడు ప్రత్యేకంగా తాము అలంకరించుకోటమేగాక, ఇంటిని కుడా అలంకరించడం ఆనవాయితే.

ఇంటి ముందు చలువ పందిళ్లు వేయడం, మామిడాకులతో తోరణాలు కట్టడం, కర్పూరం సున్నం కలగలిపి చల్లడం, ముగ్గులు వేయడం, గడపలకు పసుపు కుంకుమలు పెట్టడంలాంటి గృహాలంకరణలు తెలుగు లాలి పాటల్లో ప్రతిబింబిస్తున్నాయి.

"సిరిగల్ల ఋషి పల్లె సోమ వీధులలో ముత్యాలు గూర్చిన పందిళ్లలోనూ"

"చలువ పందిళ్లు పరచిరి, తోరణంబులు కట్టిరి

"కర్పూర పుష్పములు ధరియించిరి"

"గడపల పసుపు కుంకుమలు రాసి పూలమాలలు గట్టిరి"

వెండి గుంజలు నిలిపి తమలపాకులతో పందిరేసినట్లు, బంగారు గుంజలునాటి పూలతో పందిరేసినట్లు తమిళ పాటల్లో వర్ణన

"వెళ్ళియిలె కాల్నిఱుత్తి వెట్ఱిలైయాల్ పందలిట్టు
పొన్నాలెకాల్ నిరుత్తి పూవాలె పందలిట్టు"

కొబ్బరి ఆకుల్ని అల్లి వీథంతా పందిరేసినట్లు, వన్నిమరం ఆకులుఅల్లి వాకిలంతా పందిరేసినట్లు వర్ణన

"తెన్నై మరంపిళందు తెరువెల్లామ్ పందలిట్టు
వన్ని మరంపిళందు వాచలెల్లామ్ పందలిట్టు"

దేవాలయాల్లో, పొయిగడ్డ మీద, తలవాకిట ముగ్గులు వేసినట్లు తమిళ పాటలున్నాయి. ప్రతిరోజూ ఉదయం, సంధ్యవేళల్లో తలవాకిట్లో ముగ్గులేయడం తెలుగు తమిళ సమాజాల్లో ఆచారం.

రాళ్లు కొట్టి పొడిచేసి కాళికాదేవి ఆలయం ముందూ ముత్యాలుకొట్టి పొడిచేసి ముత్యాలమ్మ వాకిటోనూ ముగులేసినట్లుగా వర్ణన.

"కల్లిడిత్తు తూళుపణ్ణి కాళి వాచలెంగుమ్ కోలమిట్టు
ముత్తిడిత్తు తూళుపణ్ణి ముత్తాలమ్మన్ వాచ లెంగుమ్ కోలమిట్టు"
వాకిలి అలికి ఎర్రమట్టి పెట్టి వాకిట్లో ముగ్గులేసి నట్లు
"ముట్ఱమ్ మెళ్ళుగి ఎన్కణ్ణే / ముళ్ళుచివప్పాయ్ కోలమిట్టు"

## 5.5 విద్య

పిల్లలకు తల్లి మొదటి గురువు. పరిసరాల్ని పరిచయం చేయడం, పరిచయాల్ని పెంచడం, జ్ఞాన పరిధి విస్తృతి చేయడం, పౌరునిగా తీర్చి దిద్దడంలో తల్లిపాత్ర గణనీయమైంది.

పాలుతాగేటపుడే సీత కష్టాలన్నీ పాటల్లో విన్పింపజేసి భూమిమీద అడుగు పెట్టేపుడే భూరి విద్యలన్నీ నేర్పించేయాలని ప్రబోధిస్తూ లాలి.

"పాలుతాగునపుడే నీకు పాడవలయు సీతాచరితము
భూమి మీద అడుగిడునపుడే భూరి విద్యలు నేరువవలయు"

వేదవిద్య : వేదఘోష, ఆత్మశుద్ధిని మానసిక పరిపక్వాన్ని అందించి శాంతి కాముకుల్ని చేస్తుందని ప్రశస్తి, పసి వయసులోనే వేద విద్య విన్పించాలనీ.........

"పంచెకన్నెలు కూడి పంచ వేదము చదివి"

అకోట్ల తూచెరొ ఉయ్యాలా"

పసి బిడ్డలు పొరాడుతున్నా వచ్చీరాని నడకలు నడుస్తున్నా చావిళ్లలో సరస్వతీ చప్పుళ్లు విన్పిస్తున్నట్లు తల్లి భావిస్తుంది.

"చదువుకొని అమ్మాయి వచ్చెకాబోలు / సరస్వతీ చప్పుళ్లు చావిళ్లలోను"

తమిళ లాలిపాటల్లో బిడ్డకు చదువుకోడానికి కావలసిన తాటాకు తాళపత్రాలూ, రాయడానికి గంటం లాంటివి మేనమామలు, అన్నదమ్ములు తెచ్చియిచ్చినట్లు పాటలున్నాయి.

చాలా రోజులుండే గట్టిదైన తాళ పత్రం తమ్ముడుకి, లెక్కలు రాయడానికి లేతదైన తాళపత్రం తమ్ముడికి

"వండుప్ పణైయోళై తంబిక్కు / వాయ్ వెదుమ్ నల్లోలై

కన్నుప్పణైయోలై తంబిక్కు / కణక్కెళుద నల్లోలై"

ప్రాచీన కాలంలో తాళపత్రాలే గ్రంథరచనలకు ఉపయోగించేవారు. అన్న తమ్ముడికి పట్టుపుస్తకాల్ని, బంగారు పేనా తెచ్చినాడు కాసేపు నిద్రపో అని లాలిస్తుంది.

"పొన్నాలే ఎళుత్తాణి పట్టాలే పుత్తగమామ్

చిన్నణ్ణా కొండు వందాన్ చిరుపొళ్తుదే కణ్వళరాయ్"

మేనమామలు మేనల్లుడికి వెండితో చేసిన పలకనీ, రాయడానికి వైరంతో చేసిన బలపాన్ని తీసుకొని బడిలో చేర్చడానికి నమ్మకంగా వచ్చేస్తారని పాడుతుంది.

"వెళ్ళియాల్ చెయ్ద ఏట్టిల్ వైర ఎళ్తుత్తాణి కొండెళ్తుద

పళ్ళియిల్ చేర్క్కమామన్ పణివుడన్ వందిడువాన్"

మరో పాటలో పచ్చటి తాటాకు మీద అపరంజి గంటంతో ఇష్టమొచ్చినట్లు చేతితో రాయడానికే పుట్టిన కణ్మణివినీవే

"పచ్చై నల్ల పణవోలై పచుం బొన్నాల్ ఎళుత్తాణి

ఇచ్చై కొండు కైయాలే ఎళ్తుదనల్ల పిఱందకణ్ణే."

అచ్చువేసిన పుస్తకాలు, ములుకు (NIB) పెట్టిన పేనా, పేనాపట్టి రాయడానికి మహారాజుకి పుట్టిన బాబువి అంటూ లాలి పాట

"అచ్చడిత్తపుస్తగమామ్ అరుంబువైత్త పేనావుమ్

పేనాపుడిత్తెళుద పేరరచన్ పెత్తకణ్ణో"

మొగలి పూరేకుల్లోని తమిళం చదవను వచ్చావా అంటూ లాలిస్తుంది.

"తాళైమడల్ ఓలైకొండు తమిళ్ పడిక్కవందవనో"

బిడ్డను చదువుల నిలయంగా నేర్చిన వాళ్లకు పుట్టిల్లుగా తలుస్తూ లాలిస్తుంది.

"కల్వికళంజియమో కత్రార్కుత్తాయగమో ......."

పాతకాల [illegible] దేవాలయానికి మతం కట్టించిన పాండ్యరాజు మనవడివేమో అని పాడుతుంది.

"[illegible] / [illegible] పేరన్లే"

సరస్వతీదేవి నీ [illegible] బంగారు బలపం తగినదే నీకు అంటుంది.

"చరస్వతిక్కు [illegible] / పొన్నాల్ ఎళుత్తాణి పొరుందుమ్ పులందిరన్లే"

తల్లి తన చదువు గురించి చెపుతూ పది సంవత్సరాలకే నేను చదువంతా ముగించాను తండ్రీ అంటుంది.

"పత్తువయదుక్కుళ్ళె నాన్ల కణ్ణాణియే / పడిప్పెల్లామ్ ముడిచ్చేన్ల అమ్మా........."

## 5.6 వైద్యం

. సంప్రదాయంగా, నమ్మకం ప్రధానంగా తరతరాలనుంచి వస్తున్న గృహవైద్యమే జానపదవైద్యం. మూలికావైద్యమైనా,నాటువైద్యమైనా, మంత్ర వైద్యమైనా, దిష్టిఅయినా, తంత్రవిద్యతో తగ్గించే విధానమైనా అంతటా ఒక్కటే మూలమంత్రం - నమ్మకం.

**ఉగ్గు :** తల్లిపాలతోపాటు ఆముదం కలిపిన మిశ్రమం ఉగ్గు. బిడ్డకు రోజూ తాగిస్తారు. దీనివల్ల బిడకు మల విసరన సులభంగా అవుతుంది.

"ఉగ్గుపెట్ట నొకదాది ఊపనొకదాది"

**జీర్ణం :** చిన్న పిల్లల వైద్యంలో వాము ప్రాధాన్యం అధికం. వాము అజీర్ణాన్ని పోగొడుతుందని తెలుగు లాలి పాట తెల్పుతుంది.

"పాల పండు తిన్న పాలరుగవన్నీ / వామైన నూరి పొయ్యి ఓ గౌరీదేవి
వాము బాలయ్యకు ఓంకారమన్ని / ఇక సర్వ కాయమయ్యె ఓ సఖిమదేవి"

తమిళంలో అజీర్ణానికి ఏలక్కాయ, అల్లంరసం కలిపి ఎనిమిదిబొట్లు ఇచ్చేదా అని అడుగుతుందో తల్లి.

"ఏలముమ్ ఇంజివారుం కణ్ణే ఉన్నక్కు / ఎట్టు బొట్టు కొడుకట్టుమా"

**పసుపు :** పసుపు చర్మ సంరక్షణిగా క్రిమిసంహారిణిగా ప్రసిద్ధి. చిన్న బిడ్డలకు బాలింతలకు ఒళ్ళంతా పసుపు పట్టించి స్నానంచేయిస్తారు. అందులోనూ కస్తూరి పసుపు బహు గొప్పది.

"మెత్తని కస్తూరి మెయినలుగు పెట్టి"

తమిళంలో శికాయ, ఉసిరికపప్పు, పెసలపప్పు, కస్తూరి కలిపి నూరి బిడ్డకు స్నానం చేయిస్తారు. ఇవన్నీకూడా చర్మ సంరక్షక వస్తువులనీ, క్రిమిసంహారిణులని ప్రసిద్ధి.

"చీమై క్కాయ్ పెళ్ల పెరుపరుప్పు కస్తూరి / అరైత్తు కలిప్పాళామ్.........."

నూనె అంటడం : తెలుగులోనూ తమిళంలోనూ పసిబిడ్డలకు నూనెలు అంటి స్నానం చేయించడంలో శరీరంలోని మలినమంతా వెలికి వచ్చేస్తుంది. చర్మానికి నునుపుదనం ఇస్తుందినూనె. అంతే కాకుండా పుట్టినబిడ్డ శరీరంపై ఉండే నూగు, పక్కులు తొలగిపోతాయి. ఈ అంశం తెలుగు తమిళ పాటల్లో ప్రస్తావితమైఉంది.

"బంగారు గిన్నెలో పాలు నెయ్యి పోసి / సంపంగితైలాన శిరసొప్పనంటి"

తమిళంలో బిడ్డకు స్నానంచేయడానికి నూనెలు తెప్పించినట్లుంది.

"తిరుమంగళం ఎణ్ణైక్కు చీట్టెళ్లుది విట్టాన్"

బియ్యం కడిగి వంచిన నీళ్లని, అన్నం వార్చినగంజిని ప్రత్యేకంగా కుండల్లో భద్రపరుస్తారు. ఈ నీళ్లనేకలినీళ్లు అంటారు. ఈ నీళ్లను రెండురోజులు మురగబెట్టి పశువులకి తాగిస్తారు. పసికందుకు ముఖంపైన ఉండే పురుటి మచ్చలు, నూగులాంటి వెంట్రుకలు, పక్కులు పోయి ముఖం కాంతివంతం కావాలని ఈ నీళ్ళతో మొహం కడుగుతారు. ఈ వైద్యం తెలుగు లాలి పాటల్లో ప్రస్తావితమైఉంది.

"కలినీళ్లతో ముఖకమలములు కడిగి"

తమిళంలో గోరోజనం గురుమాత్ర, పులిపాలు, జింకపాలులాంటి వైద్య విశేషాలూ కన్పిస్తున్నాయి.

భరించలేని తలనొప్పితో బాధపడే బిడ్డకు మందు నూరిపోసేదా గోరోజనం ఇచ్చేదా, గురుమాత్ర ఇచ్చేదా అని ఆలోచిస్తున్న తల్లి కన్పిస్తుంది.

"మండై యడిపొరుక్కలైయా? కణ్ణే ఉన్నక్కు మరుందరైచ్చుప్ పోడట్టుమా
గోరోచనై కొడుక్కట్టుమా కణ్ణే ఉన్నక్కు గురుమాత్తిరై కొడుక్కట్టుమా?"

ఒళ్లంతా నొప్పిగా ఉందా నీకు ఒత్తడం ఇచ్చేదా అని అడుగుతుంది

"ఉడంబెల్లాం నోగిరదోకణ్ణే ఉన్నక్కు / ఒత్తడంనాన్ కొడుక్కట్టుమా"

పులిపాలు : తల్లి పాలు తాగితే పులి తేనుపులు వస్తాయని పులిపాలు తాగించడంవల్ల శౌర్యం కలుగుతుందని పల్లీయులనమ్మకం.

"పొంబళై పాల్ కుడిచ్చా పులిప్పుతట్టి పోగుమిన్ను
పులియై వరవైచ్చు పులివయత్తు చంగెదుత్తు
పులిప్పాల్ ఊట్టియల్లో పులిమోడవిద్దెయెల్లాం
పడిచ్చి విళై యాడవందవనే"

జింకపాలు : మనిషిపాలు తాగడంవల్ల బిడ్డ మందగించి పోతాడని జింకపాలు తాగడంవల్ల చురుకుదనం వస్తుందని తెల్పే లాలి పాట

"మనుషాలు పాలు కుడిచ్చా మందం తట్టి పోగుమిన్ను
మాన్ వరవళైచ్చు మాన్ వయిత్తు చంగెదుత్తు
మాన్పాల్ ఊట్టి యల్లో మాన్పోల విళైయెల్లామ్
మగిళ్దందు విళైయాడవందవనే......"

తల్లికి సంబంధించిన వైద్యంలో పథ్యం తెలుగు పాటల్లో ప్రస్తావితమైఉంది. కొత్తబియ్యం వాతంఅనీ పాతబియ్యంతో చేసిన అన్నం పెడతారు బాలింతకు. పాతబడిన కరివేపాకులో ఘాటు తగ్గి వేడి పెంపొందింప చేస్తుందని పాత కరివేపాకు పథ్యానికి వాడడం పల్లెల్లో నేటికీ వాడుకలో ఉంది.

"పదిఏళ్లనాటి పాత బియ్యం పచ్చాని కమరు

పదిఏళ్లనాటి పాతకరి వేపాకు పచ్చానికి అమరు"

తమిళంలో ప్రసవ సమయాలలో సులభంగా ప్రసవం జరగడానికి కషాయం, వేడినీళ్లు తాగించేవారని తెల్పుతుందిపాట

"కచాయమ్ కుడియామల్ కడైచరుక్కు వాంగామల్

వెన్నీరుమ్ కుడియామల్ వేందన్గె పెట్ ఊడుత్తార్....."

## 5.7 వినోదం

జానపదుల వినోదాలు శారీరక మానసిక వికాస దోహదాలు. ఇవి తరతరాలుగా సంక్రమిస్తాయి. సంతోషింపచేస్తాయి. లాలిపాటల్లో పసిపిల్లలను ఆడించడానికి ఉపయోగించే గిలకలు. ఉయ్యాలకు కట్టే చిలకలు, బంతాటలు, కోలాటాలు, బతుకమ్మ లాటలు, వేట, కథలు చెప్పుకోవడం, జూదం, దాయాలాడడం, వినోదాలు.

ఏడుస్తున్న చిన్న పిల్లల్ని ఏమార్చడానికి, ఏకాగ్రతని కల్పించడానికి ఉయ్యాలకు మధ్యలో రంగురంగుల చిలుక బొమ్మలున్న అట్టను కడతారు. ఉయ్యాల ఆడించినపుడు రంగురంగుల చిలుకల కదలికలు బిడ్డకు ఆహ్లాదాన్నిస్తాయి. తెలుగు తమిళ లాలి పాటలో రంగురంగుల చిలకల్ని చూడండి.

"చిలకల పందిరి తూగుటయ్యాలలో రాగముల పాడి నిన్ను నిదురింప ఊ చెదను........" అంటూ తమిళంలో.....

"నిత్తిరైచెయ్ నిత్తిరైచెయ్ అడివరుం వణ్ణక్కిలిగళ్ కొండ

చిత్తిరంబూ తొట్టిలిలే శిఖామణియే నిత్తిరైచెయ్"

గిలక : హంసల గిలక, రత్నాలగిలక, బంగారు వన్నెల పావీరము, తెలుగు లాలిపాటల్లో గిలకల రకాలు

"అబ్బాయి చేతిది హంసల్ల గిలక"

"అందరి చేతుల్లో హంసల్ల గిలక"

"అబ్బాయి చేతిలో రత్నాల గిలక"

"బంగారు వన్నెల పావీరము చేయించి

బాల చేతికిచ్చిన గాని నిదుర బోడమ్మా"

తమిళ పాటల్లో రంగురంగుల గిలక పగడాల గిలకలున్నాయి.

"వైత్తు విలైయాడ వణ్ణ కిలుకిలుప్పై"

"పట్టాలి తొట్టిల్ పవళ కిలు కిలుప్పై"

[illegible] అపోదాన్నిస్తే, పారాడే పాపాయికి, పరుగులుతీసే చిన్నారికి రకరకాల [illegible]

బంతాట : [illegible] పరమ శివుడు కొట్టిన బంతిని తిప్పికొట్టను వచ్చావా, అలాగే పార్వతీదేవి [illegible] ఆతను వచ్చావా అంటూ బంతాట ప్రస్తావన తమిళంలో ఉంది.

"పాల్ పోల్ సిలపదిక్క, పరమశివన్ పందడిక్క
పందడిక్క పందవర్తే పగుందడిక్క సన్ ఆవనో
ఈక్కపోల్ సిలపదిక్క, ఈశ్వరియాల్ పందడిక్క
పందడిక్క పందవర్తే పగుందడిక్క వందవనో"

చిన్నారికి ప్రేమతో మేనమామ కానుకగా పరుగులు తీసేరైలు బండి తెచ్చివ్వాడట

"ఓట్టి విల్లై యాద ఒయిలారయిల్ వండి"

కథలు : ఊహ తెలిసినప్పటి నుండి ఊకుడు కథ లంటే పిల్లలు చెవికోసుకుంటారు. కథ చెప్పనిదే కనురెప్ప వాల్చరు. కథవింటూ, నిద్రలోకి జారుకుంటారు. ఇంట్లో పెద్దవాళ్లు ఓపికగా కథలు చెపుతూ జోకొడుతూ పిల్లలను నిద్రపుచ్చుతారు. బంగారు బాబు నీవింకానిద్రపోలేదా? నా బిడ్డకు కథ చెప్పే వాళ్ళు లేరా? అంటూ ఓ తల్లి ఆవేదన పడుతుంది.

"ఎన్ కణ్ణాన ఉఱంగల్లైయో ఎన్ కణ్ణుక్కు క్కదై చొల్వార్ ఇల్లైయో"

కోలాటాలాట : కోలాటాలాటల ప్రస్తావన తెలుగులాలి పాటల్లో ఉంది. బాలకృష్ణుడు వాడ వాడల్లో తిరుగుతూ ఆటలాడి పాటలు పాడినట్లు ఈలాలి పాట తెల్పుతోంది.

"కోమటోళ్ల వాడల్లో కోలాలు వేయంగా / ఆటలాడినావంట నాయనా కృష్ణా"

బతుకమ్మ లాట :

"బాపనోళ్ల వాడల్లో బతుకమ్మలాడంగ / పాటపాడినావంట నాయినా కృష్ణా"

అనే చరణాల ద్వారాకోలాటాలూ, బతుకమ్మలాటలు, అనే వినోదాలు కన్పిస్తున్నాయి.

దాయాలాట : దీనినే పాచికలాట అంటారు. దానితో కూడి మేనమామ మంత్రి వాకిట్లో పండు వెన్నెల్లో దాయాలాడుతున్నట్లుగా ప్రస్తావితమైంది.

"మాచిపోల్ నిలవెరిక్క ఎన్ కణ్ణే ఉన్ మామన్ - మందిరిమార్ వాచలిలే
దాచియోద కూడి ఎన్ చెల్వామే దాయమ్ విళైయాడులే"

వేట : తెలుగు తమిళ పాటల్లో బిడ్డ మేనమామల గొప్పతనాల్ని వర్ణించేటపుడు వేట ప్రస్తావన కన్పిస్తుంది.

"అల్లాయి మామల్లు ఎటువంటివారు....
వేట గుర్రాలెక్కి వేటాడువారు"

తమిళ పాటలో పరిగెత్తే జింక పరిగెడుతుంటే మరో తొమ్మిది జింకలు వెనుక పరిగెడుతుంటే శూరుడైన మామ వేటకు పోతున్నాడని మేనమామ వేటకు పోయే తీరు వర్ణించబడి ఉంది.

"ఓడుమ్ మాస్ట్ ఓడ కణ్ణే ఒన్పదుమాన్ పిన్టోడ

వేట్టైక్కు పోరారో ఉంగల్ వీర చూర అమ్మాన్"

జూదం : చీట్లాట ఆడి ఓడిపోయిన వస్తువులన్నీ పోగొట్టుకొని అన్న పానాలు లేకుండా ఇంటికి రాకుండా ఉండే తండ్రిని తలచి బిడ్డ కూడా ఏడుస్తుందట

"నాట్టోడు చేరామల్ నల్ విరుందు ఉణ్ణామల్

చీట్టాడి తోట్టువిట్టు చెట్టియార్ వీట్ తిర్కు

కందిరుక్క చెల్వమగన్ కళంగి అళుగిన్ఱానో!"

తెలుగు తమిళ లాలిపాటల ఆధారంగా తెలుగు ప్రాంతంలో వైష్ణవం, తమిళ ప్రాంతంలో శైవం ప్రాధాన్యం అధికమని స్పష్టమవుతుంది. వివాహాచారాల్లో మేనరికం ప్రాముఖ్యం కలిగివుంది. సంతానం కోసం స్త్రీలు పాటించే ఆచారాలు, మొక్కులు అనేకం. ప్రసవానంతరం తల్లీ బిడ్డలకు పాటించే ఆచారాలు, నామకరణం, ఉయ్యాల్లో వేయడం, చెవులు కుట్టడం వంటి వేడుకల్లోని ఆచారాలు ప్రతిబింబిస్తున్నాయి. బిడ్డ అలంకరణ అందంగా వర్ణింపబడింది. విద్య, వైద్యం, వినోదాలు ప్రస్తావించబడినాయి.

★★★

6.1 పదాలు : తెలుగు తమిళ లాలిపాటల్లోని పదాలు దేశ్యాలు, తత్సమాలు, తద్భవాలు, అన్యదేశ్యాలున్నాయి. దేశ్యాలు ప్రాంతీయ భాషా పదజాలం. ఇవి ఆయా ప్రత్యయాలతో కలసి ఉచ్చరింపబడి ఆప్రాంతభాషకే ఒక విలక్షణతను చేకూరుస్తున్నాయి. సంస్కృత పదాలు తత్సమాలుగా, తద్భవాలుగా ధ్వనిమార్పుల్ని పొందిఉన్నాయి. అన్యదేశ్యాలైన ఆంగ్లపదాలు, హిందూస్థానీ పదాలు, కన్నడపదాలు అరుదుగా కన్పిస్తున్నాయి.

దేశ్యాలు : **తె.** బట్టె, సంబ, బీడు, ఆరడి, అల్లరి, మబ్బు, రైక, పట్టి, నిద్దర, బూచోడు, పిక్కలు

**త.** తేర్, నిలం, వణ్ణం, తొట్టిల్, వడమ్, పందు, కిణ్ణి, తూణ్, ఆత్తిల్, తాళై, వలైయల్, ముదలాలి, వాయ్కాల్, వరప్పు, కిళి, జిమిక్కి, డోలాక్కు.

తత్సమాలు **తె.** శ్రమ, జగం, భాగ్యం, భేరి, లాంఛనము, విధాత.

**తమిళంలో తత్సమ పదాలు రాలేదు.**

తద్భవాలు **తె.** ఆకసము, అయోద్ధి, వారాది, బందుగులు

**త.** అదిట్టమ్, అమర్తి, తలమ్, కలియాణమ్, నాదర్, చముత్తిరమ్, చన్నిది, చామి, చంగు, తిరవియమ్.

అన్యదేశ్యపదాలు : తెలుగు తమిళ లాలిపాటల్లో చోటుచేసుకున్న అన్యదేశ్యపదాల్ని పరిశీలించినపుడు తెలుగు పాటల్లో ఒక్క ఆంగ్లపదం కూడా చోటుచేసుకోలేదు. హిందుస్థానీ పదాలు 2 కన్నడ పదం 1 వున్నాయి. తమిళ పాటల్లో ఆంగ్లపదాలు 6, హిందుస్థానీ పదాలు 3 ఉన్నాయి. అడుగడుగునా అన్యదేశ్యపదాలు చొచ్చుకుపోతున్న నేటి సమాజంలో పసిబిడ్డలకు పాడే ఈ పాటల్లో అన్యదేశ్యపదాలు ఎక్కువగా కన్పించకపోవడం విశేషం.

హిందూస్థానీ పదాలు తె. దస్తీలు, ముస్తాబు.

త. వక్కీల్; తాలూకా; సర్కార్;

కన్నడ పదం తె. హొన్ను (బంగుర)

ఆంగ్లపదాలు త. ఇంగ్లీషుదొరై; కేసై (కేసు); గెవర్నర్ (గవర్నర్); చెయన్ కొట్టార్ (సెయింట్ జార్జికోట); మార్కెట్టు; రయిల్ (రైల్); హైకోర్టు.

**6.2 పద బంధాలు** తె. ఉదా॥ పిండి వంటలు, చీరకుచ్చిళ్ళు, పాపాయిచెక్కులు, ముష్టిబొద్దులు, ఒడిబిడ్డ, ఆట కూటమ్ము, చిప్పలమొలతాడు, కలికిచూపుల్లు, కుచ్చుకుళ్ళాయి, చేతిరుమాలు, పువ్వులతురాయి, స్వాప్నిక మాధుర్యం, పంచాక్షరీ, ఆద్యంతములు, శశివదన, నవమోహనాంగి, పుత్రకామేష్టి, పుత్రశోకాగ్ని, అష్టభాగ్యములు, కన్యార్థి, కిష్టమూరితి, దేవ రాశ్శాలు, అస్సేకాలు

త. అంజనకిణ్ణి, తాయ్మామన్, పలాక్కని, వాళైతోప్పు, చెల్వమగన్, కవరిమాన్, తాలాట్టు, కీరైమరమ్, వెళ్ళిమలై, పుళ్ళిమాన్, చిట్టాణు, ఏట్టోలై అంజడుక్కుమాళియలు అరణ్మనై, చన్ముగన్, చిమ్మాసనమ్, చివలోగమ్, నవరత్నినమ్, నాగపిరట్టై, ఇంగ్లీషుదొరై, గవర్నర్దొరై, చెయన్కోట్టార్.

6.3 ధ్వనిమార్పులు : భాషకు పునాది జానపదం. వాక్సాహిత్యకారులైన జానపదుల అనుభవం నూతన భావాల వ్యక్తీకరణకు, సరికొత్త మాటల ఉత్పత్తికి తోడ్పడుతుంది. జీవద్భాషను పరిశీలించాలంటే పల్లె వాతావరణంలోనే సాధ్యం. సహజమైన వాతావరణంలో సాగుతుంది జానపద భాష. జానపద భాషలోని ఉచ్చారణ, వ్యాకరణ విశేషాలు ప్రామాణిక భాషతో భేదించవచ్చు. భాషకు అసలుసిసలైన పటిష్టతను, విశిష్టతను చేకూర్చే జాతీయాలు, సామెతలు జానపదుల భాషలో తొణికిసలాడుతుంటాయి. నుడిని, నానుడిని పుణికి పుచ్చుకొని ఉంటుంది. ప్రాంతీయతను, ప్రాచీనతను, సంస్కృతిని నిక్షిప్తం చేసుకొని ఉంటుంది.

జానపద భాష స్వేచ్ఛా విహారి. కాబట్టి భాషను సంభాషణా సౌలభ్యం, త్వరితోచ్చారణల కనుగుణంగా జానపదులు మలుచుకుంటారు. అందువల్ల ప్రామాణిక భాషకు, జానపదుల భాషకు ఉచ్చారణ భేదాలు, రూపాంతరాలు ఉంటాయి.

తెలుగు తమిళ లాలిపాటల్లోని ధ్వనుల్లో జరిగిన మార్పుల్ని పరిశీలించినపుడు పదాది, పదమధ్య, పదాంత వర్ణాల్లో వచ్చిన మార్పులు, ద్విత్వాల్లోనూ, సంయుక్తాల్లోనూ కలిగిన మార్పులు అని వర్గీకరించవచ్చు.

**తెలుగు తమిళ లాలిపాటల్లో వచ్చిన ధ్వని మార్పులు :**

| **అచ్చులు :** | | **తెలుగు** | **తమిళం** |
|---|---|---|---|
| | | **/అ/** | |
| పదాది : | అ -> ఆ - | అయ్యేను > ఆయెను | అగప్పడు > అప్పడు |
| పదమధ్య : | -అ ->- ∅ - | అలసి > అల్సి | |
| | - అ ->- ఆ - | ఏడవకు > ఏడాకు | |
| | - అ ->- ఇ - | మరచి > మరిచి | చంద్రన్ > చన్దిరన్ |
| | - అ ->- ఈ - | పగడపు > పగిడీవి | |
| | - అ ->- ఉ - | కౌసల్య > కౌసులియ | |
| | - అ ->- ఎ - | సత్యభామ > సత్తెభామ | దర్చిక్క > దెరిచిక్క |
| | - అ ->- ఏ - | నాంగలి > నాంగేలి | |
| | - అ ->- ఐ - | రవికలు > రైకలు | ఆశ > ఆచై |
| పదాంత : | - అ ->- ఐ | అయోధ్య > అయోద్ధి | |
| | - అ >- ఎ | సంధ్య > సందె | |
| | - అ >- ఐ | | సీమ > సీమై |
| | | **/ఆ/** | |
| పదమధ్య : | - ఆ ->- ఇ - | రత్నాలు > రతినాలు | |
| | - ఆ ->- ఈ - | పగడాలవి > పగిడివి | |
| | - ఆ ->- ఏ - | ఇష్టాము > ఇచ్చేము | |

/ఇ /

| | | | |
|---|---|---|---|
| పదాది : | ఇ - > - ఇ - | ఇపుడు - యిపుడు | |
| | ఇ - > - ఎ - | | ఇరండు > రెణ్డు |
| పదమధ్య : | - ఇ - > - ∅ - | ఉలికిపడు > ఉల్కిపడు | |
| | - ఇ - > - అ - | పచ్చనిచెట్టు > పచ్చనచెట్టు | సన్నిధి > చన్నది |
| | - ఇ - > - ఆ - | జారియాడు > జారాడు | |
| | - ఇ - > - ఈ - | వెండివి > ఎండీవి | |
| | - ఇ - > - ఉ - | - | విట్టు > వుట్టు |
| | - ఇ - > - ఎ - | తొట్టి > తొట్టె | కిణట్ఱిలే > కెణత్తిలే |
| | - ఇ - > - ఒ - | | మిళగాయ్ > మొలగాయ్ |
| పదాంత : | - ఇ > - ఈ | వెలసి > వెలసీ | |
| | - ∅ > - ఇ | | నాయ్ > నాయి |

/ఈ/

| | | | |
|---|---|---|---|
| పదమధ్య : | - ఈ - > ఈ - | వీపున > ఈపున | - |
| | - ఈ - > ఊ - | - | వీడు > ఊడు |

/ఉ/

| | | | |
|---|---|---|---|
| పదాది : | ఉ - > ఒ - | | ఉరల్ > ఒరల్ / |
| పదమధ్య :- | - ఉ - > - ∅ - | ఊరుకో > ఊకో | |
| | - ఉ - > - అ - | లవుడన్న > లవ్వన్న | |
| | - ఉ - > - ఆ - | పావురాలు > పార్వాలు | |
| | - ఉ - > - ఇ - | నిముషము > నిమిషము | పుల్లు > పిల్లు |
| | - ఉ - > - ఊ - | పాలకులు > పాలకూలు | |
| | - ఉ - > - ఒ - | - | కుళన్దై > కొళన్దై |
| | - ఉ - > - ఓ - | నీళ్ళుపోసి > నీళ్లోసి | |
| పదాంత : | - ఉ > - ఇ | ఎందులకు > ఏటికి | |
| | - ఉ > - ఈ | మాకు > మాకీ | |
| | - ఉ > - ఎ | అడుగుదాము > అడుగుదామె | |

/ఊ/

| | | | |
|---|---|---|---|
| పదాది : | ఊ - > - ఊ - | ఊరు > వూరు | |

/ఋ/

| | | | |
|---|---|---|---|
| పదమధ్య : | - ఋ - > - ఇ - | - | అదృష్టః > అదిట్టమ్ |

### /ఎ/

| | | | |
|---|---|---|---|
| పదాది : | ఎ -> అ - | | ఎల్లోరుమ్ - అల్లారుమ్ |
| | ఎ -> ఆ - | ఎక్కడికి > యాడికి | |
| | ఎ -> ఏ - | ఎందులకు > ఏటికి | |
| | ఎ -> - ఎ - | ఎటువంటి > యెటువంటి | |
| పదమధ్య : | - ఎ -> - ఆ - | గిన్నె > గిన్యా | |
| | - ఎ -> - ఉ - | అడిగెదము > అడుగుదాము | |
| | - ఎ -> ఎ - | వెండివి > ఎండివి | |
| | - ఎ -> - ఒ - | | మెల్ల > మొల్ల |
| పదాంత : | - ఎ > - ఇ | గద్దె > గద్ది / పంచె > పంచి | |

### /ఏ/

| | | | |
|---|---|---|---|
| పదమధ్య : | - ఏ -> - అ - | కైకేయి > కైకమ్మ | |
| | - ఏ -> - ఆ - | చేయగా > శాయగా | |
| | - ఏ -> - ఎ - | | దేవయాని > దెయ్‌వానై |
| | - ఏ -> ఏ - | వేలు > ఏలు | |
| | - ఏ -> -ఓ | | మేళం > మోళమ్ |

### / ఐ /

| | | | |
|---|---|---|---|
| పదాది : | ఐ -> అ - | | ఐమ్‌బదు > అమ్‌బదు |
| | ఐ -> అయి - | ఐదు > అయిదు | |
| పదమధ్య : | - ఐ -> - అయి - | పైకొంగు > పయికొంగు | |
| | - ఐ -> - ఎ - | | వైత్త > వెచ్చ |
| పదాంత : | - ఐ > - అ | | పిళ్లై > పుళ్ళ / ఓలై > ఓల |

### / ఒ /

| | | | |
|---|---|---|---|
| పదాది : | ఒ -> - ఒ - | ఒక్కడే > వొక్కడే | - |
| పదమధ్య : | - ఒ- > -ఉ- | - | కొడుత్తల్ > కుడుత్తల్ |
| | - ఒ- > -ఓ- | మొరటు > మోటు | - |

### / ఓ /

| | | | |
|---|---|---|---|
| పదమధ్య : | - ఓ -> - అ - | - | ఎల్లోరుమ్ > అల్లారుమ్ |
| | - ఓ -> - ఉ - | - | లోకం > ఉలగమ్ |

### / ఔ /

| | | | |
|---|---|---|---|
| పదమధ్య : | - ఔ -> - అవు - | కౌసల్యా - కవుసల్యా | |

హల్లులు :

| | | | |
|---|---|---|---|
| | | / క / | |
| పదాది : | క -> గ - | కట్టె > గట్టె | అధికారి > అదిగారి |
| | క -> న - | | కస్తూ.రి > నస్తూ.రి |
| పదమధ్య : | - క ->- గ - | తానుకోరి > తాగోరి | |
| | - క->- చ- | లక్ష్మమ్మ > లచ్చమ్మ | |
| | - క ->- త - | భక్తితో > బత్తితో | |
| | | / ఖ / | |
| పదమధ్య : | - ఖ ->- క - | శంఖంలో > శంకులో | దుఃఖం > దుక్కమ్ |
| | - ఖ ->- గ - | సుఖం > సుగం | శంఖు > చఙ్గు |
| | | / గ / | |
| | - గ ->- క - | చిగురున > చికురున | |
| | - గ ->- వ - | నలుగురు > నలువురు | మగన్ > మవన్ |
| | | / ఘ / | |
| పదాది : | ఘ -> గ - | | ఘల్లు ఘల్లు > గల్లు గల్లు |
| పదమధ్య : | | | |
| | - ఘ ->- గ | రఘురామలు > రగురాములు | మేఘమ్ > మేగమ్. |
| | | / చ / | |
| పదాది : | చ -> స - | చిరుమోము > సిరిమోము | - |
| | చ -> జ - | చూసేవు > జూసేవు | - |
| | చ -> త - | చిన్నగా > తిన్నగా | - |
| పదమధ్య : | - చ ->- స | రామచిలుకలు > రామసిలకలు | |
| | | / ఛ / | |
| పదాది : | ఛ -> సా - | ఛాయ / సాయ | |
| | | / జ / | |
| పదమధ్య : | - జ ->- చ | రాజ > రాచ | నిజకరుణర్ > నిచకరుణర్ |
| | | / ట / | |
| పదాది : | ట -> త - | | టేక్కు > తేక్కుమరమ్ |
| పదమధ్య :- | ట ->- ∅ | కోలాటాలు > కోలాలు | |
| | | / ఠ / | |
| పదమధ్య | - ఠ ->- ట - | దశకంఠు > దశకంటు | |
| | | / డ / | |
| | - డ ->- ∅ - | - | వేండుమ్ > వేణుమ్ |
| | - డ ->- ట - | అంగడిలో > అంగట | - |
| | - డ ->- ణ - | | వేండుమ్ > వేణుమ్ |
| | - డ ->- వ - | లవ్వుడన్న > లవ్వన్న | - |
| | - డ ->- ళ - | | పగడం > పవళమ్ |

| | | | |
|---|---|---|---|
| | | / ఢ / | |
| పదమధ్య : | - ఢ - > - డ - | రూఢియైన > రూడైన | |
| | | / ణ / | |
| పదమధ్య : | - ణ - > - న - | బ్రాహ్మణ > బాపన | |
| | | / త / | |
| పదాది : | త - > ద - | తోవ > దోవ | జాతి > జాది |
| పదమధ్య : | - త - > - చ - | మత్స్యం > మచ్చెం | |
| | - త - > - ద - | సొంతం > సొందం | |
| | | / థ / | |
| | - థ - > - త - | పార్థసారథి > పార్తసారది | |
| | | / ద / | |
| | - ద - > - చ - | మాదం > మాచం | |
| | | / ధ / | |
| పదాది : | ధ - > ద - | ధోరణి > దోరణి | |
| పదమధ్య : | - ధ - > - ద - | బాధ > బాద | అధికం > అదిగమ్ |
| | | / న / | |
| పదమధ్య : | - న - > - య - | గిన్నె > గిన్యా | |
| | - న - > - ల - | జన్మం > జల్మం | |
| | - న - > - ట - | కన్నాను > కంటి | |
| | - న - > - ణ - | కన్నాను > కంటి | అర్జున్ > అర్జుణర్ |
| | | / ప / | |
| పదాది : | ప - > - వ - | | తపస్ > తవచు |
| | | / బ / | |
| పదాది : | బ - > వ - | | బెల్లం> వెల్లమ్ |
| | | / భ / | |
| పదాది : | భ - > బ - | భూమి > బువి | |
| | భ - > వ - | | భీమ > వీమర్ |
| పదమధ్య : | - భ - > బ | విభూది > విబూది | |
| | | / మ / | |
| | - మ - > - ణ - | | సింహం - సిఙగమ్ |
| | - మ - > - ప | బ్రాహ్మణ - బాపన | |
| | - మ - > ∅ - | ఏమిరా > ఏరా | |
| | | / య / | |
| పదాది : | య - > ∅ | | యానై > ఆనై / యారుమ్ > ఆరుమ్ |
| పదమధ్య : | - య - > - ∅ | [illegible] > [illegible] | |

| | | | |
|---|---|---|---|
| | - య - > - చ - | కాయు > కాచు | ఉయిర్ > ఉచుర్ |
| | - య - > - త - | సత్యభామ > సత్తెబామ | |
| | - య - > - ద | అయోధ్య > అయోద్ది | |
| | - య - > - వ - | దివ్య > దివె | |
| | - య - > - శ - | రహస్యాలు > రాశ్శాలు | |
| | | / ర / | |
| పదా[illegible] | ర - > - ర - | | రామన్ - ఇరామన్ |
| పదమధ్య | - ర - > - () - | ఊరుకో > ఊకో | |
| | - ర - > - క - | కూర్చో > కూకో | |
| | - ర - > - చ - | కూర్చోని > కూచ్చోని | |
| | - ర - > - ద - | నిద్రపో > నిద్దరో | |
| | - ర - > - ల - | నరసింహ > నలసింహ | తురుక్కన్ > తులుక్కన్ |
| | - ర - > - ప - | ఓర్చలేను > ఓపలేను | |
| | | / ల / | |
| పదాది : | ల - > న - | లేదు > నేదు | |
| | ల - > డ - | | లోలక్కు > డోలక్కు |
| పదమధ్య | - ల - > - య - | అల్లినాడు > అల్యాడు | |
| | - ల - > - ళ - | | తులసి > తుళచ్చి |
| | | / ళ / | |
| పదమధ్య : | - ళ - > - ల | నీళ్ళకు > నీల్లకు | కళ్యానమ్ > కలియానమ్ |
| | | / వ / | |
| పదాది : | వ - > ∅ | వీధిలో > ఈదిలో | వుదిరమ్ > ఉదిరమ్ |
| | వ - > య | వేసుకో > యేసుకో | |
| పదమధ్య : | - వ - > ∅ | ఏడవకు > ఏడాకు | |
| | - వ - > - డ | గురువు > గురుడు | |
| | - వ - > గ | బంధువులు > బందుగులు | |
| | - వ - > య | ఇవ్వవే - ఇయ్యవే | కోవిల్ > కోయిల్ |
| | | / శ / | |
| పదాది : | శ - > న - | శనగలు > సెనగలు | |
| | శ - > చ - | | శని > చని |
| పదమధ్య : | - శ - > - చ | | ఈశ్వర్ > చువరర్ |
| | - శ - > - స | వశిష్టుని > వసిష్టుని | |
| | | / ష / | |
| పదాది : | ష - > చ | షట్కుగా > చట్కుగా | |
| పదమధ్య : | - ష - > ట | పుత్రకామేష్టి > పుత్రకామేట్టి | |
| | - ష - > - వ | వశిష్టుని > [illegible] | |

/ స /

| | | | |
|---|---|---|---|
| పదాది : | స -> చ - | సుద్దులాడు > చద్దులాడు | సంతతి > చన్తది |
| పదమధ్య : | - స -> - చ - | ఇస్తామూ > ఇచ్చేము | |
| | - స -> - శ - | రహస్యాలు > రాశ్యాలు | |

/ హ /

| | | | |
|---|---|---|---|
| పదాది : | హ > ∅ | హాయమ్మ > ఆయమ్మ | |
| పదమధ్య : | - హ -> - గ - | | మహిమ > మగిమ |
| | - హ -> - ప - | బ్రాహ్మణ > బాపన | |
| | - హ -> - మ - | సంహరించి > సమ్మరించి | |

/ ఱ /

| | | | |
|---|---|---|---|
| పదమధ్య : | - ఱ -> - న - | | నిన్ఱు > నిన్ను |
| | - ఱ -> - త - | | ఊఱ్ఱు > ఊత్తు |
| | - ఱ -> - ర - | గౌఱెలు > గౌరియలు | |

'ళ' మూల ద్రావిడభాషా వర్ణాల్లో నుండి వచ్చిన వర్ణం. తమిళభాష మాత్రమే నేటికీ ఈ వర్ణాన్ని నిలుపుకొని ఉంది.

| | | |
|---|---|---|
| - ళ -> - య - | | మళైక్కు > మయక్కు |
| - ళ -> - ళ - | | పళమ్ > పళమ్ |

**తెలుగు తమిళ లాలిపాటల్లో అద్విరుక్త రూపాలు ద్విరుక్తాలుగా మారినవి :**

| | | |
|---|---|---|
| - మ -> మ్మ | నిమిషము > నిముసమ్ము | |
| - క -> క్క | - | జాజికాయ్ > జాదిక్కా |
| - ఖ -> క్క | - | దుఃఖం > దుక్కమ్ |
| - ల -> - ల్ల | తాతల > తాతల్ల | - |
| - స -> చ్చ | - | తులసి > తులచ్చి |

**తెలుగు తమిళ లాలిపాటల్లో ద్విత్వాలు భిన్న ద్విత్వాలుగా మారినవి :**

| | | |
|---|---|---|
| త్త > చ్చ | - | అడిత్త > అడిచ్చ |
| - వ్వ -> య్య - | ఇవ్వవే > ఇయ్యవే | - |
| ఱ్ఱ > చ్చ | - | ఆయిఱ్ఱు > అచ్చి |
| ఱ > త | - | ఊఱ్ఱు > ఊత్తు |

**తెలుగు తమిళ లాలిపాటల్లో ద్విత్వాలు అద్విరుక్తాలైనవి :**

| | | |
|---|---|---|
| - క్క -> ద స్క - | ఎక్కడికి > ఏతావు | |

- ద్ద - > - ద -　　పెద్ద పిల్ల > పెదపిల్ల

- మ్మ - > - మ -　　నాయమ్మ - నాయమ

తెలుగు తమిళ లాలిపాటలోని దీరుకాలు సంయుక్తాలైనవి :

| | |
|---|---|
| న్నై > న్యా | గిన్నె > గిన్యా |
| న్న > ంటి | కన్నాను > కంటి |
| ల్లా > ల్యా | అల్లాడు > అల్యాడు |
| ళ్ళు > ళ్లు | నీళ్ళు > నీళ్లు |

తెలుగు తమిళ భాషల్లోని ప్రామాణిక సంయుక్తాలు లాలిపాటల్లో ద్విత్వాలుగా మారినవి :

| | | |
|---|---|---|
| - క్త - > - త్త - | భక్తితో > బత్తితో - | |
| క్య > క్క | | మాణిక్యం > మాణిక్కమ్ |
| క్ష - > - చ్చ - | | లక్షణం > లచ్చణమ్ |
| - చ > - చ్చ - | | ఇచ్చ > ఇచ్చై |
| - జ - > - చ్చ - | | రాజ్యం > రాచ్చియమ్ |
| - త్న - > - త్త - | | రత్నం > రత్తినమ్ |
| - త్య - > - చ్చ - | పత్యానికి > పచ్చానికి | - |
| - త్య - > - త్త - | ముత్యాలు > ముత్తెములు | ముత్యం > ముత్తియమ్ |
| - త్ర - > - త్త - | - | పుత్రః > పుత్తిరన్ |
| - త్స - > చ్చ - | మత్స్యావతారం > మచ్చేవతారం | - |
| - ద్ర - > - త్త - | - | రుద్రాక్షం > ఉత్తిరాట్చమ్ |
| - ద్ర - > - ద్ద - | నిద్ర - నిద్దర | సముద్రం > సముద్దిరమ్ |
| - ధ్య - > - ద్ద - | అయోధ్య - అయోద్ది | - |
| - ణ్య - > - ణ్ణ - | - | పుణ్యం > పుణ్ణియమ్ |
| - ంహ - > - మ్మ - | సంహరించి > సమ్మరించె | సింహాసనం >చిమ్మాచనమ్ |
| - ష్ట - > - ట్ట - | దిష్టి > దిట్టి | అదృష్టమ్ > అదిట్టమ్ |
| - స్త - > - చ్చ - | ఇస్తాము > ఇచ్చేము | - |
| - స్త - > - త్త - | తెస్తాది > తెత్తాది | పుస్తకం > పుత్తగమ్ |
| - స్య - > - శ్శ - | రహస్యాలు > రాశ్శాలు | |
| - ర్చ - > - చ్చ - | కూర్చో - కూచ్చో | |
| - వ్య - > - వ్వ - | దివ్య > దివ్వె | |

తెలుగు తమిళ లాలిపాటల్లోని సంయుక్తాలు వేరు సంయుక్తాలుగా మార్పు చెందినవి :

| | | |
|---|---|---|
| - ర్చ - > - ర్స - | ఏడ్చేవు > యేడ్సేవు | |
| - క్ష - > - ట్చ - | | రుద్రాక్షం > ఉత్తిరాట్చమ్ |
| - [illegible] - > - [illegible] - | | [illegible]గా > చన్మగా |

| | | | |
|---|---|---|---|
| | ంత - > - ంద - | | సంతతి > సన్దది |
| | ంచ - > - ంచ - | | అచ్చెందు > అచ్చెఞ్చు |
| | ంహ - > - ంగ | | సింహం > సిఙ్గమ్ |
| | శ్వ - > - స్వ - | | రామేశ్వరం>ఇరామేస్వరమ్ |
| | ష్ణ - > - స్న - | కృష్ణ - కిస్న | |
| | స్థ - > స్త - | | స్థలం > స్తలమ్ |
| | ర్చి - > - ర్తి - | | అమర్చి > అమర్తి |
| | ర్చ - > - ర్చ్వ - | | అర్చుగర్ > అర్చ్చుగణార్ |
| | ర్జ - > ర్చ | | అర్జునుడు > అర్చ్చుణరో |
| | ర్థ - > ర్త | | తీర్థం > తీర్తమ్ |

తెలుగు తమిళ భాషల్లోని సంయుక్తాలు లాలిపాటల్లో అసంయుక్తాలు కావడం :

| | | | |
|---|---|---|---|
| పదాది : | జ్యో > జో | జ్యోతి > జోతి | జ్యోతి > జోది |
| | ద్ర > తిర | | ద్రవ్యం > తిరవియమ్ |
| | బ్రా > బా | బ్రాహ్మణ > బాపన | - |
| | శ్ర > చిర | | శ్రమ > చిరమమ్ |
| | స్వ > చొ | | స్వర్ణ > చొర్ణ |
| | వ్యా > వియా | | వ్యాపారం > వియాబారమ్ |
| పదమధ్య | ద్ర > దు | నిద్ర > నిదుర | |
| | ంగా > గా | పూయంగా > పూయగా | |
| | న్ద > టి | ఎందుకు > యేటికి | |
| | జ్ర > యి | | వజ్రం > వయిరమ్ |
| | త్స > చ | | వత్సరం > వరుచమ్ |
| | హ్మ > ప | బ్రాహ్మణ > బాపన | - |
| | శ్వ > చువ | | ఈశ్వరన్ > ఈచువరరు |
| | శ్య > చి | | వేశ్య > వేచి |
| | ళ్యా > ళియా | | కళ్యాణం > కలియాణమ్ |
| | ల్య > లియ | కౌసల్య > కౌసులియ | |
| | ర్చో > కో | కూర్చో > కూకో | |
| | ర్మ > రుమ | - | ధర్మం - దరుమమ్ |
| | ర్య > రియ | - | సూర్యుడు > చూరియనార్ |
| | ర్శి > రి | - | దర్శించు > దెరిచిక్క |

తెలుగు భాషలో అసంయుక్త రూపాలు లాలిపాటల్లో సంయుక్తాలుగా కన్పించేవి :

| | | |
|---|---|---|
| అలసి > అల్సి | ఆరుగురు > ఆర్గురు | ఉలికిపడు > ఉల్కిపడు |

[illegible] > [illegible]    కలవరించె > కల్వరించె    కలిగితే > కల్గితే

తెలుగు, తమిళ భాషలలోని మూడు వర్ణాల సంయుక్తాలు లాలిపాటల్లో పొందిన మార్పులు :

| | | |
|---|---|---|
| క్ష్మ | లక్ష్మణ > లచ్చుమయ్య | లక్ష్మణర్ > లెట్చుమణర్ |
| [illegible] | పాళిందు > పాలిళ్ళు | - |
| ంద్ర | చంద్రుడు > చందురుడు | చంద్రన్ > చన్‌దిరన్ |
| ంధ్య | సంధ్య > సందె | - |

తెలుగు తమిళ లాలిపాటల్లోని ధ్వనిమార్పుల్ని సూత్రబద్ధం చేసినపుడు వర్ణ సమీకరణం, వర్ణవ్యత్యయం, స్వరభక్తి, స్వరలోపం, లోపదీర్ఘత, వర్ణలోపం, వర్ణాగమం, వర్ణాదేశం, పూర్వశ్రుతి, అనియతోచ్చారణ, శ్వాసనాద వినిమయం, అల్పప్రాణం మహాప్రాణంగా మహాప్రాణం అల్పప్రాణంగా మారడం, మూర్ధన్యం దంత్యంగా మారడం కన్పించాయి.

**వర్ణసమీకరణం :** భిన్న లక్షణాలు గల రెండు వర్ణాలు ఏకలక్షణాలు గల వర్ణాలుగా మారడం వర్ణసమీకరణం. ఇవి మూడు విధాలు పురోగామి, తిరోగామి, పరస్పర వర్ణ సమీకరణం.

**పురోగామి వర్ణ సమీకరణం :** పూర్వ వర్ణ ప్రభావం వల్ల పరవర్ణం పూర్వవర్ణ లక్షణాల్ని పొందడం.

| తెలుగు | తమిళం |
|---|---|
| అయోధ్య > అయోద్ది | అదృష్టమ్ > అదిట్టమ్ |
| సంహరించె > సమ్మరించె | చెల్వం > చెల్లమ్ |

**తిరోగామి వర్ణ సమీకరణం :** పరవర్ణ ప్రభావం వల్ల పూర్వవర్ణం పరవర్ణ లక్షణాల్ని పొందడం.

| | |
|---|---|
| దిష్టి > దిట్టి | వర్ణ > వణ్ణ |
| తెస్తాది > తెత్తాది | పుస్తకం > పుత్తగమ్ |

**పరస్పర వర్ణ సమీకరణం :** పదంలోని పూర్వవర్ణ ప్రభావం పరవర్ణం మీదపడి తిరిగి పరవర్ణ ప్రభావం పూర్వ వర్ణంమీద పడడం.

సిమ్‌హమ్ > సిఙ్‌గమ్

**వర్ణ వ్యత్యయం :** రెండు వర్ణాలు పరస్పరం స్థానం మార్చుకోవడం.

| | |
|---|---|
| పావురాలు > పార్వాలు | లోకం > ఉలగమ్ |
| తగులు > తలుగు | ఇరండు > రెణ్‌డు |

**స్వరభక్తి :** సంయుక్తాక్షరం మధ్య ఒక అచ్చు వచ్చి చేరడం.

| | |
|---|---|
| నిద్ర > నిదుర | |
| రత్నాలు > రతనాలు | శ్రమ > చిరమమ్ |

**ఆది స్వరాధిక్యం :** తమిళ భాషలో పదాది 'ర' 'ల' కారం ముందు ఆది స్వరాధిక్యం ఎక్కువగా కన్పిస్తుంది.

రామేశ్వరం > ఇరామేశ్వరమ్

లక్ష్మణన్ > ఇలక్కుమనన్

| | | | |
|---|---|---|---|
| | తో: గొలుసుతో | | ఓడు: సామి ' డు |
| | తోడ: వేణునాదంబుతోడ | | ఉడన్: పొరుమెయుడన్ |
| | తోడుత : ఎలమి తోడుత | | |
| | తోను: చెల్లెళ్ళ తోను | | |
| | తోడుత: ఎలమితోడుత | | |
| | తోటి: తలతోటి జననమైతే | | |
| చతుర్థీ విభక్తి : | | | |
| -కై,-కొఱకు,-కోసరము: | కై : హిరణ్యాక్షుని కొఱకై | క్కాగ : | ఉనక్కాగ |
| | కొఱకు: నీ కొఱకు | | |
| | కోసరము : మామ లేడి కోసరము | | |
| పంచమీ విభక్తి: | | | |
| -కన్న,-బట్టి : | నీకన్న నాకెవ్వరయ్యా | -విడ,-పొరుత్తు | అమ్మాన్నైవిడ |
| | ఆపదలను బటి | | పాటనారెపొరుత్తు |
| షష్ఠీ విభక్తి : | | | |
| -కి,-కు,-లో | కి : తండ్రికి | -అల్,-ఇన్,-ఉడ,-ఓడ, | అల్: ఎజగళ్ |
| -లోన,-లోను,-లోపల : | కు : జనకునకు | -ఇల్,-ఇలే,-క్కు: | ఇన్: పాదత్తిన్ |
| | | | ఉడ: చోళరుడ |
| | లో: అయోధ్యలో | | ఓడ: అమ్మాలోడ |
| | లోన: అడవిలోన | | ఇల్: అడుప్పిల్ |
| | లోను: ఇందరందరి లోను | | ఇలే: కానలిలే |
| | లోపల: అంగీ లోపల | | క్కు: అప్పావుక్కు |
| సప్తమీ విభక్తి : | అందు : చరణమందు | | అర్కు : |
| -అందు,-న : | న : గర్భమున | | అర్కు: కరప్పదర్కు |

నామవాచకానికి, నామవాచకానికీ; నామవాచకానికీ క్రియకీ మధ్య గల సంబంధాన్ని బోధించే కాలార్థక, స్థలార్థక ప్రత్యయాలున్నాయి. ఇవి ఉపర్యర్థకాలు, అవధ్యర్థకాలు, సమీపార్థకాలు, సామ్యార్థకాలు, సహార్థకాలు.

| | | |
|---|---|---|
| ఉపర్యర్థకాలు :- | పైన,-మింద/మీద | మేల్ |
| | పాన్పుపైన | కుఱతిమేల్ |
| | ఇక మింద | |
| | ఏడుకొండలమీద | |
| అవధ్యర్థకాలు :-దాకా/దంక | | -వరయిల్,-వరై |
| | పాలరుగుదాక | పాడుమ్‌వరై |
| | అమ్మవచ్చేదంక | పోయ్‌వరుమ్ వరైయిల్ |
| సమీపార్థకాలు : | -కడ/కాడ,-దగ్గిర-వద్ద | -కిట్టె,-యిడమ్ |
| | సముద్రాల కడను | మెల్లియలార్‌కిట్టె (కడ) |
| | గుళ్ళకాడ | వళ్ళియిడమ్(దగ్గిర) |

| | | |
|---|---|---|
| నిర్ణీత సమీపార్థకం : | -వరకు | -వరై |
| | కలియుగాది వరకు | ఇదువరై |
| సహార్థకం: | -కూడా | -యామ్,-క్కుమ్,-రుమ్ |
| | తండ్రులకుకూడా | అదై యుమ్ |
| | | ఆరామిరవర్క్కుమ్ |
| | | చన్‌దిరరుమ్ |
| మానార్థకం: | -ఎడు | |
| | చేరెడు, పుట్టెడు | — — |
| స్థలార్థకం : | -గుండా,-వద్ద | -ఇడమ్ |
| | ఎదురుగుండా | కొళ్లన్‌దైయిడమ్ |
| | కోనేటివద్ద | పరమనిడమ్ |
| సామ్యార్థకం: | -వలె,-లాగ,-పోలు | -పోల్,-మాదిరి |
| | మగనివలె | ఈక్కిపోల్ |
| | చంద్రుణ్ణిబోలు | కిళవనైమాదిరి |
| | అందరిలాగ | |

**ఔపవిభక్తికాలు :** నామవాచకాల మీద విభక్తి ప్రత్యయాలు చేరేముందు కొన్ని ప్రత్యయాలు చేరతాయి. వీటినే ఔప విభక్తిక ప్రత్యయాలంటారు. వీటికి ప్రత్యేకార్థం లేదు. ప్రత్యయాలు చేరేటపుడే కాకుండా సంబంధార్థాల్ని తెలిపేటపుడు కూడా ప్రాతిపదికలపై ఉప విభక్తికాలు చేరతాయి. ఇ, టి, ంటి, తి, అ లు ఉప విభక్తులు, ఇవి చేరిన రూపాలను ఔపవిభక్తికాలంటారు.

ఇ: మావారు+ని > మావారిని >మావార్ని
ఊరు+కి > ఊరికి

టి: రోలు+కి > రోటికి
కోనేరు+లో >కోనేటిలో >కోనేట్లో

ంటి: ఇల్లు+కి > ఇంటికి

తి: నెయ్యి > నేతిమిఠాయిలు
చెయ్యి > చేతిలో

అ: తాతలు+కు తాతలకు
యాదవులు+ను

**బహువచన :** ద్రావిడ భాషల్లో కళ్,ళ్,ర్ బహువచన ప్రత్యయాలున్నాయి. ఏక వచనరూపాలు ఏమార్పు చెందకుండా బహువచన ప్రత్యయం చేరిన రూపాలు రెండు భాషల్లోను ఉన్నాయి. తెలుగులో బహువచన ప్రత్యయం నిత్యం - తమిళంలో వైభాషికం

తెలుగులో -లు తమిళంలో -కళ్ అనే ప్రత్యయాలు బహుళ ప్రచారంలో ఉన్నాయి.

| | |
|---|---|
| -లు | -కళ్ |
| నారచీర+లు, రాతిరేకు+లు | చోలై+కల్, అచ్చై+కళ్ |
| | -∅ ఇలైఅడ, ఇలైయుదిర |

అకారంత పదాలపై చేరే - లు ద్విత్వం కావడం

జోల+లు జోలల్లు; కోరిక+లు కోరికల్లు

పదాంత అచ్చులోపించి సమీకరణ పొందినరూపాలు :

చీదర+లు చీదర్లు; బార+లు బార్లు

బహు వచన ప్రత్యయం -లు చేరేటపుడు ఇకారాంత పదాల చివరి అచ్చు ఉత్వం కావడం :

పక్షి+లు పక్షులు; హారతి+లు హారతులు

పదాంత అచ్చులోపం ద్విత్వం అద్విరుక్తం కావడం :

పుట్ట+లు పుట్లు

చెయ్యి+లు అనే రూప సాధనంలో ఔపవిభక్తికం - తి చేరి చేతి+లు గానూ, పదాంత ఇకారం ఉకారంగా మారడం వల్ల చేతులు రూపం ఏర్పడింది.

పదాంతంలో ఇకారాంత ల,డ,లు ళ గా మారడం :

వాకిలి+లు వాకిళ్ళు; గుడి+లు గుళ్ళు

ము వర్ణం లోపించి పూర్వ వర్ణం దీర్ఘం కావడం :

రత్నము+లు రత్నాలు; బహుమానము+లు బహుమానాలు

లోపించనవి :

గోత్రము+లు గోత్రములు; వస్త్రము+లు వస్త్రములు

పదాంతంలో ఉకారాంత ర, ల, డ, లు మూర్ధన్య ళ కారంగా మార్పు చెందడం :

గోరు+లు గోళ్ళు; కాలు+లు కాళ్ళు; ఏడు+లు ఏళ్ళు

నిత్య బహువచన రూపాలు :

నీళ్ళు; పాలు; పెసలు

**గౌరవారకాలు : తె. -రు, -లు, -వారు, -గారు,** **త. -అర్, -ఆర్, -ఆళ్, -మార్**

-రు : ఒకరు

-లు : అవనిజనాబులు

-వారు : రాములవారు

- గారు బావగారు :

-అర్ : వడివేలర్

-ఆర్ : ఇందిరనార్

-ఆళ్ : ఈశ్వరియాళ్

-మార్ : అత్తైమార్

**స్త్రీ ప్రత్యయాలు :తె. -ఆలు, -కత్తె, -సాని,** **త. -ఆళ్, -ఆర్, -మార్, -అచ్చి**

-ఆలు : ఉత్తమురాలు

-కత్తె : చెలికత్తె

-సాని : మంత్రసాని

-ఆళ్ : ఉత్తమియాళ్

-ఆర్ : వళ్ళియారు

-మార్ : అత్తైమార్

-అచ్చి : మరుత్తువచ్చి

వ్యతిరేకార్థకాలు : తెలుగు, తమిళ లాలిపాటల్లోని వ్యతిరేకార్థ బోధక రూపాల్ని పరిశీలించినపుడు వ్యతిరేక ప్రత్యయాలు, స్వతంత్ర వ్యతిరేకార్థ సూచక రూపాలు కన్పిస్తున్నాయి

| | | |
|---|---|---|
| తె. | -అ,-అక,-కూడదు-,-గాదు,-గాక,-బోకు,<br>-లేక,-లేని,-లేరు,-లేదు,-రాదు,-వద్దు | త. -అల్,-అద,-కూడాదు,-ఆ<br>-ఇల్లా,-ఇల్లై,-వేండామ్,-అదే |
| | -అ- : ఏడవకు | |
| | -అక : రవ్వ చేయక | -అల్ : వాడామల్ |
| | - | -అద : తేడాద |
| | -గాక : అలవిగాక | - |
| | -గాదు : నీరుగాదనిపించెనూ | - |
| | -కూడదు: తినకూడదు | -కూడాదు : పేచక్కూడాదు |
| | -బోకు : చూడబోకు | - |
| | -రాని : మాటలురాని | -ఆ :వాయ్ పేచా |
| | -లేక : వేడ్కలేక | - |
| | -లేని : ఆద్యంతములులేని | -ఇల్లా : కణువిల్లా |
| | లేరు : సాటెవ్వరులేరు | - |
| | లేదు : నిలువలేదు | ఇల్లై : అడిక్కవిల్లై |
| | రాదు : ఏడవగరాదు | వేండామ్ : అళ్లవేణ్డామ్ |
| | వదు : వదురా | - |
| | | -అదే : ఎణాదే |

**6.వ సర్వనామాలు :** నామవాచకాలుకు బదులుగా ప్రయోగింపబడేవి సర్వనామాలు. సర్వనామాలకు కూడా నామవాచకాల్లాగా లింగవచన విభక్తి ప్రత్యయాలు చేరతాయి. సర్వనామాలు ఐదువిధాలు. అస్మదర్థక, యుష్మదర్థక, తదర్థక, ఆత్మార్థక, ఉభయార్థక సర్వనామాలు.

| | తె. | | త. | |
|---|---|---|---|---|
| | ఏక | బహు | ఏక | బహు |
| అస్మదర్థకాలు | నేను | మేము | నాన్ | నాంగ |
| యుష్మదర్థకాలు | నీవు/నువ్వు/నువు | మీరు | నీ | నీంగ |
| తదర్థకాలు | పుం. అతడు, అతను, | వారు, వాళ్ళు | అవన్ | అవర్‌గళ్ |
| | ఆయన, వాడు | | అవర్ | అవంగ(ళ్) |
| | స్త్రీ.ఆమె, ఆపె | వారు, వాళ్ళు | అవళ్/అదు | అవర్‌గళ్<br>అవంగ(ళ్) |
| | న.అది, | అవి | అదు, | అవై |
| ఆత్మార్థక | తాను, తమరు | తావ్ | | |
| ఉభయార్థక | మనం | | నమ్మ, నంబ | |

ప్రశ్నార్థక సర్వనామాలుగా తెలుగులో 'ఎవరు' తమిళంలో 'యారో'

విభక్త్యంగ సర్వనామాలు / ఔపవిభక్తిక సర్వనామాలు :

| | | | | | |
|---|---|---|---|---|---|
| ద్వి విభక్తి: | ఉ.పు | నన్ను, నను | మము, మన | ఎన్నై | ఎంగ |
| | మ.పు | నిన్ను, | మిమ్ము, మిము | ఉన్నై | ఉంగళ్ |
| ఇతర విభక్తులు : | ఉ.పు | | మన | ఎన్ | నమ్మ/నంబ |
| | మ.పు | నీ | మీ | ఉన్ | ఉంగళ్ |
| | ప్ర.పు.పుం : | వాని | వారి | | |
| | ప్ర.పు.న.పుం: | దాని | | | |

6.6 పరిమాణ వాచకాలు

సంఖ్యావాచకాలు : సంఖ్యావాచకాలు నామవాచకాల్లో ఒక భాగం. తెలుగు తమిళ లాలిపాటల్లోని సంఖ్యావాచకాలు నామాలు, ఔపవిభక్తికాలు చేరినవి, సంఖ్యావిశేషణాలుగా ఉన్నవి అని మూడు విధాలు.

నామాలు

| | | | |
|---|---|---|---|
| తె. ఒకటి | త. - | తె. పదహారు/పదారు | త. - |
| రెండు | రెండు/ఇరండు | | పదినెట్టు |
| మూడు | మూన్ఱు/మూను | ముప్పై | |
| నాలుగు | నాన్గు/నాలు | నలభై | |
| - | ఐన్దు | - | తొణ్ణూరు |
| ఆరు | ఆరు/అఱు | నూరు/వంద | నూఱు |
| ఏడు | ఏళ్లు/ఏళు | ఇన్నూరు | ఇరునూఱు |
| | ఎట్టు | | మున్నూరు |
| తొమ్మిది | ఒన్పదు | | అఱునూఱు |
| పది | పత్తు | వెయ్యి | ఆయిరం |
| పదకొండు | | కోటి | కోడి |
| పన్నెండు | | లక్షవేలు | నూఱుకోడి |

ఔపవిభక్తిక రూపం : ఒంటి -

సంఖ్యావిశేషణాలు : మనుష్యబోధక సంఖ్యావాచకాలపై ండు, త్తి, అరు, గురు, వురు, మంది అనే ప్రత్యయాలు చేరతాయి.

| | | | |
|---|---|---|---|
| తె. -ండు | :ఒకండు | త. | -పన్:ఒరువన్ |
| -త్తి | :ఒకత్తి | -త్తి | :ఒరుత్తి |
| -అరు | :ఒకరు | -అర్ | :ఒరువర్ |
| -గురు | ముగ్గురు | -పేర్ | :రెండుపేర్ |
| అరుగురు/అర్గురు | | ఆయిరంపేర్ | |
| -వురు | :నల్వురు | | |
| -మంది | :పదారువేలమంది | | |

-అంద్రు :యెనమంద్రు

సార్వనామిక సంఖ్యావాచకాలు : సార్వనామిక సంఖ్యావాచకాలపై పూరణార్థక ప్రత్యయాలు విశేషరూపాలుగా ఓ, అవ తెలుగులోనూ, అవ, ఆయ్ తమిళంలోనూ కన్పిస్తున్నాయి.

| | |
|---|---|
| ఓ - ఒక్కో | అవ - నానావదు |
| రెండో | ఒన్డావదు |
| అవ - ఒకటవ | ఆమ్ - ఐన్దామ్ |
| రెండవ | మూణ్డామ్ |

కాలవాచకాలు

| తె. | త. |
|---|---|
| క్షణం : అక్షణమే | నొడి : ఓరునొడికాలంపొరుత్తిరుడా |
| గడియ : అరగడియ | కణం : నాలుకణమ్ తూజ్గిముల్లి |
| నిమిషం : నిముషమ్ముతాళు | - |
| ముహూర్తం : దొడ్డ ముహర్తమున | ముగూర్తం : ముగూర్తమ్ పార్కయిలే |
| పొద్దు : అయిన పొద్దడగరమ్మా | పొళుదు : పొళుదుపడ |
| వేళ : వేళాయెరా సభకుపేగవలె | వేళ : వేళయిల్ |
| జాము : జామొక్కజాము | |
| పూట : పూటపూటకి దొంగపోకిళ్ళకు | |
| ఉదయం : ఉదయాస్తమయములే | విడికాలం : విడికాలమ్ |
| | కాలై : కాలైరయిలేటి |
| మధ్యాహ్నం : మద్దాన్నవేళలో | మధ్యాహ్నం : మదియమ్పోల్ |
| సంధ్య : సందెవేళ | అంది : అందిపట్టాల్ |
| అస్తమయం : ఉదయాస్తమయములే | మాలై : మాలైయిలే |
| పగలు : పగటిపూటనూ | పగళ : పగలెల్లామ్ |
| రాత్రి : రాత్తిరికి | ఇరవు : ఇరవుమ్ పగలుమా |
| మాపు : రేపుమాపని | - |
| దినము : సుదినమున | దినం : దినత్తుక్కొఱు |
| నాడు : నాకన్నవాడు | - |
| ఎన్నిరోజులు అనే అర్థంలో : ఎన్నాళ్లు/ఇన్నాండ్లు | నాళ్ : పిఅన్దనాళ్ పార్వవర |

| | |
|---|---|
| ఆరోజు : ఆరోజు | అన్ను : అన్ను |
| నేడు : నేడు | - |
| ఈరోజు : ఈరోజు | ఇన్ను - ఇన్నోఋపొళ్లుదు |
| రేపు : రేపుమాపాని | - |
| నెల : నెలతప్పె, మూడునెల్లు | తింగళ్ - తింగళ్ ముళ్లుగి |
| మాసం : మూడో మాసమున | మాదం - మాదం |
| ఏళ్ళు/యేండ్లు : వెయ్యేండ్లు : పదిఏళ్ళనాటి | వరుషం : పత్తు వరుషమా |
| నిత్యం : అనునిత్యం నీవిలా | నిత్తం : నిత్తం ఒరు |
| జన్మ : జన్మజన్మకు | - |
| కాలం : కాలాతీతంబాయె | కాలం : మూన్నుకాలమ్ |
| - | నేరం : నేరమాచ్చుదెన్ను |

4 320

**కొలతలు : తె.** ఎన్ని, గరిశెలు, వారెడు/చేరెడు, పందుము, పిడికెడు, పుట్టెడు, దోసెడు, రాశి

**త.** అళ్లాక్క, ముక్కుఋణి, పదక్కు, నాళ్లి, గాదమ్, కళ్లంజి, కోట్టై, మరక్క, మరనాళ్లి, పొన్నాళ్లి, కైప్పిడి

పరిమాణం :

**తె.** ఎంత, ఎక్కువ , కూసింత, గోరంత, చాలా, నిండా, మిక్కిలి, మెండుగా, సమంగా.

**త.** అదిగం, నిరైయ, సమానమా.

**6.7 బంధు వాచకాలు :** బంధు వాచకాలు ప్రాథమిక పదజాలంలో ఒక భాగం, తెలుగు తమిళ లాలి పాటల్లోని బంధువాచకాలు ఇలా ఉన్నాయి.

| | | |
|---|---|---|
| **తె. తండ్రి** | : అబ్బ, అయ్య, తండ్రి, బాబు నాన్న/నాయన/నాయిన | **త.** తందై, అప్పా, ఐయా, తగప్పన్ |
| **అమ్మ** | : అమ్మ, తల్లి, జనని | అమ్మ, ఆత్తాల్, తాయ్/తాయార్ |
| **కొడుకు** | : కొడుకు, పుత్రుడు, సుతుడు, తనయుడు, కుమారుడు, | పుత్తిరన్, మగన్ మైందన్, కుమారన్ |
| **కూతురు** | : పుత్రి, పుత్రిక, సుత, పట్టి | పొన్ను, మగళ్ |
| **అన్న** | : అన్న, సోదరుడు | అణ్ణన్, తమయన్ |
| **తమ్ముడు** | : సోదరుడు,తమ్ముడు | తంబి, తమయన్ |
| **అక్క** | : అక్క, అప్ప | అక్కాల్ |
| **చెల్లెలు** | : చెల్లి, చెల్లెలు | తంగె |

వైవాహిక సంబంధాలతో వచ్చే బంధు వాచక పదాలు : భార్య, భర్త, మామ, బావ, మరిది, ఆడబిడ్డ, మరదలు, తోడికోడలు, కోడలు, అల్లుడు.

| | | |
|---|---|---|
| భార్య | : పత్ని, సతి, కళత్రం<br>పెండాట్టి/పొండాట్టి | పత్తినియాల్, మణైవి |
| భర్త | : పతి, మగడు, పెనిమిటి,<br>మొగుడు, పురుషుడు, వారు | |

మేనత్త భర్తను మామ అనీ, తల్లి సోదరుడిని మేనమామ అనీ వ్యవహరించడం రెండు సమాజాల్లోను ఉంది. ఉభయార్థకంగా మామపదం ప్రాచుర్యం వహించిఉంది.

| | | |
|---|---|---|
| మామ | : మామ, మేనమామ<br>తాయ్‌మామన్, అమ్మాన్ | మామన్/మామనార్ |
| బావ | : బావ | మచ్చాన్, అత్తాన్ |
| మరిది | : మరిది | మచ్చినార్ |
| **ఆడబిడ్డ** | : ఆడుబిడ్డ/ఆడబిడ్డ<br>ఆడపడుచు, | - |
| **వదిన** | : వదినమ్మ/వదినె | అణ్ణిమారు |
| **అల్లుడు** | : అల్లుడు, మేనల్లుడు | మరుమగన్, మరప్పిళ్ళై |
| **కోడలు** | : కోడండ్లు/కోడళ్లు | - |
| **తోడికోడలు** | : తోడికోడలు | - |

ఉభయ సంబంధంతో వచ్చే బంధువాచక పదాలు అవ్వ, తాత, అత్త, మనవడు, మనవరాలు.

| | | |
|---|---|---|
| **అవ్వ(తండ్రి తల్లి) :** | నాయనమ్మ, జేజమ్మ<br>అయ్యమ్మ, ముత్తవ్వ, అవ్వ | పాట్టి, అచ్చి |
| **(తల్లి తల్లి) :** | అమ్మమ్మ, అవ్వ | |
| **తాత (తండ్రితండ్రి) :** | అబ్బబ్బ, తాత | పాట్టన్, తాత్తా |
| **(తల్లి తండ్రి) :** | తాతయ్య, అమ్మతాత | పాట్టనార్ |

తమిళంలో ముత్తాత అనే అర్థంలో 'ముప్పాటన్' రూపం కనబడుతుంది. (తండ్రి తండ్రికి తండ్రి)

| | | |
|---|---|---|
| **మేనత్త (తండ్రి సోదరి) :** | మేనత్త, అత్త | అత్తై |
| **అత్త(భర్త/భార్య తల్లి, మేనమామభార్య, తండ్రిసోదరి) :** | అత్తమ్మ, అత్త | మామి, మామియార్ |
| **పిన్నమ్మ (తల్లిచెల్లెలు, చిన్నాన్నభార్య) :** | చిన్నమ్మ, పినతల్లి | చిత్తి, చిన్నమ్మ |
| **పెద్దమ్మ (తల్లి అక్క, తండ్రి అన్న భార్య) :** | | పెరియమ్మా |

చిన్నాన్న(తండ్రి తమ్ముడు, తల్లిచెల్లెలి భర్త) :

| | |
|---|---|
| చిన్నాన్న/చిన్నయ్య, పినతండ్రి, | చిన్నప్పా, ఇలైయప్పా |
| బాబాయి/బాబయ్య | చిత్తప్పా |

| | | |
|---|---|---|
| పెదనాన్న(తండ్రిఅన్న) : | పెదనాన్న | పెరియప్పా, పెరియయ్యా |

**6.8** తెలుగు, తమిళ పాటల్లోని బిడ్డను సంబోధించే పదాలు, సూచించే పదాలు ఇలా వున్నాయి.

బిడ్డను పక్షులు, జంతువులు, విలువైన వస్తువులు, పండ్లు, రాజులు పేర్లతో సంబోధించడం అడుగడుగునా కన్పిస్తుంది.

**తె.** అప్పన్న; అబ్బి; ఉంగాయి; ఎర్రినాతండ్రీ; ఓచిన్నకుమారా; ఓ బాలతండ్రీ; కన్నతండ్రీ; కన్నతల్లీ; కన్నయ్య; కన్నా; కన్నారి తండ్రీ; గోకులబాలా; చిచ్చిలక్ష్మి; చిట్టి; చిట్టితండ్రీ; చిట్టితల్లీ; చిట్టెమ్మా; చిన్నయ్యా; చిన్నా; చిన్నారికూనా; చిన్నారితండ్రీ; చిన్ని కృష్ణమ్మా; చిన్నిచిట్టీ; చిన్నితల్లీ; చిలకలతల్లీ; దొరా; నాతల్లీ; నాయనా; పట్టీ; పసినిమ్మపండా; పాపమ్మా; పాపాయి; పాపోడు; పిచ్చితల్లి; తల్లి; బంగారుకొండా; బంగారుబొమ్మా; బాబయ్యా; బాబూ; బాలకుమారా; బాలతండ్రీ; బుజ్జమ్మ; బుజ్జీ; బుల్లెమ్మా; ముద్దుచిలకా; ముద్దులకుమ్మా; ముద్దులబాలా; లాలెమ్మా; వెఱ్ఱిఅబ్బాయి; వెఱ్ఱిఅమ్మాయి; వెర్రికుశలన్నా; వెర్రి నాబాబు.

**త.** అంబులిమాన్; ఇళజ్‌గిళియే; ఇళైయరచన్; ఎన్‌చిన్నయ్యా; ఐయ్యా; కట్టిముత్తో; కణ్ణుమణి; కణ్ణే; కణ్మణియే; కర్పగయే; కవరిమాన్; కాచి గుండుమణి; కిళిమొళియే; చందనమో; చెక్కరైయో; చిన్నమగన్; చెల్లమగన్; చెల్వముడి; చెల్వమే; తంబీ; తమిళ్లా; దురైమగన్; పచుంబొన్నే; పవళమే; పునక్కిళియో; పుళ్ళిమాన్; పూమలరే; పొన్‌మగనే; పొన్నూంజల్; పొణ్ణుమణి; బాగ్గియమే; బాలగనే మయిలే; మణిముత్తో; మళలైమొళియే; ముత్తే; రాజకులనాయకమో; రత్తినమే; వణ్ణక్కిళియే;

**6.9 ధ్వన్యనుకరణపదాలు** తెలుగు తమిళ లాలిపాటల్లోని ధ్వన్యనుకరణాలు :

**తె.** కేరుకేరని; గల్‌గల్‌మని; ఘల్లుఘల్లుమని; ధిమ్మిధిమ్మని; దగదగ; నొయ్యానొయ్యని;

**త.** అణి అణియాయ్; కడుకడుణ్ణు; గుడుగుడుణ్ణు; చలచలక్కుమ్; పళపళప్పాయ్; ముణుముణుత్త

**6.10 జంటపదాలు : తె.** అద్దుముద్దుగ; ఆకులుపోకలు; ఆలనాపాలనా; కులుకుపలుకులు; కొంగుచెంగున; చాటుమాటున; చీటికీమాటికీ; యింపుసొంపు; రేపుమాపు; వేన్నీళ్ళుచన్నీళ్ళు; శాంతినిదాంతిని

**త.** అమ్మాన్ చెమ్మాన్; చుట్‌టిముట్‌టి; పిన్‌టి కిన్‌టి

**6.1.. జాతీయాలు : తె.** కనుల వేడుక - ఆనందం

కన్నుల పండుగ - ఆనందం

కొండలెత్తు - చాలాఎత్తు

గద్దెలెక్కాడు బుద్దులు - పదవులపై ఆశ

[illegible] - ఎవరికీ తెలీకుండా చేసే అల్లరి పనులు

[illegible] - పెండ్లాడు

[illegible] - అల్లరిపనులు

తలనిండా జడలవారు - మునులు

దేవరాశ్యాలు ఎవరికీ తెలియనివి

దొంగపోకిళ్లు - అల్లరి చేష్టలు

త. పరియింపోదు  నిశ్చితార్థం చేసుకొను

కెపిడిక్కు - పెండాడు

**6.12 బాలభాష**

బాహ్యప్రపంచ అవగాహనకు తొలి మాధ్యమం భాష. "తల్లి ఒడిలో శిశువుకు తొలి విజ్ఞానపు వెలుగులు నింపేది, మనసులో పొంగిపొర్లివచ్చే ఆదిమభావాలకు తొలి తొడవులు సంతరించేదీ తన సంస్కృతీ సభ్యతల పట్ల గౌరవాదరాలు పెంచేదీ తల్లిభాష" 1 ప్రతిభాషా సమాజంలోనూ పిల్లలతో వ్యవహరించడానికి పరిమితమైనపదాలు కొన్ని ఉంటాయి. వాటినిపెద్దలు తమలో తాము వ్యవహరించేటపుడు ప్రయోగించరు. మాటలు నేర్చేదశలో పిల్లలు ఉచ్చరించడానికి అనువుగా పెద్దలు కల్పించి వాడే ముద్దుమాటలు"2 మాతృలాలనలో ఉగ్గుపాలతో శిశువు నేర్చిన భాషే బాలభాష. అనుకరణ ద్వారా భాషవస్తుదన్న విషయం తెలియకనే తల్లి బిడ్డకు తనదైనశైలిలో భావజాలాన్ని శిశుస్థాయికి వెళ్ళి పరిచయం చేస్తుంది. బాలభాషని రెండు విధాలనవచ్చు.

1) పసివయస్సులో తచ్చాడుతూ తారాడుతూ వచ్చీరాని ధ్వనుల ద్వారా భావాన్ని వెల్లడించడానికి బిడ్డలు ప్రయత్నిస్తుంటారు. దినదిన ప్రవర్ధమానంగా పదజాలాన్ని పెంపొందించుకొనే తీరులో ఉచ్చరించే పదాలన్నీ బాలభాషలో మొదటిస్థానం వహిస్తాయి.

2) బిడ్డ ఆలనా పాలనలో మైమరచిన తల్లి ఆప్యాయతతో పలికే కొన్ని మాటలు బిడ్డలకే పరిమితమౌతాయి. ఇవి బాలభాషలో రెండోరకానికి చెందినవి.

తెలుగు తమిళ లాలిపాటల్లో ప్రస్తావితమైన బాలభాషా పదాలు. రెండో రకానికి చెందినవి. వీటిలో స్నానం, ఆహారం, ఆట, పాట, మాట, బెదిరింపు నిద్రకు సంబంధించి ఉన్నాయి.

లాల (స్నానం); (నీళ్ళు) - లాల పోసుకో బాబయ్య

తానం (స్నానం) - తానమాడ రావయ్య

బువ్వ (అన్నం) - పాలు బువ్వ / నెయ్యిబువ్వ

తాయిలం (తీయటి పదార్థం) - తాయిలం పెడతాను

అప్పచ్చి (తినుబండారం) - అప్పచ్చులన్నీ......

పాచి (పాలు) - పాచి ఇచ్చేను

తువ్వ (నీళ్ళు) - తువ్వ తాగిపోరా

పచ్చే (పడుకో) - పచ్చేరాతండ్రీ

చిచ్చే (పడుకో) - చిచ్చేహాయి

బజ్జో (పడుకో) - బజ్జోర శ్రీరామరక్ష

ఊకో (ఏడవవద్దు) - ఊకోపాపమ్మ

ఉల్లాయూచి (లాలించడం) - ఉల్లాయూచీ బొల్లాయూచీ

బొల్లాయూచి (లాలించడం) - ఉల్లాయూచీ బొల్లాయూచీ

వొజ్జ (ఉయ్యాల) - వొజ్జలో నిద్రపొమ్మని మాసము

జోలు (ఉయ్యాల) - జోలుపట్టి జోకొడితే

బూచి (భయంకలిగించేది) - పెద్ద బూచి వచ్చేను

బూచోడు (భయం కలిగించేవాడు) - బూచోడు పట్టుకుపోతాడు

దాయిదాయి (చందమామ) - చందమామను చూపి దాయిదాయనుచూ

జేజి (దేముడు) - దీవెనలు పంపేడు జేజి

బొజ్జ (పొట్ట) - అంగిలోన బొజ్జ ఆకలి గొన్నది

ఉంగాయి (బిడ్డ) - ఉంగాయి నీ కొరకు బెంగతోఉన్నాది

తమిళంలో బాలభాషను 'మళలైమొళి' అంటారు. తమిళ లాలిపాటల్లో తెలుగులోలాగా బాలభాషాపదాలు లాలిపాటల పరిశీలనలో చూపుకందలేదు.

**సూచికలు :**


1. బోధనాభాష తెలుగు రాఘవాచార్యులు మహత పు. 20
2. తెలుగు బాలగేయ సాహిత్యం దేవకి.వా పుట -346


★ ★ ★

ఉపసంహారం : ఏక భాషా కుటుంబానికి చెందిన భాషలను గాని, భిన్నభాషాకుటుంబాలకు చెందిన భాషలను గాని, ఆయా భాషల్లోని సాహిత్యాన్ని గాని తులనాత్మకంగా పరిశీలించవచ్చు. భాషను అధ్యయనం చేసినా, సాహిత్యాన్ని పరిశీలించినా ఆయా సమాజాల సంస్కృతి, సామాజిక స్థితి గతులు స్పష్టమవుతాయి. తులనాత్మక పరిశీలన వల్ల రెండు భాషా సమాజాల సంస్కృతిలోని ఏకత్వం, వైవిధ్యం వెల్లడవుతుంది. ఏకత్వనిరూపణ సౌహార్ధాన్ని, సౌభ్రాతృత్వాన్ని, సార్వజనీనతను సమకూర్చుతుంది.

తెలుగు తమిళ లాలిపాటల తులనాత్మక అధ్యయనంవల్ల రెండు భాషల్లోని లాలిపాటలకు పౌరాణిక, పారమార్థిక, చారిత్రక, సాంఘిక అంశాలు ఆధారమైనాయి. తెలుగులో పౌరాణిక సంబంధంగా దశావతారాలు, రామాయణ, భాగవతాలుండగా తమిళంలో శివపురాణం, సుబ్రహ్మణ్యస్వామి చరిత్రలతో కూడిన పాటలు అధికం.

సామాజిక సంబంధాలలో ఉమ్మడికుటుంబవ్యవస్థ, కుటుంబంలో వ్యక్తుల మధ్య సంబంధ బాంధవ్యాలు, ఆప్యాయతానురాగాలు ప్రతిబింబిస్తున్నాయి. కృషి సమిష్టి. ఫలితం సమిష్టి. ముద్దుబిడ్డ విషయానికొస్తే ఇంటిల్లిపాదికీ గారాలకూచి. చిన్నారి ఆటాపాటా అందరికీ ముద్దు మురిపెం. ఆలనా పాలనాలో ఇంటిల్లిపాది పాలుపంచుకుంటారు. తల్లి పుట్టింటి వైపునుండి మేనమామకు అత్యంత ప్రాధాన్యముంది. మేనమామ లేకుండా బిడ్డకు వేడుక జరగదు. బిడ్డల ఆలనాపాలనలో తల్లికున్న బాధ్యత తండ్రి కున్నట్లులేదు. తండ్రి, తాత, ముత్తాతల వంశం గొప్పదైతే బిడ్డకు ఘనత.

వ్యవసాయం తెలుగు తమిళ సమాజాల జీవన వృత్తి అయినప్పటికీ వ్యవసాయం పశుపోషణసంబంధ అంశాలు తమిళంలో ఎక్కువగా ప్రస్తావితమైనాయి తమిళంలో పంటలు పండని కరువు తెలుగులో నీళ్లు లేని కరువు ఎక్కువగా కన్పిస్తుంది. గాజులవ్యాపారం పండ్లవ్యాపారం ఇరు సమాజాల్లో కన్పించగా పశువుల సంత, బజారు, బంగారు వెండి వ్యాపారాలు తమిళంలో ప్రస్తావితమై ఉన్నాయి. కోమటి బ్రాహ్మణ, కంసాలి, వడ్రంగి, చాకలి, పద్మశాలి కులాలు ఇరుసమాజాల్లో ఉన్నారు. బెస్త, పండరి, వడ్డె కులాలు కుల వృత్తులతో తమిళంలో ప్రస్తావించబడినారు. తెలుగులో జంగం కులం ప్రస్తావితమైంది. మంత్రసాని వృత్తి ఇరుసమాజాల్లోను ఉంది.

తెలుగు తమిళ లాలిపాటలు ఆయా సమాజాల్లో మతం, ఆచారవ్యవహారాలు, నమ్మకాలు, నోములు, వ్రతాలు, వినోదాలు, వైద్యం, విద్య మొదలైన సంస్కృతికి సంబంధించిన విషయాలను ప్రస్ఫుటం చేస్తున్నాయి. లాలిపాటల ద్వారా తెలుగు సమాజంలో వైష్ణవమతం తమిళ సమాజంలో శైవమత ప్రాబల్యం అధికమని తెలుస్తుంది. క్రైస్తవమతం పరిమితంగా ఇరుసమాజాల్లో ఉంది. సంతానంకోసం స్త్రీలు చేసే పూజాపునస్కారాలు, నోములు, వ్రతాలు తెలుగు తమిళ లాలిపాటలు పోటాపోటిగా ఫలింపచేస్తున్నాయి. తెలుగు వారిలో నామకరణానికి, తమిళుల్లో చెవులు కుట్టే వేడుకకి అధిక ప్రాధాన్యముంది. మేనరిక వివాహాలు ఇరుసమాజాల్లోనూ కన్పిస్తున్నాయి. దిష్టి, జాతకాలు మంత్రతంత్రాలు మొదలైన నమ్మకాలు

ఇరుసమాజాల్లోఉన్నాయి. పసిపిల్లల అలంకరణకు అత్యధిక ప్రాధాన్యముంది. పసికందు పడకవసరమయ్యే ఊయ్యాల నుండి అలంకరణను, ఆటలకు వస్తువులు ప్రధానంగా పుట్టింటివారే సమకూరుస్తున్నారు. తమిళ లాలిపాటలు విద్యప్రాధాన్యతను చాటుతున్నాయి. ఆహారపుటలవాట్లలో వైవిధ్యం స్పష్టంగా ఉంది. ఆంధ్ర దేశంలో పండే జొన్నలు, కొర్రలు, బియ్యంతో చేసే అన్నం ప్రస్తావన ఉంది. తమిళంలో తమిళుల ప్రత్యేక వంటకాల ప్రసక్తి ఉంది.

తెలుగు తమిళ లాలిపాటల్లోని పదజాలం, ధ్వనిమార్పులు, సర్వనామాలు, సంఖ్యావాచకాలు, బంధువాచకాలు, కాలవాచకాలు మొదలైన అంశాలను పరిశీలించినపుడు తెలుగులో సంస్కృత ప్రభావం అధికంగాను, హిందుస్తానీ పదాలు స్వల్పంగా ఉన్నాయి. ఆంగ్ల పదాలు లేకపోవడం విశేషం. తమిళం ద్రావిడభాషా మూల రూపాల్ని నిలుపుకొని ఉంది. ధ్వన్యనుకరణాలు, జంటపదాలు రెండుభాషల్లోనూ కన్పిస్తున్నాయి. బాలభాషకు సంబంధించిన పదాలు లాలిపాటల్లో విశేషంగా కన్పిస్తున్నాయి.

మద్రాసు నగరంలో తెలుగు తమిళ దేశాలకు చెందిన అన్నిప్రాంతాలవారూ స్థిరనివాసాలేర్పరచుకొని ఉన్నారు. లాలిపాటల్లో ఆయా ప్రాంతాల మాండలిక భాషకూడా కొంతవరకు నిలిచిఉంది. తరతరాలకిముందే స్థిరనివాసాలేర్పరచుకొన్న వారిమాటల్లో ప్రాచీన భాషాస్వరూపం నేటికీ నిలిచిఉంది. ముఖ్యంగా నామక్రియల్లో వీటిని ప్రత్యేకంగా పరిశీలించాల్సిన అవసరంఉంది. రెండు భాషల్లోనూ ప్రాచీన ఆధునిక, ప్రాంతీయ వైవిధ్యాలుగల రూపాల్ని గుర్తించి పరిశోధించడానికి లాలిపాటలు ముడిసరుకు కాగలవు.

తెలుగు తమిళ లాలిపాటల ద్వారా అయాసమాజాల సామాజిక సంబంధాలు సంస్కృతిలో ఉండేసమత్వం, వైవిధ్యం స్పష్టంగా తెలుస్తుంది. జానపద సాహిత్యంలో ఇతర విభాగాల్లాగే ద్రావిడ భాషా కుటుంబంలోని ఇతర భాషల్లోని లాలిపాటలను తులనాత్మకంగా పరిశీలించి ద్రావిడ సంస్కృతిని; ఇండోఆర్యన్ భాషా కుటుంబ భాషల్లో లాలిపాటలను ద్రావిడ భాషా కుటుంబం భాషల్లోని లాలిపాటలను తులనాత్మకంగా పరిశీలించి ఫలితంగా భారతదేశ సంస్కృతిలోని భిన్నత్వాన్ని, ఏకత్వాన్ని నిరూపించవచ్చు. సమిష్టిసంస్కృతిలోని విశేషాంశాలను వెల్లడిచేయవచ్చు. జానపదస్త్రీ రాగాలాపనలోని లాలిపాటలను అన్ని భాషల్లోను సమగ్రంగా సేకరించి కాపాడుకోవలసిన అవసరం యెంతైనా ఉంది.

★ ★ ★

# లాలిపాటలు పాడి వినిపించిన మద్రాసు మహిళలు

1. సౌభాగ్యమ్మ, D-30/8, అడయార్ అవెన్యూ, ఐ.ఐ.టి, చెన్నై - 110.
2. సాయిగీత, D-1.30/8,అడయార్ అవెన్యూ, ఐ.ఐ.టి, చెన్నై 110.
3. శాంతి, ఈగవళ్ళియమ్మన్ కోయిల్‌తెరు, చెన్నై - 19.
4. విశాలాక్షి, 96/3, వెలాచ్చేరిరోడ్డు గిండీ చెన్నై - 32.
5. దుర్గాబాయమ్మ, A-4, చార్మివర్స్‌రోడ్డు నందనం, చెన్నై - 35.
6. శాంతకుమారి, 3, నరసింహస్ట్రీట్, అయ్యావోకాలనీ, అమంజికరై చెన్నై - 29.
7. రాజేశ్వరి, 9B,తిరువిక్‌స్ట్రీట్, బాలకృష్ణనగర్, తిరువత్తియూర్ చెన్నై - 19.
8. జ్యోతి, 53 అన్నాజీరోడ్డు, వలసరవాక్కమ్, చెన్నై.
9. బంగారుదయావతి 16 జేవియర్ తెరు, చెన్నై - 1.
10. నారాయణమ్మ, 21, వెస్ట్‌మాడవీధి, తిరువత్తియూరు, చెన్నై -19.
11. వెంకటశేషమాంబ, 141, కత్తియవాక్కంహైరోడ్డు, ఎన్నూరు, మద్రాసు - 57.
12. మనవాళని, 37, ముజఫర్‌జంగ్ బహదూర్‌స్ట్రీట్, ట్రిప్లికేన్ చెన్నై - 5.
13. సద్గుణవతి, నమచివాయ ముదలి స్ట్రీట్, ట్రిప్లికేన్ చెన్నై - 5.
14. గీతామనోగర్, 14A ట్రిప్లికేన్ హైరోడ్డు, చెన్నై - 5.
15. నిర్మలాదేవి, 6,త్యాగరాజపురం, మైలాపూర్, చెన్నై - 4.
16. విజయకుమారి, ఐ.సి.ఎఫ్ సౌత్‌కాలనీ, చెన్నై - 38
17. వెంకమ్మ, నార్త్ తిరుమలైనగర్, విల్లివాక్కమ్ చెన్నై - 49
18. సువర్ణ, 37, రామకృష్ణాస్ట్రీట్, చెన్నై 1
19. సుజాతమ్మ, కారనేశ్వర్‌స్ట్రీట్, మైలాపూర్ -4
20. శశికళ, శివన్ కోయిల్‌స్ట్రీట్, వడవళని, చెన్నై - 26.
21. తులశమ్మ, 24th, సురేంద్రనగర్, ఆదంబాకం, చెన్నై - 88.
22. రాజమ్మాళ్, 19 I మెయిన్‌రోడ్డు, రంగరాజపురం, చెన్నై - 24.
23. నిర్మలా, 67C/28, రాజేశ్వరినగర్, చెన్నై - 19.
24. సెల్వి, 314 టి.హెచ్‌రోడ్డు, చాకలిపేట చెన్నై - 19
25. తులశమ్మ, 46, అరుముగనగర్, వలసరవాక్కమ్ చెన్నై - 87.

26. అంబుజమ్మాల్, 33/5, తిరునగర్, వలసరవాక్కమ్ చెన్నై 87.

27. వైశాలి, 4A, గణపతిస్ట్రీట్, వెస్ట్‌మాంబలమ్, చెన్నై - 33.

28. రేణుక, 7/15, కోట్టురపురం, చెన్నై - 85.

29. చాముండీశ్వరి, 13, రాణిఅణ్ణాదురైతెరు, మందవల్లి చెన్నై - 28.

30. నిర్మలాదేవి, 8/5,, హౌసింగ్‌బోర్డు కాలనీ, తిరువాన్‌మియూరు చెన్నై.

31. పుష్పా, MMDA Plot No1/30 మనలి న్యూటౌన్, చెన్నై - 103.

32. రజనీ, మూణ్ణామ్‌తెరు, తారామణి చెన్నై - 113

33. సరళ, D/30/8, ఐఐటి, చెన్నై - 36.

34. సువర్ణ, 36, కోయంబేడు, చెన్నై - 107.

35. రేవతి, 150A, వన్నియర్‌తెరు, సూలైమేడు చెన్నై - 94.

36. అనసుయ, నక్కీరర్‌తెరు, మగప్పేర్, అణ్ణానగర్, చెన్నై - 50.

37. రహీమా, కుమరన్‌కాలనీ, మెయిన్‌రోడ్డు, వడపళని, చెన్నై - 26.

38. శాంతకుమారి, 8, మునిరత్నంతెరు, అమింజికరై, చెన్నై-29.

39. రాజమ్మాళ్, 148/4, అయ్యావూకాలనీ, చెన్నై - 29.

*40. మైనమ్మ, 6, శాంతోమ్, చెన్నై - 4*

# ఉపయుక్తగ్రంథ సూచిక


తెలుగు గ్రంథాలు :

1. అనసూయాదేవి, అవసరాల. "జానపదగేయాలు". హైదరాబాదు : ఆంధ్రప్రదేశ్ సంగీత అకాడమీ, 1983.
2. ఎల్లోరా. "జానపదగేయాలు". హైదరాబాదు : విశాలాంధ్ర ప్రచురణలు, 1955
3. కృష్ణకుమారి, నాయని (సం) "జానపద సరస్వతి", హైదరాబాద్ : ఆంధ్రప్రదేశ్ జానపదసమితి, 1996
4. కృష్ణకుమారి, నాయని. "నల్లగొండజిల్లా ఉయ్యాలపాటలు". హైదరాబాదు : ఉస్మానియా విశ్వవిద్యాలయం, 1983
5. కృష్ణశ్రీ, (సం). "స్త్రీలరామాయణపు పాటలు". హైదరాబాదు : ఆంధ్రసారస్వత పరిషత్, 1955
6. కృష్ణారెడ్డి, చిగిచర్ల. "గ్రామీణ సంస్కృతి". సుబ్బారావుపేట, కడపజిల్లా : జానపద యువకళాకారుల సంఘం, 1987
7. గంగప్ప, యస్. "జాతికి ప్రతిబింబం జానపదసాహిత్యం". గుంటూరు : శశిప్రచురణలు, 1984
8. గంగప్ప, యస్. "జానపదగేయాలు". విజయవాడ : జయంతిపబ్లికేషన్స్,
9. గంగప్ప, యస్. "తెలుగు జానపద విజ్ఞానం". హైదరాబాదు : తెలుగు విశ్వవిద్యాలయం, 1986
10. గంగప్ప, ఎస్ "పదసాహిత్య పరిమళం", గుంటూరు : శశిప్రచురణలు, 1994
11. గంగాధరం, నేదునూరి. "మిన్నేరు". రాజమండ్రి : ప్రాచీన గ్రంథావళి, 1968
12. గంగాధరం, నేదునూరి. "మున్నీరు" రాజమండ్రి : ప్రాచీన గ్రంథావళి, 1973
13. చంద్రావళి. ఎం "తెలుగుజానపద సాహిత్యంలో సీతమ్మ చిత్రణ" మద్రాసు : మద్రాసు విశ్వవిద్యాలయం, అముద్రిత పిహెచ్.డి సిద్ధాంతగ్రంథం, 1984
14. జయప్రకాష్, ఎస్. సత్యవతి, ఎం. "తులనాత్మక సాహిత్యం". మదురై : శ్రీదివ్య పబ్లికేషన్స్, 1998
15. జోగారావు యస్వీ "ఆంధ్రయక్షగాన వాఙ్మయచరిత్ర". వాల్తేరు : ఆంధ్ర విశ్వకళా పరిషత్, 1961
16. దామోదరనాయుడు, కోసూరి. (సంకలనం) "యాదమరి మండల జానపదగేయాలు". జొన్నావల మిట్ట చిత్తూరుజిల్లా, 1989
17. దామోదరనాయుడు, గార్లపాటి. "దశావతార తత్త్వవిశ్లేషణ". తిరుపతి, 1994
18. దీక్షితులు, చింతా. "ప్రజావాఙ్మయము". విజయవాడ : విశాలాంధ్ర ప్రచురణలు, 1955
19. దేవకి, యం. "తెలుగు బాల గేయసాహిత్యం". అనంతపురం : పండువెన్నెల ప్రచురణలు, 1983
20. నరసింహమూర్తి, కస్తూరి. "పాపాయి సిరులు బాలగేయాలు". విజయవాడ, శ్రీ మహాలక్ష్మి బుక్ ఎంటర్‌ప్రైజెస్, 1988
21. నరసింహారెడ్డి, పాపిరెడ్డి. "తెలుగు సామెతలు - జనజీవనం". తిరుపతి : శ్రీనివాస మురళి పబ్లికేషన్స్, 1983
22. నాగయ్య.జి "దాక్షిణాత్య సాహిత్యసమీక్ష", తిరుపతి : శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం, 1976
23. నిర్మల.తి "తెలుగు - తమిళ జానపద సాహిత్యాల తులనాత్మక పరిశీలన", మద్రాసు : మద్రాసు విశ్వవిద్యాలయం, అముద్రిత పి హెచ్.డి సిద్ధాంత గ్రంథం, 1981

24. ప్రభాకరశాస్త్రి, వేటూరి (పరిష్కర్త) "అన్నమాచార్యచరిత్రము" తిరుపతి : తిరుమల తిరుపతి దేవస్థానము ప్రచురణ, 1950

25. ప్రశాంతి యలవర్తి "పులికంటి కృష్ణారెడ్డి : నాలుగ్గాళ్ళమండపం - మాండలిక భాషా పరిశీలన", తిరుపతి : శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం అముద్రిత ఎమ్.ఫిల్ సిద్ధాంత వ్యాసం, 1997

26. బాపినీడు, మాగంటి. "ఆంధ్ర సర్వస్వము". మద్రాసు : విశాలాంధ్ర పబ్లిషర్, 1943

27. బాలకృష్ణారెడ్డి, ఎడ్ల. "జానపద పారమార్థిక గేయసాహిత్యం". శ్రీశైలం ప్రాజెక్టు, : చైతన్య ప్రచురణలు, 1986

28. బాలకృష్ణారెడ్డి, ఎడ్ల. "తులనాత్మక సాహిత్య అధ్యయనం". హైదరాబాదు : చైతన్య పబ్లికేషన్స్, 1990

29. మునిరత్నం, కె. "చిత్తూరుజిల్లా జానపదగేయాలు - సాంఘిక సాంస్కృతిక పరిశీలన". తిరుపతి : సాహితీ ప్రచురణలు, 1992

30. మోహన్, జి.ఎస్. "జానపద విజ్ఞాన వ్యాసావళి". మలయనూరు, అనంతపురంజిల్లా : శ్రీనివాస పబ్లికేషన్స్, 1981

31. మోహన్, జి.ఎస్. "స్త్రీలపాటలు అనంతపురం మండలము". మలయనూరు, అనంతపురంజిల్లా: శ్రీనివాస పబ్లికేషన్స్, 1982

32. రజతోత్సవ సంచిక "తెలుగులో పరిశోధన", హైదరాబాదు : ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి 1983

33. రఘుమారెడ్డి, యెల్దండ. "పల్లె పదాలలో ప్రజాజీవనం". యెల్దండ, మహబూబ్ నగర్‌జిల్లా : గురుకుల విద్యాపీఠ ప్రచురణలు, 1979

34. రాధాకృష్ణశర్మ చల్లా "తమిళవిందు", మదురై : మదురైకామరాజ్ విశ్వవిద్యాలయం 1986

35. రామకృష్ణయ్య కోరాడ "దక్షిణ భాషాసారస్వతము - దేశి", మద్రాసు, త్రివేణి పబ్లిషర్స్, 1970

36. రామకృష్ణయ్య కోరాడ "సంధి", మద్రాసు : త్రివేణి పబ్లిషర్స్

37. రామకృష్ణారావు వంతారాం "బాలవ్యాకరణము", రాజమండ్రి : ప్రభుత్వకళాశాల 1987

38. రామచంద్రారావు .డి "అభిమన్యు బాలచంద్రుల తులనాత్మక పరిశీలన", మద్రాసు : మద్రాసు విశ్వవిద్యాలయం అముద్రిత పిహెచ్.డి సిద్ధాంత గ్రంథం, 1980

39. రామచంద్రుడు, కాకమాని. "చిత్తూరుజిల్లా జానపదగేయాల్లో స్త్రీ సాంఘిక విలువలు" శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం, తిరుపతి : అముద్రిత పిహెచ్.డి. సిద్ధాంతవ్యాసం, 1988

40. రామరాజు, బిరుదురాజు. "తెలంగాణా పల్లెపాటలు" హైదరాబాదు : ఆంధ్రసారస్వత పరిషత్, 1968

41. రామరాజు, బిరుదురాజు. "తెలుగు జానపదగేయ సాహిత్యము". హైదరాబాదు : జానపద విజ్ఞాన ప్రచురణలు, 1978

42. రామరాజు, బిరుదురాజు. గంగాధరం, నేదునూరి గోపాలకృష్ణమూర్తి, నేదునూరి. దోణప్ప, తూమాటి. (సం.) "త్రివేణి" హైదరాబాదు : ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీ, 1960

43. రామారావు చేకూరి "తెలుగులో వెలుగులు", హైదరాబాదు : ఆంధ్రసాహిత్య పరిషత్, 1982

44. లింగారెడ్డి, గోపు "తెలంగాణా శ్రామిక గేయాలు". కరీంనగర్ : సుషమా పబ్లికేషన్స్, 1982

45. లీలావతి, పొన్నా. "అన్నమయ్య సంకీర్తనల్లో జానపదగేయ ఫణితులు". శ్రీవేంకటేశ్వరా విశ్వవిద్యాలయం, తిరుపతి : అముద్రిత పిహెచ్.డి. సిద్ధాంతవ్యాసం, 1984

46. వసుంధరారెడ్డి, చింతపల్లె. "తెలుగు జానపద సాహిత్యము - స్త్రీల గేయాలలో సంప్రదాయము" హైదరాబాదు : 1984

47. విజయలక్ష్మి, మూలె. "జానపదగేయగాథల్లో స్త్రీ" నిడుజువ్వి, కడపజిల్లా : ఎమ్బిఎమ్మార్ ప్రచురణలు

48. వెంకటప్పయ్య .వెలగా "బాలసాహితీవికాసం" : విజయవాడ, సిద్దార్థ పబ్లికేషన్స్

49. వేదవతి, సి. "ముంగిటిముత్యం" మచిలీపట్నం : స్పందన సాహిత్య సమాఖ్య, 1986

50. శ్రీనివాసులు రెడ్డి, పేట. "జానపద గేయాలల్లో శ్రీవెంకటేశ్వరుడు" తిరుపతి : విష్ణు వంశీ ప్రచురణలు, 1991

51. సీతాదేవి, వింజమూరి. "లాలి - తాళి " హైదరాబాదు, 1986

52. సుందరం, ఆర్వీయస్ "ఆంధ్రుల జానపదవిజ్ఞానం". హైదరాబాదు : ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి, 1983

53. సుందరం, ఆర్వీయస్ "తెలుగు కన్నడ జానపదగేయాలు". మైసూరు : జానపద విజ్ఞాన భారతి, 1979

54. సుబ్రమహ్మణ్యం జి.వి. ఇరివెంటి కృష్ణమూర్తి వంగవల్లి విశ్వనాథం (సం) "మహతి", సికిందరాబాద్ : యువభారతి, 1972

55. సుబ్రహ్మణ్యం .పి.యస్ "ఆధునిక భాషా సిద్ధాంతాలు", హైదరాబాదు : ఆంధ్ర ప్రదేశ్ సాహిత్యఅకాడమి 1984

56. సుబ్రహ్మణ్యం .పి.యస్ "ద్రావిడ భాషలు", అణ్ణామలైనగర్ : సత్యవతీ పబ్లికేషన్స్, 1977

57. "ఆచార్యకోర్లపాటి శ్రీరామమూర్తి అభినందన సంచిక", విశాఖపట్టణము : అభినందన సమితి 1980

58. "స్త్రీల పాటలు" రాజమండ్రి : గొల్లపూడి వీరాస్వామిసన్స్, 1989

59. "స్త్రీల పాటలు" మద్రాసు : ఎన్.వి గోపాల్ అండ్ కో, 1982

60. "శ్రీ వివేకానంద సంపూర్ణ గ్రంథావళి (సం॥ 2) మద్రాసు : శ్రీ రామకృష్ణమఠము.

వ్యాసాలు :

61. కామేశ్వరరావు, ఏడిద. "తెలుగు వారి బాలసాహిత్యము" ఆంధ్రకేసరి ప్రకాశం పంతులు జయత్యుత్సవ సంచిక, 1974

62. కృష్ణకుమారి, నాయని. "జానపదభాష" భారతి, అగష్టు, 1972

63. కృష్ణశ్రీ "లాలిపాటలు - మేలుకొలుపులు" భారతి, మార్చి, 1953

64. కృష్ణశ్రీ "స్త్రీల పాటలు" భారతి, మార్చి, 1953

65. గంగప్ప, ఎస్. "అన్నమయ్య లాలిపాట" ఆంధ్రప్రదేశ్, నవంబరు, 1981

66. గోపాలకృష్ణమూర్తి, శ్రీపాద. "దేశి సారస్వత విభూతి" కిన్నెర, డిసెంబరు, 1953

67. ప్రభావతి, గుడివాడ. "బాలగేయ సాహిత్యంలో బాలభాషా సౌరభం" తెలుగు, అగష్టు, 1990

68. ప్రేమలత, [illegible] "స్త్రీల పాటలు - మాతృమమత" స్రవంతి, ఏప్రిల్, 1974

69. శ్రీలక్ష్మి కురుగంటి "జానపదవిజ్ఞాన వివేచనం" హైదరాబాద్ : నవోదయబుక్‌హౌస్, 1996

70. లీలావతమ్మ, పొన్నా. "అన్నమయ్య మాతృలాలన" తెలుగు, 1993

71. వసంత లక్ష్మి, రాళ్లపల్లి. "జానపద జీవనగానం" స్రవంతి, మే, 1980

72. వెంకటరామిరెడ్డి, బత్తుల. "తెలుగుజానపదగేయ వాఙ్మయమున స్త్రీల సాహిత్యము" సాహితి, సెప్టంబరు, 1966

73. వెంకటసుబ్బయ్య. "బాలవాఙ్మయం" కిన్నెర, జనవరి, 1954

74. వెంకటస్వామి, జి. "జానపదగేయ సాహిత్యం" స్రవంతి, ఫిబ్రవరి, 1972

75. సరస్వతి, ఇల్లిందల. "తెలుగు సాహిత్యంలో స్త్రీలపాటలు" కిన్నెర, జూన్, 1952

76. సోమసుందర్ అవంత్స. "తెలుగు జాతి అమూల్య సంపద మనగేయ కవిత్వం" కిన్నెర - సెప్టెంబరు - 1953

**తమిళ గ్రంథాలు :**

77. అన్నలక్ష్మి, మ. "రాచపాళెం ఇల్లతు పిళ్లైయార్ కులచ్ చడంగుగళ్" మదురై : ఎ.ఫిల్. సిద్ధాంత వ్యాసం, మదురై కామరాజ్ విశ్వవిద్యాలయం, 1981

78. అళగప్పన్, అఱు. "తాలాట్టుక్కళ్ ఐనూఱు" చైన్నై : పారీనిలయం, 1980

79. అఱుముగమ్, అ. "నాట్టుప్పుఱ ఇలక్కియముమ్ పణ్‌పాడుమ్" సేలం : తెన్ తమిళ్ పదిప్పగమ్, 1988

80. కృష్ణస్వామి. "నాట్టుప్పుర ఇలక్కియమ్ ఓర్ ఆయ్‌వు" చెన్నై : పిహెచ్.డి. సిద్ధాంత వ్యాసం, మద్రాసు విశ్వవిద్యాలయం, 1981

81. కేశవమూర్తి, ఏ. "తమిళ్ ఇలక్కియత్తిల్ ఇలక్కియ మఱబుగళుమ్ పళక్కవళక్కంగళుమ్" మదురై : పిహెచ్.డి. సిద్ధాంత వ్యాసం, మదురై కామరాజ్ విశ్వవిద్యాలయం, 1975

82. కోదండ రామన్, మా. "వడార్కాడు మావట్ట నాట్టుప్పురప్పాడల్‌గళ్" చెన్నై : పిహెచ్.డి. సిద్ధాంత వ్యాసం, మద్రాసు విశ్వవిద్యాలయం, 1990

83. గాంది "తమిళర్ నంబిక్కైగళుమ్ పళక్కవళక్కంగళుమ్" చెన్నై : పిహెచ్.డి. సిద్ధాంత వ్యాసం, మద్రాసు విశ్వవిద్యాలయం, 1982

84. గాందిమతి, చి.పా. "నాట్టుప్పుఱప్ పాడల్‌గళ్ కాట్టుమ్ చముదాయ పళక్కవళక్కంగళ్" మదురై : ఎ.ఫిల్. సిద్ధాంత వ్యాసం, మదురై కామరాజ్ విశ్వవిద్యాలయం, 1985

85. చన్ముగచుందరమ్, చు. "తమిళ్లిల్ నాట్టుప్పుఱప్పాడల్‌గళ్" చెన్నై : మణివాసగర్ పదిప్పగమ్, 1993

86. చన్ముగచుందరమ్, చు. "తాలాట్టు పాడల్‌గళ్" చెన్నై : పూంబుగార్ పదిప్పగమ్, 1983

87. చన్ముగచుందరమ్, చు. "మూంగిల్ ఇలై మేలే" మదురై : కావ్య పదిప్పగమ్, 1996

88. జగన్నాదన్ కి.వ. "కుళన్దై ఉలగమ్" చెన్నై : అముదనిలైయమ్ 1955

89. తమిళణ్ణల్ (సం) "తాలాట్టు" కారైక్కుడి : చెల్వి పదిప్పగమ్, 1956

90. తమిళ్‌మణి "తిరుత్తణివట్ట చెగుంద ముదలియార్ నంబిక్కైగళ్" తిరుపతి : ఎ.ఫిల్. సిద్ధాంత వ్యాసం, శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం, 1987

91. నవీన్ కుమార్ "నాట్టుప్పురప్ పాడల్‌గళ్" చెన్నై : వానది పదిప్పగమ్, 1991

92. నాగమ్మై, చు. "చెట్టి నాట్టుత్ తాలాట్టుపాడల్‌గళ్" చెన్నై : పిహెచ్.డి. సిద్ధాంత వ్యాసం, మద్రాసు విశ్వవిద్యాలయం, 1975

93. పుష్పం, బి. "జాది అడిపడైత్ తాలాట్టు బప్పారి పాడల్ గళిల్ ఒట్టుమై వేట్టుమై గళ్ (తిరునల్వేలిమావట్టం)" మదురై : పిహెచ్.డి. సిద్ధాంత వ్యాసం, మదురై కామరాజ్ విశ్వవిద్యాలయం, 1982

94. పెరియణ్ణన్, కో. "నల్లామూర్ నాట్టుప్పుఱప్పాడల్‌గళ్" చెన్నై : వనితాపదిప్పగమ్, 1994

95. బగవది "తమిళర్ అడైగళ్ - ఓర్ ఆయ్వు" చెన్నై : పిహెచ్.డి. సిద్ధాంత వ్యాసం, మద్రాసు విశ్వవిద్యాలయం, 1980

96. బాలకృష్ణన్, ము. "కణ్ణేఱు కళిత్తల్" మదురై : బాలగి పదిప్పగమ్, 1994

97. రగుపది "తమిళర్‌గళిన్ నీరాడల్" మధురై : పిహెచ్.డి. సిద్ధాంత వ్యాసం, మదురై కామరాజ్ విశ్వవిద్యాలయం, 1976

98. రాజగోపాల సుబ్రమణియమ్ "తమిళ్ నాట్టుప్పాడల్‌గళ్" మద్రాసు : తమిళ్ పదిప్పగమ్ 1978

99. రాజేందిరన్ "పుత్తూరువట్ట తమిళ్ నాట్టుప్పురప్పాడల్‌గళ్" తిరుపతి : ఎ.ఫిల్. సిద్ధాంత వ్యాసం, శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం, 1984

100. రాజమాణిక్యం, ముగవై "కాదిల్ విళున్ద కవిదైగళ్" చెన్నై : 1985

101. రామనాదన్, ఆఱు, "తెన్నార్కాడు మావట్ట నాట్టుప్పురప్పాడల్‌గళ్" చెన్నై : పిహెచ్.డి. సిద్ధాంత వ్యాసం, మద్రాసు విశ్వవిద్యాలయం, 1980

102. లూర్దు "తమిళ్ పళమొళిగళ్" మధురై : పిహెచ్.డి. సిద్ధాంత వ్యాసం, మదురై కామరాజ్ విశ్వవిద్యాలయం, 1983

103. వరదరాజన్, మా. "తమిళగ నాట్టుప్పాడల్‌గళ్" చెన్నై : వానది పదిప్పగమ్, 1983

104. వలవన్ చా. "నాట్టుప్పుఱవియల్ కట్టురైగళ్" మద్రాసు : మైదిలీపదిప్పగమ్ 1985

105. వానమామలై "తమిళర్ నాట్టుప్పాడల్‌గళ్" చెన్నై : న్యూ చెంచురీ బుక్ హౌస్, 1991

106. సరస్వతి .వి "నాట్టుప్పురప్పాడల్‌గళ్ చమూగ బప్పాయ్వు", మదురై : మదురై కామరాజ్ పల్‌కళై కళగ పదిప్పగమ్, 1982

**ఆంగ్ల గ్రంథాలు :**

107. Agasthialingam, S. Karunakaran, K. "Socio Linguistics and Dialectology (Seminar papers)" Annamalai Nagar : Annamalai University, 1980

108. Clauss J. Peter "Series of Lectures in workshop-cum-Seminar on Folk lore Studies" Hyderabad, Telugu University, Dec. 1985 - Jan 86.

109. Hiremath R.C. "The Genesis and growth of Dravidian" Trivendrum, DLA Publications, 1984

110. Holy Bakker "Women's Nombu in Tamil Nadu" Madhurai : Ph.d Thesis, M.K. University, 1979

111. Hymes Dell "Language in Culture & Society" New York : Harper & Row Publishers, 1964

112. Ilantiraiyan salai "Tamil Proverbs and Society" Madras : Ph.D Thesis, Madras University, 1970

113. Karunakaran, K. "Socio Linguistics patterns of language use "Annamalai Nagar : All India Tamil Linguists Association, 1983

114. Karunakaran, K. "Studies in Tamil socio Linguistics" Annamalai Nagar : Malar Publications, 1978

115. Karunakaran, K.Sivashanmugam, C. "Study of Social Dialeets in Tamil" Annamalai Nagar : All India Tamil Linguists Association, 1981

116. Kothandaraman, PON. "Tamil Phonemes" Madras : Pulamai Publication, 1987

117. Namboodiri E.V.N. "The language of the Malayalam Folk Songs " (Un published Seminar Paper) Madras : Universtiy of Madras - 1981

118. Nataraja Pillai, N. "A Syntactic study of Tamil verbs" Mysore : CIIL, 1992

119. Nirmalabhai, J. "The Folk Songs of Kanyakumari District" Madras : Ph.D Thesis, University of Madras, 1983

120. Ralph Fasold "Socio Linguistics of language" Oxford : Basis Black Well Ltd., 1990

121. Richard W. Edson (Ed) "Folklore and Folk life an Introduction" CHICAGO : The University of Chicago, 1972

122. Shanthi, G. "A Linguistic analysis of Tamil Folk songs" Annamalai Nagar : Ph.D Thesis, Annamalai University, 1979.

123. Trudgill Peter, "An Introduction to Socio Linguistics" Mary land, USA : Penguin Book Ltd., 1974

124. Telugu Akademi "Seminar on Sociolinguistics papers & Discussions" Hyderbad : 1977

నిఘంటువులు :

125. New Websters Dictionary of the English Language

126. Oxford English Dictionary

127. Standard Dictionary of Folklore Mythology and Legend - by Theresa C Brakely

128. The World Book Dictionary

129. The World Book Encyclopedia

130. Webster's III New International Dictionar

131. తెలుగు వ్యుత్పత్తి కోశం

132. శబ్దరత్నాకరం

133. సూర్యరాయాంధ్ర నిఘంటువు